
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
పశ్చిమగోదావరి
బుధవారం
16 ఆగస్టు 2017
16



చైనా వస్తువులు వాడకండి

భారతదేశాన్ని మాతగానే కొలవండి : మంత్రి పైడికొండల

▪16లో..

శరవేగంగా జరిగేవి పోలవరం పనులే

- మంత్రి దేవినేని ఉమా
- ప్రాజెక్టు వద్ద జెండా ఆవిష్కరణ
- వరదల సమయంలో 350 టీఎంసీల నీటి వినియోగం

▪16లో..

- నవ్యాంధ్రను అగ్రగామిగా నిలిపేందుకు కృషి : మంత్రి జవహర్



పోలవరంతోనే.. కరువు మాయం

స్వాతంత్ర్య దినోత్సవంలో ఇన్‌చార్జి మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు

- చింతలపూడిని పూర్తిచేస్తాం
- డెల్టా ఆధునికీకరణకు రూ.686 కోట్లు ఖర్చు
- విద్యుద్దీకరణలో మనమే నెంబర్-1
- ఉపాధి హామీలో వేతనంగా రూ.150 కోట్లు
- 530 కిలోమీటర్లలో సీసీ రోడ్లు
- ప్రతీ ఇంటికి కుళాయి
- కల్తీదారుల పనిపడతాం
- కొత్తగా 26 వేల పక్కా గృహాలు



జెండాను ఎగురవేసి.. సెల్యూట్ చేస్తున్న మంత్రి పుల్లారావు, కలెక్టర్ భాస్కర్, డీఐజీ రామకృష్ణ, ఎస్పీ రవిప్రకాశ్



పోలీసు వందనం

(ఏలూరు-ఆంధ్రజ్యోతి ప్రతినిధి):
'పోలవరం పూర్తి చేయడం ద్వారా రాష్ట్రాన్ని కరవు రహితంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ ఏకైక లక్ష్యం. దీనికి కట్టుబడ్డాం. కరవు రహిత ప్రాంతంగా తీర్చిదిద్దుతాం' అని జిల్లా ఇన్‌చార్జి మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టును పూర్తి చేసి రాష్ట్ర భవిష్యత్తునే సమూలంగా మార్చి వేసి తీరుతామని చెప్పారు. వచ్చే ఏడాదికి పూర్తి చేసి కాల్వల నుంచి గ్రావిటీ ద్వారా - మిగతా 15లో..

త్యాగధనులను స్మరించుకోవాలి : కలెక్టర్ భాస్కర్



మంత్రి పుల్లారావు



చిన్నారుల నృత్య రూపకం

ఇదేమి న్యాయం

- డీఎంహెచ్‌వో వర్సెస్ క్షేత్ర స్థాయి వైద్య ఉద్యోగులు
- వైద్యాధికారులను వదిలేసి మాపై చర్యలా..?
- ఆందోళన బాటలో పారా మెడికల్ సిబ్బంది
- ఏలూరు ఎన్‌జీవో హోమ్‌లో సమావేశం

(ఏలూరు అర్బన్):
బయోమెట్రిక్ హాజరు కోసం పెరుగుతున్న ఒత్తిళ్ళు.. పారా మెడికల్ సిబ్బందిపై చిన్నచూపు.. వెరసి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సిబ్బందిలో అసంతృప్తి పెరుగుతోంది. ఇది క్రమంగా ఆందోళన బాటకు దారితీస్తోంది. పారా మెడికల్ సిబ్బంది పట్ల డీఎం అండ్ హెచ్‌వో అనుసరిస్తున్న అసంబద్ధ వైఖరిని ఎండగడుతూ దశల వారీ పోరాట కార్యక్రమాలకు కార్యాచరణ ప్రారంభమయ్యే

- మిగతా 15లో..

గిరిజనేతరులకు పునరావాసం

సవాలే..!



- తాడువాయిలో వెయ్యి ఎకరాల సేకరణకు అధికారుల ప్రయత్నాలు
- భూముల విలువ పెంచకపోవడంతో ఇచ్చేందుకు ముందుకు రాని రైతులు
- ఎకరానికి రూ.30 లక్షలు చెల్లించాలని డిమాండ్
- ప్రభుత్వం నిర్మించే గృహాలపై ఆసక్తి చూపని నిర్వాసితులు
- 2018 మే నాటికి ఇళ్ల కాలనీలు పూర్తయ్యేది కష్టమే

(వేలేరుపాడు):
పోలవరం ముంపు మండలాల్లో భూసేకరణ విషయంపై ఒక్కొక్క అడ్డంకిని అధిగమిస్తూ భూసేకరణను దిగ్విజయంగా ముగింపు దశకు తీసుకువచ్చిన అధికారుల ముందు మరో సవాల్ నిలిచింది. ఇప్పటివరకు ఈ మండలాల గిరిజనులకు బుట్టాయిగూడెం, జీలుగుమిల్లి మండలాల్లో భూమికి భూమిని అప్పగించే కార్యక్రమం పూర్తి కావచ్చింది. ఇదే క్రమంలో గిరిజనులకు ఎక్కడైతే భూమికి భూమి ఇచ్చారో అక్కడే వారికి పునరావాస కాలనీలు నిర్మించేందుకు భూములు సేకరించారు. గిరిజనుల విషయంలో వ్యవహారాన్ని ఇంత వరకు సునాయాసంగా నడిపించిన అధికారులకు ఇప్పుడు గిరిజనేతరులకు పునరావాసం కల్పించే విషయంలో మాత్రం ఆటుపోట్లు ఎదుర్కొంటున్నారు. గిరిజనేతరులకు పునరావాస కాలనీలు నిర్మించాలంటే సుమారు వెయ్యి ఎకరాలకు పైబడి భూములు కావాలి. ప్రస్తుతం వీటి సేకరణే అధికారులకు సవాల్‌గా - మిగతా 15లో..

ఇది జరిగే పనేనా..!

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రెండు రోజుల క్రితం పోలవరం పర్యటనకు వచ్చారు. పునరావాస కాలనీల నిర్మాణం 2018 మే నెలాఖరుకు పూర్తి కావాలని.. పునరావాస కాలనీల్లో అన్ని మౌలిక వసతులతోపాటు నిర్వాసితులు తృప్తి పడేలా ఇళ్ల నిర్మాణం జరగాలని ఆదేశించారు. కాని.. ప్రస్తుత పరిస్థితులు పరిశీలిస్తే ఇది జరిగేనా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.



స్వాతంత్ర్య దినోత్సవ వేళ.. భారతి జననం

▪మెయిన్‌లో..

బయో రుణం

- రుణం కావాలంటే ఇంటర్వ్యూకు తప్పనిసరి
- నేటి నుంచి మండలాల వారీ ఇంటర్వ్యూలు
- బయోమెట్రిక్ వేస్తేనే రుణానికి అర్హత

▪6లో..

చేతబడి అనుమానంతో

వృద్ధుడి హత్య!

దారుణంగా నరికి చంపిన అగంతకులు

కన్నాయిగుట్టలో కలకలం

▪7లో..

మద్యం తాగవద్దు అన్నందుకు.. కొడుకు ఆత్మహత్య



తిరుపతిలో త్రివర్ణ శోభ







స్వతంత్ర స్ఫూర్తితో మువ్వన్నెల పతాకం రెపరెపలాడింది. తిరుపతి వేదికగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన 71వ స్వాతంత్ర్య దిన వేడుకలు అంబరాన్నంటాయి. పోలీసు, ఎక్సైజ్, సైనిక్ స్కూలు, ఎన్‌సీసీ, స్కౌట్స్ అండ్ గైడ్స్, సాంఘిక సంక్షేమ పాఠశాల విద్యార్థులు, రెడ్‌క్రాస్, మాజీ సైనిక బృందాల కవాతుతో ఎస్వీయూనివర్శిటీ స్టేడియం కొత్త శోభను సంతరించుకుంది. సంప్రదాయ నృత్యాలు, వాహన విన్యాసాలు ప్రేక్షకులను అలరించాయి.





మునిసిపల్ భూములు కబ్జా

• మునిసిపల్ స్థలాల లెక్కేలేదు.. • మురికి కూపాలుగా ఖాళీ స్థలాలు

భీమవరం: పట్టణాల్లో భూముల విలువ సెంటు లక్షల్లో పలుకుతోంది. ఏలూరు, భీమవరంలో సెంటు కనీస ధర రూ.3లక్షల పైగా ఉంది. ఇంత గిరాకీ ఉన్న పట్టణాల్లో ప్రభుత్వస్థలాలకు రక్షణ లేకుండాపోయింది. అసలు ఎన్ని స్థలాలున్నాయో లెక్క కూడా లేదు. భీమవరంలో మునిసిపల్ స్థలాలు 78ఉన్నట్లు గతంలో ప్రకటించారు. సుమార 142స్థలాలు ఏలూరు నగరంలో ఉన్నట్లు గతంలో ప్రకటించారు. ఇలా మొత్తం జిల్లాలో 397స్థలాలు ఉన్నట్లు తేల్చారు.

భీమవరం రెండో పట్టణంలోని రాజరాజేశ్వరి చెరువు స్థలం కబ్జా కోరల్లో చిక్కుకుపోయింది. అనేక ప్రాంతాల్లో ఇటువంటి స్థలాలు ఉన్నాయి. పంపుల చెరువు రోడ్డులో ఇంగిలాయికుంట స్థలం కూడా కబ్జాకు గురైంది. దుకాణాలు, నివాసాలను కొంతమేర నిర్మించుకుని అనుభవిస్తున్నారు. వీటిని తొలగించినా మళ్ళీ యదావిధిగానే అవి పరుల పాలు అవుతున్నాయి. పదేళ్లలో భీమవరంలో పలు చిన్నచిన్న చెరువులు సైతం పూడ్చి వేసి మునిసిపాలిటీ స్థలాల జాబితాలో చేర్చింది. కొంత రక్షణ కల్పించినప్పటికీ పలుచోట్ల కబ్జా కోరల్లో చిక్కుకున్నాయి. హౌసింగ్‌బోర్డు కాలనీలో కూడా ఇటువంటి స్థలాలు ఉన్నాయి. శివార్లలో అనేక చోట్ల మునిసిపల్ స్థలాలు రక్షణ లేకుండా ఉన్నాయి.

ఆదాయంశూన్యం

పురపాలక సంఘాల్లో రియల్‌ఎస్టేట్ వ్యాపారం పెరిగింది. పట్టణాన్ని ఆనుకుని అనేక ప్రాంతాల్లో కొత్త కాలనీలు ఏర్పడ్డాయి. మరికొన్ని స్థలాలు విక్రయానికి నోచుకోక అనధికారిక లే అవుట్‌లుగా ఉండిపోయాయి. జిల్లాలో ఏలూరు నగరంతో పాటు మిగిలిన 8పురపాలక సంఘాల్లో ఐదేళ్ల కిందటే సుమారు 22వేలు ఉన్నట్లు అంచనా వేశారు. ఈ సంఖ్య రానురాను పెరుగుతూనే వచ్చింది. పట్టణాల్లో వేలాది ఖాళీస్థలాలు ఇప్పటికీ ఉండిపోయాయి. సాధారణంగా ఖాళీస్థలాలకు ఆయా విస్తీర్ణాన్ని బట్టి పన్ను వేస్తారు. ఎందుకంటే ఖాళీగా ఉండడం వల్ల అందులో చెట్లు మొలవడం, పల్లంగా ఉంటే మురుగునీరు చేరి దోమలకు నిలయంగా మారుతుంటాయి. ఈ పరిస్థితిని నివారించడానికి యజమానులను హెచ్చరిస్తూ ఖాళీ స్థలాల పన్ను విధిస్తుంటారు. జిల్లాలో అన్ని పట్టణాల్లో ఖాళీ స్థలాల పన్ను 50శాతం కూడా ఉండదంటే అతిశయోక్తి కాదు. పట్టణ ప్రణాళిక బృందానికి ఖాళీస్థలాలు గుర్తించే తీరికే ఉండదన్న విమర్శలు ఉన్నాయి. ఏవో కొన్ని స్థలాలను గుర్తించి వారికి నోటీసులు జారీ చేస్తుంటారు. అయితే పన్ను అంతంత మాత్రం వసూలవుతూ ఉంటుంది.

ఖాళీస్థలాల లెక్క ఇదీ..

ఏలూరు నగరంలో 347 స్థలాలున్నాయి. జంగారెడ్డిగూడెంలో 37, తణుకులో 23, భీమవరంలో 205, తాడేపల్లిగూడెంలో 143, పాలకొల్లులో 300, నిడదవోలు 650, కొవ్వూరులో 50, నరసాపురంలో 179 మొత్తం మీద 1934 ఖాళీస్థలాలు అధికారులు చెబుతున్నారు. ఈ లెక్కలకు, అసలు లెక్కలకు పొంతన లేవనేది జగమెరిగిన సత్యమే. ఇప్పుడు మునిసిపాలిటీల్లో ఉన్న ఈ ఖాళీస్థలాలు కొన్ని పురపాలక సంఘాలకు చెందినవైతే. ఎక్కువ ప్రైవేట్ వ్యక్తులకు చెందినవే.

వినియోగిస్తే ఆదాయం

పురపాలక సంఘాల్లో ఖాళీస్థలాలను ప్రత్యేక అవసరాలకు ముఖ్యంగా వాణిజ్య సముదాయాల వంటి నిర్మాణానికి ఉపయోగిస్తే ఆదాయం పెరిగి మునిసిపాలిటీల ఆర్థిక పరిస్థితి పెరుగుతుంది. ఖాళీస్థలాల నుంచి కూడా ఆదాయాన్ని పన్ను రూపంలో వసూలు చేస్తే కూడా అవి పూర్తిగా వినియోగంలోకి రావడం వంటి చర్యలకు వీలు కలుగుతుందని పురపాలక సంఘ పాలకవర్గాలు కోరుతున్నాయి. పాలకవర్గాలతో పాటు అధికారులు కీలక పాత్ర పోషించాల్సి ఉంటుంది.



అవార్డు గ్రహీతలను అభినందిస్తున్న ఎస్పీ రవిప్రకాష్

పోలీసులకు ఉగాది పురస్కారాలు

ఏలూరు క్రైం: జిల్లాలో పోలీసు అధికారులకు రాష్ట్ర ప్రభుత్వం 2017 సంవత్సరానికి ఉగాది పురస్కారాలను మార్చిలో ప్రకటించింది. ఏలూరులోని పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో మంగళవారం జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమాల్లో ఎస్పీ ఎం.రవిప్రకాష్ అవార్డులను అందజేశారు. పురస్కారాలను అందుకున్న వారు మరింత బాధ్యతగా విధులను నిర్వర్తించాలన్నారు. పోలీసు సిబ్బంది క్రమశిక్షణతో ప్రజలకు మెరుగైన సేవలందిస్తే గౌరవం, గుర్తింపు వస్తాయన్నారు. మహోన్నత సేవా పతకం ఏఆర్ ఎస్ఐ జి.జీవన్ రావుకు అందజేశారు. ఉత్తమ సేవా పతకాలను స్పెషల్ బ్రాంచ్ ఎస్ఐ ఎ.అప్పారావు, ఏఆర్ ఎస్ఐ వి.ఎస్.మురళీమోహన్‌కు అందజేశారు. ఉత్తమ సేవా పతకాలను ఎస్సీ, ఎస్టీ సెల్ డీఎస్పీ ఎస్.విజయశేఖర్, కొవ్వూరు రూరల్ సీఐ సి.శరత్‌రాజ్‌కుమార్, ఆర్మ్‌డ్ రిజర్వ్ ఆర్ఎస్ఐ ఎస్.ఎస్.మామూళ్ళయ్య, రిటైర్డ్ ఉద్యోగులు ఏఎస్ఐ జీవీ.సుబ్బారావు, హెడ్‌కానిస్టేబుల్స్ ఎంఎస్ఎస్‌వీ.విశ్వేశ్వరరావు, పి.సుబ్బారావు, ఎం.వి.ఆర్.చంద్రరావు, కె.సూరపరాజుకు అందజేశారు. ఏలూరు స్పెషల్ బ్రాంచ్ హెడ్ కానిస్టేబుల్ కె.నాగరాజు, ఏఆర్ హెడ్‌కానిస్టేబుల్ జి.జయరాజు, ఇరగవరం కానిస్టేబుల్ డి.జాన్‌బాబు, చాగల్లు కానిస్టేబుల్ డి.నాగేశ్వరరావు, ద్వారకాతిరుమల కానిస్టేబుల్ వై.మురళీకృష్ణ, ఏఆర్ కానిస్టేబుల్ జి.గజేంద్రబాబు, ఏఆర్ కానిస్టేబుల్ ఎంఆర్‌సీ హెచ్.రావుకు పురస్కారాలను ఎస్పీ అందజేసి అభినందించారు.

17న మునిసిపల్ టీచర్ల ధర్నా

ఏలూరు అర్బన్: ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య (ఫ్యాప్టో) ఆధ్వర్యంలో మునిసిపల్ టీచర్ల సమస్యల పరిష్కారానికి ఈ నెల 17న గుంటూరులోని మునిసిపల్ పరిపాలన కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించనున్నారు. ధర్నాలో అన్ని యాజమాన్యాల టీచర్లు పాల్గొనాలని ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పీఎన్‌వి.ప్రసాదరావు, బిఏ సాల్మన్‌రాజు, రాష్ట్ర కార్యదర్శి ఐ.రాజగోపాల్ పిలుపునిచ్చారు. మునిసిపల్ పాఠశాలల్లో అన్ని తరగతులకు తెలుగు మాధ్యమాన్ని కూడా కొనసాగించాలన్నారు. ఏకీకృత సర్వీసులో ఉన్న అసంబద్దాలను సవరించాలని, ఇంతవరకు సర్వీసు రూల్స్ అమల్లోకి రానందున ప్రస్తుతం ఖాళీగా ఉన్న పోస్టులను పాతపద్ధతిలోనే పదోన్నతిపై భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. జీవో 40 ప్రకారం ప్రధానోపాధ్యాయులకు అధికారాలు కల్పించాలన్నారు. అంతర్‌మున్సిపాల్టీ, అంతర్‌జిల్లాల బదిలీలు కోరుకున్న వారికి వెసులుబాటు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. అర్ధవేతన సెలవులను నగదుగా మార్చుకునే సౌకర్యం కల్పించాలన్నారు. మునిసిపల్ టీచర్లను కూడా ఉమ్మడి సర్వీస్‌రూల్స్ పరిధిలోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు.

పౌర సరఫరాల శాఖ శకటానికి ప్రథమ బహుమతి



ప్రథమ బహుమతి పొందిన శకటం

ఏలూరు అర్బన్: స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని పోలీసు పరేడ్ గ్రౌండ్స్‌లో ప్రదర్శించిన శకటాల్లో పౌర సరఫరాలశాఖ శకటానికి ప్రథమ బహుమతి లభించిందని డిప్యూటీ తహసీల్దార్ కె.రమేష్‌కుమార్ తెలిపారు. పౌరసరఫరాలశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలు, చౌకధరల దుకాణాలు, దీపం పథకం అభివృద్ధిని తెలియజేస్తూ శకటంపై లైవ్ ప్రోగ్రామ్ ద్వారా ప్రదర్శన ఇచ్చారన్నారు. శకటానికి జిల్లాస్థాయి ప్రథమ బహుమతి లభించిందని వివరించారు. రాష్ట్రంలోనే తొలి పొగరహిత జిల్లాగా పశ్చిమగోదావరి గుర్తింపు పొందడాన్ని శకటంపై ప్రత్యక్షంగా ప్రదర్శించామన్నారు. ఇన్‌ఛార్జి మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు, కలెక్టర్ కె.భాస్కర్, జేసీ పి.కోటేశ్వరరావు, పౌరసరఫరాల శాఖ ఉన్నతాధికారులు ప్రశంసించి మొదటి బహుమతికి ఎంపిక చేశారని తెలిపారు.



జెండా వందనం చేస్తున్న తోట సీతారామలక్ష్మి



డీసీసీ కార్యాలయంలో గాంధీజీకి నేతల నివాళి

పార్టీ కార్యాలయాల్లో స్వాతంత్ర్య వేడుకలు

ఏలూరు రూరల్: తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పార్టీ అధ్యక్షురాలు, ఎంపీ తోట సీతారామలక్ష్మి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆమె మాట్లాడుతూ ఎందరో మహానుభావుల ప్రాణ త్యాగాల ఫలితంగా దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని, మహానుభావులను స్మరించుకోవడం బాధ్యత అన్నారు. ఎంపీ మాగంటి బాబు మాట్లాడుతూ మహానుభావుల ఆశయాలకు అనుగుణంగా దేశాన్ని ముందుకు తీసుకువెళ్ళాల్సిన బాధ్యత యువతదేనన్నారు. కార్యక్రమంలో నగర మేయర్ షేక్ నూర్జహాన్, హస్తకళల అభివృద్ధి చైర్మన్ పాలి ప్రసాద్, పార్టీ ప్రధాన కార్యదర్శి ఉప్పాల జగదీష్‌బాబు, నగర అధ్యక్షుడు కొల్లేపల్లి రాజు, పెదబాబు, తెలుగుయువత అధ్యక్షుడు మాగంటి రాంజీ, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

డీసీసీ కార్యాలయంలో..

డీసీసీ కార్యాలయంలో స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించారు. నేతల పోతురాజు జాతీయ జెండా ఆవిష్కరించారు. గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నగర అధ్యక్షుడు రాజనాల రామ్మోహన్‌రావు, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు పెద్దిరెడ్డి సుబ్బారావు, దారం బాబూరావు, జిల్లెళ్ళమూడి నరసింహారావు, పి.సుబ్రహ్మణ్యశర్మ, బోశెట్టి సోములు, ఏవీఎస్.పద్మరాజు, గాడి సరోజిని, డీసీసీ సుబ్బారావు పాల్గొన్నారు.

వైసీపీ కార్యాలయంలో..

అశోక్‌నగర్‌లోని వైసీపీ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కోటగిరి శ్రీధర్ జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు. గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేశారు. పిల్లంగోళ్ళ శ్రీలక్ష్మి, గుడిదేశి శ్రీనివాసరావు, బొద్దాని శ్రీనివాస్, మహ్మద్ ఖైజర్, మున్నుల జాన్‌గురునాథ్, తదితరులు పాల్గొన్నారు.

బుల్లెట్ ర్యాలీ

ఏలూరు క్రైం: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాయల్ ఎన్‌ఫీల్డ్ షోరూమ్ ఆధ్వర్యంలో బుల్లెట్లపై జాతీయ జెండాలు పట్టుకుని నగరంలో ర్యాలీ నిర్వహించారు. పోతునూరు జడ్పీ హైస్కూలు వరకు ర్యాలీ నిర్వహించారు. పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు.


బుల్లెట్లపై జాతీయ జెండాలతో ర్యాలీ


మండల పరిషత్ వద్ద జెండా ఎగురవేస్తున్న ఎంపీపీ హైమావతి


కొమడవోలు పంచాయతీ వద్ద జెండా ఆవిష్కరిస్తున్న సర్పంచ్


వెంకటాపురంలో జెండా ఎగురవేస్తున్న సర్పంచ్ దీప్తి ఉష

జెండా వందనం


విద్యార్థులకు మెడికల్ కిట్‌లు పంపిణీ చేస్తున్న సభ్యులు


విద్యుత్ భవనంలో జెండా ఎగురవేస్తున్న ఎస్ఈ

ఏలూరు రూరల్: స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమాలు మంగళవారం ఉత్సాహంగా నిర్వహించారు. మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు జెండా వందనం చేసి స్వీట్లు పంపిణీ చేశారు.

మండల పరిషత్ కార్యాలయంలో..

మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మోరు హైమావతి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జడ్పీటీసీ మట్టా రాజేశ్వరి, వైస్ ఎంపీపీ లంకపల్లి మాణిక్యాలరావు, పలువురు ఎంపీటీసీ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు. తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు చంద్రశేఖర్ త్రి వర్ణ పతాకాన్ని ఎగురవేశారు. గాంధీ చిత్రపటానికి పూలమా ల వేసి నివాళులర్పించారు. ఆర్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్ భవనంలో..

విద్యుత్ భవన్‌లో స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఎస్ఈ సత్యనారాయణరెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. యూనియన్ నాయకులు తురగా రాము, భూక్యా నాయక్, సిబ్బంది, ఉద్యోగులు పాల్గొన్నారు.

స్థానిక మండా మాణిక్యం సత్రం ఆధ్వర్యంలో గాంధీ ఆంధ్ర మహా విద్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పేద విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. జి.కిషోర్, ఈవో చిన నాగేశ్వరరావు, ఎం.రాధ, సత్రం సిబ్బంది పాల్గొన్నారు. ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షురాలు కొరిపల్లి జయశ్రీలక్ష్మి ఆధ్వర్యంలో విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. కె.కస్తూరి, కె.ఉమాదేవి, సెక్రటరీ చంద్రకళ, వెంకటరాంబాబు, సెక్రటరీ వాసు పాల్గొన్నారు.

మహాత్మాగాంధీ సేవాసమితి ఆధ్వర్యంలో అధ్యక్షుడు మారగాని సుభాష్‌చంద్రబోస్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా నిర్వహించారు. సంఘ సేవకులు జి.దీనదయాళ్, సీతారామబ్రహ్మం, కొడాలి మురళీ, పి.పరమేశ్వరరావు, ఎల్.లక్ష్మీకుమార్, ఇ.ఎస్.మధుబాబు, ఎస్.ఆర్.ప్రతాప, డాక్టర్ వి.హేమలత, శిరీష పాల్గొన్నారు.

భగత్‌సింగ్ ఆటోస్టాండ్ ఆధ్వర్యంలో..

కొత్త బస్టాండ్ ఎదురుగా భగత్‌సింగ్ ఆటోస్టాండ్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా నిర్వహించారు. గౌరవ అధ్యక్షుడు, నగరపాలక సంస్థ విప్ గూడవల్లి వాసు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. యూనియన్ అధ్యక్షుడు గండికోట రాము, సెక్రటరీ తాడిశెట్టి చిరంజీవి, నాయకులు శ్రీను, శివనాగు, వెంకట్రావు, తులసి, దుర్గారావు పాల్గొన్నారు.

ఏలూరు కార్ వర్కర్స్ ఆధ్వర్యంలో..

ఏలూరు కార్ వర్కర్స్ వెల్ఫేర్ యూనియన్ ఆధ్వర్యంలో గౌరవ అధ్యక్షుడు గోనుమర్తి రాజబాబు త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. అధ్యక్షుడు ఆర్.పురంధరరావు, కార్యదర్శి చంద్రశేఖర్, సభ్యులు చంబోలు రాము, కొప్పుశెట్టి వెంకటపతి, డి.హరినారాయణమూర్తి పాల్గొన్నారు.

ఏలూరు, హేలాపురి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారపుపేట పాఠశాల విద్యార్థులకు టై, బెల్టులు పంపిణీ చేశారు. అధ్యక్షురాలు కె.జయశ్రీ, ఎంపీటీసీ ఆళ్ళ మోహన్‌రావు, హెచ్‌ఎం ఆర్.నాగేంద్రసింగ్, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు. దుర్గాతేజ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చిట్టివలసపాక పాఠశాలకు డస్ట్‌బిన్‌లు, నోటు పుస్తకాలు, వీవీఅనంతరామ్ పంపిణీ చేశారు.

రూరల్ మండలంలో..

శనివారపుపేట పంచాయతీ కార్యాలయంలో ఇన్‌చార్జి కార్యదర్శి అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో ఉప సర్పంచ్ సూరత్తు నారాయణ జెండా ఎగురవేసి గౌరవ వందనం చేశారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు. కొమడవోలు పంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి ఉర్ల రత్నం ఆధ్వర్యంలో సర్పంచ్ సత్యనారాయణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తంగెళ్ళమూడి, వెంకటాపురం పంచాయతీల్లో వెంట్రపాటి నారాయణమ్మ, చెరుకూరి దీప్తి ఉషా జాతీయ జెండా ఎగుర వేశారు. చాటపర్రు, మాదేపల్లి, శ్రీపర్రు, గుడివాకలంక, ప్రత్తికోళ్ళలంక, కోమటిలంక, తదితర ప్రాంతాల్లో స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఏలూరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రత్తికోళ్ళలంక పాఠశాల విద్యార్థులకు దంత సంరక్షణకు పేస్టు, బ్రష్ కిట్, వ్యక్తిత్వ వికాస పుస్తకాలను పంపిణీ చేశారు. చిట్టూరి శ్రీనివాసరావు, ఘంటశాల నాగసుబ్రహ్మణ్యం, ఏవీఎన్.రావు, సర్పంచ్ ఘంటశాల మహాలక్ష్ముడు, సభ్యులు మువ్వల అశోక్‌బాబు పాల్గొన్నారు.

స్పర్జన్స్ మానసిక వికాస కేంద్రంలో..

తంగెళ్ళమూడి స్పర్జన్స్ మానసిక వికాస కేంద్రంలో స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా నిర్వహించారు. గోరిపర్తి నాగభూషణం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. బిరుదుగడ్డ విజయకుమారి, ఎంపిటిసి తంగిరాల సురేష్, హెరాల్డ్‌బాబు, నేతల రమేష్ పాల్గొన్నారు. శనివారపుపేట జడ్పీ పాఠశాలలో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. ఉప సర్పంచ్ సూరత్తు నారాయణ, వైస్ ఎంపీపీ లంకపల్లి మాణిక్యాలరావు, పాఠశాల హెచ్‌ఎం, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

డాక్టర్ సలహా



పిల్లల కంటి చూపుపై జాగ్రత్తలు తీసుకోవాలి

ఏఎస్.రామ్, కంటి వైద్య నిపుణుడు,

పిల్లలు పుస్తకాలను దగ్గరగా చూసి చదవడంగాని, టీవీ దగ్గరగా చూస్తుంటే వారికి కచ్చితంగా కంటి చూపు దోషం ఉన్నట్టే. వారిని వెంటనే వైద్యులకు చూపించాలి. పిల్లలు ఆడుకునేటప్పుడు చెట్లు కొమ్మలు, ఆకులు, పుల్లలు కళ్లకు తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. కంటి చూపు మెరుగుపరుచుకోవడానికి ఎ విటమిన్ చాలా అవసరం. ముఖ్యంగా బొప్పాయి, క్యారెట్, చేప, ఆకు కూరలలో అధికంగా ఉంటుంది. వీటిని ఎక్కువగా తీసుకోవాలి. కంటికి సంబంధించి వైద్యులను సంప్రదించకుండా ఎలాంటి మందులు వాడకూడదు, కంటిలో వేయకూడదు.

● ఏలూరు క్రైం

పోలీసు పాఠశాలలో..

ఏలూరు క్రైం: సురేష్‌బహుగుణ ఇంగ్లీషు మీడియం పోలీసు స్కూలులో ఏఎస్పీ వి.రత్న జాతీయ జెండా ఎగురవేశారు. ఏఆర్ ఏఎస్పీ ఎం.మహేష్‌కుమార్ ఏఆర్ హెడ్ క్వార్టర్స్‌లో జాతీయ జెండా ఎగురవేశారు. స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ పి.భాస్కరరావు, సీఐ ఎస్‌సీహెచ్.కొండలరావు, ఏఆర్ డీఎస్పీ బి.చంద్రశేఖర్ పాల్గొన్నారు.

నెహ్రూ యువ కేంద్రలో..

నెహ్రూ యువ కేంద్ర కార్యాలయం వద్ద ప్రోగ్రాం ఇన్‌చార్జ్ ఎంవీ.శివకుమార్ జాతీయ జెండా ఎగురవేశారు. జాతీయ సేవా వలంటీర్లు, యువజన మహిళా మండలి సభ్యులు పాల్గొన్నారు. ఆగస్టు ఒకటి నుంచి 15 వరకు స్వచ్ఛత పక్షోత్సవాల్లో నిర్వహించిన కార్యక్రమాలు వివరించారు.


అంబికకు గాజుల అలంకారం


విద్యాలక్ష్మిగా సౌభాగ్యలక్ష్మి


వన ఆంజనేయుడు


కార్యసిద్ధి ఆంజనేయుడు

అమ్మవార్లకు ప్రత్యేక అలంకారం

ఏలూరు రూరల్: శ్రావణమాసం మంగళవారాన్ని పురస్కరించుకుని నగరంలోని పలు ఆలయాల్లో విశేష పూజలు, ప్రత్యేక అలంకారాలు నిర్వహించారు. కుంకుమ, ప్రత్యేక పూజలు చేశారు. సత్రంపాడు అంబికా దేవి ఆలయంలో అమ్మవారిని 50వేల గాజులతో అలంకరించి విశేష అర్చనలు నిర్వహించారు. మహిళలు భక్తిశ్రద్ధలతో కుంకుమ పూజలు నిర్వహించారు. అశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. సత్రంపాడు సౌభాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయంలో శిఖర కుంభాభిషేక శ్రావణమాస మహోత్సవాలు సందర్భంగా మంగళవారం అమ్మవారిని విద్యాలక్ష్మిగా అలంకరించారు. అర్చకులు వారణాశి రాఘవేంద్రశర్మ ఆధ్వర్యంలో విశేష పూజలు నిర్వహించారు. మహిళలు భక్తి శ్రద్ధలతో కుంకుమ పూజలు చేశారు. దొండపాడు దత్త క్షేత్రంలో కార్యసిద్ధి ఆంజనేయ స్వామికి తమలపాకులు పూజ, గంధ సింధూరంతో అర్చనలు, వివిధ రకాల ఫల, పుష్పాలతో అలంకరించి విశేష పూజలు చేశారు. అశోక్‌నగర్ దాసాంజనేయుని కోవెలలో మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని వనం ఆంజనేయుడిగా అలంకరించారు. పుష్పాలతో త్రివర్ణ పతాకం రంగులతో స్వామిని సుందరంగా అలంకరించారు. భక్తులను ఈ అలంకారం విశేషంగా ఆకట్టుకుంది.

ప్రకృతి సంపదను పరిరక్షించాలి

ఏలూరు రూరల్: ప్రకృతి సంపదను పరిరక్షించాలని దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ సీహెచ్.చంద్రశేఖర్ అన్నారు. పవరుపేటలోని దేవాదాయశాఖ కార్యాలయం ఆవరణలో ఆధ్వర్యంలో వనం-మనం కార్యక్రమం నిర్వహించారు. దేవతా వృక్షాలైన వేప, ఉసిరి, రావి, ఔదాంబరం, మామిడి, మారేడు, కదంబం, రుద్రాక్ష, బాదం, జమ్మి, జిల్లేడు, బొగడ, గంధం, సంపంగి, పారిజాత, నాగ లింగం వృక్షాలను నాటి నీరు పోశారు. కార్యక్రమంలో ఈవో కిషోర్‌కుమార్, ధర్మకర్తలు ఈతకోట శ్రీనివాసరావు, పోకూరి కిషన్, గూండాల రేణుక, సి.హెచ్.దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.


మొక్కలు నాటుతున్న దేవాదాయ శాఖ ఉద్యోగులు





● మార్కెట్ ధరలు

ఏలూరు రైతు బజారులో
మంగళవారం నాటి
కూరగాయల ధరలు

కిలోల్లో..	రూ.
టమాటా	50-00
వంగ	20-00
బెండ	18-00
మిర్చి	28-00
కాకర	20-00
బీర	14-00
క్యాబేజి	20-00
క్యారెట్	38-00
దొండ	20-00
బంగాళదుంపలు	13-00
ఉల్లిపాయలు	30-00
దోస	14-00
ఆనప	12-00
పొట్లకాయ	12-00
అరటి	4-00
చిక్కుడు	32-00
గోరుచిక్కుడు	24-00
చామదుంపలు	30-00
మునగ	4-00
ఆకుకూరలు (కట్ట)	3-00
కంద	24-00
బీట్‌రూట్	36-00
కీరదోస	32-00
ఫ్రెంచ్‌బీన్స్	80-00
రైస్	34-00
కందిపప్పు	63-00
మినపప్పు	72-00
పెసరపప్పు	71-00
చింతపండు	100-00
ఆయిల్	59-00

- ఏలూరు టూటౌన్

హలో 'ఆంధ్రజ్యోతి'

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

ఏలూరు సిటీ : 99854 01668
ఏలూరు అర్బన్ : 9848220735
ఏలూరు క్రైం : 9848238482
ఏలూరు రూరల్ : 9441556656
ఏలూరు టూటౌన్ : 9247855290

సినిమా గైడ్ :

ఏలూరు:

విజయలక్ష్మి (వీ-మాక్స్-1)	నేనే రాజు.. నేనే మంత్రి
విజయలక్ష్మి (వీ-మాక్స్2)	గ్రీన్‌కార్డు
అంబికా స్క్రీన్ 1	దర్శకుడు
అంబికా స్క్రీన్ 2	జయ జానకి నాయక
అంబికా స్క్రీన్ 3	టాయ్‌లెట్
మినీ సత్యనారాయణ	లై
సత్యనారాయణ	గౌతమ్‌నంద
సాయి బాలాజీ	జయ జానకి నాయక
బాలాజీ	లై
క్రాంతి	ఇదేం దెయ్యం

మువ్వన్నెల జెండా రెపరెపలు


భాష్యం విద్యార్థుల ప్రదర్శన


దేశభక్తుల వేషధారణలో విద్యార్థులు


ఎన్‌సిసి మేజర్ డాక్టర్ సెలీన్‌రోజ్


జెండా ఆవిష్కరించిన ఎంపీ మాగంటి బాబు


స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొన్న న్యాయమూర్తులు

ఏలూరు సిటీ: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లా పౌరసంబందాధికారి కార్యాలయంలో మంగళవారం సహాయ సంచాలకులు వి.భాస్కనరసింహం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. త్యాగధనులను స్మరించుకోవడం స్ఫూర్తినిస్తుందన్నారు. డివిజనల్ పౌరసంబందాధికారి ఆర్‌వీఎస్ రామచంద్రరావు, ఆడియోవిజువల్ సూపర్‌వైజరు రామలింగేశ్వరరావు, సహాయపౌర సంబందాధికారులు ఐ.సాయిబాబా, సీహెచ్‌కె దుర్గాప్రసాదలింగం, టి.నాగేశ్వరరావు, కెటిఎంకెఎస్ఎన్.రాజు, సిబ్బంది జి.గంగాజలం, ఆర్.మల్లిబాబు, ఎం.సురేష్‌కుమార్ పులి వినాయకబాబు, పత్తి సాగర్, రాగోలు దుర్గారావు, టి.బాబూరావు, ఎం.మల్లేశ్వరి, వి.వెంకటలక్ష్మి, ఎం.ఆయేషా, జిలాని, జంగాల రాజేష్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.

ఆఫీసర్స్ క్లబ్‌లో కలెక్టర్ భాస్కర్ జాతీయ పతాకం ఆవిష్కరించారు. కొమ్మారెడ్డి మాధవరావు, పర్వతనేని పూర్ణచంద్రరావు, జోషి, తదితరులు పాల్గొన్నారు.

విద్యాసంస్థల్లో జెండా పండుగ

ఏలూరు అర్బన్: నగరంలోని విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాల్లో స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండా ఎగురవేసి విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు. స్వాతంత్ర్య సముపార్జనలో దేశభక్తుల త్యాగనిరతిని కొనియాడారు. విద్యార్థులకు పోటీలు నిర్వహించి బహుమతులు పంపిణీ చేశారు. స్వాతంత్ర్యోద్యమ ఘట్టాలను వివరిస్తూ సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు.

పడమరవీధి లిటిల్‌బడ్స్ స్కూలులో ఎమ్మెల్యే బడేటి బుజ్జి, ఏఎంసి చైర్మన్ పి.నిరంజన్, కార్పొరేటర్లు డి.రాజేశ్వరరావు, వి.త్రినాథ్, హెచ్‌ఎం హరిరామ్, రత్నమాణిక్యం పాల్గొన్నారు. బ్రిలియంట్స్ ఇంగ్లీషు మీడియం స్కూలులో జి.జోగిరాజు, ఆశ్రం వైద్యుడు పద్మరాజు, స్కూల్ డైరెక్టర్ జి.రవికుమార్ పాల్గొన్నారు. శనివారపుపేట ప్రభుత్వబాలుర గృహంలో సూపరింటెండెంట్ టి.మధుసూదనరావు, డిప్యూటీ సూపరింటెండెంట్ సిహెచ్ వెంకటపతిరాజు పాల్గొన్నారు. ఏలూరు కో-ఆపరేటివ్ హౌస్ మార్ట్‌గేజ్ సొసైటీ కార్యాలయంలో అధ్యక్షుడు గురజాడ శ్రీకాంత్ జెండావిష్కరణ చేశారు. విద్యానగర్ శ్రీచైతన్య టెక్నోస్కూలులో మానవత సోషల్ సర్వీస్ సెంటర్ రీజనల్ చైర్మన్ దేవినేని భాస్కరరావు జెండా ఎగురవేశారు. ప్రిన్సిపాల్ కెఎస్ఎస్ మాధవ్, సీహెచ్ ఉదయ్‌భాస్కర్ పాల్గొన్నారు. ఇండో-ఇంగ్లీషు స్కూలులో చైర్మన్ ఏవీఎన్ రాజు, చిన్మయా మిషన్ మాతాజీ పూర్వి చైతన్య, ప్రిన్సిపాల్ ఇబివి ప్రసాద్ పాల్గొన్నారు. నెల్లూరు రవీంద్రభారతి స్కూలులో బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ పి.గోవిందరాజు జాతీయ జెండా ఆవిష్కరించారు. ఎ.శ్రీనివాస్, సీహెచ్ సౌజన్య, ప్రిన్సిపాల్ శాస్త్రి పాల్గొన్నారు. ఆర్‌ఆర్‌పేట సంతోషినగర్ శ్రీశర్వాణి హైస్కూలులో హెచ్‌ఎం సత్యశారద, కార్పొరేటర్ బి.వెంకటరత్నం పతాకావిష్కరణ చేశారు. బెనర్జీపేట భాష్యం స్కూలులో కార్పొరేటర్ కె.వేణుగోపాల్, హెచ్‌ఎం జి.కోటేశ్వరరవు, బి.సంధ్యారాణి పాల్గొన్నారు. లోక్‌సత్తాపార్టీ ఏలూరు నగరశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో గాంధీ మహాత్ముని చిత్రపటానికి పూలమాలలు వేశారు. లోక్‌సత్తా నగరశాఖ అధ్యక్షుడు పి.సన్యాసిరాజు, సీహెచ్ భీమేశ్వరరావు, శివరామకృష్ణ, చంద్రశేఖర్‌రావు పాల్గొన్నారు. సిద్ధార్థ విద్యాసంస్థల్లో బి.మురళీకృష్ణ, కోనేరు సురేష్‌బాబు పాల్గొన్నారు. శాంతినగర్ శ్రీభారతి విద్యాసంస్థల చైర్మ న్ అన్నపనేని రవికుమార్ జెండావందనం చేశారు. ప్రిన్సిపాల్ ఎం.శ్యామ్‌సుందర్‌రెడ్డి, ఎలిమెంటరీ హైస్కూలు, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

సెయింట్‌థెరిస్సా మహిళాకళాశాలలో ఎన్‌సిసి 19 (ఎ) బెటాలియన్ మేజర్ పీఎం సెలీన్‌రోజ్ జాతీయ జెండా ఎగురవేశారు. ఆమె మాట్లాడుతూ స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్న మహిళా నాయకుల పోరాట స్ఫూర్తిని వివరించారు. స్వాతంత్ర్యోద్యమ సమయంలో సరోజినినాయుడు, దుర్గాభాయి దేశ్‌ముఖ్ వంటి మహిళలు చురుకైన పాత్ర పోషించారన్నారు. ప్రిన్సిపాల్ సిస్టర్ మెర్సీ, సిస్టర్ మరియట్టా డిమెల్లో, సిస్టర్ గ్రాసియానా, బ్రహ్మేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

నగర పాలక సంస్థ కార్యాలయం వద్ద

ఏలూరు టూటౌన్: దేశ సర్వ మత సామరస్యాన్ని కాపాడుకోవడం అందరి బాధ్యతని ఎంపీ మాగంటి బాబు అన్నారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో మాగంటి బాబు జాతీయ జెండా ఆవిష్కరించారు. మేయర్ షేక్ నూర్జహాన్ మాట్లాడుతూ నగరంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామన్నారు. డిప్యూటీ మేయర్ నా యుడు పోతురాజు, ఎస్ఎంఆర్ పెదబాబు, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

కోర్టు ఆవరణలోని బార్ భవనం వద్ద బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అబ్బినేని విజయకుమార్ జాతీయ జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్జి జి.సునీత, న్యాయమూర్తులు పాల్గొన్నారు. ఎస్సీ, ఎస్టీ బహుజన రైట్స్ ప్రొటెక్షన్ సొసైటీ ఆధ్వర్యంలో ఆర్ఎస్ఆర్ ఫౌండేషన్ కార్యాలయంలో సొసైటీ చైర్మన్ మేతర అజయ్‌బాబు జాతీయ జెండా ఎగురవేశారు. బీజేపీ నగర శాఖ ఆధ్వర్యంలో కావ్య పబ్లిక్ స్కూలులో అధ్యక్షుడు నాగం శివ జాతీయ జెండా ఆవిష్కరించారు. జిల్లా ఉపాధ్యక్షుడు ముద్దాని దుర్గారావు, గాది రాంబాబు, నడపన దాన భాస్కరరావు, కార్యదర్శి భీమవరపు సుబ్రహ్మణ్యం, ఉలవల సాయికృష్ణ, మరకా రామకృష్ణప్రసాద్, మారుబరిక శ్రీనివాసరావు, ఎం.జ్యోతికుమార్, కనకం జ్ఞానేశ్వర్, జి.సర్వేశ్వరరావు, బర్మా లక్ష్మణరావు పాల్గొన్నారు.


పోలీసు శిక్షణ కేంద్రం వద్ద ప్రసంగిస్తున్న ఏఎస్పీ రత్న

ఏపీ ఎంఆర్‌పిఎస్ కార్యాలయంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొలిమేర హరికృష్ణ జాతీయ జెండా ఎగురవేశారు. జోనల్ మునిసిపల్ ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయంలో యూనియన్ గౌరవ అధ్యక్షుడు బండి వెంకటేశ్వరరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. సీపీఐ కార్యాలయంలో జిల్లా కార్యదర్శి డేగా ప్రభాకర్ పతాకావిష్కరచేశారు. 19వ డివిజన్‌లో నగర కార్యదర్శి పుప్పాల కన్నబాబు జాతీయ జెండా ఆవిష్కరించారు. ఏపీ మహిళా సమాఖ్య కార్యాలయంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నెక్కంటి జగదాంబ, గాళ్ళ శారద జాతీయ జెండా ఎగురవేశారు. జిల్లా గ్రంథాలయంలో ఎమ్మెల్సీ రాము సూర్యారావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ జయవరపు శ్రీరామ్మూర్తి జాతీయ జెండా ఎగురవేశారు. కార్యబాలల శాఖ గ్రంథాలయంలో జిల్లెళ్ళమూడి నరసింహరావు పతాకావిష్కరణ చేశారు.

పోలీస్ స్టేషన్లలో

ఏలూరు క్రైం: నగరంలోని పోలీస్‌స్టేషన్లలో అధికారులు జాతీయ జెండాలు ఎగురవేశారు. టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో సీఐ జి.మధుబాబు, వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్ఐ ఎన్.రాంబాబు, రూరల్ పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్ఐ ఎంవీ.సుభాష్ జాతీయ జెండా ఎగురవేశారు.

పెదవేగి డీటీసీలో..

పెదవేగి పోలీసు శిక్షణ కేంద్రంలో ప్రిన్సిపల్, అదనపు ఎస్పీ వి.రత్న జాతీయ జెండా ఎగురవేశారు. శిక్షణ పొందుతున్న కానిస్టేబుళ్ళనుద్దేశించి మాట్లాడుతూ ప్రజల స్వాతంత్ర్య స్వేచ్ఛను కాపాడాల్సిన బాధ్యత పోలీసులపై ఉందన్నారు. కార్యక్రమంలో డీటీసీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.


ఎస్సీ, ఎస్టీ బహుజన రైట్స్ నేతలు


ఏపీ ఎంఆర్‌పీఎస్ నేతలు


జాతీయ పతాకం ఆవిష్కరిస్తున్న సీఐ మధుబాబు


ఎస్పీ క్యాంపు కార్యాలయం వద్ద పతాకావిష్కరణ

మినీ లోకం



ఇదేదో ముందే చెప్పింటే రాజీనామా చేసేవాణ్నే కాదు మేడమ్...!

సమాచారం..

ఉష్ణోగ్రతలు :	గరిష్ఠం	కనిష్ఠం
ఏలూరు	34	25
భీమవరం	34	25
తణుకు	34	25
తాడేపల్లిగూడెం	34	25
నరసాపురం	34	25
పాలకొల్లు	34	25
నిడదవోలు	34	25
కొవ్వూరు	35	24
జంగారెడ్డిగూడెం	35	24

ద్వారకా తిరుమల గదుల సమాచారం (ఖాళీలు)

టీటీడీసదనం	9
రాణి చిన్నయమ్మారావు సదనం	20
మావులేటి సదనం	5
ఆళ్వార్ సదనం	16
బాలాజీ సదనం	3
ఆండాళ్ సదనం	2
పద్మావతి సదనం	1
ధర్మ అప్పరాయ సదనం	99
కాటేజీలు	13

రాత్రి 8 గంటల వరకు అందిన సమాచారం

ఫోన్ నెంబర్ : 08829 271427

చికెన్ ధరలు

ఫారం ధర	73.00
లైవ్ రిటైల్	87.00
విత్ స్కిన్	122.00
స్కిన్ లెస్	144.00

గుడ్డు ధర ఒక్కింటికి రూ. 3.57

బంగారం, వెండి ధరలు (నరసాపురం)

24 క్యారెట్ల బంగారం (10 గ్రాములు)	: 29,840
22 క్యారెట్ల బంగారం (10 గ్రాములు)	: 27,458
వెండి (కేజీ)	: 40,253

అపరాల ధరలు (తాడేపల్లిగూడెం)

	కిలో ధర
కందిపప్పు (నెంబర్ వన్)	రూ. 65
మినపప్పు	రూ. 65
శనగపప్పు	రూ. 75
వేపుడు శనగపప్పు	రూ. 90
పెసర పప్పు	రూ. 70

బయెూ రుణం..

రుణం కావాలంటే ఇంటర్వ్యూకు తప్పనిసరి

నేటి నుంచి మండలాల వారీ ఇంటర్వ్యూలు

బయెూమెట్రిక్ వేస్తేనే రుణానికి అర్హత

తాడేపల్లిగూడెం రూరల్: రుణం కావాలంటే హాజరు వేయండి... అదీ కూడా బయెూహాజరు, వచ్చిన వారి వేలిముద్రలు వేసిన తరువాతే ఇంటర్వ్యూలు నిర్వహించాలి, దీంతో అనధికారికంగా బయట నుంచి లాబీయింగ్ చేసే వారికి రుణాలు ఇచ్చే పద్ధతికి అధికారులు చెక్‌పెట్టారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కార్పొరేషన్‌ల రుణాల కోసం దరఖాస్తుచేసుకున్న అభ్యర్థుల ఇంటర్వ్యూలకు ఈ రకమైన నిబంధన పెట్టారు. అదీ కూడా వారికి కేటాయించిన రోజులో వేస్తేనే రుణానికి అర్హతగా తీసుకుంటారు. దీంతో బయెూమెట్రిక్ హాజరు తప్పనిసరిగా వేసేందుకు మండలాల వారీగా ప్రణాళికలు రూపొందించారు. ఈనెల 16 నుంచి 31వ తేదీ వరకు ఇప్పటికే ప్రణాళికలు రూపొందించారు. ఫలితంగా అనధికారికంగా లాబీయింగ్ చేసి రుణాలు పొందాలనుకున్న వారికి చెక్‌పెట్టేదిశగా ఈ కార్యక్రమం ఊతమిస్తుందని అధికారులు భావిస్తున్నారు.

ఆధార్‌తో హాజరు....

రుణం కోసం దరఖాస్తుచేసుకున్న అభ్యర్థి ఆధార్ కార్డుతో అభ్యర్థి వచ్చాడా లేదా అనే హాజరును ఆన్‌లైన్‌లో అప్‌డేట్ అవుతుంది. దీంతో దరఖాస్తుచేసుకున్న అభ్యర్థి తన వేలిముద్రలు వేయాల్సి వస్తుంది. ఫలితంగా దరఖాస్తుచేసుకున్న అభ్యర్థి తప్పనిసరిగా ఇంటర్వ్యూలకు హాజరు కావల్సిన పరిస్థితి నెలకొంది.

ఒకేరోజు లబ్ధిదారుడి ఎంపిక

జిల్లాలో ఉన్న అన్ని మండలాల్లో ఒకే సమయంలో ఇంటర్వ్యూలు నిర్వహించి అర్హత గల అభ్యర్థులను ఏ రోజుకు ఆరోజు నిర్ధారించేలా సాఫ్ట్‌వేర్ రూపొందించారు. ఇంటర్వ్యూ జరిగిన రోజు రాత్రి 12గంటల వరకూ దాన్ని అప్‌డేట్ చేయాల్సి ఉంది. దీంతో మధ్యలో వేరొకరి లాబీయింగ్‌తో పేరు మార్పుచేయాలనుకునే వెసులుబాటుకు తెరపడింది.

ఈ సారైనా అర్హులకు అందించేందుకు..

గతంలో ఇచ్చిన రుణాల్లో రాజకీయ నాయకులు, బ్యాంకర్లు తమకు నచ్చిన వారికి రుణాలు ఇప్పించడంతో అర్హత గల చాలా మంది రుణాలు పొందలేక తీవ్ర ఇబ్బందులు పడ్డారు. దీంతో ప్రణాళికాబద్ధంగా నిష్పక్షపాతంగా వ్యవహరించి అర్హులకు రుణాలు ఇప్పించే దిశగా అధికారులు ప్రణాళికలు రూపొందించారు.

మద్ది ఆంజనేయ స్వామికి భక్తుల తాకిడి

జంగారెడ్డిగూడెం టౌన్ : గుర్వాయిగూడెం గ్రామంలో మద్ది ఆంజనేయస్వామి ఆలయంలో మంగళవారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారి ఆలయానికి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి మొక్కులను తీర్చుకున్నారు. స్వామి వారికి అత్యంత ప్రీతికరమైన తమలపాకుల పూజలు, అష్టోత్తర పూజలు నిర్వహించారు. అలాగే అన్నప్రాసనలు, వాహన పూజలు చేయించుకున్నారు. స్వామి వారి నిత్యాన్నదాన సత్రంలో సుమారు 1280 మంది భక్తులకు అన్నదానం నిర్వహించారు.

స్వామివారికి ఆదాయంగా పూజాటిక్కెట్లు అమ్మకం వలన రూ.40,355, ప్రసాదాలు ద్వారా రూ.72,275, అన్నదాన విరాళాల ద్వారా రూ.32,077, స్వామి వారి ఫొటోలు, యంత్రాలు, తదితరాల ద్వారా రూ.14,510



నిత్యాన్నదాన సత్రంలో భక్తులు

మొత్తం కలిపి రూ.1,59,217 ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈవో పి.విశ్వనాథరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు కేదాసు అర్జునరావు, మానుకొండ వెంకటరెడ్డి , అధిక సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

గోదావరిలో యువకుడి గల్లంతు

ఆత్రేయపురం: బొబ్బర్లంక బ్యారేజీ వద్ద స్నానానికి వెళ్లిన ఒక యువకుడు గల్లంతయ్యాడు. తాడేపల్లిగూడెంకు చెందిన గుంజే ఉపేంద్ర(25) ప్రమాదవశాత్తు గల్లంతయ్యాడు. ఉపేంద్ర హైదరాబాద్‌లోని ఒక విద్యాసంస్థలో కంప్యూటర్ సెక్షన్‌లో పనిచేస్తున్నాడు. సెలవుదినాలు కావడంతో స్వగ్రామం చేరుకున్నాడు. తన మిత్రుడు వైన్‌షాపులో పనిచేస్తున్న అచ్యుతకుమార్‌తో కలిసి రాజమండ్రి పరిసరాలను వీక్షించేందుకు మంగళవారం ఉదయం పయనమయ్యారు. మార్గంమధ్యలో పనులు పూర్తిచేసుకుని పిచ్చుకలంక పర్యాటక అందాలను, గోదావరి ప్రాంతాన్ని కనులారా వీక్షించారు. సాయంత్రం 6గంటల సమయంలో కాటన్ బ్యారేజీ 70వ గేటువద్ద అన్నపూర్ణమ్మ ఆలయం సమీపంలో బ్యారేజీ దిగువన స్నానమాచరించేందుకు ఉపేంద్ర, అచ్యుతకుమార్ గోదావరిలోకి దిగారు. గోదావరి ఉధృతంగా ఉండడంతో ఉపేంద్ర గల్లంతయ్యాడు. అచ్యుతకుమార్ తప్పించుకుని బయటపడ్డాడు. వెంటనే స్థానిక జాలర్లతో గాలింపు చర్యలు చేపట్టారు. ఉపేంద్ర గల్లంతుపై పోలీసులకు సమాచారం అందించారు. ఈవిషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పిచ్చుకలంక గోదావరి వద్దకు చేరుకుని బోరున విలపించారు. కాగా ఇదే ప్రాంతంలో స్నానానికి దిగిన పలువురు పర్యాటకులు గతంలో గల్లంతై మృత్యువాత పడ్డారు. సంఘటనా స్థలాన్ని ఎస్ఐ జేమ్స్ రత్నప్రసాద్ పరిశీలించి గల్లంతైన ఉపేంద్ర కోసం మత్స్యకారుల సహాయంతో గాలింపు చర్యలు చేపడుతున్నారు.



వినూత్న వేడుక

నిడమర్రు మండలం బావాయిపాలెంలోని సాధనా స్కూల్‌లో స్వాతంత్ర్య వేడుకలు వినూత్నంగా నిర్వహించారు. పాఠశాలలో జాతీయ జెండాను ఎగుర వేసిన అనంతరం పాఠశాల విద్యార్థులు భారతదేశం పటం ఆకారంలో ఉండి భారతమాతాకి జై అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమాల్లో సాధనా స్కూల్ గౌరవాధ్యక్షులు నడింపల్లి నరసింహారావు, నడింపల్లి అనిల్,నారాయణ మురళీ,మధు పాల్గొన్నారు.

- నిడమర్రు

శశి అధ్యాపకుల వితరణ

ఉండ్రాజవరం: వేలివెన్ను గ్రామం సీతారాంపేటలో 60 మంది పేద విద్యార్థుకు శశి జూనియర్ కాలేజి అధ్యాపకులు 10 వేల రూపాయల విలువైన నోట్ పుస్తకాలు గ్రామ సర్పంచ్ మండవిల్లి సుబ్బారావు చేతుల మీదగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత ఫలితాలను సాధించాలని చెప్తూ ఈ సహాయ కార్యక్రమం చేసిన శశి అధ్యాపకులైన డాక్టర్ శంకరశర్మ, సుధీర్, చక్రధర్‌రెడ్డి, మస్తాన్‌రెడ్డి, వెంకటరెడ్డి, రవీంద్రబాబు, సుధాకర్ తదితరులను అభినందించారు. విద్యార్థులకు పుస్తకాలతో పాటు పెన్నులు, పెన్సిళ్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 5, 7

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): విద్యార్థులకు అడ్మిషన్లు లభిస్తాయి. ఫలితాలు ఉల్లాసం కలిగిస్తాయి. సోదరీ, సోదరుల విషయాల్లో శుభ పరిణామాలు సంభవం. ఒక సమాచారం ఉల్లాసం కలిగిస్తుంది. ప్రేమలు ఫలిస్తాయి.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): ఇల్లు, స్థల సేకరణ ప్రయత్నాలు ఫలిస్తాయి. అనుకున్న డబ్బు సకాలంలో చేతికి అందుతుంది. ఇంటి కోసం విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం.

మిథునరాశి: (మే21-జూన్21): విద్యాసంస్థల్లో ప్రవేశంపై ఒక నిర్ణయానికి వస్తారు. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లకు అనుకూలం. వాహనాల కొనుగోలుకు అనుకూల సమయం. కీలకమైన మెయిల్స్, పత్రాలు అందుకుంటారు. కొత్త పరిచయాలు ఏర్పడతాయి.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): ఆర్థిక వ్యవహారాలకు సంబంధించిన ఒత్తిడి తగ్గుతుంది. వేడుకలు, శుభకార్యాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. ఫొటోగ్రఫీ, గ్రానైట్, గ్రాఫిక్స్, రచనా రంగాల వారికి ప్రోత్సాహకరం.

సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): పొదుపు పథకాలు, పెట్టుబడులపై దృష్టి సారిస్తారు. శుభకార్యాలు, వేడుకలు ఉల్లాసం కలిగిస్తాయి. సహకార సంఘాలు, బ్యాంకులతో పనులు పూర్తవుతాయి. బృంద కార్యక్రమాల్లో కీలక పాత్ర పోషిస్తారు.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): ప్రముఖులను కలుసుకుంటారు. వృత్తి, వ్యాపారాల్లో గత అనుభవంతో లక్ష్యాలు సాధిస్తారు. సినీ, రాజకీయ, ప్రభుత్వ రంగాల వారు గౌరవ పదవులు అందుకుంటారు. సంకల్పం నెరవేరుతుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): వివాహాది శుభకార్యాలు, సమావేశాల్లో కీలకపాత్ర పోషిస్తారు. ఆర్థికపరమైన వ్యూహాలు, ప్రణాళికలు అమలు చేస్తారు. బంధుమిత్రుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. సంకల్పం నెరవేరుతుంది.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): రుణాలు, పెట్టుబడుల విషయంలో పెద్దల సహకారం లభిస్తుంది. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. రుణాలు మంజూరవుతాయి. ఇంక్రిమెంట్లు లభిస్తాయి. సంస్మరణల్లో పాల్గొంటారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): వివాహాది శుభకార్యాల్లో పాల్గొంటారు. శ్రీవారు, శ్రీమతి వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది. స్పెక్యులేషన్లు లాభిస్తాయి. ప్రియతముల నుంచి శుభ సందేశాలు అందుకుంటారు. రక్షణ, న్యాయ రంగాల వారికి శుభప్రదం.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): వ్యవసాయం, వ్యాపార రంగంలోని వారికి నిధులు సర్దుబాటవుతాయి. సహోద్యోగుల ఆంతరంగిక విషయాలు చర్చకు వస్తాయి. విందు, వినోదాలతో ఉల్లాసంగా గడుపుతారు. ఉద్యోగుల నియామకాలకు అనుకూలం.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): ప్రేమానుబంధాలు బలపడతాయి. చిన్నారులు, ప్రియతముల విషయాల్లో శుభ పరిణామాలు సంభవం. పెట్టుబడులు లాభిస్తాయి. వివాహాది, శుభకార్యాల్లో పాల్గొంటారు. సంకల్పం నెరవేరుతుంది.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): గృహారంభ, ప్రవేశాలకు అనుకూలం. వేడుకలకు ఏర్పాట్లు చేస్తారు. సీట్లు, స్థలం మార్పు కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. చేపట్టిన పనులు పట్టుదలతో పూర్తిచేస్తారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

వేర్వేరు కారణాలతో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ముగ్గురి మృతి

ఏలూరుక్రైం : వేర్వేరు కారణాలతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ముగ్గురు మంగళవారం మృతి చెందారు. ఆశ్రం ఆస్పత్రిలో ఒకరు, ఏలూరు ప్రభుత్వాస్పత్రిలో మరో ఇద్దరు మృతి చెందారు.

● రైలు నుంచి జారిపడిన యువకుడు..

రైలులో ప్రయాణిస్తున్న ఒక యువకుడు ప్రమాదవశాత్తూ జారిపడి తీవ్ర గాయాలకు గురై ఏలూరు ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. మృతుడు అపస్మారక స్థితి నుంచి కోలుకున్న తరువాత ఇచ్చిన సమాచారం ప్రకారం తూర్పుగోదావరి జిల్లా నందూరు గ్రామానికి చెందిన దుర్గాప్రసాద్ (25)గా మాత్రమే చెప్పగలిగాడు. తుని మండలం గాని, సామర్లకోట మండలంగాని అయ్యి ఉండవచ్చని ప్రాథమికంగా భావిస్తున్నారు. ఈనెల 12వ తేదీ అర్ధరాత్రి రైలులో ప్రయాణిస్తూ ఏలూరు రైల్వేస్టేషన్ పరిధిలోని అలుగులగూడెం వద్ద రైలు నుంచి జారిపడ్డాడు. తీవ్రగాయాలకు గురై అపస్మారక స్థితిలో ఉన్న అతనిని ఏలూరు ప్రభుత్వాసుపత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. ఆసుపత్రి వైద్యులు ఎంఎల్‌సీగా నమోదు చేసి ఆసుపత్రి అవుట్ పోస్టు పోలీసులకు సమాచారం ఇచ్చారు. రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుడి వివరాలు తెలిసిన వారు రైల్వే ఏఎస్‌ఐ పి.సైమాన్, 99892 19559కు సమాచారం అందించాలని రైల్వే పోలీసులు కోరారు.

● కాలిన గాయాలతో మహిళ..

కాలిన గాయాలతో ఏలూరు ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న ఒక మహిళ మంగళవారం మృతి చెందింది. నరసాపురం మండలం చిట్టవరానికి చెందిన మల్కీపుర రాణి (23) ఈనెల 8వ తేదీన కాలిన గాయాలతో ఏలూరు ప్రభుత్వాసుపత్రిలో చేరింది. అప్పటి నుంచి చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందింది. వైద్యులు ఎంఎల్‌సీగా నమో దు చేసి ఆసుపత్రి అవుట్ పోస్టు పోలీసులకు సమాచారం ఇచ్చారు.

● మద్యం తాగవద్దన్నందుకు పురుగుల మందు తాగాడు..

ఇరగవరం/ ఏలూరు క్రైం: తాగుడికి బానిసైన కొడుకు బాగుపడాలని తండ్రి మందలించగా మనస్తాపానికి గురైన కుమారుడు పురుగుల మందుతాగి మృతి చెందిన సంఘటన రేలంగి శివారు గవళ్లపాడులో చోటు చేసుకుంది. ఎస్‌ఐ గుబ్బల శ్రీనివాస్ తెలిపిన వివరాలు ప్రకారం గవళ్లపాడుకు చెందిన మిడతా వెంకటేశ్వరరావు వ్యవసాయదారుడు. అతనికి మిడతా జగదీష్ మణికంఠ (23) అనే కుమారుడు ఉన్నాడు. మూడు సంవత్సరాల క్రితం ఇతర దేశాలకు వెళ్లి మూడు నెలల క్రితం ఇంటికి వచ్చాడు. అప్పటి నుంచి స్నేహితులతో ప్రతీ రోజూ మద్యం తాగి ఇష్టానుసారంగా తిరుగుతుండడంతో ఇదేం పని అంటూ తండ్రి మందలించాడు. దీంతో ఈనెల 12వ తేదీన ఎవరులేని సమయంలో ఇంటిలో పురుగుల మందు తాగి అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయాడు. చుట్టుపక్కల వారు గమనించి తల్లిదండ్రులకు చెప్పడంతో స్థానిక ఏరియా ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం ఏలూరు ఆశ్రం ఆసుపత్రికి తరలించగా చికిత్స మృతి చెందాడు. ఇరగవరం ఎస్‌ఐ జి.శ్రీనివాస్ ఆధ్వర్యంలో హెడ్ కానిస్టేబుల్ ఆర్.కొండలరావు ఆశ్రం ఆసుపత్రికి వెళ్లి శవ పంచనామా నిర్వహించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వృద్ధుడి దారుణ హత్య

చేతబడి అనుమానంతో చంపిన సమీప బంధువు..?

కన్నాయిగుట్ట సమీపంలో ఘటన


ముత్యాలు మృతదేహం

వేలేరుపాడు : 65 ఏళ్ళ వృద్ధుడిని పాశవికంగా మెడ నరికి హత్య చేసిన సంఘటన మంగళవారం వేలేరుపాడు మండలం కన్నాయిగుట్ట గ్రామ సమీపంలో జరిగింది. గ్రామానికి చెందిన కారం ముత్యాలు (65)లను జామాయిల్ తోటలో మంగళవారం మధ్యాహ్నం వేటకత్తులతో నరికి చంపారు. అయితే ఈ దారుణానికి పాల్పడింది మృతుడి బంధువేనని విశ్వసనీయంగా తెలిసింది. ముత్యాలును అతని బంధువైన ఒక యువకుడు జామాయిల్ తోటకు తీసుకెళ్ళి అధికంగా మద్యం తాగించి అప్పటికే సిద్ధంగా ఉంచుకున్న వేటకత్తితో మెడపై నరికి చంపినట్టు సమాచారం. అనంతరం ఈ విషయాన్ని గ్రామంలోని ఒక వ్యక్తికి ఫోన్ చేసి తానే హత్య చేసినట్టు చెప్పి మృతదేహం ఉన్న ప్రదేశాన్ని తెలపడంతో ఆ వ్యక్తి మరికొందరితో కలిసి ఆ ప్రాంతానికి వెళ్ళి చూడగా ముత్యాలు మృతదేహం కనిపించింది. హత్యకు గురైన ముత్యాలు గ్రామంలో సౌమ్యుడిగా ఎలాంటి వివాదాలకు పాల్పడని వ్యక్తిగా మంచి పేరు ఉంది. అలాంటి వ్యక్తిని ఇంత దారుణంగా హత్య చేయడం వెనుక ఎలాంటి ఆర్థిక లావాదేవీలు కాని, కుటుంబ గొడవలు గాని లేవని గ్రామస్తులు పేర్కొంటున్నారు. హత్యకు గురైన ముత్యాలు చేతబడి చేశాడన్న అనుమానంతోనే ఈ ఘాతుకానికి పాల్పడి ఉండవచ్చని కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. అయితే హత్యకు గురైన ముత్యాలు ఏనాడు చేతబడులు చేసినట్టు ఆధారాలు లేవని మరికొందరు గ్రామస్తులు పేర్కొంటున్నారు. సమాచారం అందుకున్న కుక్కునూరు సీఐ, ఎస్‌ఐ మధు వెంకట రాజా పోలీస్ సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకుని హత్య జరిగిన తీరును పరిశీలించి దర్యాప్తు చేపట్టారు. మృతుడి భార్య సీతమ్మ, కుమారుడు రామకృష్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పంచనామాకు తరలించారు.

ఆవుల లారీ బోల్తా

వెనుక నుంచి ఢీకొన్న మరో లారీ

ఒకరి మృతి.. మరొకరికి తీవ్ర గాయాలు

రెండు ఆవులు, దూడ కూడా మృత్యువాత

కొయ్యలగూడెం : కొయ్యలగూడెం-బయ్యన్నగూడెం గ్రామాల మధ్య రాష్ట్ర రహదారిపై ఆవుల లారీ బోల్తా పడిన ప్రమాదంలో ఒకరు మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. రెండు ఆవులు, ఒక దూడ కూడా మృత్యువాత పడ్డాయి. ప్రమాదంలో ఆవులను తీసుకువెళ్తున్న వరంగల్ జిల్లా మాణిక్‌పూర్‌కు చెందిన పాడి రైతులు యంబాటి సాంబయ్య (52) మృతి చెందగా అతని బావమరిది భిక్షపతి తీవ్రంగా గాయపడ్డాడు. ఏఎస్‌ఐ నాగేశ్వరరావు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. వీరిద్దరూ విజయనగరం నుంచి వరంగల్‌కు పాడి పెంపకం నిమిత్తం 12 ఆవులను, ఒక గేదెను లారీపై తీసుకువెళ్తున్నారు. మంగళవారం తెల్లవారుజామున 3.30 గంటల ప్రాంతంలో కొయ్యలగూడెం దాటిన తర్వాత లారీని ఆపి డ్రైవర్ బహిర్భూమికి వెళ్ళాడు. రైతులిద్దరు లారీ పైకి ఎక్కి ఆవులను పరిశీలిస్తున్నారు. ఇదే సమయంలో ఆగి ఉన్న లారీని వెనుక నుంచి మరో లారీ ఢీకొంది. దీంతో ఆవుల లారీ రోడ్డు మార్జిన్‌లో తిరగబడింది. ఈ ప్రమాదంలో సాంబయ్య మృతి చెందగా, భిక్షపతికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రుడిని జంగారెడ్డిగూడెం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పోస్టుమార్టం అనంతరం సాంబయ్య మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఏఎస్‌ఐ తెలిపారు.


బోల్తా పడిన ఆవుల లారీ

● రైలు కిందపడి ఆత్మహత్య


గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం

నిడదవోలు : నిడదవోలు రైల్వేస్టేషన్ సమీపంలో సుమారు 55 సంవత్సరాల వయస్సు గల గుర్తు తెలియని వ్యక్తి రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నట్టు రైల్వే హెడ్ కానిస్టేబుల్ పరమహంస తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మృతుడు తెలుపు, సిమెంటు రంగుల నిలువు అడ్డగీతల చొక్కా, డార్క్ సిమెంటు కలర్ ప్యాంటు ధరించి ఉన్నాడని తెలిపారు. చొక్కా కాలర్‌పై లవ్‌మెక్స్ ఎన్‌డీడీ అన్న గుర్తు ఉంద న్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నా రు. మృతుడి వివరాలు తెలిసిన వారు సెల్ నెంబర్ 95058 54445కు సమాచారం అందించాలన్నారు.

● చెరువులో పడి హోటల్ సర్వర్ మృతి

దేవరపల్లి : ప్రమాదవశాత్తూ చెరువులో పడి హోటల్‌లో సర్వర్ మృతి చెందాడు. దేవరపల్లి సెంటర్‌లోని వసంతమహల్ హోటల్‌లో సర్వర్‌గా పనిచేస్తున్న వర్దినీడి నాగేశ్వరరావు(60) మంగళవారం తెల్లవారుజామున చెరువు గట్టుపై వెళ్తూ ప్రమాదవశాత్తూ జారి చెరువులో పడటంతో మృతి చెందాడు. వీఆర్వో ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్‌ఐ వాసు తెలిపారు.

● పేకాటరాయుళ్ల అరెస్టు

తాడేపల్లిగూడెం రూరల్ : జగ్గన్నపేటలో పేకాట స్థావరంపై రూరల్ పోలీసులు దాడిచేసి 12మంది పేకాట రాయుళ్ళను అరెస్ట్ చేసినట్టు ఎస్‌ఐ పి. శ్రీనివాస్ తెలిపారు. రూ.20,500 నగదు, మూడు మోటార్ సైకిళ్ళు, ఆటోను స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు.

చిన్నారులతో భిక్షాటన

ఇద్దరు మహిళలను, ఐదుగురు చిన్నారులను ఏలూరు తరలించిన డీసీపీవో


భిక్షాటకులను అదుపులోకి తీసుకున్న డీసీపీవో సూర్యచక్రవేణి

ఏలూరుక్రైం : చిన్న పిల్లలతో పాటు భిక్షాటన చేస్తున్న ఇద్దరు మహిళలను డీసీపీవో కె.హెచ్.సూర్యచక్రవేణి అదుపులోకి తీసుకున్నారు. ప్రభుత్వ విప్, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఆదేశాల మేరకు పెదపాడు మండలం ఏపూరులోని ఆంజనేయస్వామి దేవాలయం వద్ద ప్రతీ మంగళవారం కొంతమంది మహిళలు చిన్న పిల్లల చేత భిక్షాటన చేయిస్తున్నారని, దానిపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ప్రభాకర్ ఆదేశించారు. దీంతో డీసీపీవో సూర్యచక్రవేణి, చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ రాజేష్, వారి సిబ్బంది మంగళవారం ఉదయం గుడివద్దకు వెళ్ళి నిఘా ఉంచారు. ఏపూరుకు చెందిన కావలి వీరమ్మ, మల్లా సీతా అనే మహిళలు ఐదుగురు చిన్న పిల్లల చేత అక్కడే భిక్షాటన చేయిస్తుండగా వారిని అదుపులోకి తీసుకుని ఏలూరుకు తరలించారు. మహిళలను స్వధార్ హోంకు తరలించి పిల్లలను చైల్డ్‌లైన్‌లో ఉంచనున్నట్టు డీసీపీవో తెలిపారు. పూర్తి స్థాయిలో విచారణ చేస్తున్నామని తెలిపారు.

60 మద్యం బాటిళ్ళు స్వాధీనం

ఏలూరులో మద్యం విక్రేత అరెస్ట్

ఏలూరుక్రైం : ఏలూరువన్‌టౌన్ ప్రాంతంలో మంగళవారం రాత్రి మద్యం విక్రయిస్తున్నట్టు నగర సీఐ ఎన్.రాజశేఖర్‌కు సమాచారం అందింది. దీంతో సీఐ రాజశేఖర్, వన్‌టౌన్ ఎస్‌ఐ కె.రామారావు, వారి సిబ్బంది కలిసి దాడి చేశారు. మద్యం విక్రయిస్తున్న యార్లగడ్డ మనోజ్ అనే యువకుడిని అరెస్టు చేశారు. అతని నుంచి 60 మద్యం బాటిళ్ళు, 700 రూపాయల నగదు స్వాధీనం చేసుకున్నారు. మనోజ్ ఒక బ్రాందీ షాపులో గుమస్తాగా పనిచేస్తున్నాడని ముందస్తుగా కొనుగోలు చేసి మోటరు సైకిల్‌పై చేపలచెట్టు సెంటర్‌లో విక్రయిస్తున్నాడని తెలిపారు.

బెల్ట్‌షాపు నిర్వాహకుడి అరెస్ట్

పెనుగొండ : స్వాతంత్ర్య దినోత్సవం రోజున చినమల్లంలో బెల్ట్‌షాపు నిర్వహిస్తున్న కోరుకొండ రామ్మోహనరావును పెనుగొండ ఎక్సైజ్ సీఐ సత్యనారాయణరావు మంగళవారం అరెస్ట్ చేశారు. అతని వద్ద నుంచి ఎనిమిది మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేశారు.

ఇండియన్ పోలీస్ మెడల్ స్వీకరించిన ఎస్‌ఐ గంధం సత్యనారాయణ

ఏలూరుక్రైం : ఏలూరు ఇంటెలిజెన్స్ విభాగంలో పనిచేస్తున్న ఎస్‌ఐ గంధం సత్యనారాయణకు ఇండియన్ పోలీస్ మెడల్‌ను రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రదానం చేశారు. తిరుపతిలో జరిగిన 71వ స్వాతంత్ర్య వేడుకలు సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఈ అవార్డును అందించారు. గంధం సత్యనారాయణ 1977లో పోలీసుశాఖలో చేరి ఏలూరురూరల్, తణుకు, డీపీఆర్‌బీలో పనిచేశారు. 1993లో ఇంటెలిజెన్స్ శాఖలో చేరి ఆయన చేసిన సేవలకు రాష్ట్ర ప్రభుత్వం 2004లో సేవా పతకంతో సత్కరించింది. అదేవిధంగా ఆయన అత్యున్నత సేవలకు, అంకిత భావానికి 2015 ఇండియన్ పోలీస్ మెడల్‌కు ఎంపిక చేశారు. ఈ మెడల్‌ను ముఖ్యమంత్రి మంగళవారం అందించారు. ఆయనను పలువురు పోలీసు ఉన్నతాధికారులు, సిబ్బంది అభినందించారు. ఇదే వేదికపై చాగల్లు ఏఎస్‌ఐ ఎం. ధనరాజు, ఏలూరులో పనిచేస్తున్న ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ వేణుగోపాలరావు పరాక్రమ పతకాలు స్వీకరించారు.


ముఖ్యమంత్రి నుంచి మెడల్ అందుకుంటున్న ఎస్‌ఐ గంధం సత్యనారాయణ

వచ్చే నెలలో జిల్లాలో పశు వైద్యశిబిరాలు

జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ చైర్మన్ గాంధీ

పెంటపాడు: ప్రతీ రైతుకు నెలకు కనీసం రూ.10 వేలు ఆదాయం సమకూర్చేలా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారని జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ చైర్మన్ పాకలపాటి గాంధీ అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మంగళవారం పెంటపాడులోని జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ కార్యాలయంలో గాంధీ జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చేనెల ఒకటో తేదీ నుంచి జిల్లాలోని 190 కేంద్రాల్లోను పశువైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. నిడదవోలు డివిజన్ పరిధిలో నలుగురు గోపాలమిత్రలు విధులు సక్రమంగా నిర్వహించనందుకు విధుల నుంచి తొలగిస్తూ నోటీసులు అందజేశామన్నారు. సీపీవోలు ప్రసాద్ రాజు, అప్పారావు, సిబ్బంది, గోపాలమిత్రలు పాల్గొన్నారు.



శ్రీనివాసులు, షణ్మోహన్, రమేష్‌కుమార్, సత్యనారాయణ, శ్రీనివాసరావు, పుష్పలత



డ్వామా పీడీ వెంకట రమణకు ప్రశంసాపత్రం అందజేస్తున్న జిల్లా ఇన్‌చార్జి మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు, కలెక్టర్ భాస్కర్, ఎస్పీ రవి ప్రకాష్



ప్రసాదరావు, కెబీవీ.రావు, మల్లేశ్వరరావు, పద్మావతి, సత్యనారాయణ, ఆర్.మోషే, యోహాను, విజయప్రభ, మూర్తి, సూర్యారావు, జి.శర్మ, అప్పారావు, నటరాజన్, సత్యనారాయణ, మురళీకృష్ణ, ఎన్.దుర్గ, పి.పోసియ్య, విజయ్‌కుమార్, భాస్కరరావు, కృష్ణారావు, తాతారావు, రామలక్ష్మి, శ్రీనివాసన్, నరసింహం, సంజీవరావు, ఉమాదేవి, మాధవి, శ్రీరామ్, వెంకటేశ్వరరావు, కె.రమేష్, సూర్యచంద్రరావు, విజయప్రసాద్, కెపీవీ.లలిత, ఆయుబ్‌ఖాన్, సుబ్రహ్మణ్యం, చంద్రరావు, డీవీ.ప్రసాద్, వెంకటేశ్వరరావు, పి.వైశాలి, పి.శ్రీకాంత్, పార్వతమ్మ, పీవీ బాబు, పత్తి సాగర్, సత్యనారాయణ, సూరిబాబు, సత్యవతి, వీఎస్ఆర్ మూర్తి, జయరాజు, శేషగిరిరావు, రమాదేవి, మురళీ, ప్రసాద్, ఝాన్సీరాణి, సీతారామకృష్ణ, మహేశ్వరి, అబ్బులు, పి.శారద, ఎం. ప్రసాద్, సుధీర్‌కుమార్, బి.పద్మావతి, కె.శ్రావణి, భీమేశ్వరరావు, విజయ్‌బాబు, శేఖరబాబు, సుబ్రహ్మణ్యం, కె.షఫి, రామారావు, సత్యకిరణ్, సయ్యద్ రబ్బాని, షంషద్ బేగం, గోపి కుమార్, బీపీ కుమార్, కృష్ణవేణి, జికె మూర్తి, పి. శ్రీధర్, వి.సుజాత, శంకర్, వెంకటేశ్వరరావు, వి.అచ్యుతుడు, గోపాలం



జయ జయహే





ఐక్యతగా సాగుతాం : వేదికపై మంత్రి పుల్లారావు, ఎంపీలు తోట సీతారామలక్ష్మి గంగరాజు, ఎమ్మెల్సీ ఆర్ఎస్సార్, ఎమ్మెల్యే బుజ్జి, జడ్పీ చైర్మన్ బాపిరాజు, కలెక్టర్ భాస్కర్, ఎస్పీ, మేయర్



వందే మాతరం : ఏలూరులో యువతరం స్వాతంత్ర్య కాంక్ష



అటెన్షన్ : పరేట్ గ్రౌండ్‌లో పోలీస్ బెటాలియన్



నేను సైతం.. జెండాతో చిన్నారి



యువతరం కదిలింది : తణుకులో యువత బైక్ ర్యాలీ

ఏలూరు సిటీ : ఏలూరు పోలీసు పరేడ్ గ్రౌండ్స్‌లో మంగళవారం జరిగిన 71వ స్వాతంత్ర్య దినోత్సవంలో 28 ప్రభుత్వ శాఖల అభివృద్ధిని వివరిస్తూ నిర్వహించిన శకటాల ప్రదర్శన ఆకట్టుకుంది. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన ప్రగతి రథం సామాజిక స్పృహ కలిగించే విధంగా రూపొందించబడింది. రావోయి చంద్ర మామ.. మాసాగు గాద వినుమ.. అంటూ గేయాలు ఆలపిస్తుండగా వ్యవసాయ శాఖ ప్రగతి రథంపై ప్రదర్శన ఏర్పాటు చేశారు. సర్వశిక్షాభియాన్ శకట ప్రదర్శనలో విద్యార్థులు నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఐటీడీఏ శకటం ఎదురుగా గిరిజనులు ప్రదర్శించిన ఆధునికతతో కూడిన థింసా నృత్యం ఆకట్టుకుంది.పౌర సరఫరాల శాఖ శతకానికి ప్రథమ బహుమతి, పట్టిసీమ ఎత్తిపోతల పథకం, ఉద్యాన శాఖ, సర్వశిక్షాభియాన్, ఆర్డబ్ల్యూఎస్ శాఖల శకటాలకు ప్రత్యేక ప్రశంసా పత్రాలను మంత్రి పుల్లారావు అందజేశారు.వివిధ పాఠశాలల విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు.జాతీయ పతాకావిష్కరణ అనంతరం మంత్రి పుల్లారావు పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించారు. పూలతో అలంకరించిన రథంపై పరేడ్‌ను పరిశీలించారు. పరేడ్‌కు ఆర్మ్‌డ్ రిజర్వుడ్ డీఎస్పీ బి.చంద్రశేఖర్ కమాండర్‌గా వ్యవహరించారు. పోలీస్ కవాతుకు సంబంధించి సమ్మాన్ గార్డుకు రిజర్వ్ సబ్ ఇన్‌స్పెక్టర్లు డి.శ్రీనివాసరావు, ఇ.శ్రీనివాసరావు ప్లాటూన్ కమాండర్‌లుగా వ్యవహరించారు. సివిల్ పోలీసు కంటెంజెంట్‌కు ప్లాటూన్ కమాండర్‌గా ఎస్ఐ పి.అప్పారావు, ట్రాఫిక్ పోలీస్ కంటెంజెంట్‌కు ఎస్ఐ ఎస్‌కె సాధిక్, హోంగార్డు కంటెంజెంట్‌కు ఆర్.మోషె, ఎన్‌సిసి కంటెంజెంట్‌గాకు డి.భరత్‌కుమార్ ప్లాటూన్ కమాండర్‌లుగా వ్యవహరించారు.జిల్లాలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వివిధ శాఖలకు చెందిన 223 మంది సిబ్బందికి మంత్రి పుల్లారావు ప్రశంసాపత్రాలు అందజేశారు. డీఆర్‌డీఏ ద్వారా 2,650 వెలుగు సొసైటీలకు రూ.55.29 కోట్ల బ్యాంక్ లింకేజ్ రుణాలను మంత్రి అందజేశారు. విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమశాఖ ద్వారా దివ్యాంగుల వివాహ ప్రోత్సాహక బహుమతులు కింద ఒక్కొక్క జంటకు లక్ష రూపాయల చెక్కులను మంత్రి అందజేశారు. కాపు కార్పొరేషన్‌కు సంబంధించి వివిధ యూనిట్లు నెలకొల్పుకునేందుకు కోటీ 75 లక్షల విలువైన చెక్కులను అందజేశారు.

స్వాతంత్ర్య సమరయోధురాలికి సత్కారం

పెంటపాడు మండలం వెస్ట్ విప్పర్రుకు చెందిన స్వాతంత్ర్య సమరయోధురాలు గరగ వెంకటరమణమ్మను మంత్రి పుల్లారావు సత్కరించారు. క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నారు.



ఇదీ మా పథం : సాగునీటి పథకాలపై కదిలిన శకటం



నేతలంతా వచ్చారు : ఆకివీడులో జాతీయ నేతల వేషధారణలో చిన్నారులు



స్వాతంత్ర్య సమరయోధురాలు వెంకట రమణమ్మకు సత్కారం



పరుగుపెట్టిస్తాం : నిడదవోలులో స్కేటింగ్



జి.రామకృష్ణ, ఎంపీ రావు, కామేశ్వర శర్మ, లాజర్ బాబు, శంకరరావు, అజయ్‌కుమార్, కృష్ణ ధనరాజ్, పి.అశోక్, ఏడుకొండలు, సత్యనారాయణ, శ్రీధర్‌బాబు, బుజ్జేశ్వరరావు, ముజీబ్, పి.సురేష్, మూసయ్య, పి.షద్రక్, ఎం.మాధవి



శ్రీనివాసరావు, బాబూరావు, శంకర్, సోమేశ్వరరావు, ప్రతాప్ వర్మ, రాజ్ కుమార్, రమాదేవి, రాజా అహ్మద్, కెఎస్ ప్రసాద్, వెంకట లక్ష్మి, కల్యాణి, కె.కిషోర్, డీఆర్ రావు, హనుమంతరావు, ఎన్.మాధుర్, ఎన్.జోషి, కృష్ణారావు, ఎం.కృష్ణారావు, వంశీకృష్ణ, పి.రామారావు, సతీష్ కుమార్, కె.మనోజ్, షణ్ముఖరావు, కృష్ణ, భరద్వాజ, కుమారి, మణికంఠ, రాధ, సూరిబాబు, సత్యనారాయణ, మల్లిఖార్జునరావు, కన్నంనాయుడు, ప్రసాద్ యాదవ్, రవి ప్రసాద్, శ్రీనివాసరావు, త్రినాథ్, శ్రీనివాసరావు, నాగేంద్రజి, చైతన్య, కె.శ్రీనివాస్, ఎఎన్.కుమారి, మురళీకృష్ణ, డి.సముద్రం, దుర్గారావు, సాయివాణి, శ్రీనివాసరావు, కృష్ణారావు, చంద్రశేఖర్, బద్రీనాథ్, మాధవి, మునేశ్వరరావు, కె.జ్యోతి, గంగాధరరావు, రవితేజ, మురళీకృష్ణ, సత్యనారాయణ, షేక్ అక్బర్, డి.ప్రదీప్, టి.మధు, జి.సతీష్, ఎస్.శ్రీధర్, శరత్ బాబు, సుబ్రహ్మణ్యం, రామచంద్రరావు, బీఏ.ప్రసాద్, అజయ్‌కుమార్, శ్రీనివాసరావు, ఇబ్రహీం, మధుసూదన్, శ్రీహరిరావు, కృష్ణారావు, రవికుమార్, శ్రీనివాసరెడ్డి, పేరినాయుడు, సతీష్, శ్రీనివాసరావు, ఎ.నారాయణ, శ్రీనివాసరావు, సూర్యనారాయణ, వెంకటేశ్వరరావు, ప్రసాద్‌బాబు, ఎన్.కృష్ణ, ఉదయ్‌కుమార్, సుగుణరావు, నారాయణ, సి.శేఖర్, భుజంగరావు, సత్యనారాయణ, వినోద్‌కుమార్, వెంకటేశ్వరరావు, ఆర్. చైతన్య, ప్రసాద్, డి.దానమ్మ, వర ప్రసాద్, గణపతి, సుకుమార్

KIND : JLHJMOCE :: BEST : ------

పోలిక పరీక్ష

మోడల్ - 2

1. **GAME: EmAg :: PLAY : -------**
ఎ) YaLp బి) YAlp సి) yalP డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: Game పదాన్ని అపసవ్య దిశలో మొదట పెద్ద అక్షరం, తదుపరి చిన్న అక్షరం విధానంలో రాశారు. అలాగే PLAYను అపసవ్య దిశలో మొదట పెద్ద అక్షరం, తరవాత చిన్న అక్షరం రాస్తే YaLp సమాధానమవుతుంది.

2. **RENT: UOFS :: SOFT : --------**
ఎ) UHQT బి) VGQT సి) UGPT డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: RENTకు+1 చేస్తే R +1 = S, E+1 =F, N + 1 = O, T+ 1 = U అంటే SFOU. దీనిని రివర్స్ ఆర్డర్‌లో రాస్తే UOFS అయింది. అలాగే SOFT కు +1 చేస్తే తదుపరి అక్షరాలు S+ 1 = T, O + 1 = P, F + 1 = G, T + 1 = U, అంటే TPGU. దీనిని రివర్స్ ఆర్డర్‌లో రాస్తే UGPT సమాధానమవుతుంది.

3. **KIND : JLHJMOCE :: BEST : ------**
ఎ) ACDERSTU బి) ACDFRTSU
సి) AFCDRSTU డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ: K కు వెనక, తదుపరి అక్షరాలు J L
I కు వెనక, తదుపరి అక్షరాలు H J
N కు వెనక, తదుపరి అక్షరాలు M O
D కు వెనక, తదుపరి అక్షరాలు C E
వీటిని వరసగా రాస్తే JLHJMOCE
అలాగే BEST లోని ప్రతి అక్షరానికి వెనక, తదుపరి అక్షరాలు రాస్తే ACDFRTSU సమాధానమవుతుంది.

4. **FOUND: ENTMC :: GIVEN : -----**
ఎ) FHUDM బి) EGVCM
సి) FHVCM డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: FOUND పదంలోని ప్రతి అక్షరానికి -1 చేయాలి. అంటే అక్షరం వెనక అక్షరం రాయగా F-1= E, O-1= N, U-1 = T, N-1 = M, D- = C అంటే ENTMC
అలాగే GIVENలో ప్రతి అక్షరానికి - 1/వెనక అక్షరం రాస్తే
G - 1 = F, I - 1 = H, V - 1 = U, E - 1 = D, N - 1 = M
FHUDM సమాధానమవుతుంది.

5. **SMILE : DKHLR :: EXIST : -------**
ఎ) RSHWD బి) SRHWD
సి) RSHDW డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ: SMILE పదంలోని ప్రతి అక్షరానికి వెనక అక్షరం రాస్తే
S - 1= R, M- 1 = L, I - 1 = H, L- 1 = K, E - 1 = D
అంటే RLHKD దీనిని రివర్స్‌లో రాస్తే DKHLR అయింది. అలాగే EXIST పదంలోని ప్రతి అక్షరానికి వెనక అక్షరం రాసి తరవాత వాటిని రివర్స్‌లో రాస్తే SRHWD సమాధానమవుతుంది.



Panditi Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special

6. **MAP : 30 :: AIM : --------**
ఎ) 23 బి) 24 సి) 26 డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: MAPలో M అంటే 13వ అక్షరం. A అంటే మొదటి అక్షరం. P అంటే 16వ అక్షరం. 13+1+16= 30. అలాగే AIMలో A అంటే మొదటి అక్షరం, I అంటే 9వ అక్షరం, M అంటే 13వ అక్షరం కాబట్టి 1 + 9 + 13 = 23 సమాధానమవుతుంది.

7. **EXAM: VCZN :: NOTE :-------**
ఎ) MLGV బి) GLVM
సి) GLMV డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: సవ్యదిశలో ఐదో అక్షరం E
అపసవ్య దిశలో అయిదో అక్షరం V
సవ్యదిశలో 24వ అక్షరం X
అపసవ్యదిశలో 24వ అక్షరం C
సవ్యదిశలో మొదటి అక్షరం A
అపసవ్యదిశలో మొదటి అక్షరం Z
సవ్యదిశలో 13వ అక్షరం M
అపసవ్యదిశలో 13వ అక్షరం N
అలాగే NOTEకు అపసవ్యదిశలో ఆయా సంఖ్యల అక్షరాలు రాస్తే MLGV సమాధానమవుతుంది

8. **CALM : 158 :: LONG: --------**
ఎ) 130 బి) 148 సి) 120 డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: అపసవ్యదిశలో 24 వ అక్షరం C
అపసవ్యదిశలో 26 వ అక్షరం A
అపసవ్యదిశలో 15 వ అక్షరం L
అపసవ్యదిశలో 14వ అక్షరం M
24 + 26 + 15 + 14 = 79. దీనికి రెట్టింపు 158
అలాగే LONG లోని అక్షరాలకు అపసవ్యదిశలో సంఖ్యలు వరసగా
15 + 12 + 13 + 20 = 60. దీనికి రెట్టింపు 120

9. **PARTNER: OBPUKFN :: CREATOR : --------**
ఎ) BSCBNPQ బి) BSCBQPN
సి) BBCSPQN డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ:
16 1 18 20 14 15 18 3 18 5 1 20 15 18
P A R T N E R C R E A T O R
-1 +1 -2 +1 -3 +1 - 4 -1 +1 -2 +1 -3 +1 - 4
O B P U K F N B S C B Q P N
15 2 16 21 11 6 14 2 19 3 2 17 16 4

10. **MISTAKE : IAEMSTK :: TEACHER: --------**
ఎ) EAETCHR బి) TACHEER
సి) ACETEHE డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: MISTAKE పదంలో అచ్చులకు (A, E, I, O, U) సంబంధించిన అక్షరాలను ముందుగా, తదుపరి మిగిలిన అక్షరాలు రాశారు. అలాగే TEACHER పదంలో అచ్చుల అక్షరాలు ముందుగా రాసి తరవాత మిగిలిన అక్షరాలు రాస్తే EAETCHR సమాధానమవుతుంది

11. **COUSIN: NSOCUI :: REASON:--------**
ఎ) NRSEAO బి) AESONR
సి) NSERAO డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ:
1 2 3 4 5 6 6 4 2 1 3 5
C O U S I N N S O C U I
1 2 3 4 5 6 6 4 2 1 3 5
R E A S O N N S E R A O

12. **KING : TMRP :: NIKE : ------**
ఎ) PRVM బి) VPRM సి) PRMY d) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ: KING పదాన్ని రివర్స్‌లో రాస్తే GNIK ఇప్పుడు
సవ్య దిశలో ఏడో అక్షరం G
అపసవ్యదిశలో ఏడో అక్షరం T
సవ్యదిశలో 14వ అక్షరం N
అపసవ్యదిశలో 14వ అక్షరం M
సవ్యదిశలో 9వ అక్షరం I
అపసవ్యదిశలో 9వ అక్షరం R
సవ్యదిశలో 11వ అక్షరం K
అపసవ్యదిశలో 11వ అక్షరం P
ఇప్పుడు KING పదం TMRP గా మారింది
అలాగే NIKE పదాన్ని రివర్స్‌లో రాయగా EKIN వస్తుంది. ఇప్పుడు
సవ్యదిశలో 5వ అక్షరం E
అపసవ్యదిశలో 5వ అక్షరం V
సవ్యదిశలో 11వ అక్షరం K
అపసవ్యదిశలో 11వ అక్షరం P
సవ్యదిశలో 9వ అక్షరం I
అపసవ్యదిశలో 9వ అక్షరం R
సవ్యదిశలో 14వ అక్షరం N
అపసవ్యదిశలో 14వ అక్షరం M
కాబట్టి VPRM సమాధానమవుతుంది

13. **EAR : 90 :: BIG : --------**
ఎ) 126 బి) 128 సి) 104 డి) 118
సమాధానం: ఎ
వివరణ: EAR పదంలో వర్ణమాల ప్రకారం E అంటే 5వ అక్షరం. A అంటే మొదటి అక్షరం. R అంటే 18వ అక్షరం. 5, 1, 18 లను గుణించగా 90 వస్తుంది. అలాగే BIG పదంలో B అంటే 2వ అక్షరం, I అంటే 9వ అక్షరం, G అంటే 7వ అక్షరం. 2, 9, 7 లను గుణించగా 126 వస్తుంది. సమాధానం 126

14. **SMILE : TOLPJ :: LAUGH : --------**
ఎ) CKMMX బి) MCXKM
సి) CXKMM డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ:
19 13 9 12 5 12 1 21 7 8
S M I L E L A U G H
+1 +2 +3 +4 +5 +1 +2 +3 +4 +5
T O L P J M C X K M
20 15 12 16 10 13 3 24 11 13

15. **ICE: HAB::BIG : -------**
ఎ) AGD బి) DAG సి) GAD డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ:
9 3 5 2 9 7
I C E B I G
-1 -2 -3 -1 -2 -3
H A B A G D
8 1 2 1 7 4

16. **TABLE : UDGSN :: CHAIR: ----------**
ఎ) DKERAG బి) DKFPA
సి) DKFPZ డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ:
20 1 2 12 5 3 8 1 9 18
T A B L E C H A I R
+1 +3 +5 +7+9 +1 +3 +5 +7+9
U D G S N D K F P A
21 4 7 19 14 4 11 6 16 27
గమనిక: Z తరవాత A ను 27వ అక్షరంగా భావిస్తారు

మోడల్ - 3

సంఖ్యలతో పోలిక పరీక్ష

ఈ విభాగానికి సంబంధించిన ప్రశ్నల్లో ఒక అంకెను దానికి ఒక రకమైన సంబంధాన్ని ఇస్తారు. మరో అంకె ఇచ్చి ఆ అంకెకు కూడా అలాంటి సంబంధాన్నే తెలపమని అడుగుతారు.

1. **5: 125 :: 7: --------**
ఎ) 348 బి) 369 సి) 343 డి) 386
సమాధానం: సి
వివరణ: 5కి ఘనం 125 అలాగే 7 కి ఘనం 343

2. **11: 132 :: 14 : -------**
ఎ) 210 బి) 228 సి) 232 డి) 248
సమాధానం: ఎ
వివరణ: 11^2 + 11 = 121 + 11 = 132 అలాగే 14^2 + 14 = 196 + 14 = 210

3. **20:44:: 35: ---------**
ఎ) 85 బి) 74 సి) 88 డి) 92
సమాధానం: బి
వివరణ: 20 x 2 +4 = 44 అలాగే 35 x 2 +4 = 74 సమాధానమవుతుంది

4. **5:120:: 8: --------**
ఎ) 502 బి) 512 సి) 508 డి) 504
సమాధానం: డి
వివరణ: 5 ఘనం 5^3 - 5 = 125 - 5= 120 అలాగే 8^3 - 8= 512 - 8 = 504

5. **3:27 :: 5: --------**
ఎ) 120 బి) 125 సి) 315 డి) 425
సమాధానం: బి
వివరణ: 27 అనేది 3కి ఘనం అలాగే 125 అనేది 5కి ఘనం

6. **I + K : 60 :: L + T : ----------**
ఎ) 96 బి) 99 సి) 105 డి) 120
సమాధానం: ఎ
వివరణ: I + K అంటే 9 + 11 = 20. 20x3 = 60
I అంటే 9వ అక్షరం, K అంటే 11 వ అక్షరం అలాగే L + T అంటే 12 + 20 = 32. 32x 3= 96
L అంటే 12 వ అక్షరం, T అంటే 20 వ అక్షరం

7. **3: 81 :: 4 : ----------**
ఎ) 196 బి) 240 సి) 128 డి) 256
సమాధానం: డి
వివరణ: 3 x 3 x3 x 3 = 81 అలాగే 4 x 4 x 4 x 4 = 256

ఉద్యోగాలు

ముంబై పోర్ట్ ట్రస్ట్

ముంబై పోర్ట్ ట్రస్ట్ స్పోర్ట్స్ క్లబ్ - స్పోర్ట్స్ ట్రైనీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు: 56**
గేమ్స్ వారీ ఖాళీలు: అథ్లెటిక్స్ 5, షటిల్ బ్యాడ్మింటన్ 3, బాడీ బిల్డింగ్ 2, క్రికెట్ 8, ఫుట్‌బాల్ 9, హాకీ 9, కబడ్డీ 7, టేబుల్ టెన్నిస్ 2, వాలీబాల్ 6, వెయిట్ లిఫ్టింగ్ 5
అర్హత: ఆయా స్పోర్ట్స్ విభాగాలకు సంబంధించి జాతీయ/ అంతర్జాతీయ స్థాయిల్లో (2014, 2015, 2016 సంవత్సరాల్లో) పార్టిసిపేట్ చేసి ఉండాలి.
వయసు: ఆగస్టు 10 నాటికి 18 నుంచి 26 ఏళ్ల మధ్య ఉండాలి. ఎంపికైన ట్రైనీ స్పోర్ట్స్ అభ్యర్థులకు స్టయిపెండ్ కింద నెలకు రూ.15,000 + కిట్ రూ.10,000(ఏడాదికి) + మెడిక్లెయిమ్ + యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ రూ.3,500(ఏడాదికి) చెల్లిస్తారు. షేరింగ్ బేసిస్ మీద నివాస సౌకర్యం కల్పిస్తారు.
దరఖాస్తు ఫీజు: రూ.100
ఆఫ్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 31
చిరునామా: Jt General Secretary Mumbai Port Trust Sports Club, 2nd Floor, Railway Managers Building, Ramjibhai Jamani Marg, Near Vasant hotel, Ballard Estate, Mumbai - 400001
వెబ్‌సైట్: http://mumbaiport.gov.in

నిట్ రూర్కెలా

రూర్కెలాలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (నిట్)- **టీచింగ్ పోస్టుల** భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు: 203**
పోస్టులు: ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్
అర్హత: బిఇ/ బిటెక్/ బిఆర్క్/ ఎం ఆర్క్/ ఎంబీఏ/ పీజీడీబీఎంతోపాటు పిహెచ్‌డి పూర్తిచేసి ఉండాలి.
ఎంపిక: రాత పరీక్ష, టెక్నికల్, పర్సనల్ ఇంటర్వ్యూ
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబరు 11
వెబ్‌సైట్: www.nitrkl.ac.in

ప్రాథమిక హక్కులను రాజ్యాంగంలో ఎక్కడ పొందుపరిచారు?

ప్రాథమిక హక్కులు

1. మానవుడు సంపూర్ణంగా, పరిపూర్ణంగా సర్వతోముఖాభివృద్ధి చెందడానికి ఏవి ఉపయోగపడతాయి?
ఎ) ప్రాథమిక హక్కులు బి) ప్రాథమిక విధులు
సి) ఆదేశిక సూత్రాలు డి) ఏదీకాదు

2. ఒక రాజ్యం లక్షణం, స్వభావం అది ప్రజలకు అందించే హక్కుల ఆధారంగా తెలుస్తుందని ఎవరు పేర్కొన్నారు?
ఎ) మహాత్మాగాంధీ బి) నెహ్రూ
సి) హెచ్.జె.లాస్కీ డి) జె.డబ్ల్యూ.గార్నర్

3. ప్రాథమిక హక్కులు సాధారణ చట్టాల కంటే అత్యున్నతమైనవి అని పేర్కొన్న సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి?
ఎ) హెచ్.జె.కానియా బి) కె.జి.బాలకృష్ణన్
సి) పతంజలిశాస్త్రి డి) ఎవరూ కాదు

4. జాతీయ ఉద్యమ కాలంలో 'స్వరాజ్' అనే బిల్లును (1895) ప్రతిపాదించి అందులో భారతీయులకు 'వాక్, భావ ప్రకటన' స్వేచ్ఛలను అందించాలని తొలిసారి డిమాండ్ చేసింది?
ఎ) అనిబిసెంట్ బి) మహాత్మాగాంధీ
సి) సర్దార్ వల్లభాయ్ పటేల్ డి) తిలక్

5. 1925లో 'Common wealth of India' అనే బిల్లును ప్రతిపాదించి అందులో ఐరిష్ రిపబ్లికన్లకు అందించిన హక్కులను భారతీయులకు కూడా ఇవ్వాలని డిమాండ్ చేసింది ఎవరు?
ఎ) అనిబిసెంట్ బి) బాలగంగాధర్ తిలక్
సి) గాంధీ డి) సర్దార్ వల్లభాయ్ పటేల్

6. భారతీయులకు ప్రాథమిక హక్కులు కల్పించాలని ఏ సమావేశంలో భారత జాతీయ కాంగ్రెస్ (1931) తొలిసారిగా డిమాండ్ చేసింది?
ఎ) మద్రాస్ సమావేశం బి) కరాచీ సమవేశం
సి) కలకత్తా సమావేశం డి) ఏదీకాదు

7. 1935 భారత ప్రభుత్వ చట్టంలో కొన్ని ప్రాథమిక హక్కులను బ్రిటిషర్లు భారతీయులకు అందిస్తుండగా అడ్డుకొన్నవారు?
ఎ) మింటో - మార్లే బి) మాంటెగ్ - చెమ్స్‌ఫర్డ్
సి) లార్డ్ రీడింగ్ - సర్‌జాన్ సైమన్
డి) గాంధీ - అంబేద్కర్

8. 1944-45లో ప్రాథమిక హక్కుల పరిశీలనపై జాతీయ కాంగ్రెస్ ఎవరి అధ్యక్షతన ఒక సమన్వయ సంఘాన్ని ఏర్పాటు చేసింది?
ఎ) సర్ తేజ్‌బహదూర్ సప్రూ బి) పటేల్
సి) అనిబిసెంట్ డి) బాలగంగాధర్ తిలక్

9. రాజ్యాంగ పరిషత్తు ఎవరి అధ్యక్షతన ప్రాథమిక హక్కుల సలహా సంఘాన్ని ఏర్పాటు చేసింది?
ఎ) జె.బి.కృపలాని బి) బి.ఎన్.రావ్
సి) నెహ్రూ డి) సర్దార్ వల్లభాయ్ పటేల్

10. ప్రాథమిక హక్కుల సలహా సంఘాన్ని రాజ్యాంగ పరిషత్తు ఎప్పుడు ఏర్పాటు చేసింది?
ఎ) 1946 బి) 1947 సి) 1948 డి) 1949

11. ప్రాథమిక హక్కుల సలహా సంఘంలో సభ్యుల సంఖ్య?
ఎ) 54 బి) 64 సి) 55 డి) 65


12. ప్రాథమిక హక్కుల ఉపసలహా సంఘం అధ్యక్షుడు?
ఎ) బి.ఎన్.రావ్ బి) డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్
సి) కె.ఎం.మున్షీ డి) జె.బి.కృపలాని

13. ప్రాథమిక హక్కులను రాజ్యాంగ నిర్మాతలు ఏ దేశ రాజ్యాంగం నుంచి స్వీకరించారు?
ఎ) అమెరికా బి) రష్యా సి) ఫ్రాన్స్ డి) ఐర్లాండ్

14. ప్రాథమిక హక్కులను రాజ్యాంగంలో ఎక్కడ పొందుపరిచారు?
ఎ) 1వ భాగం 1-4 ఆర్టికల్స్
బి) 2వ భాగం 5-11 ఆర్టికల్స్
సి) 3వ భాగం 12-35 ఆర్టికల్స్
డి) 4వ భాగం 36-51 ఆర్టికల్స్

15. జాతీయ అత్యవసర పరిస్థితుల్లో ప్రాథమిక హక్కులను తాత్కాలికంగా రద్దు చేసే అధికారం ఎవరికి ఉంది?
ఎ) పార్లమెంట్ బి) రాష్ట్రపతి
సి) సుప్రీంకోర్టు డి) కేంద్ర ప్రభుత్వం

16. ఏ ప్రాథమిక హక్కు ఐదు అధికరణలను కలిగి ఉంది?
ఎ) సమానత్వపు హక్కు
బి) స్వాతంత్ర్యపు హక్కు
సి) మతస్వాతంత్ర్యపు హక్కు
డి) పీడనాన్ని నిరోధించే హక్కు


కొమ్ము సుందర్‌రాజు

17. రాజ్యాంగం పౌరుడికి కల్పించిన ప్రాథమిక హక్కులు ఎన్ని?
ఎ) 5 బి) 6 సి) 7 డి) 8

18. ఆస్తి హక్కును ఏ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా ప్రాథమిక హక్కుల జాబితా నుంచి తొలగించారు?
ఎ) 1976, 42వ రాజ్యాంగ సవరణ చట్టం
బి) 1978, 44వ రాజ్యాంగ సవరణ చట్టం
సి) 1956, 7వ రాజ్యాంగ సవరణ చట్టం
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ చట్టం

19. ప్రస్తుతం ఆస్తిహక్కును చట్టబద్ధమైన హక్కుగా మారుస్తూ ఏ అధికరణంలో పొందుపరిచారు?
ఎ) 31వ అధికరణం బి) 31(ఎ)వ అధికరణం
సి) 300వ అధికరణం డి) 300(ఎ)వ అధికరణం

జనరల్ స్టడీస్ - ఇండియన్ పాలిటీ



20. ఏ అధికరణం భారత పౌరులకు ఆరు రకాల ప్రాథమిక స్వేచ్ఛలను ప్రసాదిస్తుంది?
ఎ) 14వ అధికరణం బి) 17వ అధికరణం
సి) 19వ అధికరణం డి) 21వ అధికరణం

21. వాక్, భావప్రకటన స్వేచ్ఛలను ఏ అధికరణం తెలుపుతుంది?
ఎ) 19(1-ఎ) బి) 19(1-బి) సి) 19(1-సి) డి) 19(1-డి)

22. చలనచిత్రాలు, వార్తాపత్రికలు, నవలలు ఏ అధికరణం ద్వారా భావప్రకటన వ్యక్త పరచవచ్చు?
ఎ) 18వ బి) 19(1-ఎ) సి) 21వ డి) 21(ఎ)

23. జీవించే హక్కు గురించి తెలిపే అధికరణం?
ఎ) 19వ బి) 20వ సి) 21వ డి) 22వ

24. ఏ ఒక్క పౌరుడిని 'చట్టం పేర్కొన్న పద్ధతి మినహా' మరోవిధంగా అతడి జీవనానికి, స్వేచ్ఛకు భంగం కల్గించరాదు అని తెలిపే అధికరణం?
ఎ) 21వ బి) 22వ సి) 23వ డి) 24వ

25. 6-14 ఏళ్లలోపు బాలబాలికలకు ఉచిత, నిర్బంధ విద్యను అందించాలని తెలిపే అధికరణం?
ఎ) 20వ బి) 20(ఎ) సి) 21వ డి) 21(ఎ)

26. ఏ రాజ్యాంగ సవరణ ద్వారా 21(ఎ) అర్టికల్‌ని రాజ్యాంగంలో చేర్చారు?
ఎ) 1976, 42వ రాజ్యాంగ సవరణ
బి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
సి) 2001, 85వ రాజ్యాంగ సవరణ
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ

27. నిర్బంధంలోకి తీసుకొన్న వ్యక్తిని 24 గంటల లోపు సమీప న్యాయస్థానం, న్యాయమూర్తి ముందు హాజరుపరచాలని తెలిపే అధికరణం?
ఎ) 20వ బి) 21వ సి) 22వ డి) 23వ

28. మానవ అక్రమ రవాణా, వెట్టిచాకిరి వంటి అమానుష చర్యలు నిషేధమని తెలిపే ప్రాథమిక హక్కు?
ఎ) సమానత్వపు హక్కు బి) స్వాతంత్ర్యపు హక్కు
సి) మతస్వాతంత్ర్యపు హక్కు
డి) పీడనాన్ని నిరోధించే హక్కు

29. అస్పృశ్యత నివారణను తెలిపే అధికరణం?
ఎ) 17వ బి) 18వ సి) 19వ డి) 20వ

30. అమల్లో ఉన్న చట్టాన్ని అతిక్రమించనిదే ఏ ఒక్క వ్యక్తిని దోషిగా పరిగణించరాదని తెలిపే అధికరణం?
ఎ) 19వ బి) 20వ సి) 21వ డి) 22వ

31. అత్యవసర పరిస్థితి కాలంలో సైతం రద్దుకాని అధికరణలు?
ఎ) 17, 18 బి) 19వ సి) 20, 21 డి) 23, 24

32. స్త్రీలు, బాలబాలికల అక్రమ రవాణా నిరోధక చట్టాన్ని ఎప్పుడు రూపొందించారు?
ఎ) 1956 బి) 1975 సి) 1986 డి) 2002

33. ప్రభుత్వం నిషేధించిన సంస్థలు, సంఘాలను ఏర్పాటు చేసుకోరాదని తెలిపే అధికరణం?
ఎ) 19(1-ఎ) బి) 19(1-బి) సి) 19(1-సి) డి) 19(1-డి)

34. భారతదేశంలో ప్రధాని మొదలుకొని సామాన్య పౌరుడి వరకు చట్టం దృష్టిలో అందరూ సమానులే అని తెలిపే అధికరణం?
ఎ) 14వ బి) 15వ సి) 16వ డి) 17వ

35. 'అస్పృశ్యత' పదాన్ని ఉపయోగించరాదని ఏ హైకోర్టు తీర్పు ఇచ్చింది?
ఎ) మద్రాస్ బి) మైసూరు
సి) బొంబాయి డి) ఢిల్లీ

36. ఆయుధాలు ధరించకుండా, శాంతియుతంగా సమావేశాలను ఏర్పాటు చేసుకొనే స్వేచ్ఛను ఏ అధికరణం ద్వారా కల్పించారు?
ఎ) 19(1-ఎ) బి) 19వ సి) 19(1-బి) డి) 19(1-డి)

37. ప్రతి పౌరుడు భారతదేశంలోని ఏ ప్రాంతంలోనైనా స్థిర నివాసం ఏర్పాటు చేసుకోవచ్చు. కాని జమ్మూకశ్మీర్, గిరిజన ప్రాంతాల్లో స్థిర నివాసం ఏర్పాటు చేసుకోరాదు అని తెలిపే అధికరణం?
ఎ) 19(1-ఎ) బి) 19(1-సి) సి) 19(1-డి) డి) 19(1-ఇ)

38. మతవ్యాప్తి, మత అభివృద్ధికి ఖర్చు చేసిన వ్యయంపై పన్నులు చెల్లించనక్కరలేదు అని తెలిపే అధికరణం?
ఎ) 27వ బి) 28వ సి) 29వ డి) 30వ

39. మైనార్టీలు విద్యా సంస్థలను ఏర్పాటు చేసుకోవచ్చు అని తెలిపే అధికరణం?
ఎ) 30వ బి) 31వ సి) 31(ఎ) డి) 31(బి)

40. ప్రాథమిక హక్కులకు భంగం వాటిల్లినప్పుడు పౌరుడు ఏ అధికరణం ప్రకారం సుప్రీం కోర్టును ఆశ్రయించవచ్చు?
ఎ) 30వ బి) 31వ సి) 32వ డి) 33వ

41. ప్రాణరక్షణ గురించి తెలిపే ఆర్టికల్?
ఎ) 17వ బి) 19వ సి) 20వ డి) 21వ

42. ఆస్తి హక్కు(31వ అధికరణం)పై సవరణ, పరిమితులను విధించే అధికారం 368 అధికరణం ప్రకారం పార్లమెంట్‌కు లేదు అని సుప్రీంకోర్టు ఏ కేసులో తీర్పు ఇచ్చింది?
ఎ) గోలక్‌నాథ్ Vs పంజాబ్ (1967)
బి) కేశవానందభారతి Vs కేరళ(1973)
సి) మినర్వామిల్స్ Vs ఢిల్లీ(1980)
డి) ఎ.కె.గోపాలన్ Vs మైసూర్(1950)

43. నిర్బంధించిన వ్యక్తిని 24 గంటల్లోపు కోర్టుకు హాజరుపరిచే రిట్?
ఎ) హెబియస్ కార్పస్ బి) మాండమస్
సి) ప్రొహిబిషన్ డి) సెర్షియోరరీ

44. మత స్వేచ్ఛ గురించి తెలిపే అధికరణం?
ఎ) 23వ బి) 24వ సి) 25వ డి) 29వ

45. ఏ అధికరణం ప్రకారం బలహీన వర్గాలు తమ భాష, సంస్కృతులను పరిరక్షించుకోవచ్చు?
ఎ) 29వ బి) 30వ సి) 31వ డి) 32వ

46. పార్లమెంట్, శాసనసభ్యులు రూపొందించే చట్టాలు ప్రాథమిక హక్కులకు విరుద్ధంగా ఉంటే అవి చెల్లవని తెలిపే అధికరణం?
ఎ) 12వ బి) 13వ సి) 14వ డి) 15వ

47. నేరం రుజువు కానిదే శిక్ష విధించరాదని తెలిపే అధికరణం?
ఎ) 19వ బి) 20వ సి) 21వ డి) 22వ

48. సాయుధ దళాల ప్రాథమిక హక్కులపై ఎవరు షరతులు విధిస్తారు?
ఎ) రాష్ట్రపతి బి) రక్షణశాఖ
సి) సుప్రీంకోర్టు డి) పార్లమెంట్

49. అర్హత లేకుండా పదవిలో కొనసాగడాన్ని నివారించే రిట్?
ఎ) హెబియస్ కార్పస్ బి) మాండమస్
సి) ప్రొహిబిషన్ డి) కో-వారెంట్

50. భారత రాజ్యాంగ చరిత్రలో స్వేచ్ఛ హక్కుకు సంబంధించి తొలి కేసు?
ఎ) ఎ.కె.గోపాలన్ Vs మైసూరు(1950)
బి) మేనకాగాంధీ కేసు(1978)
సి) గోలక్‌నాథ్ Vs పంజాబ్(1967)
డి) కేశవానందభారతి Vs కేరళ(1973)

సమాధానాలు					
			25) డి	34) ఎ	43) ఎ
1) ఎ	9) డి	17) బి	26) డి	35) బి	44) సి
2) సి	10) బి	18) బి	27) సి	36) సి	45) ఎ
3) సి	11) సి	19) డి	28) డి	37) డి	46) బి
4) డి	12) డి	20) సి	29) ఎ	38) ఎ	47) బి
5) ఎ	13) ఎ	21) ఎ	30) బి	39) ఎ	48) డి
6) బి	14) సి	22) బి	31) సి	40) సి	49) డి
7) సి	15) బి	23) సి	32) ఎ	41) డి	50) ఎ
8) ఎ	16) ఎ	24) ఎ	33) సి	42) ఎ	

ఉద్యోగాలు

ఐఐఎస్ఇఆర్‌బి

భోపాల్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (ఐఐఎస్ఇఆర్‌బి)- **నాన్ టీచింగ్ పోస్టుల** భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 10
పోస్టులు: డిప్యూటీ రిజిస్ట్రార్ 1, సీనియర్ సైంటిఫిక్ ఆఫీసర్ 1, సైంటిఫిక్ ఆఫీసర్ (ఫిజిక్స్) 1, మెడికల్ ఆఫీసర్ 1, టెక్నికల్ సూపరింటెండెంట్ (కంప్యూటర్ సైన్స్) 1, సైంటిఫిక్ సూపరింటెండెంట్ (బయాలజీ) 1, అసిస్టెంట్ ఇంజనీర్ (సివిల్) 1, టెక్నికల్ అసిస్టెంట్ 1, అసిస్టెంట్ సెక్యూరిటీ ఆఫీసర్ 1, ఆఫీస్ అసిస్టెంట్ (లీగల్) 1
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:సెప్టెంబరు 8
వెబ్‌సైట్: http://recruitment.iiserb.ac.in/IIS-ERB

యూపీఎస్సీ

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **ఖాళీలు: 54**
పోస్టులు - ఖాళీలు: అసిస్టెంట్ డైరెక్టర్ - కెమిస్ట్రీ 1, అసిస్టెంట్ ఇంజనీర్ 3, స్పెషలిస్ట్ గ్రేడ్ 3 అసిస్టెంట్ ప్రొఫెసర్ 37, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ 6, డ్రిల్లర్ ఇన్‌ఛార్జ్ 5, లెక్చరర్ 2
అర్హత: పోస్టును అనుసరించి బిఇ/ బిటెక్/ ఎమ్మెస్సీ/ ఎంబిబిఎస్/ ఎండి/ ఎమ్మెస్/ డిఎం/ ఎంసిహెచ్ ఉత్తీర్ణతతోపాటు సంబంధిత రంగంలో కనీసానుభవం ఉండాలి. **ఎంపిక:** రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: www.upsconline.nic.in

నీతి ఆయోగ్

నేషనల్ ఇన్‌స్టిట్యూషన్ ఫర్ ట్రాన్స్‌ఫార్మింగ్ ఇండియా ఆయోగ్ (నీతి ఆయోగ్)- కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు: 173**
పోస్టులు - ఖాళీలు: అడ్వైజర్/ సీనియర్ అడ్వైజర్ 7, జాయింట్ అడ్వైజర్ (ఫ్లెక్సీబుల్) 19, డిప్యూటీ అడ్వైజర్ (ఫ్లెక్సీబుల్) 19, సీనియర్ రీసెర్చ్ ఆఫీసర్ 28, రీసెర్చ్ ఆఫీసర్ (ఫ్లెక్సీబుల్) 28, ఎకనామిక్ ఆఫీసర్ (ఫ్లెక్సీబుల్) 28, ఎకనామిక్ ఆఫీసర్ 44
అర్హత: పోస్టును అనుసరించి పీజీ/ ఎంబిబిఎస్
వయసు: 26 నుంచి 50 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 25, 2017
వెబ్‌సైట్: www.niti.gov.in

భూమి కొనుగోలు పథకం వేగవంతం చేయాలి

కామవరపుకోట : ప్రభుత్వం ఎస్సీ కార్పొరేషన్ ద్వారా సబ్‌ప్లాన్ అమలులో భాగంగా చేపట్టిన భూమి కొనుగోలు పథకాన్ని వేగవంతం చేయాలని దళిత, బహుజన, రిసోర్సుసెంటర్ (డీబీఆర్‌సీ) రాష్ట్ర కో-ఆర్డినేటర్ వెలిచర్ల దుర్గాప్రసాద్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మంగళవారం కామవరపుకోట, ఆడమిల్లి, వీరిశెట్టిగూడెం, చీపురుగూడెం, వీరంపాలెం, గండిగూడెం గ్రామాలలో జరిగిన జీపు యాత్రలో భాగంగా ఎస్సీ కాలనీలలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో డీబీఆర్‌సీ నాయకులు ఎస్.జ్యోతి, జి.ఝాన్సీ, స్వర్ణకుమారి, తదితరులు పాల్గొన్నారు.


సీతానగరం హైస్కూల్లో సరస్వతి విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న సొసైటీ అధ్యక్షుడు నాగేశ్వరరావు

సీతానగరం హైస్కూల్లో
సరస్వతీదేవి విగ్రహ ఆవిష్కరణ

చింతలపూడి : సీతానగరం హైస్కూలు ఆవరణలో 70 వేల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేసిన సరస్వతీదేవి విగ్రహాన్ని మంగళవారం సొసైటీ అధ్యక్షుడు కక్కిరాల నాగేశ్వరరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సరస్వతీదేవి కటాక్షంతో ఉన్నతమైన స్థాయికి ఎదిగి చదువుకోవాలన్నారు. అనంతరం పాఠశాల జెండా ఆవిష్కరణలో పాల్గొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ వెంకటలక్ష్మి, ఎం.వెంకట్రావు, ఎంపీటీసీ తలారి చంద్రమ్మ, హెచ్ఎం రామకృష్ణ, టీడీపీ నాయకులు ముత్తా రాజశేఖర్, గ్రామపెద్దలు పాల్గొన్నారు.



గ్యాస్ సమాచారం

చింతలపూడి గాయత్రి (భారత్) గ్యాస్ ఏజెన్సీ బుధవారం గ్యాస్ సరఫరా చేసే ప్రాంతాలు..

వెలగలపల్లి, పాతిమాపురం, ప్రగడవరం, శంఖుచక్రపురం, దేశవరం, తెడ్లం, జీలకర్రగూడెం, కంఠమనేనివారిగూడెం, ఆసన్నగూడెం, కళ్ళచెరువు, బాదరాల, ముడిచర్ల, వీరిశెట్టిగూడెం, తడికలపూడి, కామవరపుకోట, కొత్తూరు

● గ్యాస్ బుకింగ్ కోసం ఫోన్ నెంబర్లు
08823 - 222340,223655,223440
ఆన్‌లైన్ బుకింగ్ కోసం : 9440156789

● చింతలపూడి

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

చింతలపూడి	: 98856 65001
కామవరపుకోట	: 98662 37516
లింగపాలెం	: 94413 89314

సినిమాలు

చింతలపూడి :

శ్రీరత్నమినీ	నేనే రాజు నేనే మంత్రి
శ్రీరత్న	లై
గౌరి	స్పైడర్‌మాన్
శారదామినీ	జయ జానకి నాయక


చింతలపూడిలో జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే సుజాత


జెండా ఆవిష్కరిస్తున్న ఎస్సీ, ఎస్టీ కమిషన్ రాష్ట్ర సభ్యులు డాక్టర్ కర్రా రాజారావు


కామవరపుకోట ఎంపీడీవో కార్యాలయంలో జెండా విష్కరణ కార్యక్రమంలో నాయకులు


లింగపాలెం తహసీల్దార్ కార్యాలయంలో జెండా ఎగుర వేస్తున్న అధికారులు , నాయకులు

మువ్వన్నెల జెండా రెపరెపలు

వాడవాడలా స్వాతంత్య్ర వేడుకలు

చింతలపూడి : స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా చింతలపూడిలో ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో ఘనంగా వేడుకలు నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో ఎమ్మెల్యే సుజాత జెండా ఆవిష్కరించారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ రామక్క జెండా విష్కరించగా, ఎంపీడీవో రాజశేఖర్, ఎంపీటీసీలు, స్థానికులు, సిబ్బంది పాల్గొన్నారు. స్థానిక మార్కెట్ యార్డులో, ఎస్సీ గురుకుల పాఠశాలలో ఎమ్మెల్యే సుజాత జెండాలు ఆవిష్కరించారు. కార్యదర్శి ఎండీవీ శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు. టీడీపీ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహం వద్ద జెండా ఆవిష్కరించి నివాళులర్పించారు.

వైసీపీ ఆధ్వర్యంలో... వైసీపీ ఆధ్వర్యంలో స్థానిక మారుతీనగర్‌లోని కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరణ చేశారు. నియోజకవర్గ కన్వీనర్ దెయ్యాల నవీన్‌బాబు జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో చింతలపూడి సర్పంచ్ మారిశెట్టి జగన్, మండల కన్వీనర్ జె. జానకీబాబు, ముళ్లగిరి ఇమ్మానియేల్, కాంతారావు, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో : బీజేపీ ఆధ్వర్యంలో నియోజకవర్గ కన్వీనర్ పి.కుటుంబరావు స్వాతంత్య్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ పలువురికి స్వీట్లు పంపిణీ చేశారు. తోట నారాయణరావు, మణికుమార్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ కార్యాలయంలో.. స్థానిక కాంగ్రెస్ కార్యాలయంలో స్వాతంత్య్ర వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జెండా ఆవిష్కరణ అనంతరం పదిమంది మాజీ సైనిక ఉద్యోగులను సన్మానించారు. సీనియర్ సిటిజన్ పులిపాటి పాండురంగారావును సత్కరించారు. కార్యదర్శి థామస్ మాట్లాడారు. చీకటి జగపతిరావు, రంగబాబు, సురేష్, రజని, సంకు ప్రసాద్, ఎస్.మూర్తజ ఆలీ, సుందరం పాల్గొన్నారు.

సీపీఐ ఆధ్వర్యంలో :

సీపీఐ ఆధ్వర్యంలో కార్యాలయం వద్ద స్వాతంత్య్ర వేడుకలు ఘనంగా జరిగాయి. జిల్లా కౌన్సిల్ సభ్యులు ఎం.వసంతరావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యదర్శి జె.రామచంద్రారెడ్డి, కె.గురవయ్య, బాబు, కృష్ణ, శ్రీనివాసరాజు, తదితరులు పాల్గొన్నారు. యర్రగుంటపల్లి సీపీఐ కార్యాలయంలో రేచర్ల సీపీఐ కార్యాలయం వద్ద స్వాతంత్య్ర వేడుకలు జరిగాయి.

◆ ప్రభుత్వ ఆసుపత్రి వద్ద డాక్టర్ మాలిని జెండా ఆవిష్కరించారు. ఫైర్‌స్టేషన్ కార్యాలయంలో అగ్నిమాపక అధికారి డి.వీరబ్రహ్మం జెండా ఆవిష్కరించారు.

◆ చింతలపూడి పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ మారిశెట్టి జగదీశ్వరరావు జెండా ఆవిష్కరించారు. సొసైటీ వద్ద అధ్యక్షుడు నలమాటి రామకృష్ణ జెండా ఆవిష్కరించగా, కార్యదర్శి బాలకృష్ణ, బోర్డు సభ్యులు పాల్గొన్నారు. డిగ్రీ కళాశాలలో అధ్యాపకులు జె.నాగేశ్వరరావు జెండా ఆవిష్కరించారు.

బోయగూడెం సీఎస్ఐ పాఠశాల వద్ద ఎంపీటీసీ బూసి అపర్ణ జెండా ఆవిష్కరించారు. హయగ్రీవ పాఠశాలలో ప్రిన్సిపాల్ శివకుమార్, మేడబడిలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఎస్ఎస్ఎన్ గాంధీ జెండా ఆవిష్కరించారు. లయన్స్ సభ్యులు సుధాకర్, చంద్రశేఖర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ప్రగడవరం, పింగులగూడెం, రేచర్ల లంబాడీతండా, పోనుకుమాడు ఎంపీపీ స్కూలు, ప్రగడవరం పాఠశాలలో వేడుకలు నిర్వహించారు.

కామవరపుకోట మండలంలో...

కామవరపుకోట : వాడవాడలా స్వాతంత్య్ర వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. విద్యాలయాలు, ప్రభుత్వ కార్యాలయాల వద్ద జాతీయ జెండా ఆవిష్కరణలు జరిగాయి. తహసీల్దార్ కార్యాలయం వద్ద జరిగిన జెండా విష్కరణ కార్యక్రమంలో జడ్పీటీసీ ఘంటా సుధీర్‌బాబు, ఎంపీటీసీలు చిలుకూరి సుబ్బారావు, తహసీల్దార్ డి.నరసింహరాజు తదితరులు పాల్గొన్నారు. ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ మద్దిపోటి సుబ్బలక్ష్మి, జిల్లా రైతు నాయకులు మద్దిపోటి నాగేశ్వరరావు, ఎంపీడీవో జీఆర్ మనోజ్, పలు ప్రభుత్వశాఖల ఉద్యోగులు పాల్గొన్నారు. బీజేపీ కార్యాలయం వద్ద మండల అధ్యక్షుడు ఒంటెద్దు యేసు వరప్రసాద్ ఆధ్వర్యంలో జెండా వందనం నిర్వహించారు. కాకి సురేష్‌కుమార్, మారం రమేష్, నల్లూరి శివరామకృష్ణ, నుదురుపాటి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు రోగులకు పాలు, రొట్టెలు పంపిణీ చేశారు. జీలకర్రగూడెం పాఠశాలలో సర్పంచ్ శ్రీరాజారాఘవరాజు లక్ష్మి జెండా ఆవిష్కరణ చేశారు.

లింగపాలెం మండలంలో...

లింగపాలెం : ఎందరో మహనీయుల పోరాటం వల్లే స్వాతంత్య్రం సాధించగలిగామని ధర్మాజీగూడెం స్వాతంత్య్ర సమరయోధుడు గద్దె వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం వాడవాడలా జాతీయ జెండాలు ఆవిష్కరించారు. తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయంలో గద్దె వెంకటేశ్వరరావు, జడ్పీటీసీ సభ్యుడు గుత్తా సాయిసత్య వరప్రసాద్ (పెదబాబు), ఎంపీపీ మోరంపూడి మల్లికార్జునరావు, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు పరసా రాజారావు పతాకావిష్కరణ చేశారు. ధర్మాజీగూడెం పంచాయతీ కార్యాలయంలో, శ్రీవిద్య పాఠశాలలో గ్రామ సర్పంచ్ ఉప్పలపాటి వరప్రసాద్, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ క్రాంతికుమార్, రంగాపురంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో స్థానిక గ్రామ సర్పంచ్ ముసునూరి వెంకట సరోజని, భోగోలు గ్రామంలో సర్పంచ్ రాప్రోలు రాధిక, ఎంపీటీసీ వేంపాటి సత్యబాబు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఆయా గ్రామాల్లోని పాఠశాలల్లో ఎంపీటీసీ, సర్పంచ్‌లు పతాకావిష్కరణ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ సోమశేఖర్, ఎంపీడీవో కృష్ణకుమారి, స్థానిక సర్పంచ్ కేశిన శ్రీహరి, ఎంఈవో కె. రామారావు, ధర్మాజీగూడెం శ్రీవిద్యా పాఠశాలల డైరెక్టర్ చలసాని రత్నాకర్, అనన్య టీడీపీ మండల అధ్యక్షుడు ముసునూరి రాము, అసిలేటి అజయ్ విద్యార్థులు, ఎంపీటీసీలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

లింగపాలెం పీహెచ్‌సీ ఆధ్వర్యంలో :

పీహెచ్‌సీలో మంగళవారం అబివృద్ధి కమిటీ చైర్మన్ చెన్ను శ్రీనివాస్ యాదవ్ జాతీయ జెండా ఎగురవేశారు. అనంతరం వైద్యాధికారులకు ఆయన జ్ఞాపికలను అందజేశారు. కమిటీ సభ్యులు పామర్తి సత్యన్నారాయణ, జ్యోతి, ఎం. సుబ్బారాయుడు, వైద్యాధికారులు వి. సాహిత్య, కిషోర్, ఆరోగ్యవిస్తరణాధికారులు జె. గోవిందరావు, నల్లా అప్పారావు పాల్గొన్నారు.



విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు అందిస్తున్న రచన కొప్పర్తి

విద్యార్థులు పోటీ ప్రపంచంలో రాణించాలి

వెస్ట్ ఉడ్ మిత్ర మండలి సభ్యురాలు రచన

కామవరపుకోట : స్వాతంత్య్ర దినోత్సవం రోజున విద్యాభివృద్ధికి పనిచేయడం ఆనందంగా ఉందని న్యూజెర్సీకి చెందిన వెస్ట్ ఉడ్ మిత్ర మండలి సభ్యురాలు రచన కొప్పర్తి అన్నారు. మంగళవారం స్థానిక డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు అందించారు. అనంతరం రచన మాట్లాడుతూ న్యూజెర్సీకి చెందిన వెస్ట్ ఉడ్ సభ్యులు లక్ష్మీనారాయణ పల్లెంపాటి, మధూష, సురేంద్ర దొంతినేని, వినయ్ వాలేటి, జీవన్, బాలాజీ పెందుర్తిలు మిత్ర మండలిగా ఏర్పడి స్వదేశంలో విద్యాభివృద్ధికి చర్యలు చేపట్టామన్నారు. విద్యార్థులు అత్యుత్తమస్థాయి పుస్తకాలను అధ్యయనం చేసి పోటీ ప్రపంచంలో విజేతలుగా రాణించాలన్నారు.

'యూపీఎల్' సేవలు అభినందనీయం

జడ్పీటీసీ గుత్తా సాయిసత్యవరప్రసాదు

ధర్మాజీగూడెం (లింగపాలెం) : యూపీఎల్ పురుగుమందుల కంపెనీ ప్రతినిధులు రైతులకు, విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందించడం అభినందనీయం అని జడ్పీటీసీ గుత్తా సాయిసత్యవరప్రసాదు (పెదబాబు) అన్నారు. మంగళవారం స్వాతంత్య్ర వేడుకల్లో భాగంగా ధర్మాజీగూడెం జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు హాట్ బాక్సులు, సర్టిఫికెట్లను కంపెనీ ప్రతినిధులు ప్రదీప్, శ్రీనివాస్ రెడ్డి అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతీ ఏడాది స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్నామన్నారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఉప్పలపాటి వరప్రసాదు, స్థానిక సొసైటీ అధ్యక్షుడు గారపాటి బుజ్జియ్య, ఎంపీటీసీ భూపతి సాంబశివరావు, విద్యార్థులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.


బహుమతులు అందజేస్తున్న యూపీఎల్ ప్రతినిధులు ప్రదీప్, శ్రీనివాస్ రెడ్డి

కాపులకు ఇచ్చిన హామీ నెరవేర్చండి

చింతలపూడి : కాపులకు ఇచ్చిన హామీ త్వరగా నెరవేర్చాలని కాపు సంక్షేమ సంఘం నాయకుడు బొడ్డు వెంకటేశ్వరరావు అన్నారు. స్థానిక మారుతీనగర్‌లో సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాజకీయ రిజర్వేషన్లు వద్దన్న కాపు నాయకుల మాటలను మన్నించి విద్య, ఉపాధి రంగాల్లో ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటారని సీఎం చంద్రబాబు చెప్పడం కాపుల్లో సంతోషాన్ని మిగిల్చిందన్నారు. ఆయన పదవీ కాలంలోనే కాపులకు ఇచ్చిన హామీని త్వరితంగా అమలు చేయాలని ఆయన కోరారు. కాపు నాయకులు తోట శివనాగరాజు, విక్రమ్‌నాయుడు, గంధం చంటి, తదితరులు పాల్గొన్నారు.

'హెచ్ఐవీ బాధితులను ఆదుకోవాలి'

దెందులూరు : ఎయిడ్స్ అంటువ్యాధి కాదని, బాధితులను చేరదీసి అక్కున చేర్చుకుని ప్రేమను పంచాలని ద్వారకా రియల్ ఎస్టేట్ అధినేత వెల్లంకి సీతాబాలభాస్కరరావు అన్నారు. మంగళవారం దెందులూరు మండలం గోపన్నపాలెం శివారు వేగవరంలోని లెప్రసీ సెంటర్లో హెచ్ఐవీ చిన్నారుల సమక్షంలో బాలభాస్కరరావు తన పుట్టినరోజు వేడుకలను జరుపుకున్నారు. అనంతరం చిన్నారులకు మిఠాయిలు, పండ్లు, పండ్లు పంపిణీ చేశారు. చిన్నారులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. చిన్నారులకు అవసరమైన కరెంట్ ఇన్వర్టర్ను లెప్రసీ సెంటర్ సిస్టర్ నిర్మలకు ఆయన అందజేశారు. కార్యక్రమంలో కోనేరు వంశీ, నేమూరి గోపాలకృష్ణ ఉన్నారు.

డాక్టర్ సలహా



ఎంఆర్ టీకా వేయించాలి

తల్లిబోయిన సునీత, ఎ.ఎన్.ఎం.
నాయుడుగూడెం, రామచంద్రాపురం.

"ప్రతి చిన్నారికి తప్పకుండా ఎం.ఆర్. వ్యాక్సిన్ను వేయించాలి. 9 నెలల నుంచి 12 ఏళ్ల లోపు చిన్నారులందరికీ తప్పకుండా ఈ వ్యాక్సిన్ను వేయించాలి. సబ్సెంటర్ పరిధిలో చిన్నారులను గుర్తించి మొదటి విడతగా వ్యాక్సిన్ను వేశాం. 2వ విడతలో భాగంగా 17, 18 తేదీల్లో వ్యాక్సిన్ను వేస్తాం. చిన్నారులకు ఈ వ్యాక్సిన్ను వేయించడం వల్ల తట్టు, రుబెలా వంటి వ్యాధులు సంక్రమించకుండా నివారించవచ్చు. ఎం.ఆర్.వ్యాక్సిన్ను చిన్నారులకు వేయడం వల్ల వారికి ఎటువంటి ఇబ్బంది కలగదు. వ్యాక్సిన్ వేసినవారిని ప్రత్యేకంగా గుర్తించేందుకు చేతికి మార్కు చేయడం జరుగుతోంది. వ్యాక్సిన్ వేయించకపోతే తప్పకుండా సంప్రదించండి."

● పెదపాడు

అభయాంజనేయునికి మంత్రి ప్రత్తిపాటి పూజలు

అప్పనవీడు(పెదపాడు) : పెదపాడు మండలం అప్పనవీడు అభయాంజనేయ స్వామిని పౌర సరఫరాల శాఖ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు మంగళవారం దర్శించుకున్నారు. ఏలూరులో జరిగే స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొనేందుకు వెళ్తూ మార్గమధ్యలో అభయాంజనేయస్వామిని దర్శించుకున్నారు. దేవాలయానికి వచ్చిన మంత్రి ప్రత్తిపాటి పుల్లారావుకు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్తో పాటుగా పెదసంఖ్యలో టీడీపీ నాయకులు స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే చింతమనేనితో కలిసి మంత్రి పుల్లారావు స్వామివారికి పూజలు నిర్వహించారు. పూజల అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు.

పెదపాడులో వృద్ధులకు అన్నదానం

పెదపాడు : పెదపాడు బస్టాండ్ సెంటర్లో ఉన్న అభయాంజనేయస్వామి దేవాలయం వద్ద వృద్ధులు, వికలాంగులకు మంగళవారం అన్నదానం జరిగింది. దాతల సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పెదపాడు, చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన వృద్ధులు, వికలాంగులు పాల్గొన్నారని నిర్వాహకుడు ఆర్.రాము తెలిపారు.

భోగాపురంలో స్వాతంత్ర్య వేడుక

పెదవేగి : భోగాపురంలోని విజ్ఞాన్ గ్లోబల్ జెన్ స్కూల్లో 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మంగళవారం అత్యంత వైభవంగా జరిగాయి. ప్రిన్సిపాల్ బీఎన్ఎస్.మణి, మేనేజర్ బి.అప్పారావుల ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో విద్యార్థుల ప్రదర్శనలు అలరించారు. తొలుత ప్రిన్సిపాల్ మణి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు అందజేశారు.



స్వాతంత్ర్య వేడుకల్లో మాట్లాడుతున్న మాజీ మంత్రి కావూరి



పెదపాడులో గాంధీజీ విగ్రహానికి పూలమాల వేస్తున్న దృశ్యం



పెదవేగి తహసీల్దార్ కార్యాలయంలో స్వాతంత్ర్య వేడుకలు

మువ్వన్నెల రెపరెపలు..

పెదవేగి : మహనుబావులను స్ఫూర్తిగా తీసుకుని యువత నవ భారత నిర్మాణానికి కృషి చేయాలని కేంద్ర మాజీమంత్రి కావూరి సాంబశివరావు పిలుపునిచ్చారు. పెదవేగి మండలం భోగాపురంలో జాతీయ రహదారి పక్కన భారీజాతీయ పతాకం దగ్గర కావూరి తనయుడు భాస్కర్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మంగళవారం అత్యంత వైభవంగా జరిగాయి. విలీన మండలానికి చెందిన ఆదివాసి కేసరి బజారుతో భారీ జాతయ పతాకాన్ని ఆవిష్కరింప చేశారు. ఈ సందర్భంగా కావూరి సాంబశివరావు మాట్లాడుతూ దేశ భవిష్యత్ యువత చేతుల్లో ఉందన్నారు. ఎంతోమంది మహనుభావుల త్యాగాల ఫలితంగా వచ్చిన స్వాతంత్ర్యాన్ని కాపాడుతూ దేశ సమైక్యత, స్వావలంబనకు యువత స్ఫూర్తిగా నిలవాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో నర్సాపురం ఎంపీ గోకరాజు గంగరాజు, ఎంఎల్సీ ఆర్.సూర్యారావు, దంతవైద్య కళాశాల వ్యవస్థాపక కరస్పాండెంట్ పాదర్ బాల, ఆర్ఎస్ఎస్ ఏపీ చీఫ్ భరత్కుమార్, ఘంటా మురళీ, కొండా రెడ్డి, సినీనటుడు వేణు, మాలతీరాణి, బీజేపీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజ్ఞాన్ స్కూల్ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.

పెదపాడులో: స్వాతంత్ర్య సమరయోధుల ఆశయ సాధనకు మనమంతా నిరంతరం కృషి చేయాలని ప్రభాకర్ ఇండస్ట్రీస్ చైర్మన్ నర్రా సుబ్రహ్మణ్యం అన్నారు. ప్రభాకర్ ఇండస్ట్రీస్లో టీడీపీ పెదపాడు గ్రామాధ్యక్షుడు బొప్పన బాజ్జి జెండాను నర్రా సావిత్రమ్మతో కలిసి ఎగురవేశారు. పునుకొల్లు సర్పంచ్ దండమూడి సీతారాంప్రసాద్, జానీ, నాని పాల్గొన్నారు. ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో జడ్పీటీసీ కూరపాటి మార్తమ్మతో కలిసి ఎంపీపీ మోరు శ్రావణి విద్యార్థుల సమక్షంలో జెండాను ఎగురవేశారు. పెదపాడు పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ ఖండవల్లి ఏసుకుమారి అధ్యక్షతన జెండాను ఆవిష్కరించారు. సర్పంచ్ ఏసుకుమారి మాట్లాడుతూ మెరుగైన సమాజం కోసం విద్యార్థులు కృషి చేయాలన్నారు. ఎంతవో దేవినేని వెంకటరమణ, టీడీపీ నాయకులు ఖండవల్లి జరహో, ఈవో ఇలియాజ్ పాల్గొన్నారు. తహసీల్దారు కార్యాలయం వద్ద పోలీసు, రెవెన్యూ, విద్యార్థుల సమక్షంలో తహసీల్దారు జి.జె.ఎస్.కుమార్ జెండాను ఆవిష్కరించారు. సర్వేయరు సత్యనారాయణ మూర్తి, ఆర్.ఐ. గాయత్రి పాల్గొన్నారు. పెదపాడు అంబేద్కర్ సెంటర్లో టీడీపీ మండలాధ్యక్షుడు గుత్తా అనిల్, టీడీపీ నాయకులు ఖండవల్లి జరహోతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి జెండా వందనం చేసి, గ్రామస్థులకు మిఠాయిలు పంచిపెట్టారు. వట్లూరులో సర్పంచి ఖండవల్లి ఏసుకుమారి, కలపర్రులో సర్పంచ్ నూకల నాగేశ్వరరావు, వేంపాడులో సర్పంచి పామర్తి రంగారావు, పెదపాడు సొసైటీ ఆవరణలో జెండా వందన కార్యక్రమాలు జరిగాయి.

గాంధీజీ విగ్రహావిష్కరణ..

గాంధీ ఆశయ సాధనకు ఆయన అడుగుజాడల్లో నడుచుకోవాలని పెదపాడు తహసీల్దారు జి.జె.ఎస్.కుమార్ తెలిపారు. పెదపాడు తహసీల్దారు కార్యాలయ ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన గాంధీ విగ్రహాన్ని మంగళవారం ఆవిష్కరించారు. విగ్రహం చుట్టూ పచ్చదనం ఉండేలా చూడాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో ఏఎస్ఐ ఎస్.వి.సత్యనారాయణ, సర్వేయరు సత్యనారాయణమూర్తి, వీఆర్వోలు పాల్గొన్నారు.

దెందులూరు మండలంలో : దెందులూరులో ఎంపీపీ పప్పుల సుశీల, జడ్పీటీసీ ముమ్మడి సత్యకుమారి జెండాను ఆవిష్కరించారు. పోతునూరు సొసైటీ ఆవరణలో సహకార సంఘం అధ్యక్షుడు ధూళిపాల నాగేంద్రవర ప్రసాద్ జెండాను ఎగురవేశారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సత్యనారాయణ, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో వేణుగోపాల్, పోలీస్ స్టేషన్లో ఎస్ఐ కిషోర్ కుమార్ దెందులూరు డీఈడీ కళాశాలలో కరస్పాండెంట్ సుగ్గెట్టి నూకరాజు, గోపన్నపాలెంలో సర్పంచ్ మాగంటి తారకదుర్గ నారాయణప్రసాద్, గాలాయిగూడెంలో రేగుంట రాణికిషోర్, దెందులూరు, కొవ్వలి హైస్కూళ్లలో హెచ్ఎంలు, సర్పంచ్ల ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగురవేశారు. గోపన్నపాలెంలోని పీఈటీ కళాశాల, దెందులూరులోని విజయ నగేష్ కళాశాలలో విద్యార్థినీ, విద్యార్థులు పలు ప్రదర్శనలను నిర్వహించారు.

పాడి రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్



రైతులకు పశువులను అందజేస్తున్న చింతమనేని

పెదవేగి : రైతుల ఆర్థికాభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం మేలుజాతి పశువులను పంపిణీ చేస్తోందని దెందులూరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చింతమనేని ప్రభాకర్ తెలిపారు. అధిక పాలదిగుబడినిచ్చే పాడిపశువుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా పెదవేగిలో 12మంది లబ్ధిదారులకు హర్యానా పాడిపశువులను ఎమ్మెల్యే ప్రభాకర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు అండగా ప్రభుత్వం నిలుస్తుందన్నారు. రైతు ఆర్థికస్వావలంబనే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని చెప్పారు. పంటల సాగుతో పాటు ప్రత్యామ్నాయంగా పాడిని కూడా అందించాలని ప్రభుత్వం మేలుజాతి పశువుల పంపిణీకి శ్రీకారం చుట్టిందని, ప్రభుత్వం అందిస్తున్న పథకాలను రైతులు సద్వినియోగం చేసుకుని, ఆర్థిక స్వావలంబన దిశగా ముందడుగు వేయాలని ఆయన పిలుపునిచ్చారు. పశువుల పెంపకం రైతులకు అదనపు ఆదాయాన్ని అందిస్తుందని, సరైన దిశలో రైతులు పాడినికూడా ప్రత్యామ్నాయ ఆదాయ వనరుగా సమకూర్చుకోవాలని ప్రభాకర్ సూచించారు. ఈ కార్యక్రమంలో పెదవేగి ఎంపీటీసీ దేవరపల్లి బక్కయ్య, సొసైటీ అధ్యక్షుడు ఉండవల్లి వెంకటరావు, సర్పంచి మాతంగి కోటేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యుడు అద్దేపల్లి వెంకన్న, పార్టీ నాయకులు తాతా సత్యనారాయణ, శ్రీరామ్మూర్తి పాల్గొన్నారు.



గ్రామంలో ఊరేగింపు నిర్వహిస్తున్న దృశ్యం

పోతునూరులో శ్రీకృష్ణుడి ఊరేగింపు

దెందులూరు : శ్రీకృష్ణాష్టమి సందర్భంగా రెండో రోజైన మంగళవారం పోతునూరు, కొవ్వలి, దెందులూరు గ్రామాల్లో కృష్ణుడి ఊరేగింపును జరిపారు. పోతునూరులో యాదవ సంఘం ఆధ్వర్యంలో శ్రీకృష్ణుని ఊరేగింపును నిర్వహించారు. తొలుత శ్రీకృష్ణుని ఆలయంలో పోతునూరు సహకార సంఘం బ్యాంకు అధ్యక్షుడు ధూళిపాల నాగేంద్ర వరప్రసాద్, బీసీ సెల్ మండలాధ్యక్షుడు నున్న లక్ష్మణ్, డొక్కు వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు, తలారి రామకృష్ణ ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొవ్వలిలోని యాదవ్ నగర్లో ఉన్న శ్రీకృష్ణుని ఆలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఊరేగింపు నిర్వహించారు.

అర్హులందరికీ పింఛన్లు : సర్పంచ్ తారకదుర్గ

దెందులూరు : అర్హులందరికీ పింఛన్లు అందిస్తున్నామని గోపన్నపాలెం సర్పంచ్ మాగంటి తారకదుర్గ, దెందులూరు మండలాధ్యక్షుడు మాగంటి నారాయణ ప్రసాద్ అన్నారు. మంగళవారం గోపన్నపాలెం పంచాయతీ కార్యాలయంలో నూతనంగా వచ్చిన పింఛన్ పత్రాలను అందజేశారు. ఇప్పటి వరకు ఏ ప్రభుత్వం చేయని విధంగా దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఆరుకోట్ల రూపాయలతో గోపన్నపాలెం గ్రామాన్ని అభివృద్ధి చేశారని అన్నారు. కార్యక్రమంలో గ్రామ ఉపాధ్యక్షుడు మారగాని సత్యనారాయణ, టీడీపీ నేతలు పసుమర్తి శ్రీను, తెలుగు యువత నాయకులు చందు, పణికుమార్, శ్రీను ఉన్నారు.

కార్పొరేషన్ రుణాల అందజేత

దెందులూరు : ప్రభుత్వం పేదల అభివృద్ధి, సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తోందని గాలాయిగూడెం సర్పంచ్ వేగుంట రాణికిషోర్ అన్నారు. మంగళవారం గాలాయిగూడెం సొసైటీ కార్యాలయ ఆవరణలో సహకార సంఘం అధ్యక్షుడు తుంగా రాము, గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్ వేగుంట కిషోర్ల ఆధ్వర్యంలో బీసీ కార్పొరేషన్ ద్వారా వచ్చిన రుణాలను లబ్ధిదారులకు అందజేశారు. మండల జన్మభూమి కమిటీ విప్ బైగాని నాగరాజు,ఎంపీటీసీ నాగమణి మాట్లాడుతూ బీసీ, ఎస్సీ, మైనార్టీ, కాపు కార్పొరేషన్ ద్వారా పెద్ద ఎత్తున రుణాలు అందించి ప్రజలకు అందుబాటులో ఉంటున్న ఎమ్మెల్యే చింతమనేనికి కృతజ్ఞతలు తెలిపారు.



కార్పొరేషన్ రుణాలు పంపిణీ చేస్తున్న దృశ్యం





భలే బబుల్స్

గాలి బుడగలను చూస్తే బాల్యం గుర్తొస్తుంది. సరిగ్గా ఆ బాల్యస్మృతులు గుర్తు చేయాలనే ఆలోచనతోనే ఈ బబుల్స్ ప్రాజెక్ట్‌ను ప్రారంభించారు. కొన్ని వేల గాలి (నీటి) బుడగలను గాలిలోకి వదిలే ఈ ప్రాజెక్టుకు 'మెమోరియల్ రీబర్త్' అని పేరు పెట్టారు. హాంకాంగ్‌లోని విక్టోరియా హార్బర్ కేంద్రంగా దీన్ని చేపట్టారు. మూడు మీటర్ల పొడవుండే ఒక ప్రత్యేక యంత్రంపై 50 బబుల్స్‌ను వదిలే పరికరాలను అమర్చారు. వాటిని రకరకాల డైరెక్షన్లలో అమర్చారు. ఈ యంత్రాన్ని హార్బర్ సమీపంలోని సెంటర్‌లో అమర్చారు. ఈ యంత్రంతో ఒక్క నిమిషానికి 10 వేల బబుల్స్‌ను గాలిలోకి వదిలారు. కొన్ని నిమిషాల్లోనే కొన్ని లక్షల బబుల్స్‌తో హార్బర్ మొత్తం నిండిపోయింది. అంతే.... ఆ ప్రాంతమంతా సందర్శకుల కేరింతలతో హడావిడిగా మారింది. ఒక్కసారిగా సందర్శకులు తమ ఫోన్‌లకు పనిచెప్పారు. సెల్ఫీలు దిగుతూ, ఫొటోలు తీస్తూ ఆనందంగా గడిపారు. హార్బర్ బ్యాక్‌డ్రాప్‌లో బబుల్స్‌ను చూస్తూ సందర్శకులు తమ బాల్యస్మృతులను గుర్తుచేసుకున్నారు.

- ఒక్క నిమిషానికి 10 వేల బబుల్స్ గాలిలోకి వదిలారు. అంటే 20 నిమిషాల్లో లక్షల గాలి బుడగలు గాలిలో చేరాయి.
- హార్బర్ బ్యాక్‌డ్రాప్‌లో బబుల్స్ కనిపించేలా ఏర్పాటు చేయడంతో ఆ ప్రాంతం కనువిందుగా మారింది.
- కొన్ని లక్షల బబుల్స్ వదలడంతో హార్బర్ సిటీ మాల్ మొత్తం బబుల్స్‌తో నిండిపోయింది.
- ప్రతి 15-20 నిమిషాలకొకసారి 35 లీటర్ల నీటిని కలిపి బబుల్స్ వదిలారు.

ఎవరిదీ ఆలోచన?

జపాన్‌కు చెందిన 47 ఏళ్ల ఒహమాకీ ఆలోచన ఇది. "నా ఎగ్జిబిషన్‌లోని స్పేస్ మొత్తం బబుల్స్‌తో నింపాలనుకున్నాను. సందర్శకులకు కొత్తగా ఏదైనా అందించాలని అనుకున్నాను. ఆ



హాంకాంగ్‌లోని విక్టోరియా హార్బర్... సాయంత్రం సమయం. సందర్శకులతో ఆ ప్రాంతమంతా సందడిగా ఉంది. కార్యక్రమం ఎప్పుడు మొదలవుతుందా అని అందరి ముఖాల్లో ఒకటే టెన్షన్. ఆ సమయం రానే వచ్చింది. ఒక్కసారిగా కొన్ని లక్షల గాలి బుడగలతో హార్బర్ మొత్తం నిండిపోయింది. సందర్శకుల ఆనందాలకు అవధులు లేవు. పిల్లలైతే గాలి బుడగలను పట్టుకుంటూ కేరింతలు కొట్టారు. పెద్దలు ఆ సుందరదృశ్యాన్ని తమ మొబైల్‌లో బంధించారు.

ఆలోచన రూపమే ఈ బబుల్స్. ఒకవేళ బబుల్ మాదిరిగా ప్రపంచం అదృశ్యమైపోతే ఎలా ఉంటుంది? అన్న ఆలోచన రేకెత్తించాలన్నది కూడా కారణమే. పబ్లిక్ ఆర్ట్ ప్రాజెక్ట్‌లో భాగంగా ఈ బబుల్స్‌ను వదిలే ప్రాజెక్ట్‌ను ప్రారంభించాం" అన్నారాయన..

'మెమోరియల్ రీబర్త్' ప్రాజెక్ట్ ఒక్కరోజు మాత్రమే చేస్తున్నారనుకుంటే పొరపాటే. ఆగస్టు 2న ప్రారంభించిన ఈ కార్యక్రమం 20వ తేదీ వరకు కొనసాగుతుంది. అందరు సందర్శకులకూ అవకాశం కల్పించాలని బబుల్స్ ప్రోగ్రామ్‌ను కొనసాగిస్తున్నారు. ఇక్కడ వదిలే బబుల్స్ అన్నీ ఒకేలా ఉండవు. దాదాపు 20 రకాల బబుల్స్ వదులుతుంటారు. రంగు రంగుల బబుల్స్‌తో పిల్లా పెద్దా తేడా లేకుండా అందరూ ఎంజాయ్ చేస్తున్నారట. ఇలా లక్షల కొద్దీ బబుల్స్‌ను గాలిలోకి వదలడం ఇదే మొదటిసారి. ప్రపంచంలో ఎక్కడా కూడా ఇలాంటి ఆర్ట్ ఎగ్జిబిషన్‌ను నిర్వహించలేదట. రోజూ బబుల్స్ వదిలే సమయానికి హార్బర్ ప్రాంతమంతా సందర్శకులతో కిటకిటలాడుతోందట!

చకచకా చెప్పండి

బిరబిర పారే నీటిలో గిరగిరా తిరిగే సుళ్లు
సురసుర కాగే నూనెలో కరకర లాడే మురుకులు

జంతర్‌మంతర్

1. గసంతి ▸ ....
2. విషంశే ▸ ....
3. ఊలయ ▸ ....

జంబ్లింగ్ వర్డ్స్


1. USOP ▸ ....
2. OULD ▸ ....
3. OKBO ▸ ....

పదాలు కనుక్కోండి

E	D	E	P	T	I	G	D	L	O
T	N	R	E	Q	P	N	D	L	S
A	A	O	O	U	I	G	L	S	B
C	E	T	S	F	H	B	F	B	S
S	D	M	C	T	O	O	R	O	R
L	O	R	A	N	U	F	P	T	V
H	W	M	N	C	Q	T	E	S	O
N	W	H	X	O	V	R	P	L	S
D	O	I	A	Z	A	G	U	T	I
L	B	S	T	T	Z	M	A	K	C

FIND CAME AND WHAT
FOR CAN ARE
FUN CAR TOO

జతపరచండి



- Fire Truck
- Crane
- Ambulance
- Car
- Glider
- Airplane

చుక్కలు కలపండి



టంగ్ ట్విస్టర్స్

1. Whoever slit the sheets is a good sheet slitter.
2. Crush grapes, grapes crush, crush grapes.
3. There was a minimum of cinnamon in the aluminum pan

చెప్పగలరా?

వరుడులో ఉన్నా కానీ గురుడులో లేను
మధులో ఉన్నా కానీ మత్తులో లేను
ఆవులో ఉన్నా కానీ ఆవలో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

మీకు తెలుసా?

మనం ప్రతి ఏటా 19.4 బిలియన్ పౌండ్ల ప్లాస్టిక్ చెత్తను సముద్రంలోకి వదులుతున్నాం.

నవ్వుల్ నవ్వుల్

టీచర్ : స్వెటర్‌ను అలా విసిరి పారేస్తున్నావు. దాని విలువ తెలుసా రా నీకు?

చింటూ : నాకు తెలియదు టీచర్!

టీచర్ : ఒక స్వెటర్ అల్లాలంటే మూడు గొర్రెలు కావాలి తెలుసా?

చింటూ : అవునా టీచర్! గొర్రెలు స్వెటర్లు అల్లుతాయని నాకిప్పటి వరకూ తెలియదు.

టీచర్ : !!!!!!!!

మిస్టర్ మేధావి : రాంబాబూ! నీ పిల్లలు బాగా ఎదిగిపోయారు! ఏరా రాము, సోము మీరు ఏం చేస్తున్నారు ఇప్పుడు?

రాము : నేను ఎస్ఎమ్ఎస్ చేస్తున్నా.

సోము : నేను ఎమ్ఎమ్ఎస్ చేస్తున్నాను.


మిస్టర్ మేధావి : ఎంత ఇబ్బందైనా పిల్లల్ని బాగా చదివిస్తున్నావు రా!

రాంబాబు : !!!!!!!!

రంగులు వేయండి



దారి కనుక్కోండి



జవాబులు

జంబ్లింగ్ వర్డ్స్ : 1. SOUP 2. LOUD 3. BOOK
జంతర్‌మంతర్ : 1. సంగతి 2. విశేషం 3. ఆలయం
చెప్పగలరా? : వధువు

పోలవరంతో కరవు మాయం

(మొదటి పేజీ తరువాయి)

సాగు, తాగు నీరందించడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు దీక్షపూనారని వెల్లడించారు. ఏలూరు పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో మంగళవారం 71వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మంత్రి పుల్లారావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. ప్రాజెక్టు నిర్మాణానికి పూర్తిగా సహకరించిన నిర్వాసితులకు 2013 సహాయ పునరావాస చట్టం ప్రకారం దేశంలోనే నిర్వాసితులకు అత్యుత్తమ నష్టపరిహారం అందిస్తున్నట్టు చెప్పారు. నిర్ణీత సమయంలోనే చింతలపూడి ఎత్తిపోతల పూర్తి చేసేందుకు ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందన్నారు. మరోవైపు పట్టిసీమ ఎత్తిపోతల ద్వారా కృష్ణా జిల్లా ఆయకట్టుకు సాగు, తాగునీరు అందిస్తున్నామన్నారు. ఈ సీజన్‌లో 25 టీఎంసీలు వ్యవసాయంకు అందించి వేల కోట్ల రూపాయల పంటను కాపాడామని మంత్రి అన్నారు. డెల్టా ఆధునికీకరణకు ఇప్పటి వరకు రూ.686 కోట్లు ఖర్చు చేశామన్నారు. యనమదుర్రు డ్రెయిన్, ఎర్రకాల్వ అభివృద్ధి, తమ్మిలేరు ప్రాజెక్టు ఆధునికీకరణ పనులకు రూ.210 కోట్లతో చేపట్టామని చెప్పారు.

వ్యవసాయంలో 13.1 శాతం వృద్ధి రేటు

వ్యవసాయ రంగంలో ఆరు వేల 619 కోట్ల రూపాయల ఆదాయాభివృద్ధితో 13.1 శాతం వృద్ధి రేటు సాధించామని మంత్రి చెప్పారు. ప్రస్తుత ఖరీఫ్‌లో రెండు వేల 443 కోట్ల రూపాయల వృద్ధి లక్ష్యంగా చేసుకున్నామన్నారు. జిల్లాలో రైతులకు రూ.250 కోట్ల విలువైన విత్తనాలను 75 శాతం సబ్సిడీపై అందించామన్నారు. 17 వేల 601 భూసార పరీక్షలు నిర్వహించి 66 వేల పరీక్షా కార్డులను రెండు లక్షల మంది రైతులకు అందించడంతోపాటు ఎరువులు, పురుగు మందుల వాడకాన్ని తగ్గించగలిగామని మంత్రి చెప్పారు. నాలుగు లక్షల 95 వేల మంది రైతులకు రెండు విడతలుగా రూ.920 కోట్ల రుణమాఫీ మొత్తాన్ని రైతుల ఖాతాల్లోకి జమ చేశామని చెప్పారు.

అన్నింటిలోనూ సంతృప్తికరం :

ఎన్‌టీఆర్ జలసిరి కింద 1,169 వ్యవసాయ బోర్లకు విద్యుద్దీకరణ చేసి రాష్ట్రంలోనే తొలిస్థానంలో నిలిచామని మంత్రి పుల్లారావు వివరించారు. నాణ్యమైన విద్యుత్‌ను అందించేందుకు 28 విద్యుత్ ఉప కేంద్రాలను నిర్మిస్తున్నట్టు చెప్పారు. జిల్లాలో సునందిని కార్యక్రమం కింద 700 మేలు జాతి దూడలను అందిస్తున్నామన్నారు. జాతీయ ఉపాధి హామీ కింద మూడు లక్షలకుపైగా రైతు కూలీ కుటుంబాలకు రూ.150 కోట్లు వేతనాలుగా చెల్లించామన్నారు. నీరు-చెట్టు పథకం కింద రూ.130 కోట్లతో 38 వేల జల సంరక్షణ పనులు చేపట్టగలిగినట్టు చెప్పారు. జిల్లాలో రూ.150 కోట్లతో సీసీ రోడ్లు నిర్మించామని, స్వయం సహాయక సంఘాలకు రూ.947 కోట్ల రుణాలు చెల్లిస్తున్నట్టు చెప్పారు. రుణమాఫీ కింద ఆరు లక్షల 60 మంది డ్వాక్రా మహిళలకు రూ.395 కోట్లను పెట్టుబడి నిధిగా అందించగలిగామన్నారు. అన్నిరంగాల్లోనూ సంతృప్తికర ఫలితాలను సాధించే దిశగా ముందడుగు వేస్తున్నట్టు చెప్పారు. వెయ్యి కోట్లు విలువైన ఆరు లక్షల 60 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయగలిగామన్నారు.

ప్రతీ ఇంటికి మంచినీటి కుళాయి :

ప్రజలు అనారోగ్యానికి గురికాకుండా పరిశుభ్రమైన మంచినీటిని అందించేందుకు ప్రతీ ఇంటికి మంచినీటి కుళాయి ఏర్పాటుకు వీలుగా రూ.560 కోట్లతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు సమర్పించామని మంత్రి పుల్లారావు వెల్లడించారు. ఈ విధానం ద్వారా శుద్ధి చేసిన జలాలు అందరికీ అందుతాయన్నారు. జిల్లాలో 270 కోట్లతో లక్షా 84 వేల మరుగుదొడ్లను నిర్మించగలిగామన్నారు. బహిరంగ మల విసర్జన రహిత జిల్లాగా మనం తొలి వరుసలో నిలిచామన్నారు. పొగ రహిత జిల్లాల్లోనూ మనదే మొదటి స్థానమని అన్నారు. నిరుపేదలకు పక్కా గృహాలు అందించాలనే లక్ష్యంతో జిల్లాలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 82 కోట్లతో 9 వేల 600 గృహాలు నిర్మించామన్నారు. ఎన్‌టీఆర్ గృహ నిర్మాణ పథకం కింద 33 వేల గృహాలను నిర్మిస్తున్నట్టు చెప్పారు. గ్రామీణ గృహ నిర్మాణం కింద 19 వేల గృహాలు, ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద ఏడు వేల 300 గృహాలు నిర్మిస్తున్నట్టు చెప్పారు. హౌస్ ఫర్ ఆల్ కింద జిల్లాలోని అన్ని పట్టణాల్లో 26 వేల గృహాలు నిర్మించతలపెట్టినట్టు మంత్రి వెల్లడించారు.

పరిశ్రమలు తీసుకొస్తాం

జిల్లాలో పరిశ్రమల స్థాపనకు వీలుగా అన్నిచర్యలు తీసుకుంటున్నామని మంత్రి పుల్లారావు చెప్పారు. 16 వేల అటవీ భూములను డీ నోటిఫై చేసి పెద్దఎత్తున పరిశ్రమలు స్థాపించేందుకు ప్రభుత్వం ముందుకు వచ్చిందన్నారు. జిల్లాలో నూతన పారిశ్రామిక ప్రోత్సాహక పెట్టుబడి విధానం ద్వారా 130 పరిశ్రమలను స్థాపించామన్నారు.

అద్భుత పర్యాటకం

జిల్లాలో పర్యాటకానికి ఆస్కారం ఉన్న అన్ని ప్రాంతాల్లోనూ సరికొత్త అభివృద్ధికి రంగంలోకి దిగుతున్నట్టు చెప్పారు. పాపికొండలు, కొల్లేరు, యలమంచిలిలంక, నరసాపురం, ఎర్రకాల్వ జలాశయం తదితర ప్రాంతాల్లో పర్యాటకానికి వీలు ఉందన్నారు.

కల్తీదారుల భరతం పడతాం

కల్తీ ఉత్పత్తులను అడ్డుకుని తీరుతాం. కల్తీదారుల భరతం పడతాం.. మంత్రి పుల్లారావు స్పష్టంచేశారు. ఈ విషయంలో ఎక్కడా వెనక్కి తగ్గేది లేదని, కల్తీ ఆహార పదార్థాలను నియంత్రించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందన్నారు. కల్తీదారులపై పీడీ చట్టాన్ని ఉపయోగించి తగిన శిక్షలు విధించేలా చర్యలు తీసుకుంటామన్నారు. పౌరసరఫరాల శాఖలో నిఘా విభాగాన్ని మరింత పటిష్టం చేసి ఆకస్మిక తనిఖీల ద్వారా కల్తీని కొంతలో కొంత నిరోధించామన్నారు.

పాల్గొన్నవారు..

పార్లమెంటు సభ్యులు సీతారామలక్ష్మి, గోకరాజు గంగరాజు, జడ్పీ చైర్మన్ బాపిరాజు, ప్రభుత్వ విప్ ప్రభాకర్, ఎస్పీ ఎం.రవిప్రకాష్, జిల్లా కలెక్టర్ భాస్కర్, జెసి కోటేశ్వరరావు, ఎమ్మెల్సీ రాము సూర్యారావు, ఎమ్మెల్యే బడేటి బుజ్జి, మేయర్ షేక్ నూర్జహాన్, అడిషినల్ ఎస్పీ రత్నం, గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీరామ్మూర్తి పాల్గొన్నారు.

సవాలే..!

(మొదటి పేజీ తరువాయి)

మారింది. రైతులు తమ భూములను ప్రభుత్వానికి అప్పగించే విషయంలో అధికారులకు చుక్కలు చూపిస్తుండటంతో ఇదో పెద్ద సమస్యగా మారింది. గిరిజ నేతరులకు పునరావాస కాలనీల నిర్మాణం నాన్ ఏజెన్సీ ప్రాంతాల్లో చేపట్టాల్సి ఉండటంతో తొలుత జంగారెడ్డిగూడెం, కొయ్యలగూడెం పట్టణాల మధ్య భూములు సేకరించేందుకు భూసేకరణ అధికారులు ప్రయత్నాలు చేశారు. ఆ ప్రాంతాల్లో భూముల ధరలు అధికంగా ఉండగా, ప్రభుత్వం చెల్లించే ధరలకు భూములు అమ్మేందుకు రైతులు ఇష్టపడలేదు. ఎకరం భూమికి రూ.40 లక్షలకు పైగా చెల్లిస్తేనే భూములు అమ్ముతామంటూ ఆ ప్రాంత రైతులు భీష్మించుకొని కూర్చోవడంతో అధికారులు ఆ ప్రాంతంలో భూసేకరణ జరిపే విషయాన్ని విరమించుకున్నారు. ఆ తరువాత జంగారెడ్డిగూడెం, జీలుగుమిల్లి మండలాల మధ్యలో తాడువాయి వద్ద వెయ్యి ఎకరాల భూమిని సేకరించేందుకు భూసేకరణ అధికారి, ఐటీడీఏ పీవో షన్మోహన్ నోటిఫికేషన్ జారీ చేయగా కొందరు రైతులు 300 ఎకరాల వరకు భూములు ఇచ్చేందుకు ముందుకు వచ్చారు. ముందుగా వీటిని సేకరించి... ఆ తరువాత మిగిలిన భూములను సేకరించవచ్చని భావించిన అధికారులకు ఇటీవల అక్కడి రైతులు షాక్ ఇచ్చారు.

భూముల విలువ పెంచని ప్రభుత్వం

రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం భూముల రిజిస్ట్రేషన్ విలువను ఇరవై శాతం పెంచడంతో భూముల ధరలు పెరిగాయి. తమకు కూడా ఇది వర్తిస్తుందన్న ఉద్దేశంతో ఇక్కడి రైతులు భూములు ఇచ్చేందుకు ముందుకువచ్చారు. కాని, జంగారెడ్డిగూడెం డివిజన్ పరిధిలో మాత్రం రిజిస్ట్రేషన్ విలువను పెంచకపోవడంతో ఇక్కడ భూముల విలువ ఎకరానికి రూ.3 లక్షలుగానే ఉంది. దీంతో భూసేకరణ దానికి రెండింతలు కలిపితే రూ.9 లక్షలు ఆపై మరో రూ.1.50 లక్షలు కలిపి మొత్తం రూ.10.50 లక్షలు మాత్రమే ఎకరానికి ఇచ్చే అవకాశాలు ఉండటంతో రైతులు దీనికి అంగీకరించడం లేదు.

ఎకరానికి కనీసం రూ.25 లక్షల నుంచి రూ.30 లక్షలు చెల్లిస్తేనే భూములు అప్పగిస్తామని లేకుంటే ఇచ్చేది లేదని మెలిక పెట్టారు. ఈ మేరకు ఇటీవల తాడువాయి ప్రాంతం రైతులతో సమావేశమైన భూసేకరణ అధికారి షణ్మోహన్‌కు తాము కోరినంత పరిహారం ఇస్తేనే భూములు ఇస్తామంటూ తేల్చి చెప్పారు. దీంతో భూసేకరణ అధికారి షన్మోహన్ రైతుల నుంచి బలవంతంగా సెంట్ భూమిని స్వాధీనం చేసుకోమని చెప్పాల్సి వచ్చింది.

రెండు రోజుల క్రితం పోలవరం పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రి 2018 మే నెలాఖరుకు ఎట్టి పరిస్థితిలోనూ పునారావాస కాలనీల నిర్మాణం పూర్తి కావాలని, అంతేకాక పునరావాస కాలనీలో అన్ని మౌలిక వసతులతోపాటు నిర్వాసితులు తృప్తి పడేలా ఇళ్ల నిర్మాణం జరగాలని ఆదేశించారు. దీంతో అధికారుల్లోను ఆందోళన మొదలైంది. భూసేకరణ విషయంలో ఇప్పటికే రెండు ప్రాంతాల్లో వ్యతిరేకత ఎదురవగా మరోచోట భూసేకరణకు ప్రయత్నించాల్సి ఉందని, భూసేకరణ విషయంలో రైతులను ఎలా ఒప్పించాలి.

ఎంత ధర చెల్లించాలి, దీనికి ప్రభుత్వం నుంచి అనుమతులు ఎప్పుడు వస్తాయి అన్న వాటిపై మలగుల్లాలు పడుతున్నారు. భూసేకరణకే కనీసం ఆరు నెలల సమయం పడుతుంది. ఆ తరువాత మిగిలిన కార్యక్రమాలు పూర్తి చేయడానికి మరింత కొంత సమయం పడుతుంది. ఈ దశలో వచ్చే ఏడాది మే నాటికి ఇళ్ళ కాలనీలు పూర్తి చేసేది ఎలా ? అంటూ మదనపడుతున్నారు. అయితే నిర్వాసితులకు ప్రభుత్వం చెల్లించి ఇవ్వబోయే ఇళ్ల పట్ల నిర్వాసితుల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది. కేవలం మూడు సెంట్ల భూమిలో రూ.2 లక్షలతో నిర్మించే అగ్గిపెట్టెల్లాంటి ఇళ్ళలో ఎలా ఉండాలంటూ ఇంటి నిర్మాణ వ్యయాన్ని పెంచాలని మూడు సెంట్లకు బదులు, ఐదు సెంట్ల భూమిని కేటాయించాలని, ఇంకా పలు డిమాండ్లు అధికారుల ముందు పెడుతున్నారు.



ఆగమ పాఠశాల విద్యార్థులకు అధ్యయన ధ్రువపత్రాలను అందజేస్తున్న ఈవో వేండ్ర త్రినాథరావు

ఆగమ పాఠశాల విద్యార్థులకు ధ్రువపత్రాల అందజేత

ద్వారకా తిరుమల : మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడానికి మీరంతా ఆదర్శంగా ఉండాలని దేవస్థానం కార్యనిర్వహణాధికారి వేండ్ర త్రినాథరావు అన్నారు. వేంకటేశ్వరస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో వేంకటేశ్వర వైఖానసాగమ పాఠశాలలో పూర్తి స్థాయిలో విద్యను పూర్తిచేసుకున్న విద్యార్థులకు అధ్యయన ధ్రువపత్రాలను మంగళవారం ఆయన అందజేశారు. ఆగమ విద్యను అభ్యసించిన విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఆగమ పాఠశాలలో ఆరేళ్ల విద్యను అభ్యసించిన 20 మంది విద్యార్థులకు ధ్రువపత్రాలు, శ్రీవారి చిత్రపటాలు, ఉపకార వేతనంగా ఒక్కొక్కరికి రూ.75 వేల 500 చెక్కులను అందజేసి దుశ్శాలువాలతో సత్కరించారు. అనంతరం ఆగమ పాఠశాల ఆవరణలో నేరేడు చెట్లను, మొక్కలను నాటారు. కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బృందం, దేవస్థానం ఈఈ వైకుంఠరావు తెలిపారు.

ఇదేమి న్యాయం

(మొదటి పేజీ తరువాయి)

అవకాశాలు బలపడుతున్నాయి. మంగళవారం ఏలూరు ఎన్‌జీవో హోమ్‌లో వైద్య ఆరోగ్యశాఖ పారా మెడికల్ సిబ్బంది ఉద్యోగులు సమావేశమయ్యారు. ఈ సమావేశంలో పలు అంశాలపై వాడీవేడిగా చర్చించారు. క్షేత్ర స్థాయిలో పనిచేస్తున్న పారా మెడికల్ సిబ్బంది పట్ల చులకనభావంతో డీఎంహెచ్‌వో వ్యవహరిస్తున్నారని తప్పుబట్టారు. ఈ నేపథ్యంలోనే క్షేత్రస్థాయిలో జరుగుతున్న లోపాలకు తమను మాత్రమే టార్గెట్ చేస్తూ, వైద్యాధికారులను(ఎంవో) చూసిచూడనట్లు వదిలేస్తుండటంపై నిరసన వ్యక్తమైంది. జిల్లాలో 91 పీహెచ్‌సీలు, 618 ఆరోగ్య ఉప కేంద్రాలు ఉండగా, వీటిలో సుమారు 1,550 మంది పారా మెడికల్ సిబ్బంది పనిచేస్తున్నారు. వీరిలో ఎంపీహెచ్‌ఎస్ (పురుషులు, మహిళలు) ఏఎన్‌ఎంలు, తదితర పారా మెడికల్ సిబ్బంది ఉన్నారు. ఇటీవల ఆరోగ్య ఉపకేంద్రాల్లో పనిచేస్తున్న పారామెడికల్ సిబ్బందికి బయోమెట్రిక్ హాజరు తప్పనిసరి చేస్తూ డీఎంహెచ్‌వో నిర్ణయం తీసుకున్నారు. వివిధ కారణాలతో 14 మంది పారా మెడికల్ సిబ్బందికి ఇంటి అద్దె భత్యం(హెచ్‌ఆర్‌ఏ)లను నిలిపివేశారు. దీనిపై పీహెచ్‌సీలు, సబ్ సెంటర్‌లలో పనిచేస్తున్న సిబ్బంది నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. మరోవైపు వైద్య సెలవు పెట్టినా మంజూరు చేయకపోవడం, పెర్ఫార్మెన్స్ రిపోర్టులు అడగడం, ఇంక్రిమెంట్లు మంజూరు చేయకపోవడం వంటివన్నీ తమను వేధించడానికే చేస్తున్నారని పారా మెడికల్ సిబ్బంది వాపోతున్నారు. ఆసుపత్రి ప్రసవాలు జరగకపోవడానికి వైద్యాధికారులను వదిలేసి తమపైనే చర్యలు తీసుకోవడాన్ని నిరసిస్తున్నారు. వాస్తవానికి పీహెచ్‌సీల్లో ప్రసవాలను వైద్యాధికారులు చేయాల్సి ఉండగా, స్టాఫ్ నర్సులతో డెలివరీలు చేయిస్తున్నారని చెబుతున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు పీహెచ్‌సీలు పనిచేస్తూ వైద్యాధికారులు అందుబాటులో ఉండాల్సి రాగా, జిల్లాలోని ఏ ఒక్క పీహెచ్‌సీలో కూడా వారు విధులు సక్రమంగా నిర్వర్తించటం లేదని చెబుతున్నారు. ఈ కారణాల వల్లే గర్భిణులు ఆసుపత్రి ప్రసవాలకు పీహెచ్‌సీలకు రాకుండా ఏరియా ప్రభుత్వాసుపత్రులకు వెళ్ళిపోతున్నారని సిబ్బంది వాదన. ఇదే విషయాన్ని డీఎంహెచ్‌వోకు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోకుండా పారా మెడికల్ సిబ్బందిపై మాత్రం చర్యలు తీసుకుంటున్నారని చెబుతున్నారు. పీహెచ్‌సీ వైద్యాధికారులు బయోమెట్రిక్ హాజరు వేయనప్పటికీ పట్టించుకోకుండా తమను మాత్రం బయోమెట్రిక్ హాజరువేయాలని ఒత్తిడి చేయడాన్ని వ్యతిరేకిస్తున్నారు. మరోవైపు బయోమెట్రిక్ హాజరు యంత్రాలు పనిచేయడం లేదని, ఈ పరిస్థితుల్లో బయోమెట్రిక్ హాజరు ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నిస్తున్నారు.

డీఎంహెచ్‌వో కార్యాలయ వర్గాల వివరణ

కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతీ ఉద్యోగి బయోమెట్రిక్ హాజరు తప్పనిసరిగా వేయాల్సిందేనని డీఎంహెచ్‌వో కార్యాలయ అధికార వర్గాలు స్పష్టం చేస్తున్నాయి. ఉద్యోగం చేస్తున్నచోటే కచ్చితంగా స్థానికంగా నివాసం ఉండాల్సి ఉందని, ఆ ప్రకారం ఉదయాన్నే మాన్యువల్ హాజరు పట్టీలో సంతకం చేయాల్సిన పారా మెడికల్ సిబ్బందికి ఒకవేళ డెలివరీలుగాని, ప్రోగ్రామ్‌లకుగాని హాజరు కావాల్సి వచ్చినపుడు స్థానికంగా ఉన్న ప్రభుత్వాసుపత్రిలో ఎక్కడైనా బయోమెట్రిక్ హాజరు వేయవచ్చునని అధికార వర్గాలు వివరించాయి. స్థానికత ఆధారంగానే రెండో ఏఎన్‌ఎంల రిక్రూట్‌మెంట్ జరిగిందని, ఆ ప్రకారం వీరంతా స్థానికంగానే నివాసం ఉండి బయోమెట్రిక్ హాజరు వేయడానికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తనప్పటికీ అధిక శాతం మంది హాజరువేయడం లేదని చెబుతున్నారు. ఒకవేళ బయోమెట్రిక్ యంత్రాలు పనిచేయకపోతే పీహెచ్‌సీలకు ప్రభుత్వం అందజేసిన నిధులతో మరమ్మతులు చేయించుకునే వెసులుబాటు కల్పించాం. నిబంధనల ప్రకారం పీహెచ్‌సీల్లో ఉదయం నుంచి సాయంత్రం వరకు అవుట్ పేషెంట్ విభాగంలో డెలివరీలు చేయాల్సి ఉంటుందని అధికారవర్గాలు స్పష్టం చేశాయి.

జిల్లావ్యాప్తంగా పీహెచ్‌సీల్లో పనిచేస్తున్న వైద్యాధికారుల హాజరును పరిశీలిస్తే అధికశాతం మంది బయోమెట్రిక్ హాజరు వేయడం లేదని, తమ దృష్టికి వచ్చిందని, ఈ విషయంపై ఉన్నతాధికారులే చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని చెబుతున్నారు. పారా మెడికల్ సిబ్బంది లేవనెత్తిన సమస్యల్లో బయోమెట్రిక్ హాజరు మినహా మిగతా వాటిలో ఒకింత వాస్తవాలు లేకపోలేదని డీఎంహెచ్‌వో కార్యాలయ వర్గాలు అంగీకరించాయి.

త్యాగధనులను స్మరించుకోవాలి



జాతీయ జెండా ఎగురవేస్తున్న కలెక్టర్ భాస్కర్



జిల్లా కోర్టుపై జాతీయ జెండాను ఎగురవేస్తున్న జిల్లా జడ్జి జి.సునీత



జాతీయ జెండా ఎగురవేస్తున్న డీఐజీ టీవీఎస్ రామకృష్ణ



జాతీయజెండా ఎగురవేసి సెల్యూట్ చేస్తున్న ఎస్పీ రవిప్రకాశ్

శరవేగంగా పోలవరం : మంత్రి దేవినేని

పోలవరం : పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని శర వేగంగా పూర్తి చేయడానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిర్విరామంగా కృషి చేస్తున్నారని రాష్ట్ర జలవనరుల శాఖా మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. పోలవరం ప్రాజెక్టు వద్ద మంగళవారం నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవంలో ఆయన పాల్గొని జాతీయ పతాకాన్ని ఎగుర వేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా గుర్తించిన తరువాత ప్రాజెక్ట్ ఎప్పుడు పూర్తవుతుందోనని రాష్ట్రంలోని రైతులంతా ఎదురు చూస్తున్నారన్నారు. ఇప్పటికే గోదావరి నుంచి 3 వేల టీఎంసీల వరద నీరు సముద్రంలోకి వృథాగా పోయిందని, మరో పక్క కృష్ణానది నీరు ఆలమట్టి ప్రాజెక్టు దాటి కిందకు రాలేదని అన్నారు. పోలవరంలో 194 టీఎసీల నీరు నిల్వ చేసి వరదల సమయంలో కుడి, ఎడమ కాలువలకు నీరు అందించడం ద్వారా మొత్తం 350 టీఎంసీల నీటిని వినియోగించుకోవచ్చన్నారు. గోదావరి, కృష్ణ నదుల అనుసంధానం ద్వారా మన రాష్ట్రం దేశంలోనే ఆదర్శంగా నిలిచిందన్నారు. అనంతరం గేట్ల తయారీ ప్రాంతం వద్ద హార్కిడెంటల్, గడ్డర్ల తయారీకి పూజలు నిర్వహించారు. ఆయన వెంట రాష్ట్ర జలవనరుల శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్, ఇంజనీరింగ్ చీఫ్ ఎం.వెంకటేశ్వరరావు, ఎస్ఈ రమేష్‌బాబు, పోలవరం డీఎస్పీ ఏటీవీ రవికుమార్, ట్రాన్స్‌ట్రాయ్ వైస్ ప్రెసిడెంట్ కావూరి తిరుమలేశ్వరరావు, త్రివేణి, ఎల్ఎంటీ కంపెనీల ప్రతినిధులు , పలువురు ఇంజనీర్లు పాల్గొన్నారు.



పోలవరం ప్రాజెక్టు వద్ద జాతీయ పతాకానికి సెల్యూట్ చేస్తున్న మంత్రి ఉమా

నవ్యాంధ్రను అగ్రగామిగా నిలిపేందుకు కృషి

స్వాతంత్ర్య వేడుకల్లో మంత్రి జవహర్

కొవ్వూరు : 2050 నాటికి నవ్యాంధ్రప్రదేశ్‌ను ప్రపంచంలోనే అగ్రగామి నిలిపేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముందుకుసాగుతోందని ఎక్సైజ్ శాఖ మంత్రి కె.ఎస్.జవహర్ అన్నారు. కొవ్వూరు రైల్వే స్టేషన్ సమీపంలోని సంస్కృత పాఠశాల సమీపంలో స్వాతంత్ర్య వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల్లో మంత్రి జవహర్, రాజమహేంద్రవరం ఎంపీ మాగంటి మురళీమోహన్, ఎమ్మెల్సీ షరీఫ్, ఛైర్ పర్సన్ జొన్నలగడ్డ రాధారాణి ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి జవహర్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సాధనలో పోరాడిన యోధులను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. మహాత్మా గాంధీ చూపిన బాటలోనే ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని సూచించారు. అలాగే 2018 నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి రైతులకు పూర్తి స్థాయిలో నీరందిస్తామనడంలో ఎటువంటి సందేహం లేదని అన్నారు. కార్యక్రమంలో పలు శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

ఏలూరు సిటీ : ప్రజలు సేచ్ఛా స్వాతంత్ర్యాలతో గౌరవప్రదంగా జీవించగలిగే సువర్ణావకాశాన్ని కల్పించిన త్యాగధనులను ప్రతీ ఒక్కరూ స్మరించుకోవాల్సిన అవసరం ఉందని కలెక్టర్ కాటంనేని భాస్కర్ అన్నారు. 71వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్‌లో మంగళవారం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జాతిపిత మహాత్మాగాంధీజీకి కలెక్టర్ కాటంనేని భాస్కర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం జీవితాలను అర్పించిన అమరవీరులకు జోహార్లు తెలుపుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మహాత్మాగాంధీ, తదితర జాతీయ నాయకులను స్ఫూర్తిగా తీసుకుని దేశాభివృద్ధిలో ఉద్యోగులంతా భాగస్వాములు కావాలన్నారు. మహాత్మాగాంధీజీ విగ్రహానికి కలెక్టర్ భాస్కర్, జేసి పులిపాటి కోటేశ్వరరావు, అదనపు జేసీ ఎంహెచ్ షరీఫ్, తదితరశాఖల అధికారులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

జడ్పీ కార్యాలయంలో

జిల్లాపరిషత్ కార్యాలయ ఆవరణలో జాతీయ పతాకాన్ని జడ్పీ ఛైర్మన్ ముళ్ళపూడి బాపిరాజు ఎగురవేశారు. సీఈవో డి.సత్యనారాయణ, రవిబాబు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఏలూరు క్రైం: స్వాతంత్ర్య సమరయోధులు అందించిన స్వేచ్ఛాఫలాలను ప్రతీ ఒక్కరూ బాధ్యతగా ఇతర హక్కులకు భంగం కలిగించకుండా పొందాలని జిల్లా జడ్జి జి.సునీత అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లా కోర్టు భవనంపై మంగళవారం ఆమె జాతీయ పతాకం ఆవిష్కరించారు. న్యాయమూర్తులు జి.గోపీ, సి.రమాదేవి, ఎస్.శ్రీదేవి, ఎల్.శ్రీధర్, కె.ప్రశాంతి, పలువురు న్యాయమూర్తులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

డీఐజి కార్యాలయంలో..

డీఐజి కార్యాలయంలో ఏలూరు రేంజ్ డీఐజి పీవీఎస్.రామకృష్ణ జాతీయ జెండా ఆవిష్కరించారు

ఎస్పీ కార్యాలయంలో..

జిల్లా పోలీస్ కార్యాలయం, ఎస్పీ క్యాంపు కార్యాలయంలలో ఎస్పీ ఎం.రవిప్రకాష్ జాతీయ పతాకం ఎగురవేశారు.



స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొన్న మంత్రి జవహర్, ఎంపీ మురళీమోహన్



జాతీయ పతాకానికి సాల్యూట్ చేస్తున్న మంత్రి మాణిక్యాలరావు, మునిసిపల్ ఛైర్మన్ బొలిశెట్టి శ్రీనివాస్

భారతదేశాన్ని మాతగా కొలవండి...

మంత్రి మాణిక్యాలరావు

తాడేపల్లిగూడెం అర్బన్ : భారతదేశాన్ని మాతగా కొలవాలని గడ్డగా కాదని దేవాదాయ శాఖ మంత్రి పైడికొండల మాణిక్యాలరావు సూచించారు. తాడేపల్లిగూడెంలో మంగళవారం పలుచోట్ల జరిగిన 71వ స్వాతంత్ర వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. మునిసిపల్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమంలో ఛైర్మన్ బొలిశెట్టి శ్రీనివాస్‌తో కలిసి మంత్రి జాతీయ పతాకాన్ని ఎగురువేశారు. మంత్రి మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం ఎంతో మంది ప్రాణాలను త్యాగం చేశారన్నారు. గాంధీ వారసత్వంలేని డూప్లికేట్ గాంధీలు పుట్టుకొచ్చి 70 సంవత్సరాలుగా దేశాన్ని నాశనం చేశారని ఎద్దేవా చేశారు. చైనా వస్తువులను కొనుగోలు చేయడం ద్వారా మన సైనికుల వినాశనానికి మనం కారకులవుతున్నామని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. చైనా వస్తువులను మానేయడం వల్ల వారి ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపుతుందని స్పష్టం చేశారు.



ఆంధ్రజ్యోతి యూనిట్ కార్యాలయంలో..

తణుకు ఆంధ్రజ్యోతి యూనిట్ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకాన్ని ఎగుర వేస్తున్న బ్రాంచి మేనేజర్ బి.హరిబాబు.

సోనోవిజన్ షోరూమ్ ప్రారంభం

ఏలూరు రూరల్: నాణ్యమైన వస్తువులను అందించడమే కాకుండా మంచి సేవలందించే షోరూమ్‌లను వినియోగదారులు ఎప్పుడూ ఆదరిస్తారని పౌర సరఫరాల శాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. ఏలూరు అశోక్‌నగర్‌లో సోనోవిజన్ 34వ షోరూమ్‌ను మంగళవారం ఆయన ప్రారంభించారు. సోనోవిజన్ షోరూం రాష్ట్రంలో మరిన్ని నెలకొల్పాలని ఆకాంక్షించారు. ఎంపీ మాగంటి బాబు, నరసాపురం ఎంపీ గోకరాజు గంగరాజు మాట్లాడుతూ మంచి సర్వీసు అందించాలన్నారు. జీఎన్‌టీ రోడ్డులోని సోనోవిజన్‌లో గత మార్చి అమకాలపై మంత్రి పుల్లారావు డ్రా తీశారు. బూరాయిగూడెంకు చెందిన వి.తనూజ ప్రత్యేక బహుమతిగా ఆల్టోకారు, శనివారపుపేటకు చెందిన డీఎస్ఆర్ కృష్ణమాచార్యులుకు ప్రథమ బహుమతి ఎల్ఈడీ టివి, విద్యానగర్‌కు చెందిన ఎ.బ్రహ్మావతి ద్వితీయ బహుమతిగా ఫ్రిజ్, తృతీయ బహుమతి పోతునూరుకు చెందిన బి.డేవిడ్‌రాజు వాషింగ్ మిషన్ గెలుపొందారు. ఎమ్మెల్యే బడేటి బుజ్జి, కో-ఆప్షన్ సభ్యుడు పెదబాబు, సోనోవిజన్ సంస్థల ఛైర్మన్ జనార్ధనమూర్తి, ఎండి.భాస్కర్‌మూర్తి, డిప్యూటీ మేయర్ నాయుడు పోతురాజు, పూజారి నిరంజన్, కార్పొరేటర్లు దాకారపు రాజేశ్వరరావు, ఆర్ఎన్ఆర్ నాగేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.



డ్రా తీస్తున్న మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు, ఎంపీలు మాగంటి, గంగరాజు

నేడు గృహ లబ్ధిదారుల ఎంపిక సమావేశం

ఆచంట : ప్రజాసాధికారిక సర్వే 2016 ప్రకారం నివాసం లేని వారిని గుర్తించామని, దీనిలో భాగంగా బుధవారం ఆయా గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించి లబ్ధిదారులను ఎంపిక చేస్తామని ఎంపీడీవో ఎస్. వెంకటేశ్వరరావు తెలిపారు. ఈనెల 16న భీమలాపురం, వల్లూరు ఆచంట, వేమవరం గ్రామాల్లో, ఈనెల 17న శేషమ్మ చెరువు, అయోధ్యలంక గ్రామాల్లోని పంచాయతీ కార్యాలయాలు వద్ద గ్రామ సభలు నిర్వహిస్తామన్నారు.

డాక్టర్ సలహా



పిల్లలకు వ్యాక్సిన్‌లు క్రమం తప్పకుండా వేయించాలి

డాక్టర్ వి.అనిల్‌కుమార్, పీహెచ్‌సీ వైద్యాధికారి, వల్లూరు

చిన్నారులు వర్షంలో తడవడం వలన జలుబు, దగ్గు, జ్వరం వచ్చే ప్రమాదం ఉంది. పిల్లలకు వాంతులు, విరోచనాలు అవు తుంటే తప్పని సరిగా వైద్యులకు చూపించాలి. పిల్లలకు అన్ని వ్యాక్సిన్‌లు క్రమం తప్పకుండా వేయించాలి. వర్షాకాలం దృష్ట్యా గ్రామీణా ప్రాంతాల్లో నివసించే ప్రజలు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి.తాగునీటి విషయంలో అలసత్వం వహించవద్దు. డయేరియా రాకుండా కాచి చల్లార్చిన నీటినే తాగాలి. పీహెచ్‌సీ కేంద్రంలో సీజనల్ వ్యాధులకు సంబంధించి అన్ని మందులు సిద్ధంగా ఉన్నాయి.

● ఆచంట

రుణమాఫీ నిధులు విడుదల చేయాలి

పెనుగొండ : రైతు రుణమాఫీ మూడో విడత నిధులను వెంటనే విడుదల చేయాలని పెనుగొండ మండల టీడీపీ అధ్యక్షుడు వెలిచేటి బాబూరాజేంద్రప్రసాద్ కోరారు. పెనుగొండ పార్టీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలోని కొన్నిగ్రామాలల్లోని ఉపాధి హామీ పనుల వేతనాలు కొయ్యలగూడెంలోనిబ్యాంకులో జమమవుతున్నాయని దీనివల్ల కూలీలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కాపు రిజర్వేషన్ల అంశంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్పందించడం అభినందనీయమన్నారు. సెప్టెంబరులో జరగనున్న ఇంటింటికీ టీడీపీ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు గాజుల చినపుల్లారావు, మన్నే లక్ష్మీనారాయణచౌదరి, పధాన కార్యదర్శి గుత్తుల లోకేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

హలో .. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

ఆచంట	: 99891 07578
పెనుగొండ	: 94410 39222
పెనుమంట్ర	: 72879 56822
పోడూరు	: 9948713777

మహనీయుల త్యాగాలను మరువకూడదు



ఆచంట ఎంపీడీవో కార్యాలయం వద్ద జాతీయ జెండా ఎగుర వేస్తున్న ఎంపీపీ మేకా పద్మకుమారి

ఆచంట : స్వాతంత్ర్య దినోత్సవాన్ని మంగళవారం మండలంలోని గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, పంచాయతీ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగుర వేశారు. మండలంలో ఎక్కడ చూసినా చిన్నారులు జాతీయ జెండాలు చేతపట్టుకుని కేరింతలతో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లోపాల్గొన్నారు. పలుచోట్ల జాతీయ నాయకుల విగ్రహాలకు ప్రజాప్రతినిధులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంపీపీ మేకా పద్మకుమారి మండల పరిషత్ కార్యాలయం, ప్రాథమిక పాఠశాలలో జాతీయ జెండాను ఎగురవేశారు. ఏఎంసీ కార్యాలయంలో చైర్మన్ ఉప్పలపాటి సురేష్‌బాబు, పలు హైస్కూల్స్‌లో జడ్పీటీసీ బండి రామారావు, ఆచంట పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ బీరా తిరుపతమ్మ, సబ్ రిజి స్ట్రార్ కార్యాలయం వద్ద ఎస్ఆర్‌వో పి.వెంకటేశ్వరరావు, తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ కె.రాజేంద్రప్రసాద్, పోలీసు స్టేషన్ వద్ద ఎస్సై ఏజీఎస్ మూర్తి, ఎంఆర్‌సీ కార్యాలయం వద్ద ఎంఈవో షేక్ సాగన్‌సాహెబ్, రామేశ్వరస్వామి ఆలయం వద్ద చైర్మన్ గొడవర్తి భగవాన్, వల్లూరు పీహెచ్‌సీ వద్ద చైర్మన్ తాళం శ్రీనివాస్ జాతీయ జెండాను ఎగురవేశారు. గ్రామాలలో సర్పంచ్‌లు పంచాయితీ కార్యాలయాల వద్ద జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో నంబూరి అంజిబాబు, నెక్కంటి శివన్నారాయణ, కె.రంగస్వామి, వేంద్ర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



ఆచంట ఏఎంసీ కార్యాలయం వద్ద పంద్రాగస్టు వేడుకల్లో పాల్గొన్న ఏఎంసీ చైర్మన్ ఉప్పలపాటి సురేష్

పోడూరులో...

పోడూరు : పంద్రాగస్టు వేడుకలు పురస్కరించుకుని పోడూరు తహసీల్దార్ కార్యాలయం వద్ద ఎంపీపీ గుంటూరి వాణి, తహసీల్దార్ కె.శ్రీరమణి, ఎంపీడీవో ఎంకె.ప్రసన్న, పోడూరు ఎస్.ఐ రామకృష్ణ తదితరులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎంపీపీ గుంటూరి వాణి మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని సూచించారు. ఇళ్ళ వద్ద మహిళలు మొక్కలు పెం చాలని కోరారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ సీహెచ్. పెద్దిరాజు, సివిల్ సప్లయ్ డీటీ మొహద్దీన్, మండల రేషన్ షాపు డీలర్ల సంఘం అధ్యక్షుడు కడలి చలపతిరావు, వీఆర్వోలు, వీఆర్ ఏలు, తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎంపీడీవో, తహసీల్దార్ కార్యాలయాల వద్ద పోడూరు ఎంపీపీ గుంటూరి వాణి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. పండితవిల్లూరు గ్రామ పంచాయతీ వద్ద మండల సర్పంచ్‌ల ఛాంబర్ అధ్యక్షుడు గ్రామ సర్పంచ్ కొరిపల్లి రామచంద్రరావు (రాము), జాతీయ పతాకాన్ని ఎగురవే శారు. పెనుమదంలో సర్పంచ్ పొన్నపల్లి రాధాకృష్ణమూర్తి, టీడీపీ సీనియర్ నాయకుడు రాచకొండ విశ్వనాథం (పెదబాబు), ఎంపీటీసీ దేవరపు పద్మనాగలక్ష్మి, దొరబాబులు జాతీయ పతాకాలను ఎగుర వేశారు.



పోడూరులో మొక్కలు నాటుతున్న ఎంపీపీ వాణి, ఎంపీడీవో ప్రసన్న, తహసీల్దార్ శ్రీరమణి, ఎస్.ఐ రామకృష్ణ



పోడూరు మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన పంద్రాగస్టు వేడుకల్లో పాల్గొన్న నాయకులు

పెనుమంట్రలో....

పెనుమంట్ర : పెనుమంట్ర మండలంలోని అన్ని గ్రామాల్లో పాఠశాలలు, పంచాయతీ కార్యాలయాలు, గ్రామకూడళ్ల వద్ద మంగళవారం 71వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పోడూరు మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ కలిగిపూడి సరోజిని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎం పీడీవో బి.రాంప్రసాద్, హౌసింగ్ ఏఈ సాయిబాబా, ఎంఈవో శారదా జ్యోత్స్న వివిధ గ్రామాల ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు. పంచాయతీ కార్యాలయం వద్ద జాతీయ పతాకాన్ని దాట్ల రంగావతి ఎగుర వేశారు. మండలంలోని ఆయా గ్రామాలలో పం చాయతీ కార్యాలయాల వద్ద గ్రామ సర్పంచ్‌లు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.



మార్టేరులో పంచాయతీ కార్యాలయం వద్ద జాతీయ పతాకాన్ని ఎగుర వేస్తున్న సర్పంచ్ మహాలక్ష్మి



మార్టేరులో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న అభివృద్ధి కమిటీ సభ్యులు

పెనుగొండలో....

పెనుగొండ : పెనుగొండ మండలంలో 71వ స్వాతంత్ర్య వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. పెనుగొండలోని ఎస్వీకేపీ అండ్ డాక్టర్ కేఎస్‌రాజు డిగ్రీ కళాశాలలో పాలకవర్గ సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ కలిదిండి రామచంద్రరాజు పతాకావిష్కరణ చేయగా పాలకవర్గ అధ్యక్షుడు పితాని సూర్యనారాయణ, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.సూర్యనారాయణరాజు, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎన్. వెంకటరమణమూర్తి, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు. వ్యవసాయ మార్కెట్ యార్డులో చైర్మన్ సానబోయిన గోపాలకృష్ణ, గాంధీ బొమ్మల సెంటర్లో మంత్రి పితాని తనయుడు వెంకట్, తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద టౌన్ టీడీపీ అధ్యక్షుడు కటికిరెడ్డి నానాజీ, సీపీఐ కార్యాలయం వద్ద యానాపు బ్రహ్మం బ్రదర్స్, సిద్దాబత్తుల పరబ్రహ్మం జెండా వందనం చేశారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద జడ్పీటీసీ రొంగల రవికుమార్, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ పల్లి జూలీసురేఖ, చైతన్య స్కూల్‌లో, ఆక్స్‌ఫర్డ్ స్కూలులో ఏయూ సెనేట్ మాజీ సభ్యుడు డాక్టర్ గుబ్బల తమ్మయ్య, భాష్యం పాఠశాల వద్ద వైద్యాధికారి డాక్టర్ సౌమ్య జెండా వందన చేశారు.



పెనుగొండ గాంధీబొమ్మల సెంటర్లో జెండావందనం చేస్తున్న మంత్రి పితాని తనయుడు వెంకట్

మళ్లీ మళ్లీ ఇది రాని రోజు...

71వ స్వరాజ్య వేడుకలు మళ్లీ మళ్లీ ఇది రాని రోజు అని నేతలకు అనిపించింది. దీనికి కారణం పంచాయతీ పాలకవర్గాల కాలపరిమితి 18 జూలై 2018 కి ముగుస్తోంది. మళ్లీ ఆగస్టు 15 నాటికి కొత్త సర్పంచులు కొలువుదీరి వారే జెండా వందనం చేస్తారు. దీనితో గ్రామగ్రామాన సర్పంచులు అత్యంత వేడుకగా స్వాతంత్ర్య వేడుకలు నిర్వహించారు.



ఎన్‌సీసీ క్యాడెట్‌కు బహుమతిస్తున్న పాలకవర్గాధ్యక్షుడు పితాని సూర్యనారాయణ





పేదలకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

పేదలకు దుప్పట్లు పంపిణీ

భీమవరం టౌన్ : స్వాతంత్ర్య దినోత్సవం 14వ వార్డులోని మినీ షిర్డీలో పేదలకు దుప్పట్లను పంపిణీ చేశారు. ఈసందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ మినీ షిర్డీ వ్యవస్థాపకుడు కేశవశ్రీ పర్యవేక్షణలో పేదలకు దుప్పట్లలను పంపిణీ చేస్తున్నామని అందులో బాగంగా పలువురికి అందజేశామని వారు వివరించారు. ముందుగా సాయిబాబాకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో అడబాల వెంకట రమమణ కేశవ శ్రీ, భక్తులు పాల్గొన్నారు.



ధర్నా, ఆందోళన కరపత్రాలను విడుదల చేస్తున్న దృశ్యం

గరగపర్రు దళితులకు న్యాయం చేయాలంటూ

రేపు కలెక్టరేట్ వద్ద ధర్నా


భీమవరం అర్బన్ : గరగపర్రు దళితులపై విధించిన సాంఘిక బహిష్కరణ ఎత్తివేయాలని, బాధితులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలు తక్షణమే అమలు చేయాలని కోరుతూ ఈనెల 17వ తేదీ సీపీఐ ఆధ్వర్యంలో ఏలూరు కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని జిల్లా సీపీఐ కార్యదర్శి డేగా ప్రభాకర్ పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన గరగపర్రు దళితపేటల్లో సీపీఐ, డిహెచ్‌పిఎస్ నాయకులు, బాధితులతో కలిసి ధర్నా, ఆందోళనా కార్యక్రమాల కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితులకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరించడాన్ని తమ పార్టీ ఖండిస్తుందని, ప్రభుత్వంపై తీవ్ర ఒత్తిడి తీసుకురావడానికి ఈ ధర్నా కార్యక్రమం చేపట్టామన్నారు. గరగపర్రు నుండి పెద్దసంఖ్యలో బాధితులు పాల్గొనాలని ఆయన కోరారు. కార్యక్రమంలో డిహెచ్ పిఎస్ రాష్ట్ర కార్యదర్శి కళింగ లక్ష్మణరావు, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు మండల నాగేశ్వరరావు, నాగరాజు, విప్పర్తి ఏసు పాదం, ఎరిచర్ల రాజేష్, జేమ్స్, మార్కు, పి వెంకటరత్నం, ఎరిచర్ల లాజరస్, కేరెదల ఆనందరావు, దండపాటి ఏసేబు, ఎస్ వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

అన్నపూర్ణ	దర్శకుడు
పద్మాలయ కాంప్లెక్స్ :	గౌతమ్‌నంద, గ్రీన్‌కార్డులు
నటరాజ్	దువ్వాడ జగన్నాథమ్
కిషోర్ హబ్	ఫిదా, జబ్ హర్రీ మెట్ సెజల్
విజయలక్ష్మి కాంప్లెక్స్ :	నిన్నుకోరి , నక్షత్రం
గీతా మల్టీప్లెక్స్ :	గౌతమ్‌నంద, ఫిదా, నిన్నుకోరి, జబ్ హర్రీ మెట్ సెజల్



జెండా ఎగుర వేస్తున్న మునిసిపల్ చైర్మన్ చినబాబు



విష్ణు స్కూల్‌లో విద్యార్థినుల ప్రదర్శన



భారతీయ విద్యాభవన్స్‌లో భరతమాత వేషధారణలో



డీఎన్‌ఆర్‌లో ఎన్‌సీసీ కాడెట్లు గౌరవవందనం

వాడవాడలా జాతీయ పతాక రెపరెపలు

భీమవరంటౌన్ : స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మంగళవారం మునిసిపల్ కార్యాలయంలో మునిసిపల్ చైర్మన్ కొటికలపూడి గోవిందరావు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు మాట్లాడుతూ ఎంతో మంది త్యాగ ధనుల పోరాట పలితమే తునకు స్వాతంత్ర్యం లభించిందని అన్నారు.వారి ఆశయాలకు అనుగుణంగా పనిచెయ్యాలని పిలుపునిచ్చారు. ఆవరణలో ఉన్న జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహానికి ఖద్దరు మాలలు వేసి నివాళర్పించారు.మునిసిపల్‌వైస్ చైర్మన్ ముదునూరి సూర్యనారాయణరాజు, ప్రతిపక్ష నాయకుడు గాదిరాజు సత్య సుబ్రహ్మణ్యంరాజు, వార్డు కౌన్సిలర్ సుంకర లీలావిజయలక్ష్మి, ఇన్‌ఛార్జి కమిషనర్ శ్రీనివాసరావు, అసిస్టెంట్ కమిషనర్ కాళీబాబు, పలువురు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

ఆర్టీసీ డిపోలో : డిపోమేనేజర్ గరిధర కుమార్ జెండా ఎగుర వేశారు. ఈ సందర్భంగా డిపోలో వివిధ సేవలు అందించిన పలువురుకి సర్టిఫికెట్లు అందించారు. అసిస్టెంట్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ప్రసాదబాబు, యూనియన్ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

వైసీపీ ఆధ్వర్యంలో : నియోజకవర్గ వైసీపీ ఆధ్వర్యంలో జాతీయ జెండాను మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ కన్వీనర్ గ్రంధి శ్రీనివాస్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన త్యాగధనులను ప్రతీఒక్కరూ గుర్తించుకోవాలని నేటి తరానికి వారి జీవిత విశేషాలను తెలియ చేసి వారి అడుగు జాడల్లో నడిచేలా చూడాలన్నారు.కార్యక్రమంలో కోడే యుగంధర్, గాదిరాజు సత్య సుబ్రహ్మణ్యంరాజు, సుంకర బాబురావు, పాలవెల్లి మంగ, వేండ్ర విజయదుర్గ, పేరిచర్ల సత్యనారాయణరాజు కైల పాండురంగరావు తదితరులు పాల్గొన్నారు.

టాక్సీ ఓనర్స్ అండ్ వర్కర్స్ సోసియేషన్ ఆధ్వర్యంలో

అసోసియేషన్ అధ్యక్షుడు చెన్ను చంటి ఎగురవేశారు. ఈ సందర్భంగా జాతీయ నాయకుల చిత్రపటానికి పూలమాలు వేసి నివాళర్పించారు. మిఠాయిలు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో కుమార్, తోటఫణి, తదితరులు పాల్గొన్నారు. 37వ వార్డులోని గాలి రామయ్యస్కూల్‌లో జాతీయ పతాకాన్ని ఎగురవేసి విద్యార్థులకు స్వీట్లుపంపిణీ చేశారు.చెన్న చంటి, కెబి కుమార్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్‌సెంటర్‌లో : రిక్షా కార్మిక సంఘం ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. కాపునాయకుడు నల్లం సురేష్ కుమార్ జెండా ఎగురవేశారు. ఉప్పలపాటి ఫణీంద్ర పేదలకు దుస్తులు,విద్యార్థులకు విద్యాసామాగ్రి అందించారు. సారిపల్లి ఈశ్వరారవు, తంగేటి అప్పన్న, నాగరాజు, శ్రీను, సత్యనారాయణరాజు, గుడివాడ శ్రీను పాల్గొన్నారు.

భీమవరం ఎడ్యుకేషన్ : స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు పట్టణంలోని పాఠశాలల్లో, కళాశాలల్లో వైభవంగా నిర్వహించారు. జాతీయ పతాకాన్ని ఎగురవేసి గౌరవవందనం చేశారు. విద్యార్థులకు స్వాతంత్ర్యదినోత్సవ వేడుకల ప్రాముఖ్యతను వివరించడంతో పాటు దేశభక్తి కలిగి ఉండాలని, దేశాభివృద్ధికి పాటు పడాలంటూ పిలుపునిచ్చారు.

డీఎన్‌ఆర్ కళాశాలలో... : కళాశాల క్రీడామైదానంలో ఎన్‌సీసీ కాడెట్లచే జాతీయ పతాకానికి గౌరవవందనం చేశారు. పాలకవర్గ ఉపాధ్యక్షులు రామకృష్ణంరాజు, శ్రీనివాసరాజు, సహాయకార్యదర్శి సుబ్రహ్మణ్యంరాజు, ప్రిన్సిపాల్ రామకృష్ణంరాజు, సూర్యనారాయణరాజు, రామరాజు, ఎన్‌సీసీ ఆఫీసర్లు వీరయ్య, కాడెట్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆదిత్య డిగ్రీ కళాశాలలో.. : కళాశాల విద్యార్థులు స్వాతంత్ర్య గీతాలను, వీరుల వీరఘనతలను వివరించారు. స్కూల్ డైరెక్టర్ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ అనురాధ, వైస్‌ప్రిన్సిపాల్ సురేష్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వెస్ట్‌బెర్రీ స్కూల్‌లో.. : స్కూల్ డైరెక్టర్ మహేష్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుంచి దేశభక్తి కలిగి ఉండాలని, ఎందరో వీరుల త్యాగఫలమే స్వాతంత్ర్యదినోత్సవమని అన్నారు. అనంతరం విద్యార్థులు జాతీయ జెండాలతో గీతాలను ఆలపిస్తూ ఆకట్టుకున్నారు.కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గుజ్జుల సునీత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

భారతీయ విద్యాభవన్స్‌లో... : విద్యార్థులు భారతమాత, గాంధీజీ, సుభాష్‌చంద్రబోస్ వేషధారణలతో అలరింపచేశారు. స్కూల్ డైరెక్టర్ బీవీ శేషగిరిరావు, ప్రిన్సిపాల్ రమాదేవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బీవీరాజు విష్ణు స్కూల్‌లో... : డాక్టర్ బీవీరాజు విష్ణు స్కూల్‌లో ప్రిన్సిపాల్ సత్యమూర్తి జాతీయజెండా ఆవిష్కరించి మాట్లాడారు.విద్యార్థులు దేశభక్తి గీతాలు ఆలపించారు.

ఎస్‌ఆర్‌కెఆర్ కళాశాలలో.. : ఎస్‌ఆర్‌కెఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయ పతాకాన్ని కళాశాల ఛైర్మన్ గోకరాజు మురళీరంగరాజు ఆవిష్కరించారు.కళాశాల ఆడిటోరియంలో నిర్వహించిన పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు.కళాశాల ప్రిన్సిపాల్ పార్థసారధివర్మ, డైరెక్టర్ విఠల్ రంగరాజు,సీఈవో సాగి రామకృష్ణనిశాంత్‌వర్మ, వైస్‌ప్రిన్సిపాల్ ఎస్‌ఎన్ రాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

శశి మెరిట్ స్కూల్‌లో.. : శశి మెరిట్ స్కూల్‌లో స్వాతంత్ర్యదినోత్సవ వేడుకల్లో 500 మంది విద్యార్థులు ఇండియా పటాలతో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. టూటౌన్ సీఐ చంద్రశేఖర్ ర్యాలీ ప్రారంభించి మాట్లాడుతూ దేశంకోసం పోరాడిన మహానుబావుల ఆశయాలకు అనుగుణంగా యువత నడవాలని సూచించారు. ప్రిన్సిపాల్ మురళీకృష్ణ పాల్గొన్నారు.

పోలీసు స్టేషన్‌లలో..

భీమవరంక్రైం : ఎందరో మహానుబావుల త్యాగాలతో మనకు స్వాతంత్ర్యం వచ్చిందని, వన్‌టౌన్ సీఐ వెంకటేశ్వరరావు అన్నారు. వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఆయన జెండా ఎగురవేసి మహాత్ములకు నివాళులర్పించారు. రైటర్ సత్యనారాయణ, హెచ్‌సీలు యేసయ్య, వెంకట్రావు, సిబ్బంది ఉన్నారు. టుటౌన్ పోలీస్‌స్టేషన్‌లో టుటౌన్ సీఐ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ముందుగా జెండా ఎగురవేసి అమర వీరులకు నివాళులర్పించారు. కార్యక్రమంలో ఏఎస్ఐ పిటివి రమణ, సిబ్బంది ఉన్నారు.



భీమవరం వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో జెండా ఎగురవేస్తున్న సీఐ



జాతీయ జెండా ఎగుర వేస్తున్న మాజీ ఎమ్మెల్యే గ్రంధి

ఆర్టీవో జె.రమేష్‌కుమార్‌కు ఉత్తమ ఉద్యోగి అవార్డు

భీమవరంక్రైం : భీమవరం పట్టణంలో ప్రాంతీయ రవాణా శాఖాధికారిగా సేవలందిస్తున్న జె.రమేష్ కుమార్‌కు బెస్ట్ డ్యూటీ అవార్డు దక్కింది. మంగళవారం స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా ఏలూరులో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు, జిల్లా కలెక్టర్ కాటంనేని భాస్కర్‌ల చేతులమీదుగా రమేష్ కుమార్ ప్రశంసాపత్రం అందుకున్నారు. గతంలో ఇన్‌ఛార్జి డిప్యూటీ ట్రాన్స్‌పోర్టు కమిషనర్‌గా కూడా ఆయన పని చేశారు. తూర్పుగోదావరి, కృష్ణా జిల్లాల్లో మోటార్‌వెహికల్ ఇన్‌స్పెక్టర్‌గా అందించిన సేవలకు 18 ఇన్‌స్పైర్ అవార్డులు కూడా అందుకున్నారు. మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్‌గా తాడేపల్లిగూడెంలో గతంలో 10 నెలలు పని చేసిన రమేష్‌కుమార్ అతి కొద్ది కాలంలోనే గూడెం చుట్టుపక్కల ప్రాంతాలో పేరు పొందారు. అవార్డు అందుకున్న జె.రమేష్‌కుమార్‌ను సీనియర్ మోటార్‌వెహికల్ ఇన్‌స్పెక్టర్ రవీంద్రనాథ్, శివరామకృష్ణ, మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్లు రమణ, సాయి తదితరులు అభినందించారు.



మంత్రి నుంచి అవార్డు అందుకుంటున్న భీమవరం ప్రాంతీయ రవాణా శాఖ అధికారి జె.రమేష్‌కుమార్

అవినీతితో అభివృద్ధికి ఆటంకం

వీరవాసరం : భారతదేశం 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నిర్వహించుకుంటున్నా అవినీతితో అభివృద్ధికి ఆటంకంగా ఉందని అవినీతి అంతానికి ప్రతీ భారతీయుడు కృషి చేయాలని జడ్పీటీసీ మానుకొండ ప్రదీప్‌కుమార్, సర్పంచ్ యరకరాజు వెంకటసుబ్రహ్మణ్యంరాజు తదితరులు పేర్కొన్నారు. కొణితివాడ జడ్పీహైస్కూల్‌లో ఘనంగా నిర్వహించారు. విద్యార్థులతో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు ప్రతిభ చూపిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహక బహుమతులందజేశారు. మండల యాదవ సంఘం ఆధ్వర్యంలోను జ్ఞాపికలను విద్యార్థులకు అందించారు. ఏఎంసీ డైరెక్టర్ గొలగాని సత్యనారాయణ, ఎంపీటీసీ నాగరాజు సత్యరమ్య, కృష్ణకుమారి, ఎస్ఎంసీ ఛైర్మన్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.


మండల పరిషత్ కార్యాలయంలో జాతీయ జెండా ఎగురవేసి మాట్లాడుతున్న ఎమ్మెల్యే అంజిబాబు


గీతాంజలి స్కూల్‌లో భారతమాత, సుభాష్ చంద్రబోస్, గాంధీ వేషధారణలతో విద్యార్థులు


చినఅమిరం యూత్‌క్లబ్‌లో జాతీయ జెండాకు వందనం చేస్తున్న గోకరాజు నరసింహరాజు


ఏఎంసీలో రైతులను సన్మానించిన ఎమ్మెల్యే అంజిబాబు, ఏఎంసీ చైర్మన్ నాగేశ్వరరావు

డాక్టర్ సలహా



తాగునీటిపై శ్రద్ధ చూపాలి

దుర్గాప్రసాద్, గొల్లవానితిప్ప పీహెచ్‌సీ డాక్టర్

వర్షాకాలంలో తాగునీరు సరిగా లేకుంటే రోగాలు ప్రబలే అవకాశం ఉంది. కలుషితమైన నీరు తాగడం ద్వారా నీళ్ళ విరోచనాలు, వైరల్ జ్వరాలు ప్రబలుతాయి. కుళాయిల ద్వారా వచ్చిన నీటిని మరగ కాచి చల్లార్చిన తరువాత తాగాలి. అలా తాగడం వల్ల చాలావరకు రోగాలను అరికట్టవచ్చు. వాటర్‌ప్లాంట్ ద్వారా వచ్చే నీటిని ఉపయోగిస్తే మేలు. చిన్నపిల్లలకు కూలింగ్ వాటర్ ఇవ్వరాదు. 3 గంటలు మించి కూలింగ్ ఉన్న ద్రవ పదార్థాలను, ఘన పదార్థాలను ఇవ్వడం వల్ల చిన్నారులకు వైరల్ ఫీవర్లు వచ్చే అవకాశం ఉంది.

● భీమవరం రూరల్

ప్రతిభకు ప్రోత్సాహం

భీమవరంఎడ్యుకేషన్ : తుందుర్రు జిల్లా పరిషత్ పాఠశాలలో గత ఏడాది పదవ తరగతి పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు నగదు అవార్డులను అందించారు. తుందుర్రు పాఠశాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు స్కూల్ వ్యవస్థాపకుడు ఆరేటి వెంకటేశ్వరరావు జ్ఞాపకార్థం వారి కుమారులు వీరాస్వామినాయుడు రూ.20 వేలు నగదు అందించడం ఆదర్శమన్నారు.

మురిసిన మువ్వన్నెల జెండా

అంతటా స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు

ఎందరో మహానుభావుల త్యాగఫలం : ఎమ్మెల్యే అంజిబాబు

భీమవరం రూరల్ : మంగళవారం వాడవాడలా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు వైభవంగా సాగాయి. జాతీయ జెండా ఎగురవేసి గౌరవవందనం చేశారు. మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) జాతీయ జెండా ఎగురవేశారు. ఆయన మాట్లాడుతూ ఎందరో మహానుభావుల ప్రాణత్యాగ ఫలితమే నేటి మన స్వాతంత్ర్యం అని అన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో కూడా జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో ఎంపీపీ బండి సుజాత, జడ్పీటీసీ బర్రె విజయ, ఎంపీడీవో పరదేశీకుమార్, తహసీల్దార్ ప్రసాద్, మండల టీడీపీ అధ్యక్ష, కార్యదర్శులు బర్రె నెహ్రూ,చిక్కాల వెంకటేశ్వరరావు,సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, టీడీపీ నాయకులు అధికారులు పాల్గొన్నారు.

ఏఎంసీ కార్యాలయంలో.. : భీమవరం వ్యవసాయ మార్కెటింగ్ యార్డులో ఎమ్మెల్యే జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఏఎంసీ ఛైర్మన్ కోళ్ళ నాగేశ్వరరావు మాట్లాడుతూ దేశభక్తి అందరిలోనూ ఉండాలని, అదే దేశాభివృద్ధికి తోడ్పడుతుందన్నారు.అనంతరం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మండలంలో ఉత్తమ రైతులను ఎంపిక చేసి వారికి ఎమ్మెల్యే చేతుల మీదుగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్‌ఛైర్మన్ చెల్లబోయిన వెంకట సుబ్బారావు,ఏఎంసీ డైరెక్టర్లు, వ్యవసాయ శాఖ ఏడీఏ శ్రీనివాస్, ఏవో నారాయణరావు, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

చినఅమిరం యూత్‌క్లబ్‌లో : క్లబ్ గౌరవాధ్యక్షుడు గోకరాజు వెంకట నరసింహరాజు జెండా ఎగురవేసి గౌరవవందనం చేశారు. అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాల వేశారు. అనంతరం ముగ్గురు విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లను అందించారు. వెటరన్ క్రీడాకారుడు విజయరామరాజుకు రూ.20వేలు ఆర్థికసహాయం అందించారు. అసోసియేషన్ కార్యదర్శి పేరిచర్ల సుభాష్, భాస్కరవర్మ, వేగేశ్న సత్యనారాయణరాజు, ఫణివర్మ, శ్రీనివాసరాజు, సత్యనారాయణరాజు, వేగేశ్న బంగార్రాజు,మోహన,బాలరాజు, ప్రసాదరాజు, పెన్మెత్స శ్రీధరవర్మ, చినఅమిరం ఇన్‌చార్జి శ్రీనివాసరాజు, ఆశ్రమం నిర్వాహకుడు గొట్టుముక్కల రామరాజు పాల్గొన్నారు.

● **తుందుర్రు జీవీఐటీ విద్యాసంస్థల్లో :** కళాశాల ఛైర్మన్ గ్రంధి వెంకట్రావు జెండా ఎగురవేసి మాట్లాడారు. అనంతరం గీతాంజలి స్కూల్‌లో చిన్నారులు సుభాష్ చంద్రబోస్, గాంధీజీ, సీతారామరాజు వేషధారణలతో సాంస్కృతిక ప్రదర్శనలతో అలరించారు. కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ గ్రంధి సురేష్, ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు పాల్గొన్నారు.

టీడీపీ కార్యాలయంలో...

భీమవరం : జాతీయ నాయకుల త్యాగాలను నిరంతరం స్మరించుకోవాలని ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు అన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయ భవనంపై జాతీయ జెండా ఎగురేసి గాంధీజీకి నివాళులర్పించారు. పట్టణ టీడీపీ అధ్యక్షుడు తోట భోగయ్య మాట్లాడుతూ దేశం కోసం చేసిన త్యాగాలను ప్రభుత్వాలు అభివృద్ధి చేసి ఫలితాలు సాధిస్తున్నాయని అన్నారు. నాయకులు మెరగాని నారాయణమ్మ, వేండ్ర శ్రీనివాస్, కారుమూరి సత్యనారాయణ, గనిరెడ్డి త్రినాధ్, గునుపూడి తిరుపాల్, మామిడిశెట్టి ప్రసాద్, చెల్లబోయిన గోవింద్, మైలాబత్తుల ఐజాక్‌బాబు, లంకె చిన్ని,పిల్లి ముసలయ్య, నరహరశెట్టి రూపావాణి, ఉప్పులూరి చంద్రశేఖర్, రావూరి కృష్ణఅప్పారావు, మద్దుల రాము, బండ్రెడ్డి వెంకన్న, పంతం వెంకట సతీష్, మాతా సురేష్, ఎండి షబీనాబేగం, మాదాసు కనకదుర్గ, మిర్తిపాటి గున్నేశ్వరరావు, చింతాడ శ్రీనివాస్, రెడ్డి సత్తిబాబు, ఫిరోజ్, బి సూరిబాబు, బొండాడ నాగభూషణం, మల్లువలస రాము, లంకె మావుళ్ళు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

రిక్షా కార్మికుల సంఘం ఆధ్వర్యంలో :

భీమవరం అర్బన్ : స్థానిక అంబేద్కర్ సెంటర్‌లో రిక్షా కార్మికుల సంఘం ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. పట్టణ కాపు నాయకులు నల్లం సురేష్ కుమార్ జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు. కాపు యువ సేన అధ్యక్షుడు ఉప్పలపాటి ఫణిద్రకుమార్(ఫణి) చేతులమీదుగా అంధుల, వృద్దులు, పేదలకు దుస్తులు పంపిణి చేశారు. విద్యార్దులకు విద్యాసామాగ్రి, మితాయిలు పంపిణి చేశారు. అనంతరం కాపు నాయకులు సురేష్ కుమార్, ఫణిలను రిక్షా కార్మికలు సత్కరించారు. ఈ కార్యక్రమంలో రిక్షా యూనియన్ నాయకులు సారేపల్లి ఈశ్వరరావు, తంగేటిఅప్పన్న, వెన్నెల నాగరాజు, పోట్టినూరిశ్రీను, దంతులూరి సత్యనారాయణరాజు తదితరులు పాల్గొన్నారు.

వాకర్స్ అసోయేషన్ ఆధ్వర్యంలో : భీమవరంఅర్బన్ : ఉమా వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమగుండం పార్కులో జాతీయ నాయకుల చిత్రపటాలను అసోసియేషన్ సభ్యులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అసోషియేషన్ అధ్యక్షుడు ఫణింద్రకుమార్ జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు. వాకర్స్ అసోసియేషన్‌కు కృషి చేసిన బొండా శ్రీరామ్, నల్లం వెంకటకృష్ణ నాగేశ్వరరావు, కౌన్సిలర్ వేలూరి సుబ్రహ్మణ్యం, నల్లం రఘబాబులను సత్కరించారు. విద్యార్థులకు విద్యాసామాగ్రి, మిఠాయిలు పంపిణి చేశారు. అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కొప్పినీడి, శ్రీనివాస్, యర్రంశెట్టి నాగేశ్వరరావు, చింతలపాటి వెంకటసుబ్బారావు, మెంటే లక్ష్మికాంతి, బాను, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సర్వోదయ మండలి ఆధ్వర్యంలో : మార్గదర్శి మహాత్మా గాంధీ అంశంపై జిల్లాస్థాయిలో నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు మల్లవరం మహాత్మాగాంధీ స్మారకకేంద్రంలో బహుమతులు అందించినట్టు సర్వోదయ మండలి ప్రధాన కార్యదర్శి యిందుకూరి ప్రసాదరాజు తెలిపారు. గాంధీ ట్రూత్స్ అవార్డు, మెడల్స్, మెమోంటోలు, గాంధీ జీవిత పుస్తకాలు, ప్రశంసాపత్రాలు గెలుపొందిన సుమారు పది మంది విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా సర్వోదయ మండలి నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

వీరవాసరం మండలంలో:

స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా మంగళవారం జాతీయ పతాకాలు రెపరెపలాడాయి.గ్రామపంచాయతీ కార్యాలయాలు, తహసీల్ధార్, ఎంపీడీవో, ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ పతాకాలను ఆవిష్కరిచారు. జాతిపిత మహాత్మాగాంధీ, అంబేద్కర్ తదితర దేశ నాయకుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

టీడీపీ ఆధ్వర్యంలో.. : వీరవాసరం బస్టాండ్ సెంటర్ లోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో జాతీయ పతాకావిష్కరణలు నిర్వహించారు. టిడిపి మండల శాఖ అధ్యక్షుడు పోలిశెట్టి సత్యనారాయణ ఆవిష్కరించారు. గ్రామ కమిటీ అధ్యక్షుడు ఆదిరెడ్డి శ్రీనివాసరావు తెలుగుదేశం పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండలస్థాయిలో పదవ తరగతి మొదటిస్థానాన్ని సాధించిన ఓసూరి రాజుకి నగదు ప్రోత్సాహక బహుమతిని అందజేశారు.టీడీపీనాయకులు వీరవల్లి చంద్రశేఖర్, చందక రామ్మోహన్, నూకల అప్పాజీ, రాయపల్లి వెంకట్, వైవిఎల్ నరసింహరాజు,గొర్రె కృష్ణమూర్తి, పులఖండం జయ, వీరవల్లి శ్రీనివాసరావు, నారగన నగేష్‌బాబు పాల్గొన్నారు.

వైసీపీ ఆధ్వర్యంలో.. : బస్టాండ్ సెంటర్‌లోని వైసీపీ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో ఎంపీపీ కవురు శ్రీనివాస్ ఆవిష్కరించారు. స్వీట్లు పంపిణీ చేశారు. కోటిపల్లి బాబు జడ్పీటీసీ మానుకొండ ప్రదీప్‌కుమార్, నాయకులు మద్దాల అప్పారావు, గూడూరి ఓంకార్, చికిలే మంగతాయారు, మోగంటి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో.. : బీజేపీ నాయకులు బస్టాండ్ సెంటర్ వద్ద జాతీయ పతాకం ఆవిష్కరించారు. జాతీయ పతాకాలు చేపట్టి మోటార్‌సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఆకుల లీలాకృష్ణ, వేండ్ర దివాకర్, కోడి నరసింహం, కొల్లి వెంకట్రావు, రమణకుమారి, భాస్కరాచార్యులు పాల్గొన్నారు.


వీరవాసరంలో జాతీయ పతాకాలతో ర్యాలీ నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు, కార్యకర్తలు


వీరవాసరం బస్టాండ్ సెంటర్‌లో జరిగిన వేడుకల్లో పదవ తరగతిలో మొదటిస్థానం సాధించిన విద్యార్థికి నగదు అందిస్తున్న దృశ్యం

ఘనంగా ఏఎంసీ చైర్మన్ కోళ్ళ నాగేశ్వరరావు పుట్టినరోజు వేడుకలు

భీమవరం : భీమవరం ఏఎంసీ చైర్మన్ కోళ్ళ నాగేశ్వరరావు పుట్టినరోజు వేడుకలు ఏఎంసీ కార్యాలయంలో ఆయన అభిమానులు నిర్వహించారు. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు నాగేశ్వరరావుకు శుభాకాంక్షలు తెలియచేసి ఏఎంసీని మరింత అభివృద్ధి చేయాలని, ఏఎంసీ ద్వారా రైతులకు మరిన్ని కార్యక్రమాలు అందించాలని కోరారు. వైస్‌చైర్మన్ చెల్లబోయిన సుబ్బారావు, పట్టణ టిడిపి అధ్యక్షుడు తోట భోగయ్య, బీసీ సెల్ విభాగం అధ్యక్షుడు గంటా త్రిమూర్తులు, కార్యదర్శి ఈపి శేషు, యువత అధ్యక్షుడు మద్దుల రాము, ఏఎంసీ డైరెక్టర్లు బొక్కా చంద్రమోహన్, భూపతిరాజు నాగేంద్రవర్మ, కురిశేటి కుమార్, పొట్టి శ్రీను, గొలగాని సత్యనారాయణ, భలే లూర్దమ్మ, ఎండి షాబు, ఎస్ భాస్కరరాజు, కడలి నెహ్రూ, దంపనబోయిన అప్పారావు, సుబ్బారావు, టీడీపీ నాయకులు ఐజాక్‌బాబు, గోవిందు, నీటి సంఘం అధ్యక్షుడు కోళ్ళ సీతారామ్,రామకృష్ణ, పలువురు రైతులు అభినందనలు తెలిపారు.


నాగేశ్వరరావుకు కేక్ తినిపిస్తున్న ఏఎంసీ సభ్యులు, నాయకులు

సినిమా గైడ్ :

వీరవాసరం :
వీరహనుమాన్ లై
రామకృష్ణ (కొణితివాడ) జయజానకీ నాయక

ఉపాధి పనులపై సామాజిక తనిఖీ

నల్లజర్ల :2015-16 సంవత్సరానికి సంబంధించి ఉపాధి హామీ పథకం పనులపై సామాజిక తనిఖీలు ప్రారంభించినట్టు రాష్ట్ర రిసోర్స్ పర్సన్ టి.నందిని పేర్కొన్నారు. నల్లజర్ల మండలంలో జరిగిన పనులకు రూ.24కోట్ల 58 లక్షల 31వెయ్యి 205 రూపాయలు చెల్లించినట్టు పేర్కొన్నారు. నిధులు వినియోగం,కూలీలకు చెల్లింపులు,గ్రామ స్థాయిలో జరిగిన పనులను పరిశీలించారు. 12బృందాలు వివిధ గ్రామాల్లో తనిఖీలు చేసి రూపొందిచిన నివేదికను ఈ నెల 23న జరిగే గ్రామ సభలో తెలియజేస్తామని పేర్కొన్నారు. మండల స్థాయి సమావేశం ఈ నెల 24న మండల పరిషత్ కార్యాలయంలో జరుగుతుందన్నారు. గ్రామ స్థాయిలో ఎవరైనా సమస్యలను తెలియజేయ వచ్చని(9491439170) వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలియజేశారు.

డాక్టర్ సలహా



పరిసరాలు శుభ్రంగా ఉంచుకోండి

సుధీర్ కుమార్, వైద్యుడు

వాతావరణంలో వచ్చిన మార్పుల వల్ల ప్రజలు కాచి చల్లార్చిన నీరు తాగాలి. ఎక్కడైనా జ్వరం లక్షణాలు కనిపిస్తే క్రమం తప్పకుండా మూడు రోజులు కోర్సు మాత్రలు వాడితే జ్వరం తగ్గిపోతుంది. భయపడాల్సిన పనిలేదు.. వర్షాకాలం కారణంగా కేవలం వైరల్, టైఫాయిడ్ జ్వరాలు మాత్రమే వస్తున్నాయి. వైద్యులు సూచనల మేరకు మందులు వేసుకోవాలి. నివాస ప్రాంతాలు శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలి. నీరు నిల్వ లేకుండా చూసుకోవాలి. దోమ తెరలు ఉపయోగించడం మంచిది.

● నల్లజర్ల



నిమ్మకాయల ధరలు : ద్వారకాతిరుమల

నిన్నటి ధర	కనిష్ఠం	గరిష్ఠం
ఒక కేజీ	10.00	20.00
50 కేజీల బస్తా..		
	500	1000



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న మహిళలు



స్వాతంత్య్ర వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ముప్పిడి



ఎంపీపీ ప్రసాద్ ఆధ్వర్యంలో..



నల్లజర్లలో జెండా వందనం

జెండా పండుగ..

ఊరూరా స్వాతంత్య్ర వేడుకలు

జాతీయ జెండా ఆవిష్కరణలో పాల్గొన్న ప్రముఖులు

గోపాలపురం : 71వ స్వాతంత్య్ర వేడుకలను మండలంలో ఆయా కార్యాలయాల వద్ద మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. పంచాయతీ రాజ్ కార్యాలయం వద్ద డి.సత్యనారాయణ ఆధ్వర్యంలో, తహసీల్దార్ కార్యాలయం వద్ద ఎన్.నర్శింహమూర్తి ఆధ్వర్యంలో, ఏఎంసీ కార్యాలయ ఆవరణలో చైర్మన్ ముళ్ళపూడి వెంకట్రావు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ గద్దే అరుణ కుమారి, మండల పరిషత్ సమావేశం వద్ద ఎంపీడీవో కె.ఆర్.ఎస్.కృష్ణప్రసాద్ ఆధ్వర్యంలో జడ్పీ హైస్కూల్ వద్ద హెచ్ఎం బి.జోసఫ్ ఆధ్వర్యంలో ఎంపిటిసి సభ్యురాలు ఈలి మోహిని పద్మజారాణి జాతీయ జెండాను ఆవిష్కరించారు. పంచాయతీ కార్యాలయం వద్ద బంటు గంగారత్నం జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు పుట్టిన రోజును పురస్కరించుకుని ఆయా ప్రభుత్వ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన పుట్టిన రోజు కేక్‌ను ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు కట్ చేశారు.కార్యక్రమంలో టీడీపీ మండలాధ్యక్షుడు మేర్ని సుధాకర్, గోపాలపురం ఉప సర్పరం ఈలి శరత్‌బాబు, టీడీపీ సీనియర్ నాయకులు చదలవాడ ప్రసాద్, కొర్లపాటి రాము, తేదేపా మండల ప్రధాన కార్యదర్శి ముప్పిడి అశోక్, బీసీ మండలాధ్యక్షుడు జామి సూర్యచంద్రం, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యేష్ఠ శ్రీనివాసరావు,టీడీపీ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి వడ్లమూడి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

దేవరపల్లి మండలంలో : స్వాతంత్య్ర ఫలాలను నేటి తరానికి అందించిన మహానుభావులను సమ్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు.దేవరపల్లి హైస్కూల్లో, దుద్దుకూరు ఆర్యవైశ్య కల్యాణ మండపంలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. దేవరపల్లి పంచాయతీ వద్ద సర్పంచ్ సుంకర యామిని, మండలాభివృద్ధి కార్యాలయం వద్ద ఎంపీపీ శ్రీకాకుళపు వెంకట నర్శింహరావు, మండల రెవెన్యూ కార్యాలయం వద్ద తహసీల్దార్ రవికుమార్, యాదవోలు పంచాయతీ వద్ద సర్పంచ్ సూరి అరుణ కుమారి జెండాను ఆవిష్కరించారు.కార్యక్రమంలో దేవరపల్లి పంచాయతీ కార్యదర్శి రామచంద్రరావు, వేలం కేంద్ర నిర్వాహణాధికారి మధుసూదనరావు, హెచ్ఎం వీర్రాజు పాల్గొన్నారు.

ద్వారకా తిరుమల మండలంలో : ఎందరో మహనీయుల త్యాగఫలితమే స్వాతంత్య్ర దినోత్సవం అని ఎంపీపీ వడ్లపూడి ప్రసాద్ అన్నారు. మండలంలోని అన్ని కార్యాలయాల్లో మంగళవారం జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఎంపీపీ వడ్లపూడి ప్రసాద్ మాట్లాడుతూ దేశ ప్రజలకు స్వేచ్ఛావాయువులు ప్రసాదించిన మహనీయుల త్యాగాలను ఎప్పటికీ మర్చిపోకూడదన్నారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ సుజాత, దేవస్థానం కార్యాలయం వద్ద ఈవో వేండ్ర త్రినాథరావు, ద్వారకా తిరుమల పంచాయతీ కార్యాలయం వద్ద జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు మల్లిపెద్ది వెంకటేశ్వరరావు, మండల కార్యాలయం వద్ద ఎంపీపీ వడ్లపూడి ప్రసాద్, తిమ్మాపురం, తిరుమలపాలెం పాఠశాలల్లో జడ్పీటీసీ మొగతడకల లక్ష్మీరమణి, దొరసానిపాడులో సర్పంచ్ మొగతడకల సత్యనారాయణ, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ ఐ.వీర్రాజులు, ఎం.నాగులపల్లిలో సర్పంచ్ తూంపాటి సుధీర్, సొసైటీ కార్యాలయం వద్ద సొసైటీ అధ్యక్షుడు ఘంటా శ్రీనివాసరావు పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమాల్లో టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు మొగతడకల శ్రీనివాసరావు, తిమ్మాపురం సర్పంచ్ షేక్ బాషా, ఎంపీటీసీలు కూచింపూడి శ్రీనివాసరావు, రాయపాటి సోమేశ్వరరావు, కె.మణెమ్మ, తిమ్మాపురం గ్రామాధ్యక్షుడు ఘంటా శ్రీనివాసరావు, తిరుమలంపాలెం సర్పంచ్ పావులూరి రజనీనెహ్రూ పాల్గొన్నారు. వివేకానంద యూత్ ఆధ్వర్యంలో తిమ్మాపురంలోని ప్రాథమిక పాఠశాలలో జెండాను ఆవిష్కరించి విద్యార్థులకు స్వీట్లు, జ్ఞాపికలను అందజేశారు. తిమ్మాపురం గ్రామం వద్ద కాంగ్రెస్ మండలాధ్యక్షుడు పాకలపాటి త్యాగభీమేశ్వరరావు, జిల్లా కార్యదర్శి సంకాబత్తుల పాపారావు జెండాను ఆవిష్కరించారు. స్థానిక బీజేపీ కార్యాలయంలో మండలాధ్యక్షుడు గణపతి, అధికార ప్రతినిధి తాండ్ర శేషుబాబు, ద్వారకా తిరుమల పట్టణాధ్యక్షుడు మెట్టపల్లి బుజ్జి ఆధ్వర్యంలో స్వాతంత్య్ర దినోత్సవాన్ని నిర్వహించారు.

నల్లజర్ల మండలంలో : 71వ స్వాతంత్య్ర వేడుకలు మంగళవారం ఊరూరా ఘనంగా నిర్వహించారు.నల్లజర్లలో తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ పి.పద్మావతి జెండా ఆవిష్కరించగా పోతవరం పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ పసుమర్తి రతీష్, సొసైటీ కార్యాలయం వద్ద అధ్యక్షుడు కొఠారి వెంటేశ్వరరావు,నల్లజర్ల పంచాయతీ కార్యాలయం, హైస్కూల్, గ్రంథాలయం వద్ద సర్పంచ్ యలమాటి శ్రీనివాసరావు, చీపురుగూడెంలో సర్పంచ్ చెల్లు సత్యసాయి వరలక్ష్మి, జగన్నాథపురంలో సర్పంచ్ గొడుగు బాబూరావు, నబీపేటలో సర్పంచ్ నాగనబోయిన సత్యవతి, తెలికిచర్లలో సర్పంచ్ వీరమళ్ల అనిల్‌కుమార్, ప్రకాశరావుపాలెంలో ఉప సర్పంచ్ యద్దపూడి బ్రహ్మారాజు, దూబచర్ల పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ సుందరరావు, వైస్ ఎంపీపీ ఈడే శ్రీను, కూచిపూడి ఉదయ బాస్కర్‌లు జాతీయ జెండాలను అవిష్కరించారు. నల్లజర్లలోని ఏకేఆర్‌జీ స్కూల్లో చైర్మన్ చావా రామకృష్ణ ఆధ్వర్యంలో జెండాను అవిష్కరించారు. పోతినీడిపాలెం అంగన్‌వాడీ కేంద్ర -52లో కార్యకర్త కుమారి ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమాల్లో టీడీపీ మండలాధ్యక్షుడు ఏలేటి సత్యనారాయణ, చీపురుగూడెం టీడీపీ అధ్యక్షుడు, ఉంగుటూరు మార్కెట్ యార్డు డైరెక్టర్ కూసంపూడి వెంకటేశ్వరరావు, చెల్లు వీరవెంట్రావు, చెల్లు సుబ్రహ్మణ్యం, తలంశెట్టి లక్ష్మి, టీడీపీ మండల కార్యనిర్వాహక కార్యదర్శి తలంశెట్టి వెంకట్రావు, ప్రత్తిపాటి రాంబాబు, హెచ్ఎం వీర్రాజు పాల్గొన్నారు.

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

నల్లజర్ల	: 98667 44751
గోపాలపురం	: 94410 52929
ద్వారకాతిరుమల	: 99511 78597
దేవరపల్లి	: 94404 02036

సినిమా గైడ్

దేవరపల్లి :

త్రినాథ్	నేనే రాజు నేనే మంత్రి
రామనాథ్	జయ జానకి నాయకా

యర్నగూడెం :

నల్లజర్ల :

శ్రీనివాస	లై

అనంతపల్లి :

అన్నపూర్ణ	లై



లయన్స్ ఆధ్వర్యంలో విద్యార్థులకు జ్ఞాపికలు అందజేస్తున్న దృశ్యం

లయన్స్ ఆధ్వర్యంలో సేవలు విస్తృతం

ద్వారకా తిరుమల : లయన్స్ క్లబ్ ద్వారా మండలంలో ఎన్నో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్టు క్లబ్ అధ్యక్షుడు ఒంటిపల్లి ప్రసాద్ అన్నారు. స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా లయన్స్ క్లబ్ ద్వారా బహుమతులు, స్కాలర్‌షిప్‌లను అందజేశారు. ద్వారకా తిరుమల వేంకటేశ్వర సంస్కృత ఉన్నత పాఠశాలలో లయన్ మొగతడకల శ్రీనివాసరావు ఎ-గ్రేడ్ పొందిన 13మంది విద్యార్థులకు జ్ఞాపికలు అందజేశారు. లయన్ బాలభాస్కరరావు పేరున ఒంటిపల్లి ప్రసాద్ ఆటల పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు. తిమ్మాపురం, తిరుమలపాలెం పాఠశాలల్లో ఘంటా విజయ్‌కుమార్ బాబ్జి తండ్రి జ్ఞాపకార్థం 10వ తరగతి విద్యార్థులకు నగదు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ఆలయ ఈవో వేండ్ర త్రినాథరావు, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యేను గజమాలతో సన్మానిస్తున్న నాయకులు

'నియోజకవర్గ అభివృద్ధే నా లక్ష్యం'

దేవరపల్లి : నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నట్టు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. పుట్టిన రోజును పురస్కరించుకుని క్యాంపు కార్యాలయం వద్ద, దుద్దుకూరులోని కల్యాణ మండపం వద్ద జరిగిన కార్యక్రమంలోనూ ఆయనను సత్కరించి అభిమానులు, నాయకులు కేక్ కట్ చేయించారు.తనకు ఎటువంటి వ్యాపారాలు లేవని పూర్తి స్థాయి రాజకీయ నాయకుడిగానే కొనసాగుతున్నానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అనంతరం దుద్దుకూరు సర్పంచ్ సౌధామణి, మండల దేశం కార్యదర్శి ఎ.రవికుమార్, జడ్పీటీసీ సుధారాణి, మండలంలోని ఇతర నాయకులు ఎమ్మెల్యేను సత్కరించారు. కార్యక్రమంలో గెడా మురళీ అజిత్ కుమార్, కొయ్యలమూడి సుధారాణి, మండలాధ్యక్షుడు కొయ్యలమూడి చిన్నబాబు, ఎంపిపి శ్రీకాకుళపు వెంకటనరసింహరావు పాల్గొన్నారు.

దేశ అభివృద్ధి యువత చేతుల్లోనే : ఎంపీపీ

నల్లజర్ల : యువత తమ లక్ష్యసాధనవైపు ముందుకు అడుగులు వేసినప్పుడే సమాజానికి నిజమైనా స్వాతంత్య్రం వస్తుందని ఎంపీపీ జమ్ముల సతీష్ అన్నారు. మంగళవారం నల్లజర్ల మండల పరిషత్ కార్యాలయం వద్ద జాతీయ జెండా ఆయన ఆవిష్కరించారు. భారతదేశం అభివృద్ధి చెందుతున్న దేశంగానే ఉండిపోయిందని,అభివృద్ధి యువత చేతుల్లోనే ఉందన్నారు. విద్యార్థులు చిన్న నాటి నుంచే స్వచ్ఛ భారత్‌పై దృష్టి పెట్టాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో సత్యనారాయణ, పీఆర్ ఏఈ మురళీకృష్ణ, ఎంఈవో రత్నకుమార్ పాల్గొన్నారు.

సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు

ద్వారకా తిరుమల :చెరువువీధిలో ఉన్న శ్రీసుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో కృత్రిక నక్షత్రంను పురస్కరించుకుని శ్రీవారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించి హారతులిచ్చారు.భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకుని తరించారు.కార్యక్రమంలో దేవస్థాంన కార్యనిర్వహణాధికారి వేండ్ర త్రినాథరావు పాల్గొన్నారు.

ఆంజనేయ స్వామికి తమలపాకు పూజ

ద్వారకా తిరుమల : వేంకటేశ్వరస్వామివారి ఉపాలయమై చెరువువీధిలో ఉన్న ఆంజనేయస్వామి ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి తమలపాకులతో పూజలు నిర్వహించి, హారతులిచ్చారు. భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకుని తరించారు.

'ప్రతిభ'లో కృష్ణాష్టమి వేడుకలు

జంగారెడ్డిగూడెం: ప్రతిభ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణుడు, గోపికలు వేషధారణలతో అలరించారు. ఉట్టి కొట్టే పోటీలను నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు నగదు బహుమతిని డైరెక్టర్ సత్యనారాయణరెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కాసర లక్ష్మీసరోజారెడ్డి, అకడమిక్ డైరెక్టర్ సుభాష్‌రెడ్డి, సింధూషారెడ్డి, సంగీతారెడ్డి, ఉపాధ్యాయులు, తల్లితండ్రులు పాల్గొన్నారు.





జెండా ఆవిష్కరించిన ఆర్డీవో లవన్న



జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న చైర్మన్ శివలక్ష్మి



గుర్వాయిగూడెంలో వైసీపీ నాయకుల జెండా ఆవిష్కరణ

రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

జాతీయ జెండా ఆవిష్కరణలు

సాంస్కృతిక కార్యక్రమాలు

జంగారెడ్డిగూడెం: 71వ స్వాతంత్ర్య వేడుకలు మండలంలోని ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలు, విద్యాలయాలు, వివిధ రాజకీయపార్టీల ఆధ్వర్యంలో జాతీయ జెండాలను ఆవిష్కరించారు. స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను త్యాగంచేసిన దేశభక్తుల త్యాగాలను గుర్తు చేసుకున్నారు. జాతీయ గీతాలను ఆలపించి వేడుకలను జరుపుకున్నారు.

• ఆర్డీవో కార్యాలయంలో...

జంగారెడ్డిగూడెం ఆర్డీవో కార్యాలయంలో సోమవారం ఆర్డీవో ఎస్.లవన్న జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళలు అర్పించారు. స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలకు అనుగుణంగా నేటి యువత నడుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జీవీవీ సత్యనారాయణ, రేషన్ డీలర్స్ డివిజన్ అధ్యక్షుడు అన్వర్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

• మండల పరిషత్ కార్యాలయంలో...

ఎంపీడీవో కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేసి మహాత్మ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళలు అర్పించారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ కొడవటి మాణిక్యాంబ, జడ్పీటీసీ శీలం రామచంద్రరావు, ఎంఈవో బుద్దుల రాముడు, ఎంపీటీసీ కెవెల్‌ఎన్ ధనకుమార్ తదితరులు పాల్గొన్నారు.

• ఏరియా ఆసుపత్రిలో....

జంగారెడ్డిగూడెం ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో అభివృద్ధి కమిటీ చైర్మన్ దల్లి కృష్ణారెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. ఈకార్యక్రమంలో అభివృద్ధి కమిటీ సభ్యులు చిలుకూరి లక్ష్మి, దూబే దేవానంద్ ప్రసాద్, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె.వజ్రకిరణ్, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

• బీజేపీ ఆధ్వర్యంలో..

భాతీయ జనతాపార్టీ జంగారెడ్డిగూడెం పట్టణ అధ్యక్షుడు కొప్పాక శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వేణుగోపాలస్వామి ఆలయ సెంటర్‌లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకుడు మల్లాది సీతారామారావు, నేషనల్ కౌన్సిల్ మెంబర్ అర్జుల మురళీ, పర్వతం రాధాకృష్ణ, వేమూరి శ్రీనివాసు, ఘంటా అనురాధ



జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న జెట్టి గురునాథరావు

తదితరులు పాల్గొన్నారు.

• వైసీపీ ఆధ్వర్యంలో...

జంగారెడ్డిగూడెం పట్టణ వైసీపీ అధ్యక్షుడు తాతకుంట్ల రవికుమార్ ఆధ్వర్యంలో అశ్వారావుపేట రోడ్‌లోని పార్టీ కార్యాలయంలో మాజీ సర్పంచ్‌లు తల్లాడ సత్తిపండు, మండవల్లి సోంబాబు నాయకత్వంలో జాతీయ జెండాను ఎగువరవేశారు. అనంతరం గంగానమ్మ గుడి సెంటర్‌లో వైఎస్సార్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన జెండాను మాజీ సర్పంచ్ మండవల్లి సోంబాబు. మునుసుబు వారి వీధిలో గాంధీ విగ్రహం వద్ద బీవీఆర్ చౌదరి జెండాను ఎగురవేశారు.

• టీడీపీ ఆధ్వర్యంలో...

పట్టణ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో అశ్వారావుపేట రోడ్‌లోని అన్న ఎన్టీఆర్ విగ్రహం వద్ద జాతీయ పతాకాన్ని నగర పంచాయతీ చైర్‌పర్సన్ బంగారు శివలక్ష్మి, టీడీపీ పతాకాన్ని పట్టణ పార్టీ అధ్యక్షుడు షేక్ ముస్తఫాలు ఆవిష్కరించారు. వైస్‌చైర్మన్ అట్లూరి రామ్మోహనరావు, కౌన్సిలర్లు నంబూరి రామచంద్రరాజు, తూటికుంట దుర్గారావులు, ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్‌లు చిట్టిబోయిన రామలింగేశ్వరరావు, బొబ్బర రాజ్‌పాల్‌కుమార్, సంగడాల సుధారాణి, తూటికుంట రాము పాల్గొన్నారు.

• గుర్వాయిగూడెం గ్రామంలో వైసీపీ మండల అధ్యక్షుడు రాఘవరాజు ఆదివిష్ణు ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహం వద్ద జాతీయ జెండాను పార్టీ జిల్లా మహిళ అధ్యక్షురాలు వందనపు సాయిబాలపద్మ ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి పోల్నాటి బాబ్జి, మండల రైతు విభాగం అధ్యక్షుడు కొయ్య రాజారెడ్డి, దల్లి చిన్నవీర్రాజురెడ్డి, సర్పంచ్ బాకి శ్రీనివాసరెడ్డి, యాగంటి సుబ్బారావు, చనమాల శ్రీనివాస్, బూస భాస్కరరెడ్డి, ఖండవల్లి మరియమ్మ, కొయ్య లీలాధరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

• విద్యాసంస్థల్లో...

ప్రతిభ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో ప్రిన్సిపాల్ కాసర లక్ష్మీసరోజారెడ్డి జెండాను ఆవిష్కరించగా డైరెక్టర్ సత్యనారాయణరెడ్డి, సింధూషారెడ్డి, సుభాష్‌రెడ్డిలు స్వాతంత్ర్య ఉద్యమంలో త్యాగమూర్తుల త్యాగాలను గుర్తుచేశారు. టిల్‌ఫోర్డ్ స్కూల్‌లో డీఎస్పీ మురళీకృష్ణ, చైర్మన్ గణేష్‌రావు, ప్రిన్సిపాల్ సాయికుమారి, సెక్రటరీ దశరధరామ్, డైరెక్టర్లు సవర్ణ తదితరులు వేడుకలను నిర్వహించారు. విద్యార్థులు చేసిన విన్యాసాలు ఎంతో ఆకట్టుకున్నాయి. నారాయణ ఇంగిషు మీడియం స్కూల్‌లో మానవత సంస్థ జిల్లా అధ్యక్షుడు అయినాల వెంకటరమణమూర్తి పతాకాన్ని ఆవిష్కరించారు. శ్రీనివాసపురం ఎంపీపీ మెయిన్ పాఠశాలలో ఎంపీటీసీ పోల్నాటి సత్యవతి జాతీయ జెండాను ఆవిష్కరించారు. చల్లావారిగూడెం మండల పరిషత్ పాఠశాలలో ఎంపీపీ కొడవటి మాణిక్యాంబ జెండాను ఆవిష్కరించారు. భాష్యం స్కూల్‌లో విద్యాసంస్థల అధినేత రామకృష్ణ జెండాను ఆవిష్కరించారు. విద్యావికాస్‌లో కరస్పాండెంట్ పి.సతీష్‌చంద్, డైరెక్టర్ వి.శ్రీనివాస్‌లు జెండాను ఆవిష్కరించి విద్యార్థులకు మొక్కలను పంపిణీ చేశారు.

• మండల రెవిన్యూ కార్యాలయం వద్ద తహసీల్దార్ జీవీవీ సత్యనారాయణ జెండాను ఆవిష్కరించి వేడుకలను నిర్వహించారు. రెవిన్యూ సిబ్బంది, రేషన్ డీలర్‌లు పాల్గొన్నారు.

• రాష్ట్ర కాంగ్రెసు పార్టీ కిసాన్ సెల్ అధ్యక్షుడు జెట్టి గురునాధరావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ముందుగా ఇందిరా నగర్ నుంచి కొత్తబస్టాండ్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఇందిరానగర్, జగజ్జీవన్‌నగర్, ఎస్సీపేట, ఈసేవ సెంటర్, జగజ్జీవన్‌సెంటర్, చిరంజీవి సేవా సమితి ఆధ్వర్యంలో, పంగిడిగూడెం సెంటర్, కొత్తబస్టాండ్, పంచయితీ సెంటర్, బాటగంగానమ్మ గుడి కాలనీల వద్ద జెండాలను ఆవిష్కరించారు.

డాక్టర్ సలహా



మారుతున్న వాతావరణంతో జాగ్రత్తలు తీసుకోవాలి

కె.శ్రీనివాసరావు, ఆర్ఎంపీ

ప్రతీ సీజన్ మారే సమయంలో నీటి వలనే వివిధ రకాలైన వ్యాధులు వ్యాపించే అవకాశం ఉంది. ప్రతీ ఒక్కరూ నీటిని కాచి చల్లార్చి వడకట్టి తాగాల్సి ఉంది. వర్షాకాలం రాగానే భూమిపై అప్పటి వరకు ఉన్న పలు రకాల సూక్ష్మక్రిములు భూగర్భంలో ఉన్న జలమట్టాల్లోకి చేరుకుంటాయి. అవి మానవ దేహంలో ప్రవేశించిన ప్పుడు డయేరియా, జ్వరం, జలుబు, పెద్ద ప్రేగులో పురుగులు చేరడం వంటివి జరుగుతూంటాయి. అందు వల్ల కాచి చల్లార్చి నీటిని తాగాలి.

• వేలేరుపాడు

సినిమా గైడ్

జంగారెడ్డిగూడెం :

లక్ష్మి	ఫిదా
సౌభాగ్య	జయ జానకి నాయక
,, స్క్రీన్-2	నక్షత్రం
శ్రీ పద్మ	నేనే రాజు నేనే మంత్రి
శ్రీ రాజరాజేశ్వరి	లై

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

జంగారెడ్డిగూడెం	: 9603519823
,, టౌన్	: 9866666757
కుక్కునూరు	: 9440255016
వేలేరుపాడు	: 9440242054

టెన్త్ విద్యార్థులకు నగదు బహుమతి

కుక్కునూరు: పదవతరగతి పరీక్షల్లో మండలంలో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థులను మంగళవారం కుక్కునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశా లలో జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో అభినం దించారు. కుక్కునూరుకి చెందిన జక్కం మురళీకృష్ణ, మారేడుబాకకు చెందిన ముప్పాల సాంబశివరావులు ఇచ్చిన రూ.15 వేల నగదును సర్పంచ్ మడకం సుజాత చేతులమీదుగా విద్యార్థులకు అందజేశారు. అలాగే ట్రిపుల్ ఐఐటిలో సీటు సాధించిన పాఠశాల విద్యార్థి వనమాగోపిని, ద్వితీయ స్థానం పొందిన రాయల ధరణిని ప్రధానోపాధ్యాయుడు లింగస్వామి, చైర్మన్ రాయిరవీందర్ అభినందించారు. అంతకు ముందు జాతీయజెండాను సర్పంచ్ సుజాత ఆవిష్కరించారు.

ముంపు మండలాల్లో జెండా ఆవిష్కరణలు

కుక్కునూరు: స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురష్కరించుకొని మండలంలో వాడవాడలా మువ్వన్నెల జెండా ఎగిరింది. ప్రభుత్వకార్యాలయాలు, పాఠశాలల్లో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు జరిగాయి. కుక్కునూరు తహసిల్దార్ కార్యాలయంలో నాగరాజునాయక్, ఎంపీడీవో కార్యాలయంలో దుర్గాప్రసాద్, ఎంఈవో కార్యాలయంలో గిరిభగవాన్‌దాస్, పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ మడకం సుజాత, పోలీస్‌స్టేషన్‌లో సీఐ చిరంజీవి, గణపవరం పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ తుర్సం సత్యనారాయణ, అటవీశాఖ కార్యాలయంలో రేంజర్ నరసింహారావు, కస్తూరిబాలో హెచ్‌ఎం కృపామణిలు జెండాలు ఆవిష్కరించారు.

ఎగరని జాతీయ జెండా

కుక్కునూరు: కుక్కునూరులోని అంగన్‌వాడీ సెంటరు 1,పశువైద్యశాలలో మంగళవారం స్వాతంత్ర్య వేడుకలు నిర్వహించలేదు. ఎంతో ఉత్సాహంతో సెంటరుకు వచ్చిన చిన్నారులకు కనీసం పాఠశాల తలుపులు తెరవకపోవడంతో నిరాశగా వెనుతిరిగారు. దీంతో తల్లిదండ్రులు తీవ్ర ఆక్షేపణ వ్యక్తం చేశారు. అలాగే పశువైద్యశాలలో కూడా జెండాను ఎగురవేయకపోవడంపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు.



వేలేరుపాడులో విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న తహసీల్దార్

వేలేరుపాడు : స్వాతంత్ర్య వేడుకలు వేలేరుపాడు మండల వ్యాప్తంగా అత్యంత ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో రాజేంద్రప్రసాద్, మండల విద్యాశాఖ కార్యాలయంలో ఎంఈవో దారోగి, జడ్పీ హైస్కూల్‌లో హెచ్‌ఎం. శ్రీనివాసరావు, గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ వెంకటరమణ , ఇందిరాగాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ మండల మాజీ అధ్యక్షులు వలపర్ల రాములు, ప్రభుత్వాసుపత్రి వైద్యాధికారి ఆదినారాయణ, అంబేద్కర్ విగ్రహం వద్ద మాలమహానాడు డివిజన్ అధ్యక్షుడు మాచర్ల హరిబాబు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు.



డాక్టర్ సలహా



దంత సమస్యలపై అవగాహన అవసరం

ఆరుగొలను జైదీప్, దంతవైద్యుడు, చాగల్లు

దంత సమస్యలపై ప్రజల్లో అవగాహన చాలా తక్కువ. దంత సమస్యలపై కేవలం 5 శాతం ప్రజలు మాత్రమే వైద్యులను సంప్రదిస్తున్నారు.పళ్లకు సంబంధించి రోగాలు వస్తే ఇతర అవయవాలపై కూడా ప్రభావం చూపుతుంది.. గుండె, కిడ్నీ, లివర్ పైన ప్రభావం పడుతుంది. పళ్ల ఆరోగ్యం మొత్తం శరీరంపైనే ప్రభావం చూపుతుంది. దంత సమస్యల వల్ల నరాలపై ప్రభావం పడి కంటి చూపు దెబ్బతింటుందనే అపోహలు వద్దు. దంత వైద్యం చేయించుకుంటే ఎటువంటి ప్రభావం ఉండదని గుర్తించాలి. ఆధునిక వైద్యం ఆవిష్కరించిన డెంటల్ ఇంప్లాట్ పరిజ్ఞానంతో పన్ను ఊడిపోయిన చోట సహజ సిద్ధమైన పన్నుతో సమానమైన శాశ్వతంగా ఉండే దంతాన్ని సృష్టించవచ్చు. దంతంపై ఉండే పింగాణి వంటి పొర అరిగిపోవడాన్ని దంత క్షయం అంటారు. దానిని సంరక్షించుకోవాలి.. లేదంటే సమస్యలు తప్పవు..

● చాగల్లు

ఆర్టీసీ సమాచారం..

- ఉదయం 8గంటలకు కొవ్వూరు-ఇచ్చాపురం(డీలక్స్ సర్వీసు వయా విశాఖ, టెక్కలి)
- రాత్రి 7-15కు కొవ్వూరు-హైదరాబాద్,(బీహెచ్ఈఎల్) రిజర్వేషన్ సౌకర్యం కలదు.
- ఉదయం 5-15కు, మధ్యాహ్నం 2-15కు కొవ్వూరు నుంచి విజయవాడ
- ఉదయం 7-20కు, కొవ్వూరు-భద్రాచలం
- ఉదయం 9-15, రాత్రి 9-15కు కొవ్వూరు నుంచి రాజమండ్రి, గుంటూరు మీదుగా మాచర్ల
- ఆర్టీసీ ఎంక్వయిరీ.. 08813-231514

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

కొవ్వూరు	:94900 86600
తాళ్లపూడి	:94410 87274
చాగల్లు	:94404 15499

సినిమా గైడ్

కొవ్వూరు :

గాయత్రి	జయ జానకి నాయక
అనన్య	లై, నేనే రాజు.. నేనే మంత్రి

చాగల్లు :

వెంకటకృష్ణ	నేనే రాజు నేనే మంత్రి
వెంకట్రామా	జయ జానకి నాయక



సెల్యూట్ చేస్తున్న మంత్రి జవహర్, ఎంపీ మురళీమోహన్



గాంధీజీ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఆర్డీవో



కాంగ్రెస్ ఆధ్వర్యంలో



మునిసిపల్ కార్యాలయంలో స్వాతంత్ర్య వేడుక

మువ్వన్నెల రెపరెపలు

మంత్రి జవహర్ ఆధ్వర్యంలో వేడుకగా స్వాతంత్ర్య దినోత్సవం - గ్రామ గ్రామాన జెండా పండుగ

కొవ్వూరు : ఎందరో త్యాగమూర్తుల ఫలితంగానే దేశం స్వాతంత్ర్య వేడుకలు జరుపుకుంటోందని ఎక్సైజ్ శాఖ మంత్రి కె.ఎస్.జవహర్ అన్నారు. కొవ్వూరు సంస్కృత పాఠశాల మైదానంలో మంగళవారం 71వ స్వాతంత్ర్య వేడుకలు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా మంత్రి కె.ఎస్.జవహర్, రాజమహేంద్రవరం ఎంపీ మాగంటి మురళీమోహన్, ఎమ్మెల్సీ షరీఫ్, చైర్ పర్సన్ జొన్నలగడ్డ రాధారాణి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. మంత్రి జవహర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించగా, ఎంపీ మాగంటి మురళీమోహన్ మహాత్మాగాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఎంపీ మాగంటి మురళీ మోహన్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం పోరాడిన త్యాగమూర్తులను స్మరించుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందన్నారు. ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు అంకిత భావంతో ప్రజా సేవ చేస్తున్నారని వారిని ఆదర్శంగా తీసుకుని నవ్యాంధ్ర నిర్మాణానికి కృషి చేయాలన్నారు. ఎమ్మెల్సీ షరీఫ్ మాట్లాడుతూ అవినీతి లేని సమాజం కోసం నేటి యువత కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి, ఆర్డీవో బి.శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ దుద్దుపూడి రాజా రమేష్, ఎంపీపీ వాడవల్లి రాజ్యలక్ష్మి, వైస్ ఎంపీపీ మద్దిపాటి సత్యనారాయణ, మాజీ చైర్మన్ సూరపనేని చిన్ని, పొట్రు శ్రీనివాస్, తాళ్లపూడి ఎంపీపీ కాసాని అనంత లక్ష్మి, మాజీ ఎంపీపీ వేగి చిన్న, బూరుగుపల్లి వీరరాఘవులు, పొట్రు శ్రీనివాస్, కమిషనర్ నాగేంద్రకుమార్, ఎంపీడీవో ఎ.రాము. జ్యోతిర్మయి, కె.పురుషోత్తమం, ఎం.మెరికమ్మ, పి. శ్రీనివాసరావు, తహసీల్దార్ పి.శ్రీనివాసరావు, గృహనిర్మాణ శాఖ ఈఈ పేరయ్య, పలువురు నాయకులు పాల్గొన్నారు.

పట్టణంలో : ఎందరో మహానుభావులు ప్రాణాలు అర్పించి సాధించిన స్వాతంత్ర్య ఫలాలు అందరికీ అందాలని ఆర్డీవో బి.శ్రీనివాసరావు అన్నారు. ఆర్డీవో కార్యాలయంలో మంగళవారం 71వ స్వాతంత్ర్య వేడుకలను నిర్వహించారు. మహాత్మాగాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.కార్యక్రమంలో ఏవో ఎల్‌దేవకి దేవి, డీటీ మక్సూద్‌అలీ, ఎ.రవివిక్రమ్, డివిజనల్ పీఆర్‌వో కె.రామ్మోహనరావు, కార్యాలయ సిబ్బంది దోర్భల ప్రభాకరశర్మ, సంస్కృత కళాశాల ప్రిన్సిపాల్ సీహెచ్ రమాదేవి, హెచ్ఎం జి.వి.బి.సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

మునిసిపల్ కార్యాలయంలో : మునిసిపల్ కార్యాలయంలో మంగళవారం కమిషనర్ టి.నాగేంద్ర కుమార్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య వేడుకలు నిర్వహించారు. చైర్ పర్సన్ జొన్నలగడ్డ రాధారాణి ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం మహాత్మాగాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జొన్నలగడ్డ సుబ్బరాయచౌదరి, సూరంపూడి చిన్ని, పాలగుడుగ లక్ష్మణరావు, మురుకొండ రమేష్, మునిసిపల్ కార్యాలయ ఉద్యోగులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు. మునిసిపల్ హైస్కూలు, భాష్యం పాఠశాల్లో మునిసిపల్ చైర్మన్ జొన్నలగడ్డ రాధారాణి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. మద్దూరు, కుమారదేవం, కొవ్వూరు బాలికల పాఠశాల్లో జడ్పీటీసీ గారపాటి శ్రీదేవి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. గృహనిర్మాణ శాఖ డీఈ కార్యాలయంలో పేరయ్య, డివిజనల్ కార్యాలయంలో సత్యప్రసాద్, అర్బన్ కార్యాలయంలో శేఖర్, మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయంలో ఎంవీఐ కె.ప్రసాద్, పట్టణ పోలీసు స్టేషన్‌లో సీఐ ప్రసాదరావు, శరత్‌రాజ్ కుమార్, రూరల్ పోలీసు స్టేషన్‌లో ఎస్ఐ మద్దుకూరి సోమసుందరరావు, ట్రెజరీ కార్యాలయంలో ఎం.సత్యనారాయణ, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ వాడవల్లి రాజ్యలక్ష్మి, డివిజనల్ పౌర సంబంధాల అధికారి కార్యాలయంలో పీఆర్‌ఏఈ రామ్మోహనరావు, పశివేదల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంత్రి జవహర్, వ్యవసాయ శాఖ ఏడీ కార్యాలయంలో ఎస్.జె.వి.రామ్మోహనరావు ఆధ్వర్యంలో జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి, లిటరరీ క్లబ్‌లో క్లబ్ గౌరవాధ్యక్షుడు పరిమి హరిచరణ్, జాతీయ పతాకాలు ఎగురవేసి స్వాతంత్ర్య వేడుకలు నిర్వహించారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో : దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడానికి జాతిపిత మహాత్మా గాంధీ చేసిన సేవలు నేటి యువతీ యువకులు ఆదర్శంగా తీసుకోవాలని కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు సత్యవరపు చంద్రశేఖర్ అన్నారు. 71వ స్వాతంత్ర్య వేడుకలు నిర్వహించుకుని పట్టణంలోని మాజీ ప్రధాని ఇందిరా గాంధీ, మహాత్మాగాంధీ, రాజీవ్‌గాంధీ, పొట్టిశ్రీరాములు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కానింకి వెంకటేశ్వరరావు, చీలి సత్యనారాయణ, బొంత వెంకట్రావు, ఎ.చిట్టిబాబు, పి.ప్రసాద్, సత్యనారాయణ పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో మోటార్ సైకిళ్ల ర్యాలీ

ప్రతీ పౌరుడు నవభారత నిర్మాణంలో భాగస్వాములు కావాలని బీజేపీ పట్టణాధ్యక్షుడు బోడపాటి వెంకట ముత్యాలరావు అన్నారు. మంగళవారం రైల్వేస్టేషన్ సెంటర్‌లో బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు బిక్కి నాగేంద్ర ఆధ్వర్యంలో స్వాతంత్ర్య వేడుకలు నిర్వహించారు. అనంతరం ముత్యాల రావు జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పట్టణంలో తిరంగ యాత్రను నిర్వహించారు. 1వ వార్డులో రాష్ట్ర మహిళా మోర్చా కార్యవర్గ సభ్యురాలు తాడిమళ్ల విజయవాణి, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. దేశంలో అవినీతి నిర్మూలనకు ప్రధాని మోదీ కంకణం కట్టుకున్నారన్నారు. క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో ప్రతీ భారతీయుడు సంకల్ప ఉద్యమాన్ని స్వీకరించాలన్నారు. చైనా వస్తువులను బహిష్కరించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పరిమి రాధాకృష్ణ, ముప్పరాజు శ్రీనివాస్, విజయ భాస్కర్, సలాది సందీప్, రామచంద్రరావు, కోడూరి సతీష్, దేవగుప్తాపు లక్ష్మణరావు, కొండపల్లి లక్ష్మణ సాయి పాల్గొన్నారు.



ఉట్టి ఉత్సవం నిర్వహిస్తున్న వైస్ ఎంపీపీ సత్యనారాయణ

వేడుకగా కృష్ణాష్టమి

కొవ్వూరు : భారతీయ సంస్కృతీ సంప్రదాయాలను నేటి తరానికి అందించేందుకు ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని సుమ సంస్థల అధినేత, టీడీపీ నాయకుడు యు.వి.ఎస్.నారాయణ, వైస్ ఎంపీపీ మద్దిపాటి సత్యనారాయణ అన్నారు. తోగుమ్మి కొత్తపేటలో ఉన్న రాధాకృష్ణ, షిర్డీసాయి, కనకదుర్గమ్మ ఆలయం వద్ద కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. రాధాకృష్ణ, కనకదుర్గ యూత్ సభ్యులు ఆధ్వర్యంలో ఉట్టిమహోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఉప్పులూరి చంద్రశేఖర్, ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఆలయంలోప్రత్యేక పూజలు నిర్వహించి ఉట్టిమహోత్సవం ప్రారంభించారు.



ప్రత్యేక అలంకరణలో రాధాకృష్ణులు

దొమ్మేరులో ప్రత్యేక పూజలు..

శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను మండలంలో దొ మ్మేరులో ఘనంగా నిర్వహించారు. జడ్పీటీసీ గారపాటి శ్రీదేవి ఆధ్వర్యంలో వేడుకలను రెండ్రోజులుగా ఘనంగా నిర్వహిస్తున్నారు. మంగళవారం రాధాకృష్ణులకు విశేష అలంకరణ చేసి పూజలు, అభిషేకాలు నిర్వహించారు. సాయంత్రం ఉట్టిఉత్సవం, ఏకాహం నిర్వహించారు. కార్యక్రమంలో భక్తిహృదయ న్యాసమహరాజ్, రాధా రమణ దాస్, చైతన్య దాస్, గారపాటి పోలిబాబు, యలమర్తి రాంబాబు, కలగర చంద్రరావు, మద్దుల సత్యనారాయణ, కలగర సురేష్ చౌదరి పాల్గొన్నారు.



సన్మాన కార్యక్రమం నిర్వహించిన దృశ్యం

కుమారదేవం మాజీ సర్పంచ్‌లకు సన్మానం

కొవ్వూరు : స్వాతంత్ర్య వేడుకల్లో భాగంగా కుమారదేవం గ్రామాభివృద్ధికి కృషి చేసిన మాజీ సర్పంచ్‌లను ఘనంగా సన్మానించారు. మాజీ ఎమ్మెల్యే తానేటి వనిత పతాకాన్ని ఎగుర వేశారు. పంచాయతీ ఏర్పడిన నాటి నుంచి ఇప్పటి వరకు గ్రామాభివృద్ధికి పాటుపడిన సర్పంచ్‌లు, వారి వారసులను సత్కరించారు. యండపల్లి రంగారావు, రాధాకృష్ణారావు, నటరాజరాణి, నీరుకొండ వెంకట కృష్ణారావు, యండపల్లి నటరాజరాణిలతో పాటు యండపల్లి సత్యనారాయణ, నీరుకొండ రామన్న, యండపల్లి పెద్దసుబ్బారావు, ఖండవల్లి సురేష్‌కుమార్, కారింకి నాగలక్ష్మిల వారసులను సత్కరించారు. కార్యక్రమంలో వట్టికూటి వెంకట రమణ, గుర జాల కృష్ణారావు, ఎంపీటీసీ యండపల్లిలక్ష్మి, అడ్డగర్ల సూర్యచంద్రరావు, ఎ.దుర్గారావు, కె.సూరిబాబు పాల్గొన్నారు.

ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

ఉండ్రాజవరం: స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు వాడ వాడలా ఘనంగా నిర్వహించారు. ఉండ్రాజవరం మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ తొర్లపాటి సర్వేశ్వరావు, జడ్పీటీసీ కొమట్లపల్లి వెంకట సుబ్బారావులు జాతీయ పతాకావిష్కరణ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో బి.వీరాస్వామి, మండల టీడీపీ అధ్యక్షుడు కొమట్లపల్లి వెంక టసుబ్బారావు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు. ఉండ్రాజవరం తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ జాన్‌రాజు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పోలీసు స్టేషన్‌వద్ద ఎస్ఐ కె.గంగాధరరావు, ఉండ్రాజవరం పీహెచ్‌సీ వద్ద డాక్టర్ విజయకుమార్, ఉండ్రావరం గ్రామ పంచా యతీ వద్ద సర్పంచ్ గన్నమని వెంకట సుబ్రహ్మణ్యం, కానూరు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద నెంబర్1, 2 పాఠశాలలు వద్దసర్పంచ్ మడిచర్ల శ్రీనివాస్ జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. సొసైటీ వద్ద నాగిరెడ్డి వెంకటేశ్వరరావు, దేవస్థానం కార్యాలయం వద్ద చైర్మన్ చిలుకూరి రామకృష్ణ జాతీయపతాకాలను ఆవిష్కరించారు. ఉండ్రా జవరం హైస్కూలులో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

సూర్యారావుపాలెం పాఠశాలలో...

ఉండ్రాజవరం : 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుక లను సూర్యారావుపాలెం ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించినట్లు హెచ్‌ఎం ఐ.రాజగోపాల్ తెలిపారు. మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు ఆచంట వీర వెంటకలక్ష్మి జాతీయ జెండా ఆవిష్కరించారు. సర్పంచ్ నందిన సత్యని ర్మల, నిమ్మగడ్డ రాజేంద్రప్రసాద్ వారి కుమారుడు నిమ్మ గడ్డ రాఘ వేంద్రబాబు మెమోరియల్ అవార్డును పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు రూ.5 వేలు బహుకరించారు.

పెరవలి: మండలంలో స్వాతంత్ర్య దినోత్సవాలు ఘనంగా నిర్వహించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు పంచాయతీ కార్యాలయాలు, పాఠశాలల వద్ద జాతీయ పతాకాలను ఆవిష్కరించారు.ఖండవల్లి హైస్కూల్‌లో జడ్పీ టీసీ అతికాళ్ళ నాగసుభాంజలి రమ్యశ్రీ, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ నల్లి శిరీష, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ జితేంద్ర జాతీయ పతాకాలను ఆవిష్క రించారు.ముక్కాల గ్రామంలో సర్పంచ్ అరుణ కుమారి, లంక మాలపల్లిలో సర్పంచ్ వరహానరసిం హారాజు, కాపవ రంలో సర్పంచ్ ప్రసన్న కుమారిలు జాతీయ పతాకాలను ఎగురవేశారు. పెరవలి పోలీసుస్టేషన్ వద్ద ఎస్సై నాగరాజు సీపీవోలుగా పనిచేస్తున్న 25 మందికి మెమోంటోలు అందించారు. సీపీవోలు వై.నాగమోహన్, నాగేంద్ర, దుర్గాప్రసాద్‌లను ప్రత్యేకంగా అభినందించారు.మొదటిగా స్టేషన్ వద్ద జాతీయ జెండా ఎగురవేశారు.

చాగల్లు : మండలంలో స్వాతంత్ర్య వేడులకు ఘనంగా జరుపుకున్నారు. వాడవాడల జాతీయ జెండా లను ఆవిష్కరించి స్వాతంత్ర్య సమర యోధుల త్యాగా లను స్మరించుకున్నారు. మండల పరిషత్ కార్యా లయంలో ఎంపీపీ కోడూరి రమామణి జాతీయ జెండా ను ఆవిష్కరించారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ ఎం.మెరికమ్మ, పంచాయతీ కార్యాలయం వద్ద జరిగిన వేడుకల్లో సర్పంచ్ జొన్నకూటి వెంకాయ మ్మ, మాజీ ఏఎంసీ చైర్మన్ ఆళ్ల హరిబాబు పాల్గొన్నారు. ఊనగట్లలో బాబు జగజ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద టీడీపీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు నాని, కలవలపల్లిలో పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ కొండేపాటి అనంతలక్ష్మి, ఎంపీపీ పాఠశాల వద్ద సొసైటీ డైరెక్టర్ అబ్బూరి సీతారాముడు, చిక్కాల హైస్కూల్లో మంత్రి కేఎస్ జవహర్, ప్రాథమిక పాఠశాలలో ఎంపీపీ రమామణి జెండాలను ఆవిష్కరించారు. టీడీపీ జిల్లా కార్యదర్శి పిల్లి శ్రీనివాసరావు ఆర్థిక సహకారంతో పిల్లలకు కంచాలు, గ్లాసులు పంపిణీ చేశారు. దాత కేతా సత్యనారాయణ ఆర్థిక సహకారంతో పిల్లలకు బహు మతులు అందజేశారు. చాగల్లు జడ్పీ ఉన్నత పాఠశా లలో జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో ప్రధానోపాధ్యా యులు పి.అనిల్ కుమార్ పాల్గొన్నారు. నెలటూరు శ్రీసీతారామస్వామి కల్యాణ మండపంలో ముస్లింల వివాహం జరగ్గా అక్కడ కూడ జాతీయ జెండాను ఆవిష్కరించారు. మల్లవరం గాంధీ ఆశ్రమంలోను స్వా తంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. సర్వోదయ మండలి జిల్లా కార్యదర్శి ఇందుకూరి ప్రసాదరాజు మాట్లాడుతూ గాంధీజీ సిద్ధాంతాలు నేటి తరానికి ఆదర్శం కావాలన్నారు. దాత బాపిరాజు వృద్ధాశ్రమం అభివృద్ధికి రూ.5 లక్షల విరాళం అందజేశారు. సర్పంచ్ లకంసాని సూర్యప్రకాశరావు, ఎంపీటీసీ సభ్యురాలు కోడూరి లక్ష్మి సుభాషిణి, వృద్ధాశ్రమం నిర్వాహకులు విదుల, ఎస్.రమణ, ప్రధానోపాధ్యాయుడు నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు పి.సత్యనారాయణ, కోడి రామ్‌కుమార్ పాల్గొన్నారు.

తాళ్లపూడి మండలంలో

ఎందరో మహానుభావుల త్యాగాల ఫలితమే నేటి సమాజంలో స్వేచ్ఛగా జీవించడానికి దోహదపడిందని ఎంపీపీ కాసాని అనంతలక్ష్మి, ఎంపీడీఓ జి.జ్యోతిర్మయి అన్నారు. మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలల్లో స్వాతంత్ర్య వేడుకలు నిర్వహించారు. తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు పెంటపాటి శ్రీనివాసరావు, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ కాసాని అనంతలక్ష్మి, ఎంపీడీవో జి.జ్యోతిర్మయి, వేగేశ్వరపురం, తాళ్లపూడి ఉన్నతపాఠశాలలో జడ్పీటీసీ కైగాల మంగాభవాని, స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్ కె.అశోక్‌కుమార్, ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్యులు కె.చంద్రశేఖర్, తాళ్లపూడిలో సర్పంచ్ నామన సుగుణ పర మేశ్వరరావు, ప్రక్కిలంక పంచాయతీలో ముళ్ల వెంకటకా మాక్షీదేవి, గజ్జరంలో సర్పంచ్ మల్లిపూడి చినరాములు, అన్నదేవరపేటలో సర్పంచ్ శెట్టిమాలి భీమయ్య, వేగేశ్వర పురం పంచాయతీలో సర్పంచ్ కావూరి కుమారి, పెద్దేవం పంచాయతీలో ఇన్‌చార్జి సర్పంచ్ కొయ్యా లక్ష్మీకాంతం, మలకపల్లి పంచాయతీలో సర్పంచ్ గెడ్డం మునికుమారి, బల్లిపాడు పంచాయతీలో సర్పంచ్ కొడమంచిలి పాపా రత్నంలు గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం జాతీయజెండాను ఆవిష్కరించారు. ప్రక్కిలంకలో ఐదురోజులుగా సీతారామ మందిరంలో ఆయన సుందరకాండ పారాయణం నిర్వహిస్తున్నారు. మందిరంలో స్వాతంత్ర్య వేడుకల నేపథ్యంలో దేశభక్తి గీ తాలను ఆలపించారు. విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టారు.


జెండాను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ కాసాని అనంతలక్ష్మి


ఉండ్రాజవరం మండల పరిషత్‌కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్నదృశ్యం


చాగల్లులోని స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొన్న తహసీల్దార్ ఎం.మెరికమ్మ, మాజీ ఏఎంసీ చైర్మన్ ఆళ్ళ హరిబాబు


పెరవలి: ఎస్సై జిపిఓలకు మెమోంటోలు అందజేస్తున్న దృశ్యం


జెండాను ఆవిష్కరిస్తున్న ఎస్ఐ అశోక్‌కుమార్

రూ.650 కోట్లతో నియోజకవర్గ అభివృద్ధి

స్వాతంత్ర్య వేడుకల్లో మంత్రి జవహర్

కొవ్వూరు : మూడేళ్లలో నియోజకవర్గాన్ని రూ.650 కోట్లతో అభివృద్ధి పనులు చేశామని మంత్రి జవహర్ అన్నారు. సంస్కృత పాఠశాల ఆవరణలోని స్వాతంత్ర్య వేడుకల్లో శాఖల వారీగా నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధిని వివరించారు. ఎంపీ మాగంటి మురళీమోహన్ మాట్లాడుతూ జిల్లా స్థాయికి దీటుగా నియోజకవర్గ స్థాయి లో స్వాతంత్ర్య వేడుకలు నిర్వహించిన మంత్రి జవహర్, ఆర్డీవో శ్రీనివాసరావును అభినందించారు. ఎమ్మెల్సీ షరీఫ్ మాట్లాడుతూ స్వాతంత్ర్య ఫలాలు అందరికీ అందాలన్నారు. కార్యక్రమంలో హోలిఏజెంల్స్ డీఏజీ సంస్కృత పాఠశాల విద్యార్థులు దేశభక్తిని పెంపొందించేలా చేసిన నృత్యాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి, ఆర్డీవో బి.శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ దుద్దుపూడి రాజా రమేష్, ఎంపీపీ వాడవల్లి రాజ్యలక్ష్మి, వైస్ ఎంపీపీ మద్దిపాటి సత్యనారాయణ, తాళ్లపూడి ఎంపీపీ కాసాని అనంతలక్ష్మి, జడ్పీటీసీ కె.గంగాభవాని, పొట్రు శ్రీనివాసరావు, మాజీ మునిసిపల్ చైర్మన్ సూరపనేని చిన్ని, మాజీ ఎంపీపీ వేగి చిన్న, బూరుగుపల్లి రాఘవులు, కమిషనర్ నాగేంద్రకుమార్, తహసీల్దార్ విజయకుమార్, పి.శ్రీనివాసరావు, ఎం.మెరికమ్మ, ఎంపీడీవోలు ఎ.రాము, కె.పురుషోత్తమరావు, ఏఎస్‌వో విజయకుమార్, ఎం.కమల్ సుందర్, ఎం.మక్బూద్ అలీ, హౌసింగ్ ఏఈ పేరయ్య, డీఈ పీవీఎన్ సత్యప్రసాద్, వ్యవసాయశాఖ ఏడీ ఎస్.జె.వి.రామ్మోహనరావు పాల్గొన్నారు.

పంచాయతీలో మీ సేవా కేంద్రం ప్రారంభం

కొవ్వూరు : పంచాయతీ కార్యాలయాల్లో మీసేవా కేంద్రాల ఏర్పాటుతో ప్రభుత్వ సేవలు ప్రజలకు మరింత చేరువవుతాయని సర్పంచ్ ముదునూరి జ్ఞానేశ్వరి అన్నారు. దొమ్మేరు పంచాయతీ కార్యాలయంలో మంగళవారం స్వాతంత్ర్య వేడుకలు నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శి బి.వి.ఎస్.ఎన్.కె.ఎస్.ఎస్. ప్రకాశరావు ఆధ్వర్యంలో సర్పంచ్ జ్ఞానేశ్వరి జెండాను ఆవిష్కరించారు. అనంతరం పంచాయతీ కార్యాలయంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన మీసేవా కేంద్రాన్ని ప్రారంభించారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు ఆన్‌లైన్ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చినట్టు తెలిపారు. ఈఅవకాశాన్ని గ్రామస్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో వట్టికూడి తాతాజీ, జీవీవీ బుచ్చారావు, సి.హెచ్.అమ్మాని, ఎం. ఉషారాణి, ఎం.శివరామరాజు, ఎన్.నాగలక్ష్మి, ఎన్.వి.కృష్ణారావు, ఎం. గంగారత్నం, వీఆర్‌వో నజీమ్, కార్యదర్శి బి.ప్రకాశరావు, మాజీ ఎంపీటీసీ ముదునూరి నాగరాజు పాల్గొన్నారు.


దొమ్మేరు పంచాయతీ కార్యాలయంలో మీసేవా కేంద్రాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్ ముదునూరి జ్ఞానేశ్వరి

కాటన్ విగ్రహం ఆవిష్కరణ

ఉండ్రాజవరం: వెలగదుద్రులో సర్‌ఆర్థర్ కాటన్ విగ్రహాన్ని గ్రామ సర్పంచ్ ముదునూరి రవీంద్రరాజు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాటన్ సేవలు రైతాంగానికి ఎంతో ఉపయోగపడతాయనిఆ మహానీయుడ్ని సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాతూరి నరేంద్ర, దాసరి వెంకన్న, వార్డు సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

నేడు వనం-మనం

ఉండ్రాజవరం: ఉండ్రాజవరం మండలం సత్యవాడ- చిలకపాడు రోడ్డులో వనం-మనం లోభాగంగా ఈ నెల 16వ తేదీన ఎమ్మెల్యే బూరుగుపల్లి శేషారావు మొక్కలు నాటే కార్యక్రమం జరుగుతుందని వెలుగు ఏపీఎం ఏసురత్నం పేర్కొన్నారు. అధికారులు ప్రజా ప్రతినిధులు కార్యక్రమానికి హాజరుకావాలని ఆయన కోరారు.

పెరవలి సెంటర్‌లో పోలీసు తనిఖీలు

పెరవలి: పెరవలి జాతీయ రహదారిపై మంగళవారం పోలీసులు పెద్దఎత్తున మోహరించారు. ముద్రగడ పద్మ నాభంకు మద్దతుగా జిల్లా నుంచి కాపు నాయకులు భారీ వెళ్తున్నారన్న సమాచారంతో పోలీసులు ఇక్క మోహ రించి నట్లు సీఐ తెలిపారు. పెరవలి ఎస్సై నాగరాజు సిబ్బందితో తణుకు సర్కిల్ పరిధిలోని సిబ్బందితో ఆంజనేయస్వామి విగ్రహం సెంటర్‌లో కాపు కాశారు. తణుకు సీఐ చింతా రాంబాబు పరిశీలించి మాట్లాడుతూ కాపు నాయకులు ఎవరూ వెళ్ళలేదని వెల్లడించారు.

డాక్టర్ సలహా



కాచి చల్లార్చిన నీటినే తాగాలి

ప్రసాద్, పెరవలి పీహెచ్‌సీ వైద్యుడు

ప్రస్తుతం వాతావరణంలో వస్తున్న మార్పుల వల్ల అనారోగ్యాలు ఎక్కువగా వచ్చే అవకాశాలు ఉన్నాయి. కాచి చల్లార్చిన నీటిని ప్రతీ ఒక్కరూ తాగాలి. కుటుంబంలోని 9 నెలలు నుంచి 15 ఏళ్ళ వయసు గల చిన్నారులకు ఎంఆర్ వ్యాక్సిన్ తప్పక వేయించాలి. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత కూడా పాటించినట్లయితే అంటురోగాలు ప్రభలకుండా ఉంటాయి. అనారోగ్యం తలెత్తితే సమీపంలోని పీహెచ్‌సీలకు వెళ్ళి వైద్యులను సంప్రదించాలి.

● పెరవలి

ప్రతిభ చాటిన విద్యార్థులకు నగదు బహుమతులు

పురుషోత్తపల్లి లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో పురు షోత్తపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో మార్చిలో జరిగిన పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ ఫలితాలు సాధించిన విద్యార్థులకు సమితి మాజీ అధ్యక్షుడు ముళ్ళపూడి కృష్ణారావు జ్ఞాపకార్థం శ్రీనివాస్‌కుమార్ చౌదరి, శ్రీకృష్ణ సత్య దంపతులు నగదు బహుమతి అంద జేశారు. విజేతలకు ఈడ్పుగంటి సుబ్బన్న, వీరమ్మల జ్ఞాపకార్థం కోటేశ్వరరావు ఆర్థిక సాయంతో బహుమతులందజేశారు.

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

నిడదవోలు : 83410 21222
నిడదవోలు రూరల్ : 9491713669
పెరవలి : 9493448995
ఉండ్రాజవరం : 98664 24817

సినిమా గైడ్

నిడదవోలు :

వీరభద్ర	లై
గణపతి	నేనేరాజు నేనే మంత్రి
రాధాకృష్ణ	జయజానకీ నాయక



గాంధీబొమ్మ సెంటర్‌లో జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే శేషారావు, మున్సిపల్ చైర్మన్ బొబ్బా కృష్ణమూర్తి



నిడదవోలులోని వైసీపీ కార్యాలయం వద్ద జాతీయజెండా అవిష్కరించిన నాయకులు



పట్టణంలో రోటరీక్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థుల స్కేటింగ్ ప్రదర్శన



శశి విద్యాసంస్థలలో జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న మున్సిపల్ కమిషనర్ జి.కృష్ణమోహన్

మురిసిన మువ్వన్నెల జెండా

అంతటా స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు

నిడదవోలు :ఎందరో మహాత్ముల త్యాగఫలమే నేటి మన స్వాతంత్ర్య దినోత్సవమని, ఈ రోజున ఆ మహనీయులను స్మరించుకుని నివాళులర్పించడం ప్రతీ ఒక్కరి బాధ్యత అని ఎమ్మెల్యే బూరుగుపల్లి శేషారావు అన్నారు. మంగళవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం, గాంధీబొమ్మ సెంటర్‌లోను స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని జాతీయ జెండా ఆవిష్కరించారు. జాతీయ నాయకుల జీవితాలను ఆదర్శంగా తీసుకోవాలని ప్రతిఒక్కరూ దేశభక్తిని కలిగి ఉండాలని, దేశం మనకు ఏమిచ్చింది అని కాకుండా దేశానికి మనం ఏం చేశామన్నదే ముఖ్యమన్నారు. మున్సిపల్ చైర్మన్ బొబ్బా కృష్ణమూర్తి మాట్లాడుతూ మనమంతా భారతీయులమని మన దేశ ఔన్నత్యాన్ని ప్రపంచ దేశాలకు చాటి చెప్పే విధంగా యువతీ యువకులు ఉన్నత లక్ష్యాలు సాధించాలన్నారు. కార్యక్రమాలలో కమిషనర్ జి.కృష్ణమోహన్, వైస్ చైర్మన్ పి.సాయిబాబా, పలువురు కౌన్సిలర్లు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

● **బీజేపి ఆధ్వర్యంలో :** గణపతి సెంటర్‌లో బీజేపి స్తూపం వద్ద పట్టణ అధ్యక్షుడు లక్కిరాజు జానకి రామారావు జాతీయ జెండా ఆవిష్కరించారు. రంగా మధుసూధనరావు, బండి సత్యనారాయణ, నీలం రామారావు, నల్లూరి ప్రభాకరరావు, గంజి లింగయ్య, సుంకర నరసింహం, రామకృష్ణ, మదీనా పాల్గొన్నారు.

●**కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో :**పట్టణంలోని కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ కామిశెట్టి సత్యనారాయణ జాతీయ నాయకుల విగ్రహాలకు పూలమాలలు వేసి జాతీయ పతాకం ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో నాయకులు పోరాడారని వారి త్యాగఫలమే ఈ స్వాతంత్ర్యం అని అన్నారు. అనంతరం పట్టణంలోని వివిధ సెంటర్లలో ఉన్న జాతీయ నాయకుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. పట్టణ అధ్యక్షుడు కారింకి వెంకటేశ్వరరావు, పిచ్చేటి లక్ష్మి, ముప్పిడి విజయలక్ష్మి, దారపురెడ్డి సుజాత, అబ్దుల్ రబ్, బద్దా అనంద్‌కుమార్, అడ్డాల శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

● **వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో :** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు అయినీడి పల్లారావు, మద్దిపాటి ఫణీంద్ర, ఆధ్వర్యంలో జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. ఎంపీపీ మన్యం సూర్యనారాయణ, గారపాటి ప్రసాద్, యాళ్ళ రామారావు, గాజుల రంగారావు, గోపిరెడ్డి శ్రీనివాస్, పువ్వల రతీదేవి, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

● **రోటరీక్లబ్, వాసవీక్లబ్, వాకర్స్‌క్లబ్, రోటరీ సెంట్రల్ ఆధ్వర్యంలో :** రోటరీ ఆడిటోరియమ్‌లో జాతీయ పతాకాన్ని క్లబ్ అధ్యక్షుడు నీలం నాగేంద్రప్రసాద్ ఆవిష్కరించారు. విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పోలదాసు శ్రీనివాసరావు, కారింకి సాయిబాబా, మానేపల్లి వెంకటరమణ, ఆకుల రామచంద్రరావు, గోపిరెడ్డి శ్రీనివాస్, గాజుల రంగారావు తదితరులు పొల్గొన్నారు.

● పట్టణంలోని జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టు వద్ద జూనియర్ సివిల్ జడ్జ్ వై.శ్రీలక్ష్మి, పోలీస్‌స్టేషన్లోను, తహసీల్దార్ కార్యాలయం వద్ద, అగ్నిమాపకశాఖ కార్యాలయంలోను, ఆయా కార్యాలయ అధికారులు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు యామన శ్రీనివాసరావు, పి.రాజేష్‌బాబు, పి.మంగయ్య, సమిశ్రగూడెం ఎస్సై నరేంద్ర, డిప్యూటి తహశీల్దార్, అగ్నిమాపక శాఖాధికారి జె.శ్రీనివాసరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

● గాంధీబొమ్మ సెంటర్‌లో పట్టణ పూలు, పళ్ళు వర్తక సంఘం ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జగతా లక్ష్మణరావు, అధ్యక్షులు సిమ్మా కోట సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.పట్టణంలోని నందిన సుబ్బారావు, లీలావతి శాఖా గ్రంథాలయంలో కుందుల ప్రభాకరం, గ్రంధాలయ అధికారి వీరభద్రరావు, రంగా మధుసూధనరావు, ఎన్.వీరభద్రరావు, డి.హరిశ్చంద్ర ప్రసాద్, పోలిరెడ్డి శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

● పట్టణంలో జాతీయ పతాకాలతో చిన్నారులు సందడి చేశారు.కృష్ణాష్టమి వేడుకలను పురస్కరించుకుని నిర్వహించిన పోటీలలో పాల్గొన్న గోపిక, శ్రీకృష్ణ వేషధారణలలో ఉన్న చిన్నారులు దేశభక్తి ప్రదర్శించేలా మువ్వన్నెల జెండాలతోనే ప్రదర్శనలలో పాల్గొన్నారు.

● **శశి విద్యాసంస్థలలో :** విద్యార్థులంతా విద్యార్థి దశ నుంచి దేశభక్తిని పెంపొందించుకోవాలని జాతీయ నాయకుల జీవిత చరిత్రలను తెలుసుకోవాలని మున్సిపల్ కమిషనర్ జి.కృష్ణమోహన్ అన్నారు. పట్టణంలోని శశి విద్యాసంస్థలలో స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కృష్ణమోహన్ మాట్లాడుతూ ఆనాడు స్వాతంత్ర్య ఉద్యమ పోరాటంలో ఎంతోమంది ఎన్నో త్యాగాలు చేశారన్నారు. ఈ రోజున వారి త్యాగాలను స్మరించుకోవడం మన అందరి బాధ్యత అన్నారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి పి.వి.పాపారావు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సీహెచ్ కనకరాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు స్వామి, ఇన్‌చార్జ్ మద్దిపాటి సుశీల, ఉపాధ్యాయినీలు లక్ష్మి, అరుణ, సుజాత, తదితరులు పాల్గొన్నారు.

గణేష్‌చౌక్ సెంటర్‌లో విద్యార్థుల స్కేటింగ్..

భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచ దేశాలకు చాటిచెప్పే విధంగా విద్యార్థులు ఎదగాలని రోటరీక్లబ్ అధ్యక్షుడు నీలం నాగేంద్ర ప్రసాద్ అన్నారు. పట్టణంలోని గణేష్‌చౌక్ సెంటర్‌లో జాతీయ పతాకాలతో విద్యార్థులు స్కేటింగ్ నిర్వహించారు. ఇంట్రాక్ట్ క్లబ్ సభ్యులచే గణేష్‌చౌక్ సెంటర్ నుంచి గణపతి థియేటర్ వరకు స్కేటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తేజేష్, వెంకట్, విఘ్నేష్, హరి, మణికంఠ, వైష్ణవ్ జాతీయ పతాకాలను పట్టుకుని చేసిన స్కేటింగ్ పలువురిని ఆకట్టుకుంది. లిటిల్ పారడైజ్ విద్యార్థులు రోడ్డుకి ఇరుపక్కలా మేరా భారత్ మహాన్, జయహో భారత్ అంటూ నినాదాలు ఇచ్చారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి యాసరపు రామకృష్ణ, పోలదాసు శ్రీనివాసరావు, జవ్వాది పృధ్వీరాజ్, కారింకి సాయిబాబా, సానెపు వెంకట సుబ్బారావు, గిద్దా వేణుబాబు, దేవిశెట్టి వీరభద్రరావు తదితరులు పాల్గొన్నారు.

మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ...

సమిశ్రగూడెం (నిడదవోలు రూరల్) : ఎందరో త్యాగాల ఫలితమే నేటి స్వతంత్ర్యం అని మండల అభివృద్ధి అధికారి అబ్బిరి ఆంజనేయులు అన్నారు. సమిశ్రగూడెం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకను ఘనంగా నిర్వహించారు. గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ప్రతీ ఒక్కరు దేశంపట్ల ,ప్రజలపట్ల గౌరవభావం కలిగి మెలగాలన్నారు. ఈవోపీఆర్డీ లక్ష్మీకాంతం, ప్రసన్నకుమార్ పాల్గొన్నారు.

సమిశ్రగూడెం జిల్లా పరిషత్ పాఠశాల్లో.

జాతీయ నాయకులే విద్యార్థులకు ఆదర్శంగా ఉండాలని వారి చేసిన త్యాగాలు విద్యార్థులు తెలుసుకోవాలని జడ్పీటీసీ ముళ్ళపూడి శ్రీకృష్ణసత్య అన్నారు. సమిశ్రగూడెం జిల్లా పరిషత్ పాఠశాల్లో నిర్వహించిన వేడుకల్లో కృష్ణసత్య మాట్లాడుతూ విద్యార్థులు క్రమ శిక్షణతో మెలిగి జాతీయ భావాన్ని పెంపొందించుకోవాలన్నారు. అనంతరం స్వేచ్ఛకు చిహ్నంగా ఎంపీటీసీలు గజ్జరపు నవరజని, భావనలోయి, మండల విద్యాశాఖాధికారి పాపారావు, పాఠశాల హెచ్ఎంలు శాంతి కపోతాలను ఎగురవేశారు. ముందుగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జాతీయ గీతాలను ఆలపించారు. పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

● తాడిమళ్ళలో వైసీపీ మండల అధ్యక్షుడు అయినీడి పల్లారావు మాట్లాడుతూ త్యాగఫలాలు అందరికి అందినపుడే నిజమైన స్వాతంత్ర్యమని త్యాగమూర్తుల జీవితాలను యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఎంపీపీ మన్యం సూర్యనారాయణ, ఎండీ అస్లాం, మద్దిపాటి ఫణీంద్ర, కాపకాయల సూర్యనారాయణ, ఛాన్‌భాషా, కొండపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

● కాటకోటేశ్వరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం ఎంఈఎం కోల్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ వేడుకలో జడ్పీటీసీ ముళ్లపూడి శ్రీకృష్ణసత్య జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. సర్పంచ్ పోలిమాటి వీరాస్వామి, ఎంపీటీసీ బొనిగే వెంకట్రావు, బండారు రామారావు, ముళ్ళపూడి శ్రీని వాస చౌదరి తదితరులు పాల్గొన్నారు.

● తిమ్మరాజుపాలెం ప్రాథమికోన్నత పాఠశాల్లో మండల ఉపాధ్యక్షురాలు యాళ్ళరాఘవులు జెండా ఆవిష్కరించారు. ఉప సర్పంచ్ ప్రత్తిపాటి సత్యనారాయణ, విద్యాకమిటీ చైర్మన్ పడాల శ్రీనివాస్, యాళ్ళ రామారావు, దేవులపల్లి రవిశంకర్, అయినీడి వెంకటకృష్ణ , హెచ్ఎం సోమేశ్వరరావు పాల్గొన్నారు.

విశ్రాంత సైనికులకు సత్కారం

నిడదవోలు : నిడదవోలు పట్టణంలోని మొక్షగుండం విశ్వేశ్వర్యయ్య నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో దేశరక్షణలో భాగస్వామ్యం అయిన విశ్రాంత సైనిక ఉద్యోగులను మున్సిపల్ చైర్మన్ బొబ్బా కృష్ణమూర్తి ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. తొమ్మిది మంది సైనిక ఉద్యోగులను సత్కరించారు. సిటీకేబుల్ ఎండీ నీలం నాగేంద్రప్రసాద్, నూతులపాటి వెంకటేశ్వరరావు, వసంతరాజ్, వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కాలనీ వాసులు పాల్గొన్నారు.





జాతీయజెండా ప్రదర్శిస్తున్న చిన్నారులు



సమిశ్రగూడెం జెడ్పీ పాఠశాల్లో శాంతి కపోతాలను ఎగురవేస్తున్న దృశ్యం



మాజీ సైనికులను సత్కరించిన దృశ్యం





పేరుపాలెం గ్రామంలో రాధాకృష్ణుల గ్రామోత్సవం

ఘనంగా శ్రీకృష్ణజన్మాష్టమి

మొగల్తూరు : శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు పలు గ్రామాల్లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. మొగల్తూరులోని రాజగోపాలస్వామి ఆలయం, కోటవద్ద, రామన్నపాలెం పంచాయతీ పులపర్తివారి తోట, పేరుపాలెంలోని శ్రీకృష్ణుడు ఆలయాల్లో వేడుకలు నిర్వహించారు. పేరుపాలెంలో రాధాకృష్ణుల గ్రామోత్సవం నిర్వహించారు. స్థానిక పెద్ద గొల్లగూడెం, నెంబర్ వన్ స్కూల్ వద్ద శ్రీకృష్ణయూత్ ఆధ్వర్యంలో స్వామికి పలు వంటకాలతో నివేదన చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తిశ్రద్ధలతో ఉట్టికొట్టే వేడుకలు నిర్వహించారు.

నవుడూరు గరువులో
కోడి పందాలపై దాడి

8 మోటారు సైకిళ్లు స్వాధీనం

మొగల్తూరు : శేరేపాలెం పంచాయతీ నవుడూరుగరువులో కోడిపందాలు నిర్వహిస్తున్నట్టు సమాచారం అందడంతో మంగళవారం పోలీసులు దాడి చేశారు. పోలీసుల రాకను గమనించి పందెం రాయుళ్లు పరారవ్వగా అదే ప్రాంతంలో ఉన్న 8 మోటారు సైకిళ్లను స్వాధీనం చేసుకున్నట్టు ఎస్.ఐ రమణ తెలిపారు.

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

నరసాపురం	: 99854 08990
,, రూరల్	: 80087 07494
నరసాపురం అర్బన్	: 9491018919
మొగల్తూరు	: 92474 93435

సినిమా గైడ్ :

నరసాపురం :

అన్నపూర్ణ	నేనే రాజు నేనే మంత్రి
రాజరాజేశ్వరి	జయ జానకీ నాయక
కనకదుర్గ	లై

మొగల్తూరు :

శ్రీదేవి జానకి	జయ జానకీ నాయక
శ్రీదేవి జానకి మినీ	లై





జెండా ఎగరవేస్తున్న ఎమ్మెల్యే బండారు, గాంధీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఛైర్‌పర్సన్, కౌన్సిలర్లు



బైక్ ర్యాలీలో మాజీ ఎమ్మెల్యే జానకీరామ్



'సూర్య'లో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు

జయహో..

- వాడవాడలా స్వాతంత్ర్య వేడుకలు
- పోటా పోటీగా ప్రధాన పార్టీల బైక్ ర్యాలీలు, జెండా ఎగురవేతలు

నరసాపురం/రూరల్ : ఎందరో మహనీయుల త్యాగఫలితమే.. దేశానికి స్వాతంత్ర్యమని, వారి త్యాగ్యాలు చిరస్మరణీయమని ఎమ్మెల్యే మాధవనాయుడు, మాజీ ఎమ్మెల్యేలు ముదునూరి ప్రసాదరాజు, కొత్తపల్లి జానకీరామ్ అన్నారు. మంగళవారం పట్టణ, మండలంలో స్వాతంత్ర్య దిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే మాధవనాయుడు, మాజీ ఎమ్మెల్యేలు ముదునూరి ప్రసాదరాజు, కొత్తపల్లి జానకీరమ్ ఆధ్వర్యంలలో బైక్ ర్యాలీలు నిర్వహించారు. బాణసంచా కాల్చి మిఠాయిలు పంచిపెట్టారు.

టీడీపీ అధ్వర్యంలో.. రాయపేటలోని టీడీపీ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే మాధవనాయుడు జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం పట్టణంలోని పలుకూడళ్లలో పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ జెండాలను ఎమ్మెల్యే ఎగురవేశారు. పార్టీ కార్యాలయం నుంచి మోటార్‌సైకిల్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో డెల్టా ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ పొత్తూరి రామరాజు, రాయుడు శ్రీరాములు, ఆండ్రాజు చల్లారావు, పటేల్‌నాయుడు, కొప్పాడ రవి, గుగ్గిలపు ధర్మా, కొల్లు పెద్దిరాజు, భూపతినాయుడు, భుపతి నరేష్, చిటెకల రామ్మోహన్‌రావు, గొల్ల విజయబాబు,, అడిదల దానియేలు, షేక్ హుస్సేన్, బషీర్, నాగజ్యోతి, తోట జగదీష్, పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే కొత్తపల్లి ఆధ్వర్యంలో... రుస్తుంబాద గోగులమ్మ ఆలయం నుంచి మాజీ ఎమ్మెల్యే కొత్తపల్లి జానకీరామ్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జానకీరామ్ పలు కూడళ్లలో జాతీయ జెండాలను ఎగురవేశారు. కొత్తపల్లి నాని, బర్రె సత్యనారాయణ, ఏవీఆర్, గోరు సత్తిబాబు, కొల్లు బాబూరావు, వన్నెంరెడ్డి శ్రీను, బళ్ల వెంకటేశ్వరరావు, గుగ్గిలపు మురళీ, చెన్నా రమేష్, , జోగి పండు, చల్లా సత్యనారాయణ, మల్లిపూడి చిన్నబాబు, వైఎస్ బాబులు, కారిచర్ల ఈశ్వరరావు, పొన్నపల్లి నాగు, గొల్ల విజయభాస్కర్, పిట్టా రజని, బోరా చిన్నాయమ్మ పాల్గొన్నారు

వైసీపీ అధ్వర్యంలో... పట్టణంలోని మాధవాయిపాలెం రేవు నుంచి మాజీ ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. పలు కూడళ్ళలో జాతీయ జెండాను ఆయన ఎగురవేశారు. పార్టీ నాయకులు పీడీ రాజు, సాయినాథ్ ప్రసాద్, పాలంకి ప్రసాద్, నల్లిమిల్లి జోసఫ్, బర్రె శంకర్, జాన్ కెనడీ, కావలి నాని, దొంగ మురళీకృష్ణ, కామన బుజ్జి, కత్తుల శ్యామ్, ముస్కూడి రత్నం, వర్మరాజు, కడలి పెద్దిరాజు, అరటిపండ్ల రాజు, భాషా, నిప్పులేటి సత్యనారాయణ పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో.. పట్టణంలోని పలు కూడళ్ళలో కాంగ్రెస్ నాయకులు జాతీయ జెండాను ఎగురవేశారు. పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు వర్ధనపు ప్రసాద్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. పలు కూడళ్లలో జాతీయ జెండాను ఎగురవేశారు. కాంగ్రెస్ నాయులు కానూరి బుజ్జి, దేవి ధర్మరావు, కాకర్ల విజయ, కె.కిరణ్‌బాబు, వి. శ్రీకాంత్, కె.నాగేశ్వరరావు, బి దుర్గారావు, పెమ్మాడి నర్సింహరావు, పెదకాపు, పి.నాగేశ్వరరావు, కె. సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

బీజేపీ అధ్వర్యంలో.. పట్టణ, మండలంలో బీజేపీ, దాని అనుబంధ సంఘ యువ మోర్చా ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ సెంటర్‌లో సీనియర్ నాయకులు మునికోట వెంకటేశ్వరావు, నియోజకవర్గ కన్వీనర్ గునిశెట్టి శ్రీనివాస్ జెండాను ఎగురవేశారు. యువ మోర్చా ఆధ్వర్యంలో కోర్టు సెంటర్‌లో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రూరల్ ఎస్ఐ సతీష్‌కుమార్ విచ్చేశారు. నాయకులు కంచర్ల నాగేశ్వరరావు, జోస్యుల విశ్వప్రతాప్, నూలి శ్రీనివాస్, గ్రంధి సత్యనారాయణ, నంద్యాల సోమేశ్వరావు, బేబి సరోజని పాల్గొన్నారు.

ప్రభుత్వ కార్యాలయాల్లో.. సబ్ కలెక్టర్ కార్యాలయంలో స్వాతంత్ర్య దిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యాలయ ఏవో రాధిక కాటన్‌పార్కులో జాతీయ జెండాను ఎగురవేశారు. సిబ్బంది ప్రసాద్, శ్రీను పాల్గొన్నారు.

పురపాలకం.. మున్సిపాలిటీ కార్యాలయంలో జాతీయ జెండాను ఛైర్‌పర్సన్ రత్నమాల ఎగురవేశారు. వీసీ పొన్నాల నాగబాబు, కౌన్సిలర్లు అబిదా సుల్తాన, పెమ్మాడి శ్రీదేవి, ఆరేటి వేణు, పతివాడ పద్మ, బొక్కా సీతారాముడు, తుమ్మలపల్లి వెంకటరమణ, కాగిత దుర్గాభవాని, కమిషనర్ రమణ, ఆర్వో శివాజీ పాల్గొన్నారు.

◆ పట్టణంలో డీఎస్పీ కార్యాలయంలో స్వాతంత్ర్య దిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఇన్‌చార్జి డీఎస్పీ మురళీకృష్ణ జెండాను ఎగురవేశారు. సీఐ సుబ్బారావు, ఎస్ఐలు చంద్రశేఖర్, సతీష్‌కుమార్, కార్యాలయ సిబ్బంది జనార్దన్ పాల్గొన్నారు.

◆ వ్యవసాయశాఖ కార్యాలయంలో జాతీయ జెండాను ఏడీఈ డాక్టర్ భాస్కరరావు ఎగురవేశారు. ఏవో డాక్టర్ రహీమ్, ఏఈవోలు నారాయణరావు, సింధూ, సిబ్బంది పాల్గొన్నారు. అటవీ శాఖ ఆధ్వర్యంలో అటవీశాఖాధికారి రత్నకుమార్ జెండాను ఎగురవేశారు. సిబ్బంది పాల్గొన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో జాతీయ జెండాను తహసీల్దార్ సూర్యనారాయణరెడ్డి ఎగురవేశారు. ఆర్ఐ శర్మ, పలువురు వీఆర్వోలు ఉన్నారు. పంచాయతీరాజ్ కార్యాలయంలో ఈఈ రఘుబాబు జాతీయ జెండాను ఎగురవేశారు. డీఈ నరసరాజు, ఏఈలు నాగేశ్వరరావు, అశోక్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. ఇరిగేషన్ కార్యాలయంలో జెండాను డీఈ వెంకటనారాయణ ఎగురవేశారు. ఏఈ సత్యనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు. పట్టణంలోని శాఖా గ్రంథాలయంలో జరిగిన వేడుకలకు రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు డాక్టర్ శిరిగినీడి రాజ్యలక్ష్మి ముఖ్య అతిథిగా జెండాను ఎగురవేశారు. లైబ్రేరియన్ కుమారి పాల్గొన్నారు. ఏటిగట్టు శాఖ కార్యాలయంలో జాతీయ జెండాను ఏఈ సుబ్బారావు ఎగురవేశారు. సిబ్బంది పాల్గొన్నారు.

అర్బన్ సొసైటీలో.. పట్టణంలోని అర్బన్ సొసైటీలో ఛైర్మన్ ఆత్మూరి నరసయ్య జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు చిటికెట రామ్మోహన్‌రావు, రెడ్డప్ప ధవేజీ, అడిదెల దానియేలు, మండెల సత్యనారాయణ, వంకా మోహన్ చెరుకూరి నాగేశ్వరరావు, తామరావు కృష్ణ, తోట జగదీష్ కార్యదర్శి ఆచార్యులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ, రైల్వేలో, ట్రాన్స్‌కో, ఆర్‌డబ్ల్యూఎస్ ఆధ్వర్యంలో.. స్థానిక ఆర్టీసీ బస్టాండ్‌లో డిపో మేనేజర్ మూర్తి, రైల్వేస్టేషన్‌లో ఎస్ఎం సుధాకర్, ట్రాన్స్‌కో ఏడీఈ హేమంత్‌కుమార్, డీఈ అనంతరాజు, జాతీయ జెండాలను ఎగురవేశారు.

కాలేజీలు.. స్కూళ్లల్లో.. పట్టణ, మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ స్కూళ్లు, కాలేజీల్లో స్వాతంత్ర్య దిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక వైఎన్ కళాశాలలో కరస్పాండెంట్ డాక్టర్ చినమిల్లి సత్యనారాయణ, డాక్టర్ అందే సతీష్ జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా 25 మంది పేద విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేశారు. స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ కళాశాలలో కోశాధికారి కొండవీటి త్రినాథ్, ఛైర్మన్ కొండవీటి సత్యనారాయణ బీజీబీఎస్‌లో కరస్పాండెంట్ నూలి శ్రీనివాస్ , టేలర్ హైస్కూల్లో పోతుల జగన్, గౌతమిలో కరస్పాండెంట్ డాక్టర్ చినమిల్లి దుర్గాప్రసాద్, భాష్యం స్కూల్లో ఎస్ఐ చంద్రశేఖర్, ఆదిత్య స్కూల్లో డైరెక్టర్ రాఘవరెడ్డి, రవీంద్రభారతిలో ఎండోమెంట్ ఈవో రఘురామ్ జెండాలను ఎగురవేశారు. శ్రీసూర్య విద్యా సంస్థలో సీఐ సుబ్బారావు జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో విద్యాసంస్థల కరస్పాండెంట్ ఘంటశాల బ్రహ్మజీ పాల్గొన్నారు.



వైఎన్ కళాశాలలో పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న పాలకవర్గ సభ్యులు



స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ కళాశాలలో జెండా ఎగురవేస్తున్న ఛైర్మన్, కోశాధికారి, తదితరులు

పోటా పోటీ ర్యాలీలు

బల నిరూపణ కోసం పార్టీల ఆరాటం

నరసాపురం : స్వాతంత్ర్య దిన వేడుకలను పురస్కరించుకుని మంగళవారం ప్రధాన రాజకీయ పార్టీలు పోటాపోటీగా భారీ ర్యాలీలు నిర్వహించి బల నిరూపణ యత్నాలు చేశాయి. తెలుగుదేశంతో పాటు, వైసీపీ కూడా భారీ ర్యాలీ, జెండా వందనాలు నిర్వహించింది. టీడీపీలో ఎమ్మెల్యే మాధవనాయుడు. మాజీ ఎమ్మెల్యే కొత్తపల్లి జానకీరామ్‌లు వేర్వేరుగా ర్యాలీలు నిర్వహించడం గమనార్హం. ఈ మూడు ర్యాలీలలో ఆయా పార్టీల శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొనడం రాజకీయంగా చర్చనీయాంశమైంది. మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు నంద్యాల ఎన్నికల ప్రచారంలో ఉన్నారు. దీంతో ఆయన వర్గం అంతా ఆయన సోదరుడు, మాజీ ఎమ్మెల్యే జానకీరామ్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఏడాదిన్నర నుంచి అధికార పార్టీలో ఈ రెండు వర్గాలు వేర్వేరుగానే కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి. దీంతో క్యాడర్‌లో ఎవరెవరు ఎటువైపు ఉన్నారనేది సస్పెన్స్‌గా ఉంటూ వచ్చింది. ఈ ర్యాలీతో ఎవరెటు అన్నది స్పష్టమైంది. ఇటు రెండు వర్గాలు ఎవరెటు వెళ్లారనే దానిపై ఆరా తీయడం చర్చనీయాంశమైంది. గత కొద్ది రోజులుగా ముదునూరి వైసీపీ వ్యవహారాల్లో తనదైన ముద్రను వేసుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో గతంలో ఆయన వెంట ఉన్న కార్యకర్తలను తిరిగి రప్పించుకునే ప్రయత్నం చేశారు. ఈ విషయంలో ఆయన సక్సెస్ అయ్యారనే వాదనలు ఆ పార్టీలో వినిపిస్తున్నాయి. ఏది ఏమైనా ఇంకా ఎన్నికలకు ఏడాదిన్నర కాలం ఉండగా ప్రధాన అభ్యర్థులు ముగ్గురూ బలనిరూపణకు ర్యాలీలు నిర్వహించడం పట్టణంలో హాట్ టాపిక్‌గా మారింది.

ఆంధ్రజ్యోతి
పాలకొల్లు టౌన్
5 బుధవారం 16 ఆగస్టు 2017 । పాలకొల్లు । పాలకొల్లు టౌన్ । పాలకొల్లు అర్బన్



డాక్టర్ సలహా



వ్యాయామం తప్పనిసరి

వి. రాధాకృష్ణ చౌదరి, వైద్యుడు, పాలకొల్లు

"ప్రతి ఒక్కరూ వయస్సు పెరిగే కొద్దీ తప్పనిసరిగా ఉదయం, సాయంత్రం వ్యాయామం చేయాలి. దీనివల్ల శరీరంలో అదనపు కొవ్వు కరుగుతుంది. దీంతో పాటు కొంత దూరం ప్రతి రోజూ నడవడం ద్వారా బీపీ, షుగర్ వంటి దీర్ఘకాలిక రోగాలు దరిచేరవు. వయస్సుతో పాటు ఆహార అలవాటుల్లో మార్పులు చేసుకోవాలి. మితిమీరిన ఆహారం భుజించడం వల్ల వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉంది. ఏదైనా ఆరోగ్య సమస్య తలెత్తితే ప్రారంభంలోనే సరైన చికిత్స చేయించుకోవాలి."



జాతీయ పతాకాన్ని, టీడీపీ జెండాను ఆవిష్కరిస్తున్న ప్రభుత్వ విప్ అంగర రామమోహన్ తదితరులు



గాంధీ బొమ్మల సెంటర్‌లో జాతీయ పతాకాన్ని, వైసీపీ జెండాను ఆవిష్కరిస్తున్న మేకా శేషుబాబు తదితరులు



గాంధీ బొమ్మల సెంటర్‌లోని జాతీయ నాయకులకు పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ పార్టీ నేతలు

వెల్లివిరిసిన దేశభక్తి

పాలకొల్లు/పాలకొల్లు అర్బన్: 71వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పట్టణంలో వాడవాడలా త్రివర్ణ పతాకం రెపరెపలాడింది. మంగళవారం వివిధ పార్టీల నాయకులు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాల్లో, వివిధ సేవా సంస్థల కార్యాలయాల్లో జాతీయ జెండాలను ఆవిష్కరించారు.

● టీడీపీ ఆధ్వర్యంలో గాంధీ బొమ్మల సెంటర్‌లో ఆ పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం ప్రభుత్వ విప్ అంగర రామమోహన్ జాతీయ జెండాను, పార్టీ జెండాను పట్టణ అధ్యక్షుడు బోణం నరసింహారావు ఎగర వేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ అంగర రామమోహన్ మాట్లాడుతూ ఎన్టీఆర్ ఆశయాల బాటలో సీఎం చంద్రబాబు నాయుడు సామాజిక న్యాయమే ధ్యేయంగా పనిచేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గాంధీ భగవాన్‌రాజు, మున్సిపల్ చైర్మన్ నారాయణమూర్తి, వైస్ చైర్మన్ కర్నేన రోజారమణి, పార్టీ కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

● వైసీపీ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే శేషుబాబు స్థానిక గాంధీ బొమ్మల సెంటర్‌లో జాతీయ పతాకాన్ని, పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రజలంరికి స్వాతంత్ర్య ఫలాలు అందే విధంగా ప్రభుత్వాలు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు యడ్ల తాతాజీ, చినమిల్లి గణపతిరావు, పసుపులేటి వీరాస్వామి, విన్‌స్టన్ బాబు, కైలా నరసింహారావు, పెచ్చెట్టి కోటేశ్వరరావు, ఎం. మైఖేల్‌రాజు, చిట్టూరి ఏడుకొండలు, కొరగంజల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

● వైసీపీ నియోజక వర్గ కన్వీనర్ గుణ్ణం నాగబాబు గాంధీ బొమ్మల సెంటర్‌లోని వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం జాతీయ పతాకాన్ని, పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు గుణ్ణం సర్వారావు, విప్పర్తి ప్రభాకర్, చందక సత్తిబాబు, వీరా శ్రీను, కె ప్రసాదరాజు, బి నాగరాజు, స్టాలిన్, కొమ్ముల త్రినాద్, చాంద్‌బీ, అనిశెట్టి సూరమ్మ, ధనాని దుర్గమ్మ, మద్దా చంద్రకళ, గవర నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

● కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గాంధీ బొమ్మల సెంటర్‌లో ఆ పార్టీ నియోజక వర్గ ఇన్‌చార్జి వర్ధినీడి బాబ్జి పట్టణ అధ్యక్షుడు యడ్ల శివాజీ, నాయకులు వర్ధనపు కాసు, కె. అర్జునరావు, బసవయ్య నాయుడు, ఆర్ నాగేశ్వరరావు, రుంకాని శ్రీనివాసరావు, జి భాస్కరరావు, బిసత్యనారాయణ, బోణం వెంకట్రావు, డాక్టర్ వై నామగిరి, రొక్కాల బెన్నిపాల్, కె. హరికిరణ్, శలా నాగేశ్వరరావు, బి. జాన్‌పీటర్, మంతెన హరి తదితరులు పాల్గొన్నారు.

● మున్సిపల్ కార్యాలయం వద్ద జాతీయ జండాను చైర్మన్ వల్లభు నారాయణమూర్తి ఆవిష్కరించారు. ముందుగా వైస్ చైర్మన్ కర్నేన రోజారమణి, కమిషనర్ ఎ. రామమోహన్‌రావుతో కలిసి గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ కార్యాలయంలోని వివిధ విభాగాల అధికారులు, ఉద్యోగులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

● పోలీస్ స్టేషన్ వద్ద జరిగిన కార్యక్రమంలో పట్టణ సీఐ బి. కృష్ణకుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ ఎస్. ముత్యాలరావు, పోలీస్‌లు, వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. అదే విధంగా పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ దాసిరాజు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఇంకా ఆర్ అండ్ బి కార్యాలయం వద్ద డీఈ శ్రీనివాస్, పోస్టాఫీస్ వద్ద హెడ్ పోస్టుమాస్టర్, ఎల్ఐసీ కార్యాలయం వద్ద సీనియర్ బ్రాంచ్ మేనేజర్, జాతీయ, ప్రైవేటు బ్యాంకుల వద్ద ఆయా శాఖాధిపతులు, ప్రభుత్వ ఆసుపత్రి, ఇన్‌కం టాక్స్, సేల్స్ టాక్స్, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, సబ్ ట్రెజరీ, విద్యుత్ శాఖ, ఇంకా పలు ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

యలమంచిలి మండలంలో..

యలమంచిలి: మండలంలో స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. దొడ్డిపట్ల జడ్పీ పాఠశాలలో జడ్పీటీసీ బోణం నాని, పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ చేగొండి రవిశంకర్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బొప్పన సుజాత, ఎంపీడీవో ఆనందకుమార్, తహసీల్దార్ వి స్వామినాయుడు, రిసోర్స్ కార్యాలయంలో ఎంఈవో సిహెచ్ అరుణకుమారి జాతీయ జెండా ఆవిష్కరించి ప్రసంగించారు. దొడ్డిపట్లలో బీజేపీ నాయకుడు, ఏఎంసీ మాజీ చైర్మన్ చేగొండి సూరిబాబు, ఉన్నమట్ల కపర్ధి, బీజేపీ మండల అధ్యక్షుడు దొంగ నర్సింహ కుమార్, జెండా ఎగురవేసి జాతీయ నాయకుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. స్వాతంత్ర్యం వచ్చి 70 ఏళ్లు అవుతున్నా దేశనేతల్ని మన ప్రజలు విద్యార్థులు ఎవ్వరూ మరవకుండా స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించుకోవడం అభినందనీయమని పలువురు వక్తలు కొనియాడారు. యలమంచిలి పీహెచ్‌సీలో అభివృద్ధి కమిటీ చైర్మన్ కడిమి సత్యనారాయణ, దొడ్డిపట్ల పీహెచ్‌సీలో చేగొండి వీర వెంకట సత్యనారాయణమూర్తి (బాబ్జి) జాతీయ జెండాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో రిటైర్డు ఎంఈవో ఎల్ గంగభోగిరాజు, వైద్యులు బి సుగుణరాజు, అడ్డాల ప్రమీల, డాక్టర్ అరుణారాణి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

● పాలకొల్లు రూరల్

విద్యార్థులకు బహుమతులు

పాలకొల్లు: స్వాతంత్ర్య దినోత్సవాన్ని పు రస్కరించుకుని మున్సిపల్ పాఠశాల విద్యార్థులకు ఈ నెల 9వ తేదీ నుంచి పలు పోటీలు నిర్వహించారు. విజేతలకు మంగళవారం బహుమతులను చైర్మన్ నారాయణమూర్తి, వైస్ చైర్మన్ రోజారమణి, కమిషనర్ రామ్మోహన్‌రావు అందించారు.

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

పాలకొల్లు	: 99854 11548
పాలకొల్లు అర్బన్	: 97053 46813
పాలకొల్లు టౌన్	: 9966374187
పాలకొల్లు రూరల్	: 92485 25459
యలమంచిలి	: 94915 55894

సినిమా గైడ్ :

పాలకొల్లు :

శ్రీ అన్నపూర్ణ	ఫిదా
శ్రీనివాస	అంధగాడు
శ్రీనివాస మినీ	నిన్ను కోరి
శ్రీనివాసా డిజిటల్	నక్షత్రం
రంజని	నేనే రాజు నేనే మంత్రి
దాసరి మినీ	నేనే రాజు నేనే మంత్రి
మారుతి	జయ జానకి నాయక



పేదలకు నిత్యావసర వస్తువులు అందిస్తున్న మామిడిశెట్టి విజయకుమార్

నిత్యావసర వస్తువుల వితరణ

పాలకొల్లు రూరల్: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా స్థానిక ఉల్లంపర్రు శివారు శ్రీ సత్యసాయి కాలనీలోని పేద వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు నరసాపురానకు చెందిన రివైవల్ గాస్పెల్ మినిస్ట్రీస్ అధ్యక్షుడు మామిడిశెట్టి విజయకుమార్ రూ. 20వేల విలువైన నిత్యావసర వస్తువులను అందించారు. ఈ సందర్భంగా విజయకుమార్ మాట్లాడుతూ తన ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా సంస్థ ఉషాజాన్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ప్రతినెల పిల్లలకు, పేదలకు సహాయం అందించడం జరుగుతోందని, దానిలో భాగంగా ఈ సేవా కార్యక్రమం చేపట్టినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో పాస్టర్ ఎం యేసయ్య, మైలాబత్తుల రాజేష్, మామిడిశెట్టి రాజేష్, బండారు రాజా తదితరులు పాల్గొన్నారు.



సమాజంలో విశిష్ట సేవలందిస్తున్న ప్రముఖులను సత్కరిస్తున్న దృశ్యం

పురస్కారాల ప్రదానం

పాలకొల్లు రూరల్: వివిధ రంగాల్లో విశేషమైన సేవలందిస్తున్న నలుగురికి ఎన్‌జీవో పాలకొల్లు యూనిట్ సభ్యులు జీవిత సాఫల్య పురస్కారాన్ని అందించారు. లంకలకోడేరు పీహెచ్‌సీ ఆవరణలో మంగళవారం స్వాతంత్ర్య వేడుకల్లో భాగంగా ఎన్‌జీవో యూనిట్ అధ్యక్షుడు గుడాల హరిబాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డిప్యూటి డిఎం అండ్‌హెచ్ఓ డాక్టర్ జి పద్మాజారాణి, ఎస్‌టీవో గారపాటి గోపాలరావు, లంకలకోడేరు సహకార జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అల్లూరి శివాజీరాజు, జర్నలిస్టు కేవీఎస్ఎల్ నరసింహరాజును సత్కరించి, జీవిత సాఫల్య పురస్కారాలు అందించారు. డాక్టర్ బి సువిద్య, ఎంపీఈవో మధు, ఉదయ్‌చందర్, ఎంఆర్‌కె రాజు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య పరీక్షలు

యలమంచిలి: మేడపాడులో మంగళవారం హృదయ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో లయన్స్ కంటి ఆసుపత్రి వైద్య నిపుణులు 150 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు. 25 మందికి శస్త్ర చికిత్సలకు సిఫార్సు చేశారు. ఈ కార్యక్రమంలో అడ్డాల వాసు, సిడగం పాపారావు, జక్కంపూడి కుమార్, వేరుకొండ దుర్గాప్రసాద్, ఇంటి శ్రీరాముడు, బైలా శ్రీధర్, గూడపాటి బాబీ, ఆచంట వాసు, దొంగ కుమార్, వీరాజీ, కొరగంజల జనార్ధన్, దొంగ సతీష్, గాదె ఆంజనేయులు, రెల్ల కేశవ, యర్రంశెట్టి వెంకటరత్నం పాల్గొన్నారు.

గ్రామీణ డాక్ సేవక్ సమ్మె

పాలకొల్లు అర్బన్: ఆల్ ఇండియా గ్రామీణ డాక్ సేవక్ యూనియన్ కేంద్ర కమిటీ పిలుపు మేరకు బుధవారం నుండి నిరవధిక సమ్మె చేస్తున్నట్లు డివిజన్ కార్యదర్శి పమ్మి జయంతిరావు, అధ్యక్షులు వివి నాగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు.

ఆంజనేయస్వామికి పండ్ల అలంకరణ

పాలకొల్లు అర్బన్: స్థానిక కెనాల్ రోడ్డులోని దాసోహాంజనేయ స్వామి ఆలయంలో స్వామివారికి మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రావణ మాసం మంగళవారం సందర్భంగా స్వామి వారిని పండ్లతో అలంకరించారు. హనుమాన్ చాలీసా, సుందర కాండ పారాయణం నిర్వహించారు. అర్చకులు మరుదూరి శ్రీనివాసాచార్యులు పర్యవేక్షణలో పూజలు, గంధ సిందూర, తమల పాకుల పూజలు నిర్వహించారు. అన్నసమారాధన నిర్వహించారు.

ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

పాలకొల్లు/పాలకొల్లు అర్బన్: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పలు విద్యా, సేవా సంస్థలు, సంఘాల ఆధ్వర్యంలో వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. లయన్స్ కమ్యూనిటీ హాల్ వద్ద, కంటి ఆసుపత్రి వద్ద, లయన్స్ ప్రాథమిక పాఠశాల వద్ద వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా లయన్స్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాలు, పలకలు, పౌష్టికాహారం పంపిణీ చేశారు.

● స్థానిక న్యూ క్లాత్ మార్కెట్‌లో రెడీమేడ్ గార్మెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సీఐ బి కృష్ణకుమార్ జెండా ఆవిష్కరించారు. సంఘ అధ్యక్షుడు ఆనంద కృష్ణ, కార్యదర్శి సతీష్ కుమార్ సభ్యులు పాల్గొన్నారు. అదేవిధంగా క్షీరా రామలింగేశ్వరస్వామి సేవా సమితి ఆధ్వర్యంలో జాతీయ పతాకావిష్కరణ జరిగింది.

● ఎలక్ట్రికల్స్ వర్కర్సు యూనియన్ ఆధ్వర్యంలో సంఘ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో ప్రభుత్వ విప్ అంగర రామ్మోహన్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

● వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో చెరువు గట్టు వద్ద క్లబ్ అధ్యక్షుడు త్సటవర్తి సుధాకర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. సీనియర్ సిటిజన్స్ ఆంధ్రాబ్యాంక్ రిటైర్డు ఉద్యోగి గుప్త, క్రొవ్విడి సూర్యనారాయణ లను సత్కరించారు.

● వాసవి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వాసవి కళ్యాణ మండపం వద్ద జరిగిన కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు మామిడి వెంకటేశ్వరరావు(బాబు) జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

● మాస్టర్స్ ప్రింటర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంఘ కార్యాలయంలో అధ్యక్షుడు కాగిత సూర్యనారాయణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు బి సూర్యనారాయణ, ఉపాధ్యక్షుడు సిహెచ్‌వి శర్మ, సభ్యులు పాల్గొన్నారు.

● జట్లు, మిల్లు కార్మికుల సంఘం ఆధ్వర్యంలో సంఘ కార్యాలయం వద్ద యడ్ల బజారు, గిడ్డంగుల వద్ద జాతీయ పతాకాన్ని కార్మిక సంఘ నాయకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కార్మికులతోపాటు సంఘ నాయకులు శ్రీనివాస చౌదరి, విన్నకోట, రామకృష్ణ, యడ్ల శివాజీ, డాక్టర్ నామగిరి తదితరులు పాల్గొన్నారు.

●స్థానిక వెంకట్రామ థియేటర్ వద్ద జనసేన అధ్యక్షుడు తులా రామలింగేశ్వరరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. వృద్ధులకు దుప్పట్లు పంపిణీచేశారు.

● స్థానిక డైలీ మార్కెట్ వద్ద ఉన్న ప్రభుత్వ పెన్షనర్ల భవనంలో సంఘ అధ్యక్షుడు డాక్టర్ సి రాఘవులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.



పాలకొల్లు/పాలకొల్లు అర్బన్: జాతీయ నాయకుల వేషధారణలతో త్రివర్ణ పతాకం చేపట్టిన చిన్నారులు

● స్థానిక అర్బన్ హెల్త్ సెంటర్‌ల వైద్యాధికారి డాక్టర్ సి రాఘవులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎంఒ ఎ వీర్రాజు, ఆశాలు పాల్గొన్నారు.

● స్థానిక ఆదిత్య స్కూల్‌లో విద్యాసంస్థల డైరెక్టర్ ఎస్‌వి రాఘవరెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతాలాపన, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ప్రిన్సిపల్ ఎన్ అయ్యప్పరాజు, ఉపాద్యాయులు పాల్గొన్నారు.

● వైష్ణవి స్కూల్‌లో కరస్పాండెంట్ బి శ్రీనివాస్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమాల్లో విద్యార్థుల వేషధారణలు పలువుర్ని ఆకట్టుకున్నాయి.

● స్థానిక అంజలి మానసిక వికలాంగుల పాఠశాలలో రోటరీ క్లబ్ ఆఫ్ గోదావరి అధ్యక్షుడు ఎ కిరణ్ పతావిష్కరణ చేశారు. చేగొండి సూర్యప్రకాష్ ముఖ్య అతిథిగా పాల్గొని పాఠశాల భవనం పూర్తిస్థాయిలో నిర్మించడానికి తన వంతుగా సహకారం అందిస్తామన్నారు. కామిశెట్టి స్వామి అయ్యప్పనాయుడు తన తండ్రి రంగారావు పేరుమీద ఈ



మొగల్తూరు: తహాశీల్దార్ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరిస్తున్న తహాశీల్దార్ శ్రీపాద లహరినాథ్

సందర్భంగా రూ. 50వేలు, బి నాగేశ్వరరావు తన కుమారుడు బి శ్రీనివాసరావు పేరుతో రూ. 25వేలు సంస్థ డైరెక్టర్ విడివి ప్రసాద్‌కు అందజేశారు.

● స్థానిక దాసరి నారాయణరావు ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ నాగమణి అధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు.

● ఎలీం స్కూల్‌లో రూరల్ సీఐ కె. రజనీకుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి సందేశాన్ని అందించారు. డైరెక్టర్ ఆర్ రత్నంరాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

●సన్‌షైన్ స్కూల్‌లో డాక్టర్ కెవి కుమార్, డాక్టర్ అనుపమ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కరస్పాండెంట్ ఎన్‌వివిఎస్ పాపారావు నాయుడు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

● స్థానిక నాగరాజుపేటలోని గురుకుల్ విద్యాలయలో హెబ్రోన్ చార్టిబుల్ ట్రస్ట్ చైర్మన్ జె సాగర్ జెండాను ఆవిష్కరించారు. విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ గొర్ల శ్రీనివాస్, ప్రిన్సిపాల్ గణేశ్వర్ మహాపాత్ర పాల్గొన్నారు.

●దీప్తి స్కూల్‌లో డైరెక్టర్ ఆర్‌వి అప్పారావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. విద్యార్థులు జాతీయ నాయకుల వేషధారణలతో అలరించారు. ప్రిన్సిపాల్ నూకల లలితా రాణి పాల్గొన్నారు.



మొగల్తూరు క్యాంపు కార్యాలయం వద్ద జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే మాధవ నాయుడు

● రవీంద్ర భారతి స్కూల్‌లో ప్రిన్సిపాల్ డి సుభాషిణీ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

● ఎల్‌ఆర్‌పేట మాంటిస్సోరీస్ స్కూల్‌లో డైరెక్టర్ కేవీ కృష్ణవర్మ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సూర్యప్రకాష్ పాల్గొన్నారు.

● స్థానిక ఛాంబర్స్ కళాశాలలో పాలక వర్గ అధ్యక్షుడు కొప్పు సత్యనారాయణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ప్రిన్సిపల్ కెవి కృష్ణవర్మ పాల్గొన్నారు.

● ఎంఎంకెఎన్‌ఎం స్కూల్‌లో హెచ్‌ఎం నాని అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కౌన్సిలర్ యడ్ల తాతాజీ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ప్రసంగించారు.

●స్థానిక నారాయణ స్కూల్‌లో జరిగిన కార్యక్రమంలో రిటైర్డు హెచ్‌ఎం అడబాల శ్రీమన్నారాయణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్, డీన్ భాను పాల్గొన్నారు.

● స్థానిక అద్దేపల్లి సత్యనారాయణమూర్తి ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాలల్లో ఆయా ప్రిన్సిపాల్స్ జయప్రకాశం, రాజబాబులు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు.

● స్థానిక గ్రంథాలయంలో అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు వంగా నరసింహారావు, యూత్ హాస్టల్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా మాజీ అధ్యక్షుడు శ్రీఖాకొల్లు కామేశ్వరరావు జాతీయ పతాకావిష్కరణ చేశారు. కార్యక్రమంలో రిటైర్డు బ్యాంక్ ఉద్యోగి కారుమూరి సూర్యనారాయణ, నాళం వెంకటరామయ్య, జి సీతారామ్, గ్రంథపాలకురాలు విజయరత్నం పాల్గొన్నారు.

మొగల్తూరు: మండలంలో స్వాతంత్ర్య దిన వేడుకలు వాడవాడలా ఘనంగా నిర్వహించారు. మొగల్తూరు పాతకాలువ సెంటర్, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, గాంధీబొమ్మల సెంటర్, లాకు వద్ద ఎమ్మెల్యే మాధవనాయుడు, గాంధీబొమ్మల సెంటర్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నియోజకవర్గ ఇన్‌చార్జి వర్ధనపు ప్రసాద్, వైసీపీ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు పాలపర్తివారిపేట, గాంధీబొమ్మల సెంటర్‌లలో జాతీయ జెండాలను ఆవిష్కరించారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ శ్రీపాద హరినాథ్, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ కత్తిమండ ముత్యాలరావు, సహకార సంఘ కార్యాలయం వద్ద డీసీసీబీ డైరెక్టర్ మోటుపల్లి రామభాస్కరరావు, ఉన్నత పాఠశాలల్లో జడ్పీటీసీ గుబ్బల నాగరాజు, మొగల్తూరు పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ కలి



యలమంచిలి: దొడ్డిపట్ల శెట్టిబలిజ పాలెంలో విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న దృశ్యం

దిండి స్వర్ణ, అన్ని గ్రామ పంచాయతీల వద్ద సర్పంచ్‌లు, సహకార సంఘ కార్యాలయాల వద్ద అధ్యక్షుడు మేడిద బాబ్జి, ఇందుకూరి శ్రీనివాసరాజు, కందులపాటి ముత్యాలరావు, మేళం గాంధీ జాతీయ జెండాలను ఆవిష్కరించారు. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలల వద్ద ఎంపీటీసీలు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. కొత్తకాయలతిప్ప పాఠశాలల్లో వార్డు సభ్యుడు లక్కు బాలాజీ, పులపర్తివారితోటలో గ్రామస్థులు, కుక్కలవారితోటలో ఎంపీటీసీ పాలా దుర్గాభవానీ విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందించారు.

సీతారాంపురం సొసైటీలో ...

సీతారాంపురం నార్త్ (నరసాపురం అర్బన్) : మండలంలోని సీతారాంపురం నార్త్ సొసైటీ ఆధ్వర్యంలో మంగళవారం జెండా వందన కార్యక్రమం నిర్వహించారు. సొసైటీ అధ్యక్షుడు కలవకొలను తాతాజీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బండారుమాధవనాయుడు జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశ స్వాత ంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన మహనీయులను గుర్తుంచుకోవాలన్నారు.

స్వర్ణాంధ్ర ఇంటర్నేషనల్‌లో..

పాలకొల్లు రోడ్డులోని స్వర్ణాంధ్ర ఇంటర్నేషనల్ స్కూల్లో జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మాధవనాయుడు విచ్చేశారు. స్కూలు యాజమాన్యం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పాఠశాల అధిపతి సత్రశాల వినయ్, కొండవీటి త్రినాథ్, ప్రాజెక్టు కమిటీ చైర్మన్ పొత్తూరి రామరాజు, ఎంపీపీ వాతాడి కనకరాజు, మున్సిపల్ వైస్‌చైర్మన్ పొన్నాల నాగబాబు, పులపర్తి దత్తు, ఆర్‌కే, వాతాడి ఉమ, మోహన్‌లాల్, రెడ్డిం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ పాలెంలో స్కూలు బ్యాగ్‌ల పంపిణీ

యర్రంశెట్టివారి పాలెం జడ్పీ పాఠశాలలో ఘనంగా మువ్వన్నెల జెండా ఉత్సవాలు జరిపారు. సర్పంచ్ కూనపరెడ్డి విజయ రంగారావు జెండాను ఆవిష్కరించి వందనం చేశారు. కార్యక్రమంలో భాగంగా నవీన్ షూమార్టు అధినేత గ్రంధి జగపతి కుటుంబం విద్యార్థులకు స్కూలు బ్యాగ్‌లు, పెన్నులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సీహెచ్ కనకదుర్గ, హెచ్‌ఎం అంజూరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

చిట్టవరంలో చిరు జన్మదిన వారోత్సవాలు ప్రారంభం

చిట్టవరం (నరసాపురం అర్బన్) : చిట్టవరం గ్రామంలో మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వారోత్సవాలను ఆయన అభిమాన సంఘం మంగళవారం ప్రారంభిం చింది. చిరంజీవి యువత రాష్ట్ర సహాయ కార్యదర్శి కోటిపల్లి శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహిస్తున్న కార్యక్రమా లకు తొలి రోజు నియోజకవర్గ కాపు సంఘం కన్వీనర్ కోటిపల్లి సురేష్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ ఈనెల 22న చిరంజీవి పుట్టిన రోజు సందర్భంగా అభిమానులు పలు సేవా కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమన్నారు. విద్యార్థులకు ప్యాడ్‌లు, పెన్నుల పంపిణీ, మెరిట్ విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేసి మొక్కలు నాటారు. గ్రామ సర్పంచ్ పోలిశెట్టి నాగలీల సత్తిబాబు, మాజీ సర్పంచ్ చల్లా సత్యనారాయణ, హెచ్‌ఎం ప్రసాద్, చిరంజీవి యువత నాయకులు చెన్నంశెట్టి నాగు, కర్రా సూరిబాబు, హేమ, నవీన్, శివరామకృష్ణ, నాగశ్రీను, పులపర్తి ప్రతాప్, దివి సత్యన్, పిల్లా శ్రీహరి, కూనపరెడ్డి రామకృష్ణ, బోయిడి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ అందిస్తున్న కోటిపల్లి సురేష్

ఇరువర్గాల కొట్లాటపై కేసు నమోదు

మొగల్తూరు : పాతగొడవలు పురస్కరించుకొని కొట్టి గాయపర్చుకున్న సంఘటనలో ఇరువర్గాలపై కేసు నమోదు చేసినట్టు ఎస్‌ఐ ఏ.వి.రమణ మంగళవారం తెలిపారు. మొగల్తూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని తూర్పుతాళ్ళు గ్రామానికి చెందిన గుత్తుల రాధాకృష్ణ, గుత్తుల సుబ్బన్నలకు పాత గొడవలు ఉన్నాయన్నారు. ఈ నేపథ్యంలో గుత్తుల రాధాకృష్ణను సుబ్బన్న ఐస్ పారతో కొట్టి గాయపర్చగా రాధాకృష్ణ సుబ్బన్నను ఇనుప రాడ్డుతో గాయపరిచాడన్నారు. ఇరువర్గాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు తొమ్మిది మందిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్‌ఐ తెలిపారు.

నంద్యాల ఉపఎన్నికల్లో కాపు నాయకుల ప్రచారం

జీలుగుమిల్లి : నంద్యాల ఉపఎన్నికల్లో టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డికి మద్దతుగా కాపు నాయకులు మూడు రోజుల పాటు ప్రచారం నిర్వహించారు. సోమవారం నంద్యాలలోని గుడిపాడుదిబ్బలో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డికి మద్దతుగా కాపు కార్పొరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు చలమశెట్టి రామాంజనేయులు, జిల్లా ఉపాధ్యక్షుడు అక్కిశెట్టి బలరాం, జంగారెడ్డిగూడెం జడ్పీటీసీ శీలం రామచంద్రరావు ప్రచారం చేశారు. టీడీపీకి ఓటు వేసి తమ అభ్యర్థిని గెలిపించాలని, అక్కడి స్థానిక బలిజ నాయకులని కలిశామని ఆయన తెలిపారు.

డాక్టర్ సలహా



సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

సీహెచ్‌వో కోట సత్యం నాయుడు, జీలుగుమిల్లి, పీహెచ్‌సీ.

ప్రస్తుతం సీజన్‌లో చర్మ సంబంధిత, సమస్యలు, జ్వరాలు వస్తున్నాయి. వీటిని అధిగమించాలంటే ప్రతీ ఒక్కరు దోమల నివారణపై అవగాహన కలిగి ఉండాలి. ఇళ్ల వద్ద మురుగునీటి నిల్వలు లేకుండా ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నాం. మలేరియా, టైఫాయిడ్, ఫైలేరియా, మెదడువాపు నుంచి రక్షణకు దోమల నివారణ ఒక్కటే మార్గం. అందుకు ఇళ్ల వద్ద మురుగు నీటి నిల్వలో మడ్డి ఆయిల్, కిరోసిన్ వేయటం వలన దోమ లార్వా దశను ముందుగానే నిర్మూలించవచ్చు. కాచి చల్లార్చిన నీటిని తాగాలి.

● జీలుగుమిల్లి



కొయ్యలగూడెంలో పంద్రాగస్టు వేడుకల్లో పాల్గొన్న ఎంపీపీ అయినపర్తి చందన



టి. నర్సాపురంలో జాతీయ పతాకాన్ని ఎగుర వేస్తున్న జడ్పీ వైస్ చైర్మన్ చింతల వెంకటరమణ



బుట్టాయగూడెంలో పంద్రాగస్టు వేడుకల్లో పాల్గొన్న ఎంపీపీ పాయం పూర్ణ

అమరవీరుల త్యాగాలు మరువలేనివి

పోలవరం : పోలవరం ప్రాజెక్టు ప్రాంతంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని రాష్ట్ర జలవనరుల శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్ అన్నారు. ప్రాజెక్టు వద్ద మంగళవారం నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడుతూ పోలవరం నిర్మాణం పూర్తయితే దాని ఫలితాలు వంద సంవత్సరాల పాటు భవిష్యత్ తరాలు వినియోగించుకుంటున్నాయన్నారు. ప్రాజెక్టుల నిర్మాణాన్ని ప్రణాళిక ప్రకారం పూర్తి చేసి రైతులకు నీరు అందిస్తామన్నారు. రాష్ట్ర ఇంజనీరింగ్ చీఫ్ ఎం.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం పోరాడి అసువులు బాసిన నాయకులందరికీ ప్రతీ ఒక్కరూ నివాళులర్పించాలన్నారు. పోలవరం నిర్మాణాన్ని అనుకున్న సమయంలో పూర్తి చేస్తామని, 2018కి గ్రావెటీ ద్వారా నీరు అందించడానికి ప్రణాళిక ప్రకారం ముందుకు సాగుతున్నామన్నారు. ఆయన వెంట ఎస్ఈ రమేష్ బాబు, ఈఈ పుల్లారావు, రత్నకుమార్, బుల్లియ్య, డీఎస్పీ రవికుమార్, సీఐ బాలరాజు, తదితరులు ఉన్నారు.

పోలవరం మండలంలో..

మండలంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో జాతీయ జెండాను ఎగురవేసి ఆనాటి నాయకుల త్యాగాలను గుర్తు చేసుకుని అందరికీ మిఠాయిలు పంచారు. తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ శ్రీనుమోహన్, ఏఎంసీ కార్యాలయంలో డీఎస్పీ ఏటీవీ రవికుమార్, అటవీశాఖ కార్యాలయంలో రేంజ్ అధికారి రాజేంద్రరాజు, వైద్యశాలలో డా. సుధాకర్, ఎల్ఎండీ పేటలో రవితేజ, వింజరం పీహెచ్‌సీలో డా.ప్రవీణ్, కృష్ణారావు సొసైటీలో అధ్యక్షుడు కొనకాల ప్రసాద్, గుటాల పంచాయతీలో సర్పంచ్ గంధం ఆశ, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అరుణకుమారి, పోలవరం పంచాయతీలో సర్పంచ్ వెంకాయమ్మ జెండా ఎగురవేశారు.

కొయ్యలగూడెంలో..

కొయ్యలగూడెం : స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మండలంలో ఘనంగా నిర్వహించారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో జెండాలు ఎగురవేశారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అయినపర్తి చందన జెండా ఎగుర వేశారు. గవరవరం జడ్పీ పాఠశాలలో వైస్‌చైర్మన్ ఆవిష్కరణ వేశారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఎ. కృష్ణజ్యోతి, పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్ఐ ఎఎస్ఐ నాగేశ్వరరావు, పంచాయితీ కార్యాలయంలో సర్పంచ్ గంజిమాల దేవి, ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఏఎంసీ చైర్మన్ పారేపల్లి రామారావు జెండా ఎగుర వేశారు. వైఎస్సార్ విగ్రహం వద్ద వైసీపీ నాయకులు, ప్రధాన సెంటర్‌లో కాంగ్రెస్ నాయకులు జెండా ఎగుర వేశారు. కన్నాపురం రోడ్డులో బీజేపీ నాయకులు జెండాను ఎగుర వేశారు. అన్ని పంచాయతీ కార్యాలయాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో మహిళా ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ గంగిరెడ్ల మేఘలాదేవి, మాజీ ఎంపీపీ మట్టా సత్తిపండు, ఘంటా శ్రీను, రాంబాబు, పైడిమాల రమేష్, బలుసు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

టి.నర్సాపురంలో....

టి.నర్సాపురం : మండలంలో 71 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను వాడవాడలా ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ శీలం వెంకటేశ్వరరావు, తహసీల్దార్ కార్యాలయంలో జడ్పీటీసీ నల్లూరి వెంకట చలపతి రావు, గ్రంథాలయం వద్ద సర్పంచ్ జోనుబోయిన సోంబాబు, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ కె. నాగేంద్రప్రసాద్ మండలంలోని 15 పంచాయితీల్లో ఆయా గ్రామాల సర్పంచ్లు, మండల పరిషత్ పాఠశాలల్లో ఎంపీటీసీలు, జడ్పీ ఉన్నత పాఠశాలలో జడ్పీటీసీ, మక్కినవారిగూడెం ఏఐటీయూసీ కార్యాలయంలో మాజీ సర్పంచ్ మక్కిన వెంకట గోపాలరావు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరుల త్యాగాలను కొనియాడారు.

జీలుగుమిల్లిలో.....

జీలుగుమిల్లి : అహింస సత్యాన్ని పాటించటం వలనే మనకు స్వాతంత్ర్య ఫలాలు దక్కాయని తహసీల్దారు ఎం.రాజశేఖరావు అన్నారు. జీలుగుమిల్లి తహసీల్దార్ కార్యాలయం వద్ద మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవాన్ని నిర్వహించారు. జాతీయ జెండాను తహసీల్దార్ రాజశేఖరావు ఎగురవేశారు. అనంతరం ఎస్సై, పి.చెన్నారావు, ఎంపీపీ బి.మణికుమారి మాట్లాడారు. ఎంపీడీవో కార్యాలయంలో, జగదాంబ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో స్వాతంత్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ పాఠశాలలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవంలో స్థలదాత చాత్రాతి భవానీశేఖర్, ప్రధానోపాధ్యాయురాలు శాంతకుమారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బుట్టాయగూడెంలో....

బుట్టాయగూడెం : డబ్బై ఒకటవ సాత్రంత్య దినోత్సవాన్ని మండల ప్రజలు ఘనంగా నిర్వహించారు. మువ్వన్నెల జెండా మండలంలోని ప్రతీ గ్రామంలో రెపరెపలాడింది. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు, వ్యాపార సంస్థలు, చర్చిలు, దేవాలయాలు వద్ద ప్రజలు జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తిని చాటుకున్నారు. పాఠశాలల్లో స్థానిక ప్రజాప్రతినిధులు జెండాను ఎగురవేసి చిన్నారులకు పుస్తకాలు అందజేయగా, రెడ్డిగణపవరంలో ట్రిపుల్ ఐటీ డిక్షనరీలను ఎంపీటీసీ ఎ.ప్రాన్సిస్ విద్యార్థులకు అందజేశారు. జాతీయభావం ఉప్పొంగేలా, దిక్కులు పిక్కటిల్లేలా చిన్నారులు స్వాతంత్ర్య దినోత్సవ నినాదాలు చేశారు. వైసీపీ కార్యాలయం వద్ద మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు, చెత్త నుంచి సంపద కార్యాలయం వద్ద డీసీసీబీ మాజీ చైర్మన్ కరాటం రాంబాబు, మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ పాయం పూర్ణ, కేఆర్‌పురం ఐటీడీఏ కార్యాలయం వద్ద ఏపీవో సీహెచ్ శ్రీనివాసరావు, స్టేషన్ వద్ద ఎస్సై జి.కాళిచరణ్, తహసీల్దార్ కార్యాలయం వద్ద డీటీ ఉదయ్, అంతర్వేదిగూడెం, బూసరాజుపల్లి పాఠశాలలు, కళాశాలల్లో జాతీయ జెండాను హెచ్ఎంలు, ప్రిన్సిపాల్స్ ఎగురవేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమాల్లో నేతలు, అధికారులు మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవం ప్రాముఖ్యతను వివరించారు.

పోలవరం మండలం అధికారుల ఫోన్ నంబర్లు

తహసీల్దార్	9491041483
ఎంపీడీవో	9493742454
సీఐ	9440479663
ఎస్ఐ	9440479664
ఐకెపి ఏపీఎం	9177004278
వ్యవసాయాధికారి	9885610494
ఎన్ఆర్ఇజిఎస్ ఏపీవో	9704600534
ఎంఈవో	9515159440
ఎక్సైజ్ సీఐ	9440902432
ఖజానా అధికారి	9951602138
గణాంక అధికారి	8008356493
టూరిజం బోర్డు సూపరింటెండెంట్,	9491581984
ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ	9440124291
ఆర్అండ్ బి ఏఈ	9440818717
ఎజిఆర్‌బీ ఏఈ	9652128286
మండల అటవీ శాఖాదికారి ,	9440815343
ఈవో ఆర్‌డి	7382632627
ఐసీడీఎస్ పీవో	949151572

సినిమా గైడ్

పోలవరం :

గంగాభవాని	శమంతకమణి

కొయ్యలగూడెం :

మహాలక్ష్మి	డీజే
రామదుర్గ	మన్యం సూర్యుడు

పాఠశాలల అభివృద్ధికి దాతలు సహకరించాలి

కొయ్యలగూడెం : ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతల సహకారం తోడైతే మరింత అభివృద్ధి చెందుతాయని నిపుణ్ కంస్ట్రక్షన్స్ అధినేత కారంకి శ్రీనివాస్ అన్నారు. కొయ్యలగూడెం పట్టణంలో తారకరామనగర్ ఎంపీపీ పాఠశాలకు మంగళవారం రెండు వాటర్ ఫిల్టర్‌లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలు చదువుకునే ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన సదుపాయాలు లేక విద్యార్థులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని, తాగునీరు కలుషితం కాకుండా పిల్లలకు మంచినీరు అందించడానికి వాటర్ ఫిల్టర్‌లు దోహదపడతాయని అన్నారు. మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని అన్నారు. కార్యక్రమంలో ముప్పిడి చిన్నబాబు, సుబ్బారావు, పృధ్వి మంగరాజు, పాఠశాల హెచ్ఎం కృషివరరావు, సుమంత్ తదితరులు పాల్గొన్నారు.



పాఠశాలకు వాటర్ ఫిల్టర్‌లను అందజేస్తున్న దాత కారంకి శ్రీనివాస్

పేకాట శిబిరంపై దాడి - ఇద్దరు అరెస్టు

టి .నర్సాపురం : మండలంలోని శ్రీరామవరం గ్రామశివారు నిమ్మతోటలో పేకాట ఆడుతున్నారన్న సమాచారంతో ఎస్ఐ కె. నాగేంద్రప్రసాద్ తన సిబ్బందితో సోమవారం రాత్రి దాడి చేసి ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ. 1420 నగదును స్వాధీన పర్చుకున్నామని ఆయన తెలిపారు.

బస్సు సౌకర్యం కల్పించండి

పోలవరం : పోలవరం ఏజెన్సీలోకి ఆర్టీసీ బస్సులు తిరగక ఏజెన్సీ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల ఏజెన్సీలోకి వెళ్లే ఆర్టీసీ బస్సులు సాంకేతిక లోపం కారణంగా గాటిలలో కొండను ఢీకొట్టడంతో అప్పటి నుంచి ఆర్టీసీ బస్సులను అధికారులు తిప్పడం మానివేశారు. దాంతో ఏజెన్సీలో ఉన్న 16 గ్రామాల గిరిజన, గిరిజనేతరులు పోలవరం రావడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఏజెన్సీ గ్రామాలకు బస్సులు తిరగకపోవడంతో వారందరికీ ఆటోలే ఆధారంగా మారాయి. దాంతో 16 గ్రామాల ప్రజలు 40కి.మీటర్ల పొడవునా ఆటోల పైనే నిత్యం పోలవరం మండల ప్రాంతానికి ప్రయాణాలు సాగిస్తున్నారు.





ఎగరాలి మన జెండా : మునిసిపల్ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరిస్తున్న చైర్మన్



బాగా చదవాలి : విద్యార్థులకు నగదు బహుమతి అందజేస్తున్న జడ్పీటీసీ



సదా స్మరిద్దాం : జడ్పీ హైస్కూలులో మాట్లాడుతున్న జడ్పీటీసీ బుల్లిదొరరాజు

ఉప్పొంగిన దేశభక్తి



ఎస్‌కెఎస్‌డీలో వంక సత్యం జెండా వందన



సభలో మాట్లాడుతున్న వావిలాల సరళాదేవి



శ్రీ చైతన్య ర్యాలీ ప్రారంభిస్తున్న సీఐ

తణుకు : స్వాతంత్ర్య దినోత్సవం ఊరూ వాడా ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల్లో మువ్వ న్నెల జెండా రెపరెపలాడింది. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠ శాలలు, వ్యాపార సంస్థల వద్ద జాతీయ జెండాను ఉదయమే ఎగుర వేశారు. దీనిలో భాగంగా తణుకు బాలుర ఉన్నత పాఠశాలలో మునిసిపల్ చైర్మన్ పరిమి వెంకన్నబాబు మాట్లా డారు.నాటి నేతల ఆత్మ బలిదానాలే నేటి అఖండ స్వేచ్ఛా భారతావనికి వెలుగు దివ్వెలని.. ఆ నేతల త్యాగాలను ప్రతీ భారతీయుడు గుర్తెరిగి జీవిస్తే అదే ఆ నేతలకు నివాళి అన్నారు.. బ్రిటీష్‌వారి పరిపాలన సమయంలో భావ స్వాతంత్ర్యం, స్వేచ్ఛా జీవితం కాని లేవని స్వాతంత్ర్య సమరయోధుడు డాక్టర్ వంక రామదాస్ అన్నారు.ఎస్‌కెఎస్‌డీలో ఆయన మా ట్లాడారు. క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని జైలు కెళ్లిన వారిలో తాను ఒకడిని అన్నారు. ముందుగా ఎన్‌సీసీ విద్యా ర్థుల గౌరవ వందనం స్వీకరించి పాఠశాల విద్యార్థులకు బహు మతులు అందించారు.రవీంద్ర నాథ్ ఠాగూర్ మునిసిపల్ పాఠశాల, 3వ వార్డులోని మునిసి పల్ పాఠశాల, తేతలి జడ్పీ ఉన్నత పాఠశాల, ది తణుకు కన్స్యూమర్స్ కో -ఆపరేటివ్ స్టోర్స్, సురాజ్య భవన్,సంధ్యా జ్యోతి వృద్ధాశ్రమం,సిటీ కాలేజ్, స్వర్ణ క్లబ్, వండ్రంగి పనివార్ల సంఘం, ఎన్‌జీవో హోమ్,బ్రాహ్మణ సంఘం, బీజేపీ, హస్పేట మసీదు, శ్రీ చైతన్య, మహేష్ బాబు యూత్, ఎస్‌కె ఎస్‌డీ, సీనియర్ సిటిజన్స్, గౌతమ్ మోడల్ స్కూలు, కేకేఆర్ గౌతమ్ స్కూలు, పైడిపర్రు జడ్పీ పాఠశాల,నెల్లూరు రవీంద్ర భారతి, మాంటిస్సోరి స్కూలు,ఆంధ్రా సుగర్స్, రూట్స్ స్కూలు, మునిసిపల్ కార్యాలయం,టీడీపీ, వైసీపీ, వేల్పూరు పంచా యతీ, భాష్యం స్కూలులో జెండా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ ఆత్మకూరి బుల్లిదొర రాజు, ఏఎంసీ మాజీ చైర్మన్ బసవా రామకృష్ణ, కౌన్సిలర్ కలగర వెంకట కృష్ణ, కౌన్సిలర్ మల్లిన రాధాకష్ణ, వావిలాల సరళాదేవి, ఎస్ఎంసీ చైర్మన్ రామారావు,హెచ్ఎం బందెల శ్రీకాళహస్తీశ్వరుడు, బొద్దాని నాగరాజు,హెచ్ఎం కె.నాగలక్ష్మి, కౌన్సిలర్ గుబ్బల నాగలక్ష్మి, గుబ్బల నర్సింహరావు, గుబ్బల శ్రీనివాస్, గ్రంథాలయాధికారి పి.వెంకటేశ్వరరెడ్డి, గ్రంథాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు వానపల్లి పుల్లంరాజు,యలమర్తి అనూరాధ, వావిలాల వెంకట రమేష్, తేతలి సర్పంచ్ కోట నాగేశ్వరరావు, భూపతిరాజు సూర్యనారాయణరాజు,సొసైటీ అధ్యక్షుడు కర్రి గణపతి, ఉప సర్పంచ్ నాని, కోట వెంకటేష్, బాబ్జి, సుబ్రహ్మ ణ్యరాజు, వద్ది రాంబాబు,వద్ది ప్రకాష్, ఎస్ఎంసీ చైర్మన్ దిడ్ల విజయ రాణి, హెచ్ఎం ఏడుకొండలు, కో -ఆపరేటివ్ స్టోర్స్ ఎండీ ముసునూరి అజయకుమార్, సీపీఐ నాయకులు గణేశుల రామారావు,,సిటీ కాలేజ్ ప్రిన్సిపాల్ కొనకళ్ల సత్యనారాయణ, స్వర్ణక్లబ్ సభ్యులు సుంకల్లి కుమార్, శ్రీనివాస్, వేంద్ర కుమార్, అంబటి సత్యనారాయణ, విజయలక్ష్మి, త్రిమూర్తులు,వండ్రంగి పనివార్ల సంఘ గౌరవా ధ్యక్షుడు కాట్రగడ్డ రాజుబాబు, అధ్యక్షుడు వల్లూరి రామకృష్ణ, శీరం వెంకటేశ్వరరావు, పున్నం కృష్ణ, బెజ్జింకి నాగేశ్వరరావు, ఎన్‌జీవో సంఘ సహ అధ్యక్షుడు కెఎన్‌వీ నరసరాజు, కార్యదర్శి కేవీ సత్య నారాయణ,జిల్లా ఉపాధ్యక్షుడు పి.శ్రీనివాసులు, కోశాధికారి కె.ఉమా మహేశ్వరరావు, వైవీ ఎస్‌బీ రాయుడు, ఎన్.సీతారామయ్య, కె.సురేష్, వెంకటలక్ష్మి బ్రాహ్మణ సంఘా ధ్యక్షుడు సూరంపూడి కామేష్, సభ్యులు వారణాసి పేరయ్య, పాతులూరి నరసింహరావు, కళార వి, వాసుదేవరావు, పట్టణ బీజేపీ అధ్యక్షుడు చుండూరి శేషాద్రి శాస్త్రి , జిల్లా ప్రధాన కార్యదర్శి నార్నితాతాజీ, జిల్లా యువమోర్చ అధ్యక్షుడు మల్లిన రాధాకృష్ణ,లక్ష్మణ్ కుమార్ గుప్త, ఎన్ఎస్ శ్రీనివాస్, జి.రామ భద్రరాజు, మద్దిపాటి రాజశేఖర్, వరలక్ష్మి, ఎన్.దుర్గారావు,డాక్టర్ హుస్సేన్ అహ్మద్, శ్రీ చైతన్యలో సీఐ రాంబాబు, ప్రిన్సిపాల్ నాగరాజు, మహేష్‌బాబు యూత్ అధ్యక్షుడు పాలంకి బాబ్జి, కార్యదర్శి సత్యనారాయణ,కరెళ్ల శ్రీనివాస్,కంటిపూడి రామారావు చౌదరి, ఎస్‌కెఎస్‌డీ కరస్పాండెంట్ చిట్టూరి సుబ్బారావు, సుధాకర్,ప్రిన్సిపాల్స్ డాక్టర్ పి.అరుణ,రాజేంద్రప్రసాద్, సత్యనారా యణరెడ్డి, సురేష్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ నాగ పద్మావతి,జీఎంఎస్ ప్రిన్సిపాల్ జె.శైలజ, డైరెక్టర్ జె. నాగరాజు, కౌన్సిలర్ తాడిపర్తి శ్యాంబాబు, ఎస్ఎంసీ చైర్మన్ వెంకటరమణ,నండూరి సూర్యచంద్రరావు, పి.కామేశ్వరి, మూర్తి, ఎస్ఐ ఆదినారాయణ, ప్రిన్సిపాల్ లక్ష్మి,జెడ్ఐ శ్రీనివాసు, డీన్ సౌజన్య, స్కూలు డైరెక్టర్ అనపర్తి ప్రకాశరావు, కేంద్ర మాజీ మంత్రి బోళ్ల బుల్లిరా మయ్య, హెచ్ఆర్‌డీ గుత్తా బాలకృష్ణ, తాతపూడి మారుతీరావు, రూట్స్ ప్రిన్సిపాల్ ఎల్‌కెత్రిపాఠి, డైరెక్టర్ విద్యాకాంత్, ఎన్. సుధాకర్‌వర్మ, ప్రైమరీ క్యాంపస్ ప్రిన్సిపాల్ బి.ఉమ, ఎన్. నర్మద, వైస్ చైర్మన్ మంత్రిరావు వెంకటరత్నం, కమిషనర్ సాంబశివరావు, కలగర వెంకట కృష్ణ, 17వ వార్డు కౌన్సిలర్ బసవా వీర వెంకట రామకృష్ణారావు,భాష్యం ప్రిన్సి పాల్ ఎ.శ్రీమన్నా రాయణరెడ్డి, వైస్‌ప్రిన్సిపాల్ జీవీ పాండురంగారావు, వైసీపీ కేంద్ర పాలక మండలి సభ్యుడు వంకరవీంద్రనాథ్, ఎస్ఎస్‌రెడ్డి, గుర్రాల సత్యప్రియ,కడియాల సూర్యనారాయణ, కలిశెట్టి శ్రీనివాసు, శ్రీనివాసు పాల్గొన్నారు.

ఇరగవరంలో...

ఇరగవరం : మండలంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఊరూవాడా ఘనంగా నిర్వహించారు.తహసీల్దార్, ఎంపీడీవో, పీహెచ్‌సీ, ఎంఈవో, హైస్కూలు ప్రాంగణం, మండలంలోని పంచాయతీల ఆవరణలో జెండా ఆవిష్కరించారు.ఈ కార్యక్ర మాల్లో ఎంపీడీవో వానపల్లి విజయలక్ష్మి, తహసీల్దార్ జి. మమ్మి, ఎంఈవో ఎస్.శ్రీనివాసరావు, ఇన్‌చార్జి ఎంపీపీ సత్తి సూర్యప్రకాష్ రెడ్డి, తానేటి దాసు, వేండ్ర నాగ రాజేశ్వరరావు, వీరవల్లి పాలేశ్వరరావు, ఎంపీటీసీ దాయం పాలేశ్వరరావు,వేండ్ర జనార్దన్, సర్పంచ్ జుత్తిగ వెంకటేశ్వరరావు,మాజీ ఎంపీపీ గోపిశెట్టి రత్నకుమారి, గోపిశెట్టి రామకృష్ణ, హెచ్ఎం జయరాజు, జెడ్‌పీటీసీ చుక్కా సాయిబాబు,సర్పంచ్ మైనం పాము, ఎంపీటీసీ ఏడుకొండలు, ఉపసర్పంచ్ వడ్డేమార్కండేయులు, అడ్డాల మెంటారావు, సర్పంచ్‌లు బృందావనం రత్న మాణిక్యం, రెడ్డి వరలక్ష్మి, గరగ వెంకట్రావు, పట్టెం కనకరత్నం , ఆకేటి నరసింహరావు,ఎంపీటీసీ గొర్తి లక్ష్మి, గొర్తి కొండలరావు, ఆకేటి సత్యం, ఉపసర్పంచ్ శిరగం శ్రీను, సుంకరు రత్నమాలిక , టీడీపీ నాయకులు బొల్లా రాము,ఉపాధ్యాయులు జ్ఞాన కాంతకుమారి, రామరాజు,హెచ్ఎం ఖండవల్లి కార్ల శ్యాంబాబు , హెచ్ఎం కె. ఏడుకొండలు, సర్పంచ్ గుడిమెట్ల ఆదిలక్ష్మి , ఎంపీటీసీ గల్లి సీతమ్మ, మాజీ సర్పంచ్ సత్తి సోమశేఖర కుమార్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ సబ్బితి చిన నారాయుడు, గుడిమెట్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



మాంటిస్సోరిలో చిన్నారి ప్రదర్శన



మేమూ దేశ భక్తులమే : జాతీయ జెండాలతో చిన్నారులు



జీఎంఎస్ స్కూలులో జెండా పండుగ



వందేమాతరం : రూట్స్‌లో విద్యార్థినుల ప్రదర్శన


అనఘాష్టమి వ్రతంలో భక్తులు

వైభవంగా అనఘాష్టమి వ్రత మహోత్సవం

తణుకు అర్బన్ : స్థానిక లక్ష్మీనారాయణ కల్యాణ మండపం వద్ద శ్రీగణపతి సచ్చిదానంద జ్ఞానబోధ సభ తణుకుశాఖ వారిచే అనఘాష్టమి వ్రత మహోత్సవం మంగళవారం వైభవంగా నిర్వహించామని వైస్ ప్రెసిడెంట్ సత్తి రామచంద్రారెడ్డి తెలిపారు. ప్రధాన పీఠం వద్ద సీహెచ్ శశిధర్, కె. నరసింహారావు, ఎం.వీరబాబు, ఎన్.శ్రీలక్ష్మి, ఆర్.శ్రీదేవి, ఎం.నాగమణి భక్తులు సామూహికంగా పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కావలి శివకుమార్, బి.రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.


మండల పరిషత్ కార్యాలయం వద్ద జెండా ఎగుర వేస్తున్న సరస్వతి



అత్తిలి పోలీస్ స్టేషన్ వద్ద మాట్లాడుతున్న ఎస్ఐ వీరభద్రరావు, తహసీల్దార్ కార్యాలయం వద్ద మాట్లాడుతున్న తహసీల్దార్ కనకరాజు

జయహో...

ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు
విద్యార్థులకు బహుమతులు, మిఠాయి పంపిణీ

అత్తిలి: మండలంలో వాడవాడలా స్వాతంత్ర్య వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. అత్తిలి మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు తాళ్లూరి సరస్వతి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఎంపీటీసీ చాంబర్ జిల్లా అధ్యక్షుడు దిరిశాల భీమరాజు, ఎంపీటీసీ సభ్యుడు పూతినీడి శ్రీనివాసరావు, ఎంపీడీవోఆర్. విజయరాజు, ఎంఈవో సబ్బితి నర్శింహమూర్తి, ఈవోపీఆర్‌డీ ముత్యం వీరాస్వామినాయుడు పాల్గొన్నారు. అత్తిలి పోలీసు స్టేషన్‌లో ఎస్ఐ వీఎస్ వీరభద్రరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరిం చారు. కార్యక్రమంలో చింతా రామయ్య పాల్గొన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కనకరాజు జెండాను ఎగురవేశారు. గాంధీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. టీడీపీ కార్యాలయం వద్ద పార్టీ మండల అధ్యక్షుడు అనాల ఆదినారాయణ జెండా ఎగుర వేశారు. బల్లిపాడు అరుంధతి యువజన సంఘం వద్ద సంఘ అధ్యక్షుడు నేకూరి రామచంద్రరావు ఆధ్వర్యంలో స్వాతంత్ర్య వేడుకలు నిర్వహించారు. లయన్స్ క్లబ్ భవనం వద్ద అధ్యక్షుడు దాసం బాబ్జి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అత్తిలి మేడబడిలో ఎంపీటీసీ చాంబర్ జిల్లా అధ్యక్షుడు దిరిశాల భీమరాజు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అత్తిలి డిగ్రీ కళాశాలలో పాలకవర్గ అధ్యక్షుడు దాసం గోవిందరావు ఆధ్వర్యంలో జెండా ఎగురవేశారు.

◆ వైసీపీ కార్యాలయంలో నాయకులు ఏఎంసీ మాజీ చైర్మన్ అడ్డాల నాగేశ్వరరావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. బల్లిపాడు, మంచిలి ఉన్నత పాఠశాలలో రాష్ట్ర ఎన్ఆర్ఐ నేత దిరిశాల కృష్ణశ్రీనివాస్ పతాకాన్ని ఆవిష్కరించి మెరిట్ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందించారు. ఆర్య వైశ్య యువజన సంఘం అధ్యక్షుడు కె.శ్రీనివాసు జెండాను ఆవిష్కరించారు. అత్తిలి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ కందుల కల్పన జెండా ఆవిష్కరించారు. సత్యనారాయణపురంలో సర్పంచ్ పొలమరశెట్టి శ్రీనివాసరావు, ఉనికిలి పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ వెంకట సత్యవతి, స్కిన్నెరపురంలో సర్పంచ్ వనెం రామచంద్రరావు , మంచిలిలో సర్పంచ్ మల్లిపూడి సూర్యారావు, తిరుపతిపురంలో సర్పంచ్ పాల వెంకట శివనాగభద్రరావు జెండాను ఆవిష్కరించారు.

రాపాక గ్రామంలో...

ఇరగవరం : రాపాక గ్రామంలో వైసీపీ మహిళా నాయకురాలు బూసి వినీత మంగళవారం జాతీయ జెండాను ఆవిష్కరించారు. స్వాంతంత్ర్య సమరయోధుడు వంకా సత్యనారాయణ, నాగమణి, వైసీపీ నియోజకవర్గ నాయకుడు చీర్ల రాధయ్య, విడివాడ రామచంద్రరావు, ఎస్ఎస్‌రెడ్డి జెండా ఆవిష్కరణలో పాల్గొన్నారు. అనంతరం సత్యనారాయణ మాట్లాడుతూ ఆనాటి కాలం నాటి పరిస్థితులను వివరించారు.

ఆరవల్లి గ్రామంలో...

అత్తిలి : ఆరవల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ జెండాను జడ్పీటీసీ మేడపాటి కృష్ణకుమారి ఆవిష్కరించారు. అనంతరం పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ వెలగల వెంకటలక్ష్మి, సర్పంచ్ నీతిపూడి మరియమ్మ, వెలగల అమ్మిరెడ్డి సత్తి శ్రీనివాసరెడ్డి, వెలగల రాజశేఖరరెడ్డి, సత్తి రామకృష్ణారెడ్డి, కర్రి శ్రీధర్‌రెడ్డి, వట్టికూటి సూర్యనారాయణ పాల్గొన్నారు.

ఆరవల్లి బాలుర ప్రాథమిక పాఠశాలలో ఎంపీటీసీ వెలగల వెంకటలక్ష్మి జెండాను ఆవిష్కరించారు. గ్రంథాలయ అధికారి చినబాబు పాల్గొన్నారు. ఎంపీటీసీ వెలగల వెంకటలక్ష్మి, ఎల్ఐసీ సత్యనారాయణ సహకారంతో విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు పంపిణీ చేశారు.

జగన్ వ్యాఖ్యలు దారుణం

అత్తిలి : నంద్యాల ఉప ఎన్నికల సభలో వైసీపీ నేత జగన్ వ్యాఖ్యలు దారుణం అని టీడీపీ నాయకులు అన్నారు. మంగళవారం అత్తిలిలో టీడీపీ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. సమావేశంలో జగన్ చేసిన వాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. మండలంలో చేస్తున్న అభివృద్ధి పనులను చర్చించారు. అనాల ఆదినారాయణ, ఆళ్తి సత్యనారాయణ, కందుల సత్యనారాయణ, అల్లూరి రామకృష్ణంరాజు, షేక్ మస్తాన్, తేలి చిట్టిబాబు, చిట్టాల పార్వతి, తాళ్ల వెంకట సుబ్బారావు, అల్లూరి రామకృష్ణంరాజు, కాసగాని హనుమంతరావు పాల్గొన్నారు.

ఘనంగా 'మోక్షారోహణ'

తణుకు అర్బన్ : ఏసుక్రీస్తు తల్లి మరియమ్మ మోక్షారోహణ పండుగను స్థానిక ఆర్‌సీఎం చర్చి వద్ద ఘనంగా నిర్వహించారు. మంగళవారం ఫాదర్ బి. తంబిరాజు ఆధ్వర్యంలో పూజా బలి నిర్వహించారు. అనంతరం జాతీయ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుందరరావు, నిర్మలా సిస్టర్స్, సింహాద్రి సుబ్బారావు, బొడ్డ విక్టర్‌బాబు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఉచిత బస్‌పాస్‌లు

అత్తిలి : స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కొమ్మర జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఉచిత బస్సు పాస్‌లు ఏపీఎస్ఆర్ ఆర్టీసీ వారు మంగళవారం పంపిణీ చేశారు. మంతెన వెంకట రామరాజు, గుడిమెట్ల రామకృష్ణారెడ్డి ఆర్థిక సహకారంతో అందించారు. హెచ్ఎం కుమారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


విజేతలకు బహుమతులు అందజేస్తున్న నిర్వాహకులు

ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

తణుకు: పట్టణ పరిధిలోని కుచ్చర్లపాటి వారి వీధిలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. సోమవారం రాత్రి నిర్వహించిన వేడుకల్లో పలువురు యువకులు ఉత్సాహంగా ఉట్టికొట్టే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉట్టి కొట్టిన ముగ్గురికి బహుమతులను మాటూరి చలపతి, వన్నెంరెడ్డి నాని, వేగాని శ్రీనివాసు ఆధ్వర్యంలో అందజేశారు. మొదటి బహుమతి సెల్‌ఫోన్, రెండో బహుమతి ల్యాండ్‌ఫోన్, మూడో బహుమతి కృష్ణుడి చిత్రపటాలను బహూకరించారు.

రేపు ఉపాధ్యాయుల ఆందోళన

తణుకు అర్బన్ : మునిసిపల్ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని గురువారం మునిసిపల్ డైరెక్టరేట్ కార్యాలయం వద్ద ఆందోళన చేపడుతున్నామని ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఐ. రాజగోపాల్ అన్నారు. మంగళవారం స్థానిక మునిసిపల్ నెంబర్-1 పాఠశాలలో ఫ్యాప్టో ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిరసన కార్యక్రమాలకు అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొనాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ వి.రామమోహన్, పట్టణ శాఖ అధ్యక్ష, కార్యదర్శులు ఎం. చిరంజీవిరావు, ఉదయభాస్కరరెడ్డి, సుమంత్ పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెం మున్సిపల్ ఛైర్మన్ శ్రీ బొలిశెట్టి శ్రీనివాస్ గార్కి జన్మదిన శుభాకాంక్షలు

మహనీయుల త్యాగాలను మరువకూడదు

తాడేపల్లిగూడెం అర్బన్ : త్యాగమూర్తుల బలిదానం వలన స్వాతంత్రం వచ్చిందని సీపీఐ పట్టణ కార్యదర్శి మండల నాగేశ్వరరావు అన్నారు. కపర్ది భవనంలో సీపీఐ పట్టణ కమిటీ ఆధ్వ ర్యంలో మంగళవారం స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. జాతీయ పతాకాన్ని నాగేశ్వరరావు ఎగుర వేశారు.

రూ.100కోట్లతో పట్టణాభివృద్ధి



మునిసిపల్ ఛైర్మన్ బొలిశెట్టి

తాడేపల్లిగూడెం అర్బన్ : తాడేపల్లిగూడెంలో రూ.100 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు మునిసిపల్ ఛైర్మన్ బొలిశెట్టి శ్రీనివాస్ తెలిపారు. స్థానిక కార్యాలయంలో మంగళవారం ఆయన 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడుతూ పట్టణాభివృద్ధే లక్ష్యంగా అడుగులు వేస్తున్నామని, పట్టణంలో సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ ఒక్కటే ఉందని, దీని ద్వారా పెరుగుతున్న జనాభాకు మంచినీరు సరఫరా చేయడం సాధ్యం కావడం లేదన్నారు. వేసవిలో మంచినీటి సమస్య ఉత్పన్నమవుతున్నా ప్రజలకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. రెండో సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్‌ను తన పదవీకాలంలో ఏర్పాటు చేసి పట్టణ ప్రజలకు అంకితమిస్తానన్నారు. పట్టణంలో డ్రెయినేజీలను ప్రక్షాళన చేస్తున్నామని, ఇప్పటికే ప్రధాన డ్రెయినేజీలను సీసీ డ్రెయినేజీలుగా మార్చామన్నారు. మంచినీటి ఎద్దడి లేకుండా యాగర్లపల్లి, కడకట్లలో వోహెచ్ఆర్‌లను నిర్మిస్తున్నామన్నారు. అందరికీ ఇళ్ళు పథకంలో భాగంగా పట్టణంలోని ఇళ్ళు లేని వారికి ఇళ్ళు నిర్మించే కార్యక్రమం చేపట్టామన్నారు.

నేటి నుంచి ఆసుపత్రిలో ఆపరేషన్లు

తాడేపల్లిగూడెం అర్బన్ : తాడేపల్లిగూడెం ఏరియా ఆసుపత్రిలో ఆపరేషన్లు బుధవారం నుంచి ప్రారంభమవుతాయని సూపరింటెండెంట్ కె.శివప్రసాద్ తెలిపారు. ఏరియా ఆసుపత్రిలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పది రోజుల కిందట ఆపరేషన్ థియేటర్లకు ఇన్‌ఫెక్షన్ సోకడంతో ఆపరేషన్‌లను నిలిపివేశామన్నారు. ఈనెల 13న గోడ, టేబుల్, నేల, లైట్, ఫ్యాన్ మత్తు ఇచ్చే యంత్రాల నుంచి దూది ద్వారా నమూనాలు తీసి కాకినాడ రంగరాయ కాలేజీలో ఉన్న మైక్రోబయోలాజీ డిపార్ట్‌మెంట్‌కు పంపామని, కల్చర్ అండ్ సెన్సిటివిటీ (బ్యాక్టీరియాని గుర్తించడం, దాని నిర్మూలన) అంశంపై బయోలాజీ డిపార్ట్‌మెంట్ పరిశోధన చేసిందని, నేల మీద గాడి ఉండే ప్రాంతంలో బ్యాక్టీరియా ఇంకా నిల్వ ఉన్నట్లు నిర్ధారణ అయిందన్నారు. దాని నివారణకు తగిన చర్యలు తీసుకున్నామన్నారు. మంగళవారం తిరిగి శాంపిల్స్ పంపామని బ్యాక్టీరియా ఇన్‌ఫెక్షన్ లేనట్లు వచ్చిందని శివప్రసాద్ వెల్లడించారు. ఆపరేషన్ చేయించుకునే వారికి ఇబ్బంది లేకుండా తణుకు ఏరియా ఆసుపత్రికి ఉదయం తొమ్మిది నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు రాత్రి ఆరు గంటల నుంచి ఎనిమిది గంటల వరకు ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో ఆపరేషన్ చేయించుకునేందుకు అవకాశం కల్పించామన్నారు. పదిరోజుల క్రితమే ఏఎన్ఎంలు, ఆశావర్కర్లకు పీహెచ్‌సీ వైద్యులకు సమాచారం అందించామని సూపరింటెండెంట్ తెలిపారు. ఈనెల 16వ తేదీ నుంచి యథావిధిగా ఏరియా ఆసుపత్రిలో ఆపరేషన్‌లు నిర్వహిస్తామని, ప్రజలు గమనించాలని ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ కె.శివప్రసాద్ తెలిపారు.

'ముద్రగడ పాదయాత్రకు అనుమతినివ్వాలి'

తాడేపల్లిగూడెం అర్బన్ : ముద్రగడ పాదయాత్రకు అనుమతి ఇవ్వాలని కోరుతూ కాపు నాయకులు మంగళవారం పోలీస్ ఐల్యాండ్ వద్ద బైఠాయించారు. దీంతో వాహనాలు నిలిచిపోయాయి. పోలీసులు అక్కడికి చేరి కాపు నాయకులను వాదించే పనిలో పడ్డారు. అయినా కాపులు స్పందించకపోవడంతో వారిని టౌన్‌పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. కిర్లంపూడి వెళ్లేందుకు సన్నద్ధమవుతున్న తరుణంలో పోలీసులు వీరిని అడ్డు కోవడంతో కొద్దిసేపు వాగ్వివాదం జరిగింది. ఎట్టి పరిస్థితుల్లో అనుమతి ఇవ్వమని పోలీసులు చెప్పడంతో కాపు నాయకులు పోలీస్‌స్టేషన్ ఎదుట బైఠాయించారు. కాపు నాయకులతో పలు దఫాలుగా సీఐ మూర్తి చర్చలు జరిపారు. కిర్లాంపూడి వెళ్లేటప్పుడు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడమని కాపు నాయకుల నుంచి వ్యక్తిగత పూచీకత్తులు తీసుకుని అనుమతి ఇచ్చారు.

ప్రత్తి శేషయ్యకు సన్మానం



స్వాతంత్ర్య సమరయోధుడు ప్రత్తి శేషయ్యను సత్కరిస్తున్నదృశ్యం

తాడేపల్లిగూడెం అర్బన్ : పట్టణంలో 200 అడుగుల జాతీయ పతాకంతో మంగళవారం ర్యాలీ నిర్వహించారు. తణుకు రోడ్డులోని మాత అన్నపూర్ణ ఆటో వర్కర్స్ అండ్ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ జెండాను మునిసిపల్ ఛైర్మన్ బొలిశెట్టి శ్రీనివాస్ ఆవిష్కరించారు. తొలుత గాంధీ చిత్రపటానికి డాక్టర్ పీఎల్‌వీ ప్రసాద్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. పట్టణంలోని పురవీధుల్లో జాతీయ పతాకాన్ని ఊరేగించి స్వాతంత్ర్య సమరయోధుడు ప్రత్తి శేషయ్య నివాసానికి చేరుకుని ఆయనను సత్కరించారు. కార్యక్రమంలో మునిసిపల్ వైస్ ఛైర్మన్ కిలాడి ప్రసాద్, మాజీ వైస్ ఛైర్మన్ గొర్రెల శ్రీధర్, నాయకులు పాలూరి వెంకటేశ్వరరావు, మారిశెట్టి సుబ్బారావు, బడుగు వెంకటేశ్వరరావు, జాతీయ యువజన అవార్డు గ్రహీత ఆనంద్‌కుమార్, యూనియన్ అధ్యక్షుడు పాండ్రాకుల బాబురావు, కార్యదర్శి ఇళ్ళ భాస్కరరావు, ఎం.కనకరాజు, గట్టి మాణిక్యాలరావు పాల్గొన్నారు.

భైరాగిమఠంలో కృష్ణాష్టమి వేడుకలు

పెంటపాడు : కె.పెంటపాడు భైరాగిమఠంలో కృష్ణాష్టమి సందర్భంగా సోమవారం రాత్రి 11 గంటలు దాటిన తరువాత శ్రీకృష్ణజననం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రదానార్చకులు త్రిలోచనదాస్ బ్రహ్మత్వంలో ప్రత్యేక పూజలు చేసి, ప్రత్యేకంగా అలంకరించిన ఊయలలో శ్రీకృష్ణజననం కార్యక్రమాన్ని నిర్వహించారు. మంగళవారం ఉదయం స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి, సాయత్రం నందోత్సవం(ఉట్టికొట్టుడు) కార్యక్రమమాన్ని నిర్వహించారు. ఏర్పాట్లను ఈవో జగర్లమూడి వెంకటసీతారామశాస్త్రి పర్యవేక్షించారు. సహఅర్చకులు పూర్ణచంద్రత్రిపాఠి సహకారం అందించారు. కార్యక్రమంలో ఆలయసిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.



చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శన

● 'కళల పట్ల మక్కువ పూర్వజన్మ సుకృతం'

తాడేపల్లిగూడెంటౌన్ : కళల పట్ల ఆసక్తి చూపడం కళాకారుల పూర్వజన్మ సుకృతమని పట్టణ సీఐ మూర్తి అన్నారు. బీవీఆర్ కళాకేంద్రంలో నెలవారీ కార్యక్రమం కళాకేంద్రం వ్యవస్థాపక అధ్యక్షుడు బుద్దాల వెంకటరామారావు అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా సీఐ పాల్గొని మాట్లాడారు. మరోఅతిథిగా మునిసిపల్ మాజీ చైర్మన్ ఈతకోట తాతాజీ పాల్గొన్నారు. ఇటీవల పదవీవిరమణ చేసిన ఖడ్గరాజు సూరపరాజు దంపతులను సీఐ, ఎస్ఐలు, తాతాజీ, బుద్దాల సత్కరించారు. కొరియోగ్రాఫర్ రాయుడు సురేష్‌బాబుకు గౌరవ సత్కారం, ముత్యాల రాంబాబుకు ఆర్థిక సత్కారం అందించారు.







కుంచనపల్లి చర్చి ఆధ్వర్యంలో జాతీయ జెండాతో ర్యాలీ..మంత్రి క్యాంపు కార్యాలయం వద్ద జాతీయ పతాకాన్ని ఎగురవేస్తున్న మంత్రి మాణిక్యాలరావు.. మాజీ సైనికులను సన్మానిస్తున్న చైర్మన్ బొలిశెట్టి

జయహో

ఘనంగా పంద్రాగస్టు వేడుకలు

తాడేపల్లిగూడెం అర్బన్ / తాడేపల్లిగూడెం టౌన్ : భారతదేశాన్ని మాతగా కొలవాలని గడ్డగా కాదని దేవాదాయ శాఖ మంత్రి పైడికొండల మాణిక్యాలరావు సూచించారు. పట్టణంలో మంగళవారం పలుచోట్ల జరిగిన 71వ స్వాతంత్ర వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. మునిసిపల్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమంలో చైర్మన్ బొలిశెట్టి శ్రీనివాస్‌తో కలిసి మంత్రి జాతీయ పతాకాన్ని ఎగురువేశారు. మంత్రి మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం ఎంతో మంది ప్రాణాలను త్యాగం చేశారన్నారు. మునిసిపల్ చైర్మన్ బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ స్వేచ్ఛా స్వాతంత్ర్యం కోసం పోరాటాలు చేసిన నాయకులను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు. మునిసిపల్ వైస్ చైర్మన్ కిల్లాడి ప్రసాద్, మాజీ వైస్ చైర్మన్ గొర్రెల శ్రీధర్, కౌన్సిలర్లు బడుగు వెంకటేశ్వరరావు, మారిశెట్టి సుబ్బారావు, రామిశెట్టి సురేష్, కొల్లి రమావతి, అడపా జమున, ఎన్‌వీ సత్యనారాయణ, సింగం సుబ్బారావు, మునిసిపల్ కమిషనర్ నిమ్మగడ్డ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

జడ్పీ హైస్కూల్ ఆవరణలో.. జడ్పీ హైస్కూల్ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు, దేశభక్తిగీతాలు ఆలపించారు. పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. మంత్రి వెంట బీజేపీ జిల్లా కార్యదర్శి కంచుమర్తి నాగేశ్వరరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఏఎస్ఆర్ మూర్తి, ఎన్‌సీసీ అధికారి కేవీ గణపతిరావు, తదితరులు పాల్గొన్నారు.

ఎయిర్‌స్ట్రిప్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో.. స్వాతంత్ర్యఫలాలు అందరికి అందాలని మునిసిపల్ చైర్మన్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. ఎయిర్‌స్ట్రిప్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం మాజీ సైనికులను సన్మానించారు. తొలుత ఎయిర్‌స్ట్రిప్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జాతీయ జెండాను బొలిశెట్టి శ్రీను ఆవిష్కరించారు. పడాల వృద్ధాశ్రమంలో ఎయిర్‌స్ట్రిప్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. వాకర్స్ అసోసియేషన్ అధ్యక్ష,కార్యదర్శులు రాజేంద్ర, అనిల్‌కుమార్, మాజీ అధ్యక్షులు రాగిరెడ్డి నాగవరప్రసాద్, వాకర్స్ సభ్యులు పాల్గొన్నారు.

బీవీఆర్ కళాకేంద్రంలో.. దేశభక్తుల త్యాగనిరతితో సిద్ధించిన స్వాతంత్ర్యాన్ని చిరకాలం కాపాడు కునేలా దేశప్రజలు కంకణబద్ధులు కావాలని బీవీఆర్ కళాకేంద్రం వ్యవస్థాపక అధ్యక్షుడు బుద్దాల రామారావు అన్నారు. బీవీఆర్ కళాకేంద్రంలో 71వ స్వాతంత్ర్య వేడుకలు బుద్దాల అధ్యక్షతన మంగళవారం ఘనంగా నిర్వహించారు. మహాత్మాగాంధీ మండప అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో మండప కమిటీ ఉపాధ్యక్షుడు వలవల సూరిబాబు జాతీయ జెండా ఆవిష్కరించారు. తెలుగుతల్లి రిక్షా కార్మికసంఘం అధ్యక్షుడు కల్యాణం రామచంద్రరావు ఆధ్వర్యంలో హౌసింగ్ బోర్డు కాలనీలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చైర్మన్ బొలిశెట్టి శ్రీనివాస్ పాల్గొన్నారు. రిక్షా కార్మికులకు రూ. 5వేలు ఆర్థికసహాయం అందజేశారు.

పాఠశాలల్లో స్వాతంత్ర్య వేడుకలు..

పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో స్వాతంత్ర్య వేడుకలు నిర్వహించారు. వాణీ పబ్లిక్ స్కూలులో కొల్లి సూర్యకృష్ణ త్రివర్ణ పతాకాన్ని అవిష్కరించారు. భాష్యం పాఠశాలలో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు నిర్వహించారు. ప్రిన్సిపాల్ రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు. హౌసింగ్ బోర్డు మునిసిపల్ పాఠశాలలో నిర్వహించిన వేడుకలు ఆకట్టుకున్నాయి. జండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని వార్డు కౌన్సిలర్‌లు కె.ప్రసాద్, కె.రాంబాబులు నిర్వహించారు. ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ బొలిశెట్టి శ్రీనివాస్ పాల్గొన్నారు. 28వ వార్డు డి.కాలనీ పాఠశాలలో నిర్వహించిన స్వాతంత్ర్య వేడుకలకు ముఖ్య అతిథిగా సాయిశ్రీ, వార్డు కౌన్సిలర్ పల్లి విక్రమ్, పాల్గొన్నారు. రవీంద్రభారతి పాఠశాలలో నిర్వహించిన వేడుకలకు ఎస్‌బీఐ చీఫ్ మేనేజర్ బి..బలరామ్‌దాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రిన్సిపాల్ ఆర్ కవితాజ్యోతి, జోనల్ ఇన్‌ఛార్జి శ్రీనివాస్, సౌజన్య తదితరులు పాల్గొన్నారు. ఇందిరానగర్‌లోని ఏపీఎస్ఎస్ఆర్ పాఠశాలలో, స్థానిక 7వ వార్డులోని మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో, నారాయణ స్కూలులో, వెంకట్రామన్నగూడెం విజిట్ కళాశాలలో, మాంటిస్సోరి స్కూల్‌లో స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. అయా స్కూళ్లల్లో నిర్వహించిన విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. వివిధ అంశాల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందించారు.



తాడేపల్లిగూడెం కోర్టు ఆవరణలో జెండా వందనం చేస్తున్న జడ్జి



పెంటపాడు జిల్లా పశుగణాభివృద్దిసంస్థ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగుర వేస్తున్న చైర్మన్ పాకలపాటి గాంధీ



పెంటపాడు మండల పరిషత్ వద్ద జెండా వందనం చేస్తున్న ఎంపీపీ వెంకటేశ్వర్లు

సినిమాలు

తాడేపల్లిగూడెం :

రంగమహల్	ఫిదా
లక్ష్మీనారాయణ-1	నేనే రాజు నేనే మంత్రి
లక్ష్మీనారాయణ-2	జయజానకి నాయక
శేషమహల్	జయజానకి నాయక
చలపతి	నేనే రాజు నేనే మంత్రి
వెంకట్రామా	లై
శ్రీపద్మజ	దండుపాళ్యం-2



విజేతలకు బహుమతులు అందిస్తున్న జడ్పీచైర్మన్ బాపిరాజు

మహాత్ముల త్యాగఫలమే స్వాతంత్ర్యం

జడ్పీ చైర్మన్ బాపిరాజు

తాడేపల్లిగూడెం రూరల్ : మహాత్ముల త్యాగఫలితంగా మనం నేటి స్వాతంత్ర్య ఫలాలను అనుభవిస్తున్నామని వారిని స్మరించుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని జడ్పీ చైర్మన్ ముళ్లపూడి బాపిరాజు పేర్కొన్నారు. ఆరుగొలను సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో నిర్వహించిన స్వాతంత్ర్య వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ఆటల పోటీల్లో విజేతలకు బహుమతులు అందించారు. ఎంపీపీ దొరబాబు, ఏఎంసీ చైర్మన్ పాతూరి రాంప్రసాద్ చౌదరి, సర్పంచ్‌లు టీవీ రమణ, మలకా వెంకట్రావు, సొసైటీ అధ్యక్షుడు నూకల బుల్లియ్య, ఉపసర్పంచ్ మద్దుకూరి ధనరాజు, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సోమయాజులు, టీడీపీ జిల్లా కార్యదర్శి వట్టూరి రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెం మండలంలో..

ఎందరో మహానుభావుల త్యాగాల ఫలితమే మనం ప్రస్తుతం అనుభవిస్తున్న స్వాతంత్ర్య ఫలాలని తాడేపల్లి గూడెం ఎంపీపీ గన్నమని దొరబాబు పేర్కొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ముందుగా గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాలర్పించారు. ఎంపీడీవో రామాంజనేయ శర్మ, తహసీల్దార్ పాశం నాగమణి, ఎంఈవో హనుమ, హౌసింగ్ ఏఈ రాంబాబు, సూపరింటెండెంట్ రవి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఏఎంసీ ఆవరణలో చైర్మన్ పాతూరి రాంప్రసాద్ చౌదరి జెండా ఆవిష్కరణ వేడుకల్లో పాల్గొన్నారు. జగన్నాథపురంలో సర్పంచ్ ముత్యాల సత్యనారాయణ, చినతాడేపల్లిలో సర్పంచ్ చిటకన శ్రీనివాస్, మాధవరంలో సర్పంచ్ కౌలూరి పరిమళ, అప్పారావుపేటలో సర్పంచ్ రాపాక కృష్ణ, మోదుగగుంటలో సర్పంచ్ దూలపల్లి కోటసత్యవతి, వీరంపాలెం సర్పంచ్ కేతిరెడ్డి రాంబాబు, రామన్నగూడెంలో సర్పంచ్ ముళ్లపూడి కృష్ణమోహన్, వెంకట్రామన్నగూడెంలో, ఆరుళ్లలో సర్పంచ్ గూడవల్లి కనకదుర్గ, నవాబుపాలెంలో సర్పంచ్ వెంకటలక్ష్మి, మిలటరీ మాధవరంలోని గాంధి బొమ్మల సెంటర్ వద్ద టీడీపీ జిల్లా కార్యదర్శి బాలం కృష్ణ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ జరిపారు. తాడేపల్లి గూడెం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సీనియర్ సివిల్ జడ్జి ఎన్.శ్రీనివాసరావు జెండా ఆవిష్కరణ చేశారు. బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు సీహెచ్‌పీఎం శర్మ అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. జూనియర్ సివిల్ జడ్జి షేక్ కరీముల్లా, అడిషినల్ జడ్జి ఎన్.పద్మజ, న్యాయవాదులు పాల్గొన్నారు. ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో సీఐ ఎంఆర్ఎల్ఎస్ఎన్ మూర్తి జెండా ఆవిష్కరణ చేశారు. ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ రాజన్, అగ్నిమాపక కార్యాలయ ఆవరణలో అగ్నిమాపక అధికారి సుబ్బారావు ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేశారు. వెంకట్రామన్నగూడెం ఉద్యాన విశ్వవిద్యాలయంలో ఉపకులపతి, కమిషనర్ చిరంజీవి చౌదరి జెండా ఆవిష్కరణ చేశారు. ఉత్తమ ఉద్యోగులకు అవార్డులను అందించారు.

పెంటపాడు మండలంలో..

పెంటపాడు : దేశ భక్తుల త్యాగాల ఫలితంగానే దేశానికి స్వాతంత్రం వచ్చిందని ఎంపీపీ పెదపోలు వెంకటేశ్వర్లు అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎంపీపీ పెదపోలు వెంకటేశ్వర్లు జాతీయ జెండాను ఆవిష్కరించారు. జడ్పీటీసీ కిలపర్తి వెంకట్రావు, డీసీసీబీ డైరెక్టర్ దాసరి అప్పన్న, ఈవోపీఆర్డీ ఎస్‌వీ రమణారావు, ఎంఈవో శ్రీనివాస్, సూపరింటెండెంట్ ఆర్.సుజాత, పంచాయతీ రాజ్ ఏఈ అప్పారావు, నాళం వెంకటేశ్వరావు, శిరుమామిళ్ళ పెద్దిరాజు పాల్గొన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ మధుసూదనరావు జెండాను ఆవిష్కరించారు. ఎంపీటీసీ ఛాంబర్ అధ్యక్షుడు దాసరి సతీష్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు. పోస్టుబేసిక్ పాఠశాలలో జడ్పీటీసీ వెంకట్రావు జెండాను ఆవిష్కరించారు. పెంటపాడు పాత యూపీ ఆదర్శపాఠశాలలో మండల ఎంపీటీసీ ఛాంబర్ అధ్యక్షుడు దాసరి సతీష్‌కుమార్, పెంటపాడు గ్రంథాలయంలో సర్పంచ్ తాడేపల్లి సూర్యచంద్రకుమారి, పెంటపాడు డీఆర్‌గోయింకా కళాశాలలో ప్రిన్సిపాల్ ఎం.శ్యాంబాబు, అలంపురం టీబీఆర్ సైనిక్ స్కూల్‌లో అధినేత భోగేశ్వరరావు, కరస్పాండెంట్ పద్మావతి, పెంటపాడు పోలీస్‌స్టేషన్‌లో ఇన్‌చార్జి సీఐ మూర్తి జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో పలువురు ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులు, అధికారులు పాల్గొన్నారు. ప్రత్తిపాడులో తాడేపల్లిగూడెం రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వీర్లకృష్ణ ఆధ్వర్యంలో, రావిపాడులో సొసైటీ అధ్యక్షుడు ములగాల బాబ్జి ఆధ్వర్యంలో నిర్వహించారు. రావిపాడులో మాలమహానాడు జాతీయ ఉపాధ్యక్షుడు చీకటిమిల్లి మంగరాజు, సర్పంచ్ నల్లగంటి శివకృష్ణ, బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్రప్రధాన కార్యదర్శి పెదపోలు వీరరాఘవలు పాల్గొన్నారు. పడమరవిప్పర్రు ఉప్పరగూడెం ప్రాథమిక పాఠశాలలో తాళ్ళపూడి ఏఎస్ఐ రామచంద్రమూర్తి ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు పంపిణీ చేశారు. కొత్తగా వచ్చిన ఐదుగురు విద్యార్థులకు నూతన దుస్తులు అందించారు. అలంపురం ప్రాథ మిక పాఠశాల-2లో మంత్రి మాణిక్యాలరావు అందజేసిన డస్క్ బెంచీలను ప్రారంభించారు. సొసైటీ అధ్యక్షుడు అప్పసాని రవికుమార్, వెంకటరమణా చారిటబుల్ ట్రస్ట్ అధినేత పెదకృష్ణంరాజు పాల్గొన్నారు.

డాక్టర్ సలహా



దంతాలను పరిరక్షించుకోవాలి

డాక్టర్ ప్రసాద్, సీహెచ్‌సీ దంత వైద్యులు

ప్రతి ఒక్కరూ నోటి శుభ్రత పాటించాలి. మెత్తని బ్రష్‌తో రెండు పూటలా పళ్ళు శుభ్రపరచుకోవాలి. మధుమేహ పీడితులకు అధికంగా చిగుళ్ళ వ్యాధులు సంక్రమిస్తాయి. విటిమిన్-డి, సి, బి2 లోపాలు అధికంగా ఉన్నప్పుడు పౌష్టికాహారం తీసుకోవాలి. తీపి పదార్థాలు తిన్న వెంటనే నోరు శుభ్రపరచుకోవాలి. పిల్లలు చాక్లెట్లు తిన్న తరువాత పళ్ళు శుభ్రం చేసుకోకపోతే పళ్లు పాడయ్యే ప్రమాదం ఉంది.

● ఆకివీడు

హలో... ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

కాళ్ళ :	9397139966
పాలకోడేరు :	9866283848
ఉండి :	9493476701
ఆకివీడు :	9440364437
„ రూరల్ :	9030966667

సినిమాలు

ఆకివీడు :

విజయ ఏసీ	జయ జానకి నాయక
విజయ మినీ ఏసీ	ఫిదా
వెంకటలక్ష్మి	నేనే రాజు నేనే మంత్రి
సంగీత	లై
శ్రీవెంకట గంగారత్నం	-----

సివిల్ సప్లైస్ డీటీ మోహనరావుకు పలువురి అభినందన

ఉండి: మంత్రి పుల్లారావు చేతుల మీదుగా మండల సివిల్ సప్లయిస్ డిటి మోహనరావు ఉత్తమ అవార్డును ప్రశంస పత్రంను అందుకున్నారు. ఏలూరులో జరిగిన కార్యక్రమంలో ఈ అవార్డును మంత్రి పుల్లారావు, జిల్లా కలెక్టర్ భాస్కర్ తదితరులచేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా పలువురు డీటీ మోహనరావును అభినందించారు.



ఆకివీడు బాలుర హైస్కూల్‌లో ఎమ్మెల్యే జెండా వందనం



ఉండి మార్కెట్‌యార్డులో చైర్మన్ సాంబశివరాజు జెండా వందనం



ఉండిలో స్వాతంత్ర్య సమరయోధుల అభిమాన కమిటీ ర్యాలీ

మహనీయుల త్యాగఫలమే స్వాతంత్ర్య దినోత్సవం

ఎమ్మెల్యే శివరామరాజు • వాడవాడలా ఘనంగా వేడుకలు

ఆకివీడు: మహనీయుల త్యాగఫలమే స్వాతంత్ర్య దినోత్సవమని ఎమ్మెల్యే శివ అన్నారు. స్థానిక జడ్పీ బాలురు ఉన్నత పాఠశాల, ప్రభుత్వ ఆస్పత్రి ప్రాంగణాల్లో ఆయన జాతీయ జెండా ఆవిష్కరించి మాట్లాడారు. అనంతరం మండలంలోని సెయింట్ అలోసియస్, ఆదిత్య, విజ్ఞాన్ ఇంగ్లీషు మీడియం హైస్కూల్‌కు చెందిన ఆరుగురికి ఒక్కొక్కరికి ట్యాబ్‌తో పాటు రూ.20 వేలు ప్రతిభా అవార్డులు అందజేశారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ప్రసాద్, జెడ్పీటీసీ లలితాదేవి, సర్పంచ్ గణపతి, ఎంపీటీసీ వెంకట్రావు, ఆదర్శ క్లబ్ డీసీ దాసరి సత్యనారాయణ, ఎంఈవో రవీంద్ర, ప్రధానోపాధ్యాయురాలు రాజరాజేశ్వరీ, మండల కో-ఆప్షన్ సభ్యుడు ఆరీఫ్, జాకీర్, అజ్మల్, వైద్యులు రాంబాబు, ప్రసాద్, రంగారావు, మాధవీకళ్యాణి, ఏఎన్ఎంలు, డైరక్టర్ అల్లు సాంబ, తదితరులు ఉన్నారు.

●ప్రతి ఒక్కరూ స్వార్థాన్ని వీడి అవినీతి రహిత సమాజం కోసం పాటుపడితే దేశం అగ్రగామిగా నిలుస్తుందని ఏఎంసీ చైర్మన్ మోటుపల్లి రామవర ప్రసాద్ అన్నారు. కార్యాలయ ప్రాంగణంలో ఆయన జెండా ఆవిష్కరించి మాట్లాడారు. అనంతరం విద్యార్థినులకు జామెంటరీ బాక్సులు అందచేశారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ గొంట్లా గణపతి, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ వి.నాగార్జునరెడ్డి, పోలీస్ స్టేషన్‌లో ఎస్‌ఐ సుధాకర్‌రెడ్డి, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ నౌకట్ల రామారావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. పతంజలి యోగారోగ్య కేంద్రం వద్ద యోగాసనాచార్య కందుల సత్యనారాయణ, శిష్య బృందం జాతీయగీతాలాపన చేశారు. పలు ప్రభుత్వ కార్యాలయాల్లో ఆయా శాఖల అధికారులు జాతీయజెండాలను ఆవిష్కరించారు. అలాగే పాఠశాలల్లో స్వాతంత్ర్య వేడుకలు జరిగాయి.

●అమరవీరుల త్యాగఫలం మన స్వాతంత్ర్య వేడుకలని టీడీపీ వాణిజ్య విభాగపు రాష్ట్ర ఉపాధ్యక్షుడు గొట్టుముక్కల వెంకట సత్యనారాయణరాజు అన్నారు. మంగళవారం స్థానిక ఆటోవర్కర్స్ యూనియన్ (ఆటోస్టాండు) సీఐటీయూ అనుబంధ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జాతీయ జెండాను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. డీవైఎఫ్‌ఐ నాయకుడు గేదెల అప్పారావు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

ఉండి మండలంలో...

ఉండి: స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద పార్టీ మండల అధ్యక్షుడు జుత్తిగ శ్రీను అధ్యక్షతన స్వాతంత్ర్య వేడుకలు జరిగాయి. ఎమ్మెల్యే శివ మాట్లాడుతూ ఎందరో మహానుభావులు త్యాగ ఫలం వల్లే నేడు మనమంతా స్వేచ్ఛగా వున్నామన్నారు. మార్కెట్ యార్డు చైర్మన్ సాగిరాజు సాంబశివరాజు, వైస్‌చైర్మన్ నాగరాజు, టీడీపీ మండల అధ్యక్ష, కార్యదర్శులు జుత్తిగ శ్రీను, మోపిదేవి శ్రీను, సర్పంచ్ విజయకృష్ణంరాజు, ఎంపీపీ లక్ష్మీ, జడ్పీటీసీ తులసి శ్రీను, వైస్ ఎంపీపీ మంతెన కృష్ణకుమారి, ఆకివీడు ఏఎంసీ చైర్మన్ ప్రసాద్ పాల్గొన్నారు.

●రైతుల శ్రేయస్సే తన ధ్యేయమని మార్కెట్ యార్డు చైర్మన్ సాగిరాజు సాంబశివరాజు అన్నారు. మంగళవారం ఉండి మార్కెట్ యార్డులో వేడుకలు జరిపారు. విద్యార్థులకు చాక్లెట్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైస్‌చైర్మన్ జుత్తిగ నాగరాజు, సభ్యులు పాల్గొన్నారు.

●విద్యార్థులంతా దేశభక్తి కలిగి ఉండాలని జడ్పీటీసీ సభ్యురాలు తులసి అన్నారు. ఉండి జడ్పీ హైస్కూలులో స్వాతంత్ర్య వేడుకలు ప్రధానోపాధ్యాయుడు శివరామరాజు అధ్యక్షతన జరిగాయి. సర్పంచ్ ముదునూరి విజయ, ఏఎంసీ చైర్మన్ సాంబశివరాజు, వైస్ చైర్మన్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ దలియా లక్ష్మి ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో తహసీల్దార్ దుర్గాకిశోర్ అధ్యక్షత వహించారు. ఉండి పెదపేటలోని పాఠశాలలో మండల పరిషత్ ఉపాధ్యక్షరాలు కృష్ణకుమారి ఆధ్వర్యంలో విద్యార్దులకు పుస్తకాలు, పెన్నులను అందించారు. చిలుకూరులోని పాఠశాలలో సర్పంచ్ బంగార్రాజు ఆధ్వర్యంలో జరిగిన వేడుకలకు హెచ్ఎం డేవిడ్‌రాజు అధ్యక్షత వహించారు. యండగండిలో పలు పాఠశాలల్లో వేడుకలు జరిగాయి. సర్పంచ్ చికిలే విజయకుమారి హాజరై మాట్లాడారు. విద్యార్దులకు చాక్లెట్సు అందించారు. మహదేవపట్నం పంచాయతీ వద్ద సర్పంచ్ శ్రీనువాసరావు ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. ప్రభుత్వ కార్యాలయాలలో వేడుకలు జరిగాయి.

● వైసీపీ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే పాతపాటి సర్రాజు విచ్చేశారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఉండి సెంటర్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కార్యక్రమాలు జరిగాయి. డా.ప్రసాద్ పాల్గొన్నారు.

● దేశ రక్షణ కోసం ప్రాణాలర్పించిన సైనికులను స్మరించుకోవాలని స్వాతంత్ర్య సమర యోధుల అభిమాన కమిటీ పిలుపునిచ్చింది. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఉండి సంత మార్కెట్ నుంచి కలిసిపూడి, చెరుకువాడ గ్రామాల మీదుగా జాతీయ జెండాలను చేతబూని ర్యాలీ నిర్వహించారు. పదేళ్లుగా ప్రతి ఆగస్టు 15న ర్యాలీ నిర్వహిస్తున్నట్టు తెలిపారు.

సేవాతత్పరులను స్ఫూర్తిగా తీసుకోవాలి/ మాజీ ఎమ్మెల్యే సర్రాజు



సీహెచ్ సత్యనారాయణరాజును సత్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే సర్రాజు, గోకరాజు రామరాజు, డాక్టర్ నీలాద్రి రాజు

కాళ్ళ: సమాజంలో పేదప్రజల కోసం సేవాతత్పురులు చేస్తున్న సేవను స్ఫూర్తిగా తీసుకోవాలని ఉండి మాజీ ఎమ్మెల్యే పాతపాటి సర్రాజు అన్నారు. కాళ్ళకూరులో స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా సేవాతత్పురులకు సత్కార కార్యక్రమం నిర్వహించారు. తొలుత అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వివిధ రంగాల్లో సేవలు అందిస్తున్న వారికి సత్కారసభ ఏర్పాటు చేయడం అభినందనీయమని టీటీడీ మాజీ సభ్యుడు గోకరాజు రామరాజు అన్నారు. డాక్టర్ నీలాద్రిరాజు స్వగ్రామంలో ఇటువంటి సత్కార సభలు నిర్వహించడంతో పాటు సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పలువురు వక్తలు మాట్లాడారు. డాక్టర్ లక్ష్మి తబిత వృద్ధాశ్రమం స్థాపించి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. చింతలపాటి అరుణదేవి పెదఅమిరంలో అరుణోదయ మనోవికాస కేంద్రం గత 20 ఏళ్ళ నుంచి నిర్వహించడం అభినందనీయమని అన్నారు. టీటీడీ ఆధ్వర్యంలో వేంకటేశ్వర బధిర పాఠశాలను భీమవరంలో నిర్వహిస్తున్న సీహెచ్ సత్యనారాయణరాజును సత్కరించారు. అనాథబాలలను చేరదీసి సేవ అందిస్తున్న పాల్ ఇమ్మానుయేలును సత్కరించారు. స్పందించే హృదయం సేవాసంస్థ నిర్వహిస్తున్న బైరెడ్డి నరసింహరావు, విశ్వశాంతి వృద్ధాశ్రమం నిర్వహిస్తున్న జి రామరాజు, చెరుకుమిల్లిలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న జి.రామకృష్ణంరాజు, ప్రాతాళ్ళమెరకలో వేగిరాజు శివవర్మ సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా సేవాతత్పురులను సత్కరించారు. వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. విద్యార్థులకు ఫ్లాస్క్‌లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వేగేశ్న వెంకట గోపాలకృష్ణంరాజు, దేవస్థానం చైర్మన్ అడ్డాల వెంకటగణపతిరాజు, వేగేశ్న విజయరామరాజు, దేవస్థానం మాజీ చైర్మన్లు వేగేశ్న వెంకటసుబ్బరాజు, అడ్డాల వెంకటనాగరాజు, నీలాద్రి సత్యనారాయణరాజు పాల్గొన్నారు.

కష్టపడేవారికి ఎల్లప్పుడూ గుర్తింపు : ఎమ్మెల్యే

ఆకివీడు: కష్టపడి పనిచేసిన వార్కి ఎప్పుడూ గుర్తింపు ఉంటుందని ఎమ్మెల్యే శివ అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు సందర్భంగా మంగళవారం ఏలూరులో సివిల్ సప్లయి మంత్రి పత్తిపాటి పుల్లారావు చేతులమీదగా బెస్ట్ ఎంపీడీవో అవార్డులు అందుకున్న ఆకివీడు-కాళ్ళ ఎంపీడీవోలు నాయిని శ్రీనాథ్, ఎన్‌వీఎస్ ప్రసాద్‌యాదవ్‌లు భీమవరం కార్యాలయంలో ఎమ్మెల్యే శివను కలుసుకోగా ఆయన వీరిని అభినందించారు. ఐఎస్ఎల్, రుణాలు, ఈ-ఆఫీస్, బయోమెట్రిక్ సక్రమంగా నిర్వహించడం అభినందనీయమన్నారు.



ఘంటసాల విగ్రహన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే శివ

ఘంటసాల విగ్రహావిష్కరణ

ఆకివీడు: తెలుగుజాతి ఆరాధ్య గాయకుడు ఘంటసాలని ఎమ్మెల్యే శివ అన్నారు. సరిగమ సంగీత పరిషత్ ఆధ్వర్యంలో స్థానిక దొరగారి చెరువు గట్టుపై ఏర్పాటుచేసిన పద్మశ్రీ ఘంటసాల వెంకటేశ్వర రావు విగ్రహాన్ని మంగళవారం ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. అనంతరం ఎమ్మెల్యే శివను పరిషత్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పరిషత్ వ్యవస్థాపకుడు లయన్ శింగవరపు కోటేశ్వరరావు, కన్వీనర్ లయన్ కొల్లి వెంకన్నబాబు, గాయకుడు గేదెల కనకారావు, యోగాసనాచార్య కందుల సత్యనారాయణ, పారిశ్రామికవేత్త ఎండీ మదనీ, ఎంపీటీసీ మహేశ్వరీ, పంచాయతీ బోర్డు సభ్యురాలు దొడ్డి పద్మ, అల్లు యామిని, వినియోగదారుల సంఘం జిల్లా అధ్యక్షుడు బొబ్బిలి బంగారయ్య, ఆంధ్రాబ్యాంకు చీఫ్ మేనేజర్ గుర్రం వెంకట రమణ, వ్యాపారవేత్త గొట్టుముక్కల బాబు, రైల్వే బోర్డు మాజీ సభ్యుడు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

రేపు కలెక్టరేట్ ముట్టడి : డేగా

పాలకోడేరు: గరగపర్రు దళితుల సమస్యలపై సీపీఐ ఆధ్వర్యంలో ఈ నెల 17న కలెక్టరేట్ ముట్టడిని నిర్వహిస్తున్నామని, ఆ ముట్టడిలో గ్రామ దళితులంతా పాల్గొని విజయవంతం చేయాలని సీపీఐ నాయకులు డేగా ప్రభాకరరావు, కె లక్ష్మణరావు కోరారు. గరగపర్రు దళితులను మంగళవారం సీపీఐ నాయకులు కలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు దళితులతో మాట్లాడుతూ దళితుల పట్ల సీపీఐ ఎప్పుడూ అండగా ఉంటుందన్నారు. దళితులకు పూర్తి న్యాయం జరగకపోవడంతోనే కలెక్టరేట్ ముట్టడిని చేపట్టామన్నారు. కలెక్టర్ వద్దే అంబేద్కర్ విగ్రహం విషయమై తేల్చుకుంటామని, లేని పక్షంలో కార్యాచరణ ప్రకటిస్తామని వారు అన్నారు.


అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలుపుతున్న గ్రామ దళితులు

నల్ల జెండాలతో దళితుల నిరసన

పాలకోడేరు: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ప్రభుత్వం ఎప్పుడైతే ప్రభుత్వ లాంఛనాలతో పంచాయతీ కార్యాలయం వద్దే పునఃప్రతిష్ఠిస్తుందో అప్పుడే గరగపర్రు దళితులకు నిజమైన స్వాతంత్ర్యం వచ్చినట్టు అని దళిత నాయకుడు చింతపల్లి గురుప్రసాద్, కేవీపీఎస్ నాయకుడు రామకృష్ణ, సీహెచ్ రాజు తదితరులు అన్నారు. గరగపర్రు గ్రామంలో దళితుల సామాజిక బహిష్కరణ పట్ల, ప్రభుత్వం పూర్తిస్థాయిలో దళితులకు న్యాయం చేయలేదని మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవం నాడు గ్రామ దళితులు నోటికి నల్ల రిబ్బన్లు కట్టుకుని, చేతిలో నల్ల జెండాలు ధరించి ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 70 సంవత్సరాలు పూర్తయినా ఇంకా దళితులపై దాడులు జరుగుతూనే ఉన్నాయన్నారు. గరగపర్రు గ్రామంలో మూడు నెలలుగా దళితులు ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వం ఇప్పటికీ పూర్తిస్థాయిలో న్యాయం చెయ్యకపోవడం దారుణమన్నారు. అంబేద్కర్ విగ్రహం నెలకొల్పే విషయంలో తలెత్తిన వివాదం ఇంకా ముగియలేదన్నారు. పంచాయతీ ప్రాంగణంలో విగ్రహాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసి దళితులందరికీ పరిహారం అందించిన రోజున వీరికి పూర్తి స్వాతంత్ర్యం వచ్చినట్లు అవుతుందని వారు అన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న మోటుపల్లి రామవర ప్రసాద్

సీఎంకు ఏమైనా జరిగితే జగన్‌దే బాధ్యత

ఆకివీడు: ముఖ్యమంత్రిని కాల్చి చంపాలి, ఉరి తీయాలనడాన్ని బట్టి చూస్తుంటే చంద్రబాబుకు ప్రాణగండం ఉందని అనిపిస్తుందని, సీఎంకు ఏమైనా జరిగితే జగనే బాధ్యత వహించాలని టీడీపీ మండలాధ్యక్షుడు-ఏఎంసీ ఛైర్మన్ మోటుపల్లి రామవర ప్రసాద్ హెచ్చరించారు. స్థానిక ఏఎంసీ కార్యాలయంలో జరిగిన టీడీపీ మండల విస్తృతస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం సెప్టెంబర్ ఒకటి నుండి భారీ ఎత్తున ప్రారంభిస్తున్నామని అన్నారు. మండలంలో 58 బూత్‌లకు 58 మంది కన్వీనర్లను నియమించడం జరిగిందన్నారు. కాపులను గత ప్రభుత్వం పట్టించుకోలేదని, ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు రిజర్వేషన్‌లు కల్పిస్తానంటుంటే కొన్ని పార్టీలు రాజకీయం చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు బొల్లా వెంకట్రావు, సర్పంచ్ గొంట్లా గణపతి, జెడ్పీటీసీ లలితాదేవి, ఎంపీపీ నౌకట్ల రామారావు, డీసీ ఛైర్మన్ తోట ఏడుకొండలు తదితరులు ఉన్నారు.

పంచాయతీ భవన నిర్మాణ పనులు నాణ్యంగా ఉండాలి

కాళ్ళ: పెదఅమిరం పంచాయతీ భవన నిర్మాణ పనులు నాణ్యతగా చేపట్టాలని పంచాయతీరాజ్ డీఈ రఘుపతిరాజు ఏఇ నారాయణరాజుకు సూచించారు. మంగళవారం నాడు పెదఅమిరం గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా స్లాబ్ వేసేందుకు సెంట్రింగ్ కర్రలను సిద్ధం చేశారు. ఎటువంటి ఇబ్బందులు లేకుండా భవన నిర్మాణ పనులు చేపట్టాలని, ఎప్పటికప్పుడు కాంట్రాక్టర్‌కు సలహాలు, సూచనలు ఇచ్చి నాణ్యతగా చేపట్టాలని సూచించారు. పంచాయతీరాజ్ ఏఇ నారాయణరాజు, వర్క్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీరాజ్ డిఇ మాట్లాడుతూ జక్కరం, పెదఅమిరం గ్రామపంచాయతీ భవనాల్లో నిర్మాణ పనులు చురుగ్గా జరుగుతున్నాయన్నారు. పెద అమిరం గ్రామపంచాయతీ భవనమైతే ఉపాధి నిధులతో పాటు దాతల సహకారంతో రెండు అంతస్తులు భవనాలను నిర్మిస్తున్నామన్నారు.


కాళ్ళ సొసైటీ వద్ద జాతీయ జెండాకు గౌరవ వందనం చేస్తున్న ఎమ్మెల్యే శివ


టెన్త్ మండల ఫస్ట్ సాధించిన నమ్మి ఆకాష్‌కు గోల్డ్ మెడల్ అందజేస్తున్న ఇన్‌ఛార్జి ఎంపిపి రామారావు


సమరయోధుడు ఎంవి సూర్యనారాయణరాజును ఏలూరుపాడులో సత్కరిస్తున్న సర్పంచ్ ఆంజనేయరాజు

వాడవాడలా మువ్వన్నెల రెపరెపలు

కాళ్ళ: అభివృద్ధి, సంక్షేమ ఫలాలు ప్రతి ఒక్కరికి అందించాలని ఎమ్మెల్యే శివరామరాజు అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మంగళవారం కాళ్ళ సొసైటీ వద్ద ఉండి ఎమ్మెల్యే శివరామరాజు జాతీయ జెండాను ఎగురవేసి గౌరవ వందనం సమర్పించారు. కాళ్ళ గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జాతీయ జెండాను ఆవిష్కరించారు. కాళ్ళకూరు పంచాయతీ వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించి ఎమ్మెల్యే శివ మాట్లాడుతూ ఉండి నియోజకవర్గంలో ఉన్న ప్రతి గ్రామంలో అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానన్నారు. కలువపూడిలో వేటుకూరి వెంకటసుబ్బరాజు జడ్పీ హైస్కూలులో ఎమ్మెల్యే శివ జెండాను ఆవిష్కరించారు. పల్లిపాలెం గ్రామంలో అడ్డాలకాలువ ప్రాథమిక పాఠశాలలో జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు నాగేశ్వరరావు, జడ్పీటీసీ శ్రీవెంకటరమణ, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు జాన్, కాళ్ళ సొసైటీ అధ్యక్షుడు భోగేశ్వరరావు, కాళ్ళ టీడీపీ అధ్యక్షుడు కొప్పినీడి వెంకటేశ్వరరావు, కాళ్ళకూరు సర్పంచ్ శివరామరాజు, వేగేశ్న సత్యనారాయణరాజు, కలువపూడి సొసైటీ అధ్యక్షుడు మంతెన రామరాజు, మంతెన కాశీవిశ్వనాథరాజు తదితరులు పాల్గొన్నారు.

● కాళ్ళకూరు స్వయంభూః శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం నాడు స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. దేవస్థానం ఛైర్మన్ అడ్డాల వెంకటగణపతిరాజు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఆలయ ఈవో నల్లం సూర్యచక్రధరరావు, సర్పంచ్ అడ్డాల శివరామరాజు, వీఆర్వో బందా శివసుబ్రహ్మణ్యం, ధర్మకర్తల మండలి సభ్యులు పాల్గొన్నారు. విద్యార్థులకు నోట్‌పుస్తకాలు పంపిణీ చేశారు.

● స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా పలు పాఠశాలల్లో చిన్నారులు ఉత్సాహంగా జాతీయ జెండాలను పట్టుకుని పాఠశాలకు విచ్చేశారు. స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించారు. చిన్నారుల దేశ నాయకుల వేషధారణలు ఆకట్టుకున్నాయి. చిన్నారుల సంభాషణలు ఆశ్చర్యాన్ని కలిగించాయి.

● కాళ్ళ బీజేపీ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షుడు కోరా రామూర్తి జాతీయ జెండాను ఎగురవేశారు. పల్లిపాలెంలో సర్పంచ్ మాద్రాజు జెండా ఎగురవేశారు.

● పెద అమిరం సర్పంచ్ యిళ్ళా సీతామహాలక్ష్మి పంచాయతీ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఎగురవేశారు. సుమారు 300 మంది విద్యార్థులకు బ్యాగ్‌లు అందించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కాటిక ఆనందరావు, మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు కాలువ లక్ష్మి, దాత యిళ్ళా హరిరామకృష్ణ, సిరిబత్తెన బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

సత్కారం: ఏలూరుపాడు హైస్కూల్‌లో స్వాతంత్ర్య సమరయోధుడు ఎంవి సూర్యనారాయణరాజును సత్కరించారు. తొలుత జాతీయ జెండాను జడ్పీటీసీ బర్రెశ్రీ వెంకటరమణ ఎగురవేశారు. ఏలూరుపాడు గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ ఆంజనేయరాజు జాతీయ జెండాను ఎగురవేశారు. గరువు, మెయిన్ పాఠశాలల్లో జాతీయ జెండాలను ఎగురవేశారు.

ఆకివీడు మండలంలో...

ఆకివీడు రూరల్: సిద్దాపురం ఎంపీపీ పాఠశాలలో ఎంపీటీసీ వెంకటలక్ష్మి జాతీయ జెండాను ఎగురవేశారు. పంచాయితీ కార్యాలయం వద్ద సర్పంచ్ శివాజీ, కళింగపాలెం గ్రామంలో రూరల్ బ్యాంకు వద్ద ఆ బ్యాంకు ఉపాధ్యక్షుడు రఘుప్రసాదు జెండా ఎగురవేశారు. చినకాపవరంలో సర్పంచ్ కనకయ్య, గుమ్ములూరులో సర్పంచ్ రత్నమాణిక్యం జెండా ఎగురవేశారు.

విద్యార్థికి బంగారు పతకం వితరణ: పదో తరగతి పరీక్షా ఫలితాలలో మండల ఫస్ట్ సాధించిన అయిభీమవరం జడ్పీ పాఠశాల విద్యార్థి నమ్మి ఆకాష్‌కు ఇన్‌ఛార్జి ఎంపీపీ రామారావు తన సొంత ఖర్చుతో గోల్డ్ మెడల్ బహుకరించారు.

విద్యాసామగ్రి వితరణ: చెరుకుమిల్లి జెడ్పీ పాఠశాలలో చదువుకున్న 1997-98బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు 120 కంచాలు, జామెంటరీ బాక్సులు, పెన్నులు, పెన్సిళ్ళు అందజేశారు. పూర్వ విద్యార్థులు నాగేశ్వరరావు తదితరులను చెరుకుమిల్లి సొసైటీ అధ్యక్షులు కలిదిండి శ్రీనగేష్‌రాజు, సర్పంచ్ బొర్రా సుజాత తదితరులు అభినందించారు.


మోగల్లులో అల్లూరి సీతారామరాజు విగ్రహం వద్ద జెండాను ఆవిష్కరించి నినాదాలు చేస్తున్న ఎమ్మెల్యే శివరామరాజు


విస్సాకోడేరులో జాతీయ జెండాతో విద్యార్థుల ర్యాలీ


పాలకోడేరు సొసైటీ బ్యాంకు వద్ద జెండాను ఆవిష్కరిస్తున్న బ్యాంకు అధ్యక్షుడు సత్యనారాయణరాజు

మోగల్లులో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

పాలకోడేరు: ఎందరో మహానుభావుల త్యాగం వల్లే స్వాతంత్ర్య ఫలాలు అనుభవిస్తున్నామని ఎమ్మెల్యే శివరామరాజు అన్నారు. మోగల్లులో అల్లూరి సీతారామరాజు విగ్రహం వద్ద స్వాతంత్ర్య వేడుకలను నిర్వహించారు. నూతనంగా మంజూరైన పింఛన్లను ఎమ్మెల్యే అందించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెమెంటోలు అందించారు. సర్పంచ్ చేబోలు సుస్మిత, ఎంపీపీ చలపతి, జడ్పీటీసీ బేబి, టిడిపి మండల అధ్యక్షుడు గోపాలకృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

● మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ పాలా వెంకటచలపతి జాతీయ జెండాను ఎగురవేశారు. ముందుగా గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఎంపీడీవో పి వెంకటరత్నం, పాలకోడేరు సర్పంచ్ చంద్రావతి పాల్గొన్నారు.

● విస్సాకోడేరులోని సెయింట్ జాన్స్ ఇంగ్లీషు మీడియం స్కూల్‌లో స్వాతంత్ర్య వేడుకలను పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో గ్రామప్రజాప్రతినిధులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులచే 300అడుగుల భారీ జాతీయ జెండాతో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. సెయింట్‌జాన్స్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షురాలు డాక్టర్ డిఆర్ స్వర్ణలత సర్పంచ్ పెన్మెత్స శ్రీనివాసరాజు, ఉపసర్పంచ్ బొల్లా శ్రీను, ఎంపీటీసీలు కొండపల్లి శ్రీను, గెడ్డం జోషి, రైల్వే జెడ్‌ఆర్‌యుసి సౌత్‌జోన్ మెంబర్ విఎస్‌ఆర్‌యు మూర్తిరాజు, బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు భూసి బెనర్జీ, రాష్ట్ర యువమోర్చా కార్యవర్గ సభ్యుడు గోకవరపు శ్రీను, లయన్స్‌క్లబ్ ఇంటర్నేషనల్ మెంబర్ పల్లి ధర్మేష్, గొల్లా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

● వేండ్ర గ్రామంలోని డెల్టా పేపరు మిల్లు వద్ద ఏఐటీయుసీ నాయకుడు కొత్తపల్లి గోపాలకృష్ణంరాజు ఆధ్వర్యంలో పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ ఏడాదిలో పేపరు మిల్లులో పని చేసి పదవి విరమణ చేసిన ఉద్యోగులకు ఈ సందర్భంగా సత్కరించారు. సమరయోధుల గురించి పెన్మెత్స తిరుమలరాజు సందేశాన్ని ఇచ్చారు.

● పాలకోడేరులోని కోఆపరేటివ్ బ్యాంకు సొసైటీ వద్ద బ్యాంకు అధ్యక్షుడు భూపతిరాజు సత్యనారాయణరాజు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి స్వాతంత్రోద్యమ వేడుకలను ఘనంగా నిర్వహించారు. బ్యాంకు కార్యదర్శి అప్పలరాజు, నరసింహరాజు తదితరులు పాల్గొన్నారు.

కాళ్లలో విద్యార్థులకు పుస్తకాల వితరణ

కాళ్ళ: కాళ్ళకూరు ప్రాథమికోన్నత పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. దివంగత గోకరాజు రంగరాజు జ్ఞాపకార్థం ఆయన కుమారుడు గోకరాజు రామరాజు ఆధ్వర్యంలో ప్రతి ఏటా విద్యార్థులకు నోట్‌పుస్తకాలు అందిస్తున్నారు. దానిలో భాగంగానే మంగళవారం నాడు విద్యార్థులకు నోట్‌పుస్తకాలు అందించారు. తొలుత ఎంపీటీసీ సభ్యురాలు బుంగా గొంతిదేవి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పాతపాటి సర్రాజు మాట్లాడుతూ తండ్రి జ్ఞాపకార్థంగా పుస్తకాలు పంపిణీ ప్రతీఏటా కొనసాగించడం అభినందనీయమన్నారు. మాజీ ఎంపీపీ వేగేశ్న వెంకటపగోపాలకృష్ణంరాజు ఆధ్వర్యంలో ప్రతిభ కలిగిన ఇద్దరు విద్యార్థులకు నగదు పురస్కారాలను అందించారు. పీసీసీ ప్రధాన కార్యదర్శి గాదిరాజు లచ్చిరాజు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలకు యూనిఫాం పంపిణీ

ఉంగుటూరు: ఉంగుటూరు మండలం గొల్లగూడెం గ్రామంలో 204, 205 అంగన్‌వాడీ కేంద్రాలకు గ్రామ టీడీపీ నాయకులు వేములపల్లి సుధీర్ రూ.25వేలతో 53మంది విద్యార్థులకు యూనిఫాంలు అందించారు. ఈ కార్యక్రమంలో చేబ్రోలు సెక్టార్ సూపర్‌వైజర్ మేరీ, అంగన్‌వాడీ కార్యకర్తలు లిల్లీగ్రేడ్, సూర్యప్రభ తదితరులు ఉన్నారు.

చేబ్రోలు రవీంద్ర భారతిపాఠశాలలో జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో చేబ్రోలు ఎస్సై తాడి నాగవెంకట్రాజు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాందేరాజారావు తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ సలహా



ఈ-ఔషదితో ఆన్‌లైన్‌లో రోగుల పూర్తి వివరాలు

డాక్టర్ సిహెచ్ నిర్మలాగ్లోరీ, భీమడోలు

ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన ఈ-ఔషది కార్యక్రమంలో పీహెచ్‌సీల్లో చేరే రోగుల వివరాలతోపాటు వైద్యచికిత్సల వివరాలు, మందుల వాడకం, రోగికి ఆసుపత్రిలో ఖర్చుచేస్తున్న వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో పొందుపరుస్తున్నాం. అలాగే వైద్యకేంద్రాల్లో మందుల కొరత, వైద్యపరికరాల వివరాలు, సిబ్బంది విధి నిర్వహణ, తదితర అంశాలను ఆన్‌లైన్‌లో పొందుపరుస్తున్నాం. దీనిద్వారా ఆసుపత్రిలో వైద్యచికిత్సలు మెరుగుపడే అవకాశం ఉంది.

● భీమడోలు

కుర్చీలు, ప్లేట్లు పంపిణీ

నిడమర్రు: దివ్యాంగులైన విద్యార్థులకు సేవ చేయడం ద్వారా మానసిక తృప్తి కలుగుతుందని మండల ఉపాధ్యక్షురాలు తమ్మినీడి నక్షత్రం అన్నారు. నిడమర్రు భవితా కేంద్రంలో విద్యార్థులకు కుర్చీలు, భోజనం ప్లేట్లు పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు అంబళ్ళ వెంకటేశ్వరరావు కుమారుడు అంబళ్ళ వెంకటసత్యనారాయణ జ్ఞాపకార్థం సుమారు రూ.5వేలు విలువచేసే భోజనం ప్లేట్లు, గ్లాసులు, కుర్చీలను భవితా కేంద్రానికి అందించారు. ఇసుకపాటి లక్ష్మీకాంతం రూ.2500లు విలువచేసే కుర్చీలను భవితా కేంద్రం ఉపాధ్యాయుడు ఏసురాజుకు అందించారు. ఈ కార్యక్రమంలో ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయులు వై.శేషగిరిరావు, అంబళ్ళవేణుప్రసాద్ పిజియోథెరపిస్ట్ అశోక్‌కుమార్, ఐఇఆర్‌టి టీచర్ ఏసురాజు,అంబళ్ళదుర్గ, ఇంజరపు వరలక్ష్మి పాల్గొన్నారు.

సినిమా గైడ్

గణపవరం :	
మహాలక్ష్మి	జయ జానకి నాయక
కుమారి	లై
భీమడోలు :	
శ్రీనివాస	నక్షత్రం



ఉప్పాకపాడులో గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించిన దృశ్యం



భీమడోలు సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో జెండా ఎగురవేస్తున్న జడ్జి దీపదైవకృప



గణపవరం తహసీల్దార్ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీపీ లక్ష్మీ

మువ్వన్నెల రెపరెపలు

ఘనంగా 71వ స్వాతంత్ర్య వేడుకలు

కోలాహలంగా జాతీయ జెండా ఆవిష్కరణలు

పలు ప్రాంతాల్లో సాంస్కృతిక కార్యక్రమాలు

ఉంగుటూరు: 71వ స్వాతంత్ర్య వేడుకలు ఉంగుటూరు మండలంలో ఘనంగా నిర్వహించారు. మండలపరిషత్ ఉపాధ్యక్షులు మారిశెట్టి లోకనాధశివప్రసాద్ తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాల్లో జెండాలను ఆవిష్కరించారు. తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో అప్పారావు, ఎంఈవో సుభాకరరావు, డీలర్ల సంఘం నాయకులు రమణారావు తదితరులు పాల్గొన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీడీవో రేణుకమ్మతో పాటు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. చేబ్రోలు పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై తాడి నాగవెంకటరాజు జెండాను ఆవిష్కరించారు. డిగ్రీకాలేజీలో ప్రిన్సిపాల్ వై.రాధాకృష్ణ, జూనియర్‌కాలేజీలో సోమశేఖరరావు, బాదంపూడి మత్స్యకేంద్రంలో ఎఫ్ఇడివో వెంకటేశ్వరరావు, గొల్లగూడెం హైస్కూల్‌లో దాత కొర్లేపర వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో దేశనాయకుల విగ్రహాలను ఏర్పాటుచేసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భవానీ, ఎంపిటీసీ జయలక్ష్మి, దాత కొర్లేపర వెంకటేశ్వరరావు, ముళ్ళపూడి యుగంధర్, వి.సుధీర్, హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు జి.వరప్రకాశం తదితరులు పాల్గొన్నారు.

గాంధీ విగ్రహం ఆవిష్కరణ

ఉంగుటూరు: ఉప్పాకపాడు గ్రామంలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎన్.సత్యనారాయణ, మండలపరిషత్‌ఉపాధ్యక్షులు మారిశెట్టి లోకనాధశివప్రసాద్, జడ్పీటీసీ సభ్యులు చింతల శ్రీనివాస్, మండల టీడీపీ అధ్యక్షులు కడియాల రవిశంకర్, కార్యదర్శి గిరిధర్ తదితరులు పాల్గొన్నారు.

భీమడోలు : మండలంలో స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు అంబరాన్నంటాయి. భీమడోలు గ్రామంలోని జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో జడ్జి కె.దీపదైవకృప జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో భీమడోలు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గంగాధరరావు, కార్యదర్శి గోపాలకృష్ణ, కరణం శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు. భీమడోలు తహసీల్దార్ కార్యాలయంలో ఏఎంసీ ఛైర్మన్ పుల్లయ్య నాయుడు, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ రామతులసమ్మ, భీమడోలు జిల్లాపరిషత్ హైస్కూలులో జడ్పీటీసీ కరణం పెద్దిరాజు, గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ పైడిమాల శిరీషయుగంధర్ జాతీయజెండాలను ఎగురవేశారు. భీమడోలు గ్రామంలోని బీజేపీ నాయకులు వెజ్జు ధర్మారావు పార్టీ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేశారు. అలాగే వైసిపి ఆధ్వర్యంలో మండల కన్వీనర్ రాయపాటి సత్యశ్రీనివాస్ జెండాను ఎగురవేసి స్వాతంత్ర్య సమరయోధులకు నివాళులర్పించారు.

గణపవరం: స్వాతంత్ర్య వేడుకలను గణపవరం మండల గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో ఎంపీపీ భీమవరపు లక్ష్మి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ భీమవరపు లక్ష్మి వేడుకలను ప్రారంభించి అమరవీరులకు నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి తహసీల్దార్ దశక వంశీ పాల్గొన్నారు. ఎంఈవో కార్యాలయంలో ఎంఈఓ శేషు జాతీయ జెండాను ఆవిష్కరించారు. టీడీపీ పట్టణ కార్యాలయంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు నంద్యాల మదన్‌మోహన్ లచ్చిరాజు, మండలపార్టీ అధ్యక్షులు దండురాము, పట్టణాధ్యక్షులు ఎల్‌కె శ్రీనివాసరాజు పాల్గొన్నారు. కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రకాంగ్రెస్ ప్రధానకార్యదర్శి పాతపాటి హరికుమార్‌రాజు, నియోజకవర్గ కన్వీనర్ కొల్లిఅప్పారావు, యస్సీ సెల్‌జిల్లాఅధ్యక్షులు ప్రభాకరరావు, మండలపార్టీఅధ్యక్షులు నాని తదితరులు పాల్గొన్నారు. వైసీపీ ఆధ్వర్యంలో గణపవరం బస్టాండ్ వద్ద స్వాతంత్ర్య వేడుకలు నిర్వహించారు. నియోజకవర్గ కన్వీనర్ పుప్పాలవాసుబాబు జెండావిష్కరణ చేశారు. అనంతరం వృద్ధులను సన్మానించారు. కన్యకాపరమేశ్వరీ వర్తకసంఘ భవనంలో అధ్యక్షులు ఆర్‌వియస్‌రాజు జాతీయ జెండాను ఆవిష్కరించారు. సీఐ కార్యాలయం వద్ద సీఐ దుర్గాప్రసాద్ జెండావిష్కరణ చేసి వేడుకలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో యస్సై హరికృష్ణ, నిడమర్రు యస్సై ఎం.వీరబాబు, చేబ్రోలుయస్సై వెంకట్రాజు పాల్గొన్నారు. వాసవీక్లబ్ ఆధ్వర్యంలో గాంధీ విగ్రహమానికి బీజేపీ పూర్వాధ్యక్షులు ఆర్‌వియస్‌రాజు పాల్గొని పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ వైస్‌ప్రెసిడెంట్ నారాయణ సురేష్, క్లబ్‌అధ్యక్షులు మల్లికార్జునరావు, కార్యదర్శి మానేపల్లి ఫణిభూషణరావు, కోశాధికారి కెవి సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

నిడమర్రు: మండలంలో స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొని జెండావిష్కరణ నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద జడ్పీటీసీ విప్పర్తి దివాకరరావు, వైస్ ఎంపీపీ తమ్మినీడి నక్షత్రంలు జెండా ఆవిష్కరణలో చేశారు. భువనపల్లి సెంటర్‌లో వైసీపీ ఉంగుటూరు సమన్వయకర్త పుప్పాలవాసుబాబు జెండా విష్కరణ చేసి విద్యార్థులు, స్థానికులకు స్వీట్లు పంపిణీచేశారు. తోకలపల్లిలోమాజీ ఎంఈవో పాశం పాండురంగారావు, అడవికొలను నెం.2 పాఠశాలలో గ్రామసర్పంచ్ నిమ్మల ఝాన్సీరాణి, బుజ్జి దంపతులు పాల్గొన్నారు. సిద్దాపురంలో సర్పంచ్ నౌడు జానకీలక్ష్మి, అచ్చారావులు జెండావిష్కరణ చేసి విద్యార్థులకు బహుమతులు అందించారు.

కృష్ణాష్టమిలో అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు



మహిళల కోలాట నృత్యాలు



శ్రీకృష్ణుడి వేషధారణలో విద్యార్థులు

గణపవరం: శ్రీకృష్ణాష్టమి వేడుకలు మంగళవారం గణపవరంలో ఘనంగా నిర్వహించారు. యాదవ సంఘం, బిఎంఆర్ సంస్థల ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు నిర్వహిస్తున్నారు. గణపవరం, సరిపల్లె గ్రామాల్లో స్వామివారిని వైభవంగా ఊరేగించారు. ఊరేగింపులో నల్లజర్లకు చెందిన కోలాట బృందం చేసిన నృత్యాలు చూపరులను ఆకట్టుకున్నాయి. ప్రత్యేక వాహనాలపై విచిత్రవేషధారణలు, యలమంద వేషధారణలు, శ్రీకృష్ణుడు,గోపిక వేషధారణలు ఈ ఊరేగింపులో విశేషంగా ఆకట్టుకున్నాయి. ఊరేగింపులో తీన్‌మార్ డప్పులతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. అధ్యక్షులు పైలబోయిన మాల్యాద్రి యాదవ్ దంపతులచే గోపూజలు నిర్వహించారు. ఈ ఊరేగింపులో అటుకులు, కాయం, ప్రసాదాలను భక్తులకు అందించారు.

నిడమర్రు: నిడమర్రు శ్రీకృష్ణ దేవాలయం వద్ద కృష్ణాష్టమి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. కృష్ణాష్టమి సందర్భంగా ఆలయాన్ని విద్యుత్‌దీపాలతో, పూలమాలలతో సుందరంగా తీర్చిదిద్దారు. మంగళవారం సాయంత్రం కృష్ణాష్టమి సందర్భంగా స్వామివారి ఉత్సవ విగ్రహాలకు ఊరేగింపు అత్యంత వైభవంగా నిర్వహించారు. కోలాట బృందాలు కోలాటం చేస్తుండగా కమిటీసభ్యులు, భక్తులు పాల్గొన్నారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్దప్రసాదాలు స్వీకరించారు.



తహసీల్దార్‌కు ఫిర్యాదు చేస్తున్న గ్రామస్థులు

మట్టి అక్రమ తవ్వకాలపై ఫిర్యాదు

ఉంగుటూరు: ఉంగుటూరు శివారు కొత్త ఉంగుటూరు గ్రామానికి చెందిన దిరిసాలగుంట మైనర్ ఇరిగేషన్ చెరువును కొంత మంది అక్రమంగా తవ్వుతున్నారని గ్రామస్థులు తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశారు. ఈసందర్భంగా తహసీల్దార్ అప్పారావు మాట్లాడుతూ సంబంధిత వీఆర్వోలను సంప్రదించి తక్షణమే మట్టి తవ్వకాలను ఆపించాలని పర్మిషన్ లేకుండా ఎవరైనా తవ్వకాలు చేస్తే చర్యలు తీసుకుంటామన్నారు

19 నుంచి సోపానం ఇంటర్వ్యూలు

నిడమర్రు: బీసీ కార్పొరేషన్ స్వయం ఉపాధి సోపానం 2017-18కు సంబంధించి ఇంటర్వ్యూలు ఈనెల 19 నుంచి 30వరకు మండలపరిషత్ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని ఆరు బ్యాంకులకు సంబంధించిన స్వయం ఉపాధి సోపానం లబ్ధిదారులు ఈ కార్యక్రమానికి హాజరుకావాలన్నారు.